అనుదినం... జనస్వరం

www.navatelangana.com


నవతెలంగాణ

గురువారం 23-01-2025 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 11 సంచిక : 23 Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar 16 పేజీలు వెల: 6.50

జూట్‌కు ఎంఎస్‌పీ

కేంద్ర మంత్రివర్గం ఆమోదం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ముడిజూట్‌కు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)కి కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఈఏ) 2025-26 మార్కెటింగ్ సీజన్ కోసం ముడి జూట్ ఎంఎస్‌పీకి ఆమోదించింది. 2025-26 సీజన్‌లో రా జూట్ (టిడి-3 గ్రేడ్) ఎంఎస్‌పీ క్వింటాల్‌కు రూ.5,650గా నిర్ణయించింది. ఇది మొత్తం దేశపు సగటు ఉత్పత్తి వ్యయం కంటే 66.8 శాతం రాబడిని నిర్ధారిస్తుందని కేంద్రం తెలిపింది. 2025-26 మార్కెటింగ్ ...15లో

మహారాష్ట్రలో ఘోర రైలు ప్రమాదం

పుష్పక్ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు వ్యాపించినట్టు వదంతులు



- భయంతో చైన్‌లాగిన ప్రయాణికులు
- బోగి నుంచి దిగి పట్టాలు దాటుతుండగా ఢీకొట్టిన కర్నాటక ఎక్స్‌ప్రెస్
- 12 మంది మృతి.. 40 మందికి గాయాలు
- ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు
- కొనసాగుతున్న సహాయక చర్యలు

జల్‌గావ్: మహారాష్ట్రలోని జల్‌గావ్ జిల్లాలో ఘోర రైలు ప్రమాదం చోటు చేసుకుంది. పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణికులపై నుంచి మరో రైలు దూసుకెళ్లింది. ఈ ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 40మంది గాయ పడ్డారు. మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉన్నట్టు సమాచారం. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని పలు ఆస్పత్రులకు అంబులెన్స్‌ల్లో తరలించారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బుధవారం సాయంత్రం 5గంటల సమయంలో పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు వ్యాపించి నట్టు వదంతులొచ్చాయి. దీంతో భయంతో ప్రయాణికులు ఆ రైలు చైన్‌లాగి పట్టాలపై దిగారు. ఈ క్రమంలో పట్టాలు దాటుతుండగా పచోరా రైల్వే స్టేషన్ సమీపంలో కర్నాటక ఎక్స్‌ప్రెస్ రైలు వచ్చి వారిని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై ...15లో



రాజ్యాంగ విరుద్ధమైన చర్య

- జన్మత: పౌరసత్వంపై ట్రంప్ ఆదేశాలను వ్యతిరేకిస్తున్న ఇండియన్ అమెరికన్స్
- తక్షణమే రద్దు చేయాలని డిమాండ్
- రెండు కోర్టుల్లో 22 రాష్ట్రాలు దావా

వాషింగ్టన్ : వలసలను కట్టడి చేసే దిశగా కఠినంగా వ్యవహరిస్తూ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జన్మత: పౌరసత్వం లభించే విషయంలో తీసుకువచ్చిన మార్పులను ఇండియన్ అమెరికన్ చట్టసభల సభ్యులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తక్షణమే ఈ చర్యను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రపంచం నలు మూలల నుండి వచ్చే అక్రమవలసదారులనే కాదు, భారత్ నుండి వచ్చిన విద్యార్థులు, ఐటీ నిపుణులను కూడా ఈ చర్య దెబ్బతీసే అవకాశం వుంది. సోమవారం అధ్యక్షుడుగా ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన తొలి గంటల్లోనే ఇందుకు సంబంధించిన ఆదేశాలపై సంతకాలు చేశారు. ఎలాంటి చట్టబద్ధమైన పత్రాలు లేకుండా వచ్చి అమెరికాలో నివసిస్తూ ఇక్కడ పిల్లలకు జన్మనిస్తే వారిని అమెరికా పౌరులుగా గుర్తించే ప్రశ్నే లేదని స్పష్టం చేశారు. ఒకవేళ చట్టబద్ధంగా వచ్చినా తాత్కాలిక ప్రాతిపదికన వస్తే అటువంటి మహిళలకు పుట్టిన పిల్లలకు కూడా పౌరసత్వం రాదు. ఈ పరిస్థితులపై ఇండియన్ అమెరికన్ కాంగ్రెస్ సభ్యుడు ఆర్.ఖన్నా మాట్లాడుతూ, ఎగ్జిక్యూటివ్ ఆదేశాల ద్వారా జన్మత: పౌరసత్వంపై తీసుకువచ్చిన మార్పుల వల్ల అక్రమ వలసదారులే కాకుండా హెచ్-1బి వీసా వంటి చట్టబద్ధమైన పత్రాలతో వచ్చి ఇక్కడ వుంటున్న వారు ...15లో

వైట్‌హౌస్ వెబ్‌సైట్‌లో అమెరికా రాజ్యాంగ పేజీ మిస్సింగ్

సోషల్ మీడియాలో రచ్చ

వివరాలు 15లో

మూడో రోజు రూ.56.3 వేల కోట్ల

పెట్టుబడులు

సోలార్ రంగంలో సన్ పెట్రో కెమికల్స్ రూ.45.5 వేల కోట్లు



- రూ.10 వేల కోట్లతో కంట్రోల్ ఎస్ ఏఐ డేటాసెంటర్
- హెచ్‌సీఎల్ కొత్త టెక్ సెంటర్ ఏర్పాటు
- వేర్‌హౌస్ హబ్‌గా హైదరాబాద్
- రవాణా రంగంలో విస్తృతంగా పెట్టుబడులు పెట్టండి : దావోస్ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు
- పెట్టుబడుల వేటలో తెలంగాణ ప్రతినిధి బృందం బిజీబిజీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దావోస్ వరల్డ్ ఎకనామిక్స్ సదస్సులో మూడోరోజు తెలంగాణతో మూడు ప్రధాన కంపెనీలు రూ.56.3 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్, సోలార్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సన్ పెట్రోకెమికల్స్ ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్రంలో భారీ పంప్డ్ స్టోరేజ్ జల విద్యుత్తు, సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఈ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఇందుకు గాను కంపెనీ రూ.45,500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఈ ఒప్పందంతో దాదాపు 7,000 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. నాగర్‌కర్నూల్, మంచిర్యాల, ములుగు ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టులు నెలకొల్పనుంది. అలాగే అత్యాధునిక డేటాసెంటర్ క్లస్టర్‌ను నెలకొల్పేందుకు "కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్" కంపెనీ ఎంవోయూపై సంతకం చేసింది. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, కంట్రోల్ ఎస్ సీఈవో శ్రీధర్ పిన్నపురెడ్డి సమక్షంలో అవగాహన కుదిరింది. ఇందుకోసం కంపెనీ రూ.10 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. 400 మెగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటు కానుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి. రాష్ట్రంలో డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో డేటా సెంటర్ ఏర్పాటు మరో మైలురాయిగా నిలుస్తుందని భావిస్తున్నారు. అధునాతన అన్‌మాన్డ్ ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్‌ను జేఎస్‌డబ్ల్యూ ప్రకటించింది. ఇందుకోసం కంపెనీ రూ.800 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టుతో డ్రోన్ టెక్నాలజీకి తెలంగాణ ప్రధాన కేంద్రంగా మారే అవకాశముంది. ప్రముఖ గ్లోబల్ టెక్నాలజీ సంస్థ హెచ్‌సీఎల్ హైదరాబాద్‌లో కొత్త టెక్ సెంటర్‌ను ప్రారంభించనుంది. తెలంగాణ ...7లో



ఒకే వేదికపై ముగ్గురు సీఎంలు

7లో..

ఎన్నికలప్పుడే రాజకీయాలు

- అభివృద్ధి విషయంలో మా విధానం సుస్థిరం
- సరిహద్దు రాష్ట్రాలతో మైత్రి కొనసాగిస్తాం : సీఎం రేవంత్‌రెడ్డి

ఎయిర్‌టెల్ ప్లాన్లలో డేటాకు ఎసరు

- పాపులర్ ప్లాన్ల నుంచి తొలగింపు
- చార్జీలు యథాతథం
- అదే బాటలో రిలయన్స్ జియో..!



న్యూఢిల్లీ : ప్రయివేటు టెల్కోలు ప్రజల నడ్డివిరచడానికి ఉన్న అన్ని మార్గాలను అన్వేషిస్తున్నాయి. ఇంతకాలం డేటానే ప్రాణం.. అది అందరి హక్కు అంటూ.. అత్యంత చౌకగా ఇస్తున్నామని ఊదరగొట్టిన టెల్కోలు ఇప్పుడు అడ్డగోలుగా తమ ప్లాన్ల నుంచి డేటాను తొలగించే పనిలో పడ్డాయి. ఈ క్రమంలోనే భారతీ ...7లో



7లో..

గ్రామసభల్లో లొల్లి

- సంక్షేమ పథకాల జాబితాలపై అభ్యంతరాలు
- అర్హుల పేర్లు లేవంటూ నిలదీతలు
- కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మధ్య వాగ్వాదాలు
- మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారుల సూచన
- దరఖాస్తుల కోసం జనం బారులు
- రెండో రోజూ ప్రజాపాలన గ్రామసభల తీరు

లౌకిక శక్తుల ప్రజా ఉద్యమం తక్షణావసరం

బీజేపీకి మెజారిటీ లేకుండా చేయటం చిన్న మార్పేమీ కాదు

- దాన్ని స్థిరపరచటం, విస్తృతం చేయటమే మా కర్తవ్యం
- ఆ ప్రతిఘటనను చతికిలబడకుండా చూసుకోవటం అందరి బాధ్యత
- ఇండియా బ్లాక్‌లో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలి
- బీజేపీ పట్ల బీఆర్‌ఎస్ తన వైఖరేంటో రుజువు చేసుకోవాలి
- 'కార్పొరేట్ -కమ్యూనల్' గొలుసుపై మహాసభల్లో లోతైన చర్చ

నవతెలంగాణ ఇంటర్వ్యూలో బీవీ రాఘవులు





ములాఖాత్

'తమకు 400 పైచిలుకు స్థానాలు వస్తాయంటూ గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఊదరగొట్టింది. అయినా ప్రజలు ఆ పార్టీకి అంతకుముందున్న స్థానాలు కూడా ఇవ్వలేదు. దీంతో బీజేపీ ఏకైక పెద్ద పార్టీగా మిగిలిందే తప్ప, సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థితిలో లేకుండా పోయింది. ఆఖరికి ఆ పార్టీ ఇద్దరు మిత్రుల సహాయంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చింది. 2014తో పోలిస్తే ఇప్పుడు వచ్చిన ఈ మార్పు...చిన్నదేమీ కాదు. ఇది భవిష్యత్‌కు సంకేతమా? కాదా? అనేది ముందుముందు తెలుస్తుంది. మా పార్టీ రాష్ట్ర మహాసభతోపాటు ఏప్రిల్‌లో మధురైలో జరగబోయే అఖిల భారత మహాసభలో ఈ మార్పును స్థిరం చేయటం, దాన్ని విస్తృత పరచటమనేదే ప్రధాన కర్తవ్యంగా చర్చిస్తాం'.. అని సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు వ్యాఖ్యానించారు. శనివారం నుంచి సంగారెడ్డిలో నిర్వహించబోయే పార్టీ రాష్ట్ర మహాసభల నేపథ్యంలో నవతెలంగాణ ప్రతినిధి బి.వి.యన్.పద్మరాజుకు ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ విశేషాలు...

మీ పార్టీ గత మహాసభ నాటికి, ఇప్పటికి దేశ రాజకీయాల్లో మీరు గమనించిన ముఖ్యమైన మార్పులు...?

గుణాత్మకమైన మార్పేమీ రాలేదు కానీ, మోడీకి ఎదురేలేదనే పరిస్థితి పోయింది. ఆయన్ను ఎదిరించే వాళ్లు ఉన్నారు. ప్రజలు కూడా అందుకు సిద్ధంగా ఉన్నారనే సంకేతం ఈ కాలంలో వచ్చింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ప్రజాతీర్పు ఆ మేరకు స్పష్టతనిచ్చింది. కాకతాళీయంగానైనా సీపీఐ(ఎం) మహాసభలు పార్లమెంటు ఎన్నికలు జరిగిన ఒక ఏడాది తర్వాత వస్తున్నాయి. 2014లో మోడీ ప్రభ ఉచ్ఛస్థాయిలో ఉంది, అందుకని కన్నూరు మహాసభలో మెజారిటీ మతోన్మాదం మీద ఆధారపడి వచ్చిన మోడీ ప్రభుత్వం, దాని ప్రమాదాన్ని ఎలా ఎదుర్కోవాలనేది చర్చనీయాంశంగా మారింది. ఇక దానికి తిరుగులేదు అనే వాతావరణాన్ని బీజేపీ సృష్టించగలిగింది. 2014తో పోలిస్తే 2019లో ఇంకా ఎక్కువ మెజారిటీతో, ఓటింగ్ బలంతో మోడీ అధికారంలోకి వచ్చారు. ఆ రకంగా ప్రజల్లో ఒక రకమైన భ్రమ కల్పించిన పరిస్థితి. ఆ రోజుల్లో మోడీని, ఆయన విధానాలను విమర్శించటమంటే అది ప్రజల కోసం తెగించే కమ్యూనిస్టులకే సాధ్యమైంది. బీజేపీ, మోడీ అహంకారం తామేం చేసినా చెల్లుబాటవుతుంది, ప్రజాస్వామిక పద్ధతులు అక్కర్లేదనే స్థితికి వచ్చింది. అలాంటి విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) కృషి చేసింది. ఫలితంగా 2024 ఎన్నికల్లో, ప్రస్తుత మహాసభల నాటికి ఆ పరిస్థితిలో మార్పు వచ్చింది.

దేశంలో కార్పొరేట్, కమ్యూనల్ బంధం బలపడటంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.. దీన్ని ఏ రకంగా నిలువరిస్తారు?

గత పదేండ్ల మోడీ పాలన దేశంలోని కార్పొరేట్ సంస్థలకు నచ్చింది. వాళ్ల లాభాలు, ఆస్తులు ఊహించనంతగా పెరిగాయి. ఆయా కంపెనీలకు మోడీ సర్కార్ రెడ్ కార్పెట్ పరిచింది. ఆయన తొలిసారి అధికారంలోకి వచ్చిన 2014లో అంబానీ ఆస్తి రూ.లక్ష కోట్లు. ఇప్పుడది రూ.8 లక్షల కోట్లకు పెరిగింది. 2014లో అదానీ ఆస్తి రూ.45 వేల కోట్లు, ఇప్పుడది రూ.ఏడున్నర లక్షల కోట్లు. ఈ రకంగా దేశాన్ని, దేశ ప్రజల శ్రమను, ఆస్తుల్ని, భూముల్ని, గనుల్ని, భూగర్భ వనరులను అన్నింటినీ బంగారు పళ్లెంలో పెట్టి మోడీ ...3లో



(ఫైల్)

భార్యను చంపి ముక్కలు చేసిన భర్త!

- కుక్కర్‌లో ఉడికించి చెరువులో పడేసిన వైనం
- మీర్‌పేట్‌లో ఘటన

నవతెలంగాణ-మీర్‌పేట్

భార్యను అతికిరాతకంగా ముక్కలుగా నరికి హత్య చేశాడు భర్త. ఈ భయానక ఘటన రంగారెడ్డి జిల్లా మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. శరీర భాగాలను కుక్కర్‌లో ఉడికించి వాటిని జిల్లెలగూడ చందన చెరువులో పడేశాడు. ఆ తర్వాత ఏమీ తెలియనట్టు అత్తామామతో కలిసి తన భార్య కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా జేపీ చెరువుకు చెందిన గురుమూర్తి మాజీ సైనికుడు. రిటైర్ అయ్యాక డీఆర్డీవోలో ఔట్ సోర్సింగ్ సెక్యూరిటీగా పని చేస్తున్నాడు. జిల్లెల్లగూడలోని న్యూ వెంకటేశ్వరనగర్ కాలనీలో భార్య వెంకటమాధవి(35)తో కలిసి నివాసం ఉంటున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు. ఈ నెల 13న మాధవి కనిపించడం లేదని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో మాధవి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో గురుమూర్తి కూడా పోలీస్ స్టేషన్‌కి వచ్చాడు. పోలీసులు ...7లో

కార్పొరేట్ల నోటివెంట కమ్యూనిస్టుల డిమాండ్లు

సామాన్యులకు పన్ను మినహాయింపులు కోరుతున్న వైనం

- ప్రజల్లో కొనుగోలు శక్తి తగ్గడమే కారణం
- దాన్ని ఒప్పుకొనేందుకు సిద్ధంగా లేని కేంద్ర ప్రభుత్వం
- ఇదే విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలి
- 400 శాతం పెరిగిన కార్పొరేట్ ఆదాయాలు
- పెరగని ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగుల జీతాలు : కేంద్ర బడ్జెట్‌పై సీఐటీయూ రాష్ట్ర సదస్సులో ప్రొఫెసర్ కే నాగేశ్వర్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రానున్న బడ్జెట్‌లో సామాన్యులు, మధ్య తరగతి ప్రజలపై ఆర్థిక భారాలు వేయకుండా, వారికి పన్ను మినహాయింపులు ఇవ్వాలని కార్పొరేట్ రంగం కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నదని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కే నాగేశ్వర్ చెప్పారు. ఈ డిమాండ్‌ను కమ్యూనిస్టులు తరచూ ...7లో

ఉచితాలు..నగదు బదిలీలు!

వద్దన్న నోటితోనే నామస్మరణ

అధికారంలోకి వచ్చిన తొలిసారి ఉచితాలు, సబ్సిడీలను తీవ్రంగా వ్యతిరేకించిన మోడీ ప్రభుత్వం ఇప్పుడు ప్రధానంగా వాటి జపమే చేస్తోంది. సమాజంపై బలమైన ముద్ర వేయగలిగిన తరగతులను ఆకర్షించడానికి వివిధ పథకాలు, కార్యక్రమాలను ఎరగా వేస్తోంది. అయితే ప్రారంభం అదుర్స్ అనే విధంగా ఉన్నప్పటికీ వాటి అమలు మాత్రం నత్తనడకను తలపిస్తోంది. నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడం అసంభవంగా, అసాధ్యంగా కన్పిస్తోంది.

- లక్ష్య సాధనలో చతికిలపడిన మోడీ ప్రభుత్వం
- పథకాలు, కార్యక్రమాల నత్తనడక
- సబ్సిడీలకు కోత
- గృహ నిర్మాణం, ఉద్యోగ ఉపాధి కల్పన అంతంత మాత్రమే



న్యూఢిల్లీ : నరేంద్ర మోడీ తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పేదల బతుకుల్లో వెలుగులు నింపుతామంటూ కొన్ని సామాజిక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది. వీటిలో స్వచ్ఛ భారత్ మిషన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, సౌభాగ్య పథకం, ఉజ్వల యోజన వంటివి ఉన్నాయి. మరుగుదొడ్ల నిర్మాణానికి స్వచ్ఛ భారత్ మిషన్, గృహ నిర్మాణానికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ప్రతి ఇంటికీ విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు సౌభాగ్య పథకం, గ్యాస్ కనెక్షన్ కోసం ఉజ్వల యోజనను ఉద్దేశించారు. మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చినప్పుడు జల్ జీవన్ మిషన్ (జేజేఎం)ను ప్రారంభించింది. ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని సరఫరా ...15లో

నిరంతరాయంగా లబ్దిదారుల ఎంపిక

- ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదు
- సర్పంచ్ ఎన్నికలు త్వరగా నిర్వహిస్తాం
- గ్రామసభల్లో ఉద్దేశపూర్వకంగానే బీఆర్ఎస్ వాళ్ల గొడవలు

మీడియాతో చిట్‌చాట్‌లో మంత్రి సీతక్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో చాలా ఏండ్ల నుంచి రేషన్‌కార్డులివ్వకపోవడంతో ప్రజలు ఆందోళనలో ఉన్నారనీ, రాష్ట్రంలో పథకాలకు లబ్దిదారుల ఎంపిక నిరంతరాయంగా ఉంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) అన్నారు. ప్రజలెవ్వరూ ఆందోళన పడొద్దనీ, అర్హులందరికీ పథకాలు వర్తిస్తాయని హామీనిచ్చారు. కేంద్రం నుంచి పంచాయతీలకు నిధులు ఆగిపోయాయన్నారు. బీసీ కమిషన్ రిపోర్టు పూర్తయిందనీ, సీఎం విదేశాల నుంచి రాగానే ఆమోద ముద్ర పడుతుందని చెప్పారు.త్వరలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.

బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మీడియా ప్రతినిధులతో మంత్రి సీతక్క చిట్‌చాట్ నిర్వహించారు. మంగళవారం 3410 గ్రామాల్లో గ్రామసభలు జరిగితే కేవలం 142 గ్రామాల్లోనే ఆందోళనలు చోటుచేసుకున్నాయని వివరించారు. అవి కూడా టీఆర్ఎస్‌వాళ్లు ఉద్దేశపూర్వకంగా చేసినవేనని విమర్శించారు. గ్రామ సభల్లోనే పథకాలకు అర్హులను గుర్తిస్తున్నామని చెప్పారు. ప్రజాస్వామ్యబద్ధంగా లబ్దిదారులను గుర్తిస్తుంటే కావాలని టీఆర్ఎస్ రాద్ధాంతం చేస్తున్నదని విమర్శించారు. గతంలో ఎమ్మెల్యేలు చెప్పినవాళ్లకే పథకాలు వచ్చేవనీ, ఫామ్‌హౌస్‌లలో, ఎమ్మెల్యేల ఇండ్లల్లో లబ్ది దారుల ఎంపిక జరిగేదని గుర్తుచేశారు. కేసీఆర్, కేటీఆర్ మాటలు నమ్మి కొందరు ఆర్థిక సామాజిక రాజకీయ కుల సమగ్ర ఇంటింటి సర్వేలో పాల్గొనలేదని చెప్పారు. ఇప్పుడు పథకాలు రావనే ఆందోళన వాళ్లలో ఉందన్నారు.

ఒక్క అర్హుడు కూడా నష్టపోకుండా ప్రజాపాలనలో దరఖాస్తులు తీసుకున్నామన్నారు.



పదేండ్లలో అన్నీ సాఫీగా జరిగితే ఇన్ని సమస్యలుండేవి కావని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో వందల ఎకరాలున్న భూస్వాముల ఖాతాల్లో డబ్బులు వేశారనీ, రెక్కల కష్టాన్ని నమ్ముకున్న కూలీలు, కౌలు రైతులకు ఎలాంటి సహాయం అందలేదని వివరించారు. ప్రభుత్వ, ప్రయివేటు రంగ కంపెనీలను ప్రోత్సహించి తెలంగాణ ప్రాంత అభివృద్ధికి బాటలు వేసింది కాంగ్రెస్ పార్టీనే అని చెప్పారు. మంచిని తన ఖాతాలో వేసుకుని చెడుని మంది ఖాతాల్లో వేయడం టీఆర్ఎస్‌కు అలవాటు అని విమర్శించారు. కేటీఆర్ అందరికీ రైతు బంధు ఇవ్వాలంటున్నారనీ, 500 ఎకరాలున్నవాళ్లకు ఇవ్వొద్దని తమ ప్రభుత్వం అనుకుంటున్నదని చెప్పారు.

పేదల జోలికొస్తే భూ అక్రమార్కుల భరతం పడతాం :ఎంపీ ఈటల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



ప్రజలు వాళ్లకు సంబంధించిన జాగాల్లో ఇల్లు కట్టుకుంటే వాళ్లపై దౌర్జన్యం చేస్తే గూండాలు, భూ అక్రమార్కుల భరతం పడుతామని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చడాన్ని తప్పుబట్టారు. మూసీనది ప్రక్షాళన జరగాలంటే మూసీకి ఇరువైపులా 300 మీటర్ల దూరం వరకు ఇండ్లన్నీ కూలగొట్టి భూములు గుంజుకొని మల్టీనేషనల్ కంపెనీలకు అప్పగించాల్సిన అవసరమేంటని నిలదీశారు. రియల్టర్ల పేరిట కొందరు దౌర్జన్యంగా భూములను కబ్జా చేస్తున్నారనీ, దీనిపై రాచకొండ సీపీకి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు. మేడ్చల్‌లోని ఘట్ కేసర్ మండలం కొర్రెములలో సర్వే నంబర్ 739 నుండి 749 వరకు 149 ఎకరాల భూమి ఉందనీ, 1985లో ఏకశిలా నగర్ కాలనీ పేరుతో గ్రామపంచాయితీ అనుమతితో 2086 ప్లాట్లను లే-అవుట్ చేశారని గుర్తుచేశారు. 2005 లో ఓనర్లే 47.25 ఎకరాల భూమిని ఎమ్.ఏ.రాజు, ఎ.వెంకటేశ్, ఎ.విజయభాస్కర్ పేరుమీద సేల్‌డీడ్ చేశారని వివరించారు. 2006లో ఈ ముగ్గురు భూమిని కొన్నట్లుగా దొంగ డాక్యుమెంట్లు సష్టించారనీ, పంచాయతీరాజ్ డీపీఓను మేనేజ్ చేసి అవి ప్లాట్లు కాదని అగ్రికల్చర్ ల్యాండ్‌గా నమోదు చేయించారని ఆరోపించారు. ఇది వ్యవసాయేతర భూమి అని కోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. అన్ని అనుమతులతో 700 మంది ఇళ్ళు కట్టుకున్నారని చెప్పారు. ఆ ప్రాంతంలో శ్రీనివాస్ అనే వ్యక్తి బ్యాంకులో లోన్ తీసుకుని రూ. 40 లక్షలతో ఇల్లు కట్టుకుంటే 20 నుంచి 25 మంది గూండాలు దౌర్జన్యంగా కూలగొట్టారని తెలిపారు. రజిత అనే మహిళపైనా గూండాలు దాడి చేశారని చెప్పారు. భూఅక్రమాల వెనుక దుర్మార్గులు ఎవరు? పేదల ఆస్తులకు రక్షణ ఎక్కడుంది? చెప్పాల్సిన బాధ్యత సీఎం రేవంత్ రెడ్డిపై ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరు తమ్ముళ్లు హైదరాబాద్ చుట్టుపక్కల భూములను పంచుకుంటున్నారనే మచ్చ ఉందనీ, దీనిపై విచారణ చేయిస్తే నిజాలు బయటకు వస్తాయని చెప్పారు. కాళేశ్వరం కంటే వందల రెట్లు సంపద భూ ఆక్రమణల ద్వారా నడుస్తున్నదని ఆరోపించారు. ఇప్పటికైనా పాత గ్రామపంచాయతీ లే-అవుట్లకు సంబంధించి నోటీసులిచ్చి అగ్రికల్చర్ ల్యాండ్లను రద్దు చేసి మళ్లీ ప్లాట్లన్నింటినీ రీస్టోర్ చేయాలని కోరారు. భూ ఆక్రమణలు, దౌర్జన్యాలపై సీఎం రేవంత్‌రెడ్డిపై హెచ్ఆర్సీ, లోకాయుక్త వంటి సంస్థల్లో ఫిర్యాదు చేస్తామని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో తనపై 150 కేసులున్నాయనీ, ప్రజల కోసం ఇంకెన్ని కేసులైనా ఎదుర్కొంటానని అన్నారు.

ఎంపీ ఈటలవి తప్పుడు ఆరోపణలు



నవతెలంగాణ - బంజారాహిల్స్

- రాజకీయాలకు ఈ భూమితో ఎటువంటి సంబంధమూ లేదు : శ్రీహర్ష మేనేజింగ్ పార్ట్‌నర్ ఆలూరి వెంకటేష్

ఎంపీ ఈటల రాజేందర్‌వి తప్పుడు ఆరోపణలని శ్రీహర్ష మేనేజింగ్ పార్ట్‌నర్ ఆలూరి వెంకటేష్ అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారం మున్సిపాల్టీలో ఓ కాపలాదారుడిపై ఎంపీ ఈటల దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి భూ యజమానులు వెంకటేష్, విజయ భాస్కర్‌తో కలిసి ఆలూరి వెంకటేష్ బుధవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. ఎంపీ ఈటల రాజేందర్ ఆవేశానికి కారణాలు తెలియరాలేదన్నారు. కానీ నిజనిజాలు తెలుసుకోకుండా ఆయన సహనం కోల్పోయి తమపై ఆరోపణలు చేయడంతోపాటు భౌతిక దాడులకు పాల్పడేలా ఉసిగొల్పడం తప్పేనన్నారు. ఈ విషయమై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని అన్నారు. న్యాయస్థానం తీర్పుకు అనుగుణంగానే తాము ముందుకు వెళ్తున్నామని, సర్వే నెంబర్లు 739 నుంచి 742లో ఉన్న తమ 47.25 గుంటల భూమి ప్రస్తుతం పోచారం మున్సిపాలిటీలోని ఘట్కేసర్ మండలంలో కొర్రెముల గ్రామంలో ఉందన్నారు. కొందరు కబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసేవారు 743 నుంచి 747 వరకు ప్లాట్ల అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకున్నారని, అయితే అసలు ఆ సర్వే నెంబర్లే లేవని కోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. తాము ఒక్క గుంట భూమి అయినా ఆక్రమించినట్టు న్యాయస్థానంలో కానీ రెవెన్యూ రికార్డుల్లో కానీ చూపిస్తే సర్వం వదులుకుంటామని సవాల్ విసిరారు. వ్యవసాయ భూమిగా ఉన్న ఈ ప్రాంతంలో 2007 నుంచి నివాసాలు ఏర్పరచుకునేలా న్యాయస్థానాన్ని ఆశ్రయించామని, 2010లో తీర్పునకు లోబడి తుది తీర్పు 2021 ఆగస్టు 3 వరకు తాము ఏ నిర్మాణాలూ చేపట్టలేదని, ప్లాట్లు కూడా అమ్మలేదని స్పష్టం చేశారు. ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేకుండా వ్యాపారం చేసుకునే శ్రీ హర్ష కన్‌స్ట్రక్షన్ సంస్థపై బురద చల్లొద్దని కోరారు.

ఎక్కడ్నుంచో వచ్చి ఇక్కడునోళ్లను బతకనీయరా..



నవతెలంగాణ-బంజారాహిల్స్

- కూల్చివేతలు ఆపకపోతే బైటాయిస్తా : ఎమ్మెల్యే దానం నాగేందర్
- చింతల్ బస్తీలో కూల్చివేతలను అడ్డుకున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్య దానం నాగేందర్ మరోసారి వార్తల్లో నిలిచారు. హైదరాబాద్ చింతల్‌బస్తీలో అధికారులు ఫుట్‌పాతల ఆక్రమణల కూల్చివేతలు చేపడుతుండగా ఎమ్మెల్యే వారిని అడ్డుకున్నారు. ఎక్కడి నుంచో వచ్చిన వారు తమపై దౌర్జన్యం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కూల్చివేతలు ఆపకుంటే ఇక్కడే బైటాయిస్తానంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాల్లోకెళ్తే.. ఆపరేషన్ రోప్‌లో భాగంగా బుధవారం బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 12/1 నుంచి చింతల్‌బస్తీ వరకు ఫుట్‌పాతల ఆక్రమణల కూల్చివేతలను అధికారులు ప్రారంభించారు.

విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే దానం నాగేందర్ అక్కడకు చేరుకుని అధికారులను అడ్డుకున్నారు. కూల్చివేతలు వెంటనే ఆపేయాలన్నారు. స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం కూడా ఇవ్వకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని నిలదీశారు. ఎక్కడి నుంచో పొట్టకూటి కోసం వచ్చిన పేదలపై దౌర్జన్యం చేస్తున్నారా అంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

విదేశీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి తిరిగి వచ్చే వరకు కూల్చివేతలు నిలిపివేయాలని సూచించారు. లేనిపక్షంలో పేదలతో కలిసి షాపు ముందు ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. అయినా అధికారులు కూల్చివేతలు పూర్తి చేశారు.

అయితే, కూల్చివేతలకు వ్యతిరేకంగా ఎమ్మెల్యే దానం మాట్లాడటం ఇదేమీ తొలిసారి కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన హైడ్రా వల్ల కూడా హైదరాబాద్‌కు నష్టం వాటిల్లుతుందంటూ గతంలో ఒకసారి వ్యాఖ్యానించి వార్తల్లో నిలిచారు. ఇప్పుడు మరోసారి అధికార యంత్రాంగం చేపట్టిన పనులను అడ్డుకున్నారు. ఆయన వెంట నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ కూడా ఉన్నారు.

ప్రయివేటు స్కూళ్లలో పేద పిల్లలకు 25 శాతం సీట్లు

- వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఒకటో తరగతిలో ప్రవేశాలు
- విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయనున్న విద్యాశాఖ
- నిబంధనల రూపకల్పనలో అధికారులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉన్న ప్రయివేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కల్పించాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తున్నది. విద్యా హక్కు చట్టం (ఆర్టీఈ)లో 25 శాతం సీట్లు కల్పించాలన్న నిబంధనను వచ్చే విద్యాసంవత్సరం (2025-26) నుంచి అమలు చేయాలని సమాలోచన చేస్తున్నది. ఒకటో తరగతిలోనే పేద విద్యార్థులకు ప్రవేశాలు కల్పించనుంది. అందుకు సంబంధించిన నిబంధనలను రూపొందించే పనిలో విద్యాశాఖ అధికారులు నిమగ్నమయ్యారు. ప్రయివేటు స్కూళ్లలో 25 శాతం ప్రవేశాలకు రిజర్వేషన్లు కూడా వర్తింపజేయనుంది. అయితే ఏ విద్యార్థులు అర్హులు అనే దానిపై స్పష్టత రావాల్సి ఉన్నది. స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం దరఖాస్తు చేయాలంటే ఎస్సీ విద్యార్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.రెండున్నర లక్షలు, ఎస్టీ విద్యార్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.రెండు లక్షలు, బీసీ, ఈబీసీ, మైనార్టీ విద్యార్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.లక్షన్నర, పట్టణాల్లో రూ.రెండు లక్షలు, వికలాంగుల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.లక్ష ఉండాలని విద్యార్థులైతే వారి తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.రెండు లక్షల్లోపు ఉంటేనే అర్హులుగా ఉంటారు. అవే నిబంధనలను ప్రయివేటు స్కూళ్లలో 25 శాతం ప్రవేశాలకు కూడా వర్తింపజేయాలని విద్యాశాఖ అధికారులు ఉన్నారు. ఇంకోవైపు ఐదు కిలోమీటర్ల పరిధిలో ప్రభుత్వ పాఠశాల అందుబాటులో లేకుంటేనే ప్రయివేటు బడుల్లో 25 శాతం ప్రవేశాలు పేద విద్యార్థులకు దక్కుతాయి. ప్రభుత్వ పాఠశాలలో ఒక విద్యార్థికి ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుందో దాన్ని రీయింబర్స్‌మెంట్ కింద చెల్లిస్తుంది. ఇది గుర్తింపు పొందిన ప్రయివేటు పాఠశాలలకు మాత్రమే వర్తిస్తుంది. పంజాబ్, కేరళ, పశ్చిమబెంగాల్, తెలంగాణలో మాత్రమే విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రయివేటు బడుల్లో 25 సీట్లు కల్పించాలన్న నిబంధన అమలు కావడం లేదు. రాష్ట్రంలోనూ ఈ నిబంధనను వచ్చే విద్యాసంవత్సరంలో అమలు చేయనున్నట్టు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.

వృత్తులు బతికితేనే..ఊరికి ఊపిరి

- నీటి బుడగల్లా సర్కారు హామీలు
- కార్పొరేషన్లున్నా..నిధుల కేటాయింపుల్లో నిర్లక్ష్యం
- యాంత్రీకరణ దెబ్బకు కుదేలు
- పట్టణాలకు వలసబాట
- అక్కడా తప్పని అగచాట్లు

నవతెలంగాణతో వృత్తిదారుల సమన్వయకమిటీ కన్వీనర్ ఎంవీ రమణ



రాష్ట్రంలో 25 లక్షల మంది 17 రకాల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అయితే అవి క్రమంగా ఆదరణ కోల్పోతున్నాయి. దీంతో ఊర్లు కళ తప్పుతున్నాయి... 'వృత్తులు బతికితేనే ఊరికి ఊపిరుంటది' అన్న నానుడి నేడు కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తోన్నది. బడుగు, బలహీన వర్గాల వారు వీటి ఆసరాతోనే ఎక్కువగా బతుకు బండి లాగుతారు. ఇతర గ్రామీణ పేదలకు కూడా ఇవి ఆదెరువుగానే ఉంటాయి. ప్రపంచీకరణ, సరళీకరణ నేపథ్యంలో వృత్తులు కొన్ని దెబ్బతింటున్నాయి ఫలితంగా అనేక మంది ఉపాధి కోల్పోతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలాగే కాంగ్రెస్ కూడా వృత్తిదారులకు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదు. వృత్తి చేస్తున్న వారికి ఉపాధి కలిగే విధంగా చర్యలు చేపట్టడం లేదు. రాష్ట్రంలో చేతి వృత్తుల ప్రాతిపదికన 14 కార్పొరేషన్లు, ఫెడరేషన్లు ఉన్నాయి. వీటికి నామమాత్రపు బడ్జెట్ కేటాయింపులు చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుంటున్నది. ఓట్ల కోసం కొన్ని పథకాలు ప్రవేశపెట్టడం తప్ప వారి ఉపాధి మెరుగు పరచటానికి, అభివృద్ధికి చర్యలు తీసుకోవడం లేదు. వృత్తిదారుల సమన్వయ కమిటీ, వాటి సంఘాల ఆధ్వర్యంలో వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై పలు ఆందోళనలు, పోరాటాలు నిర్వహించటం ద్వారా కొన్ని సమస్యలను పరిష్కరించుకున్నాం. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం భవిష్యత్‌లో సమరశీల పోరాటాలకు శ్రీకారం చుట్టబోతున్నా మంటూ వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎంవీ రమణ తెలిపారు. నవతెలంగాణ ప్రతినిధి ఎస్ వెంకన్నకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పైవిషయాలను వివరించారు. ఆ విషయాలు ఆయన మాటల్లోనే..

వృత్తుల స్వభావం

రాష్ట్రంలో ప్రధానంగా మూడు రకాల వృత్తులు చేసే వారున్నారు. ఉత్పత్తి, సేవా, సాంస్కృతిక వృత్తులున్నాయి. ఉత్పత్తి వృత్తులు చేసేవారు నేత, గీత, మత్స్య, గొర్రెలు, మేకల పెంపకం, ఇనుము, కలప, ఇత్తడి, బంగారం, అల్లికలు, దూదేకుల, రాళ్లు కొట్టడం, కుండలు, టైలరింగ్ తదితరాలున్నాయి. సేవా వృత్తుల్లో రజక, క్షౌర తదితరాలు కాగా, సాంస్కృతిక వృత్తుల్లో ఒగ్గు కథ, మందహెచ్చులు, దుబ్బుల కొలుపు, వాయిద్య కళాకారులు, పడపోత్ర, గంగిరెద్దుల, జెట్టి, ఏనూటి తదితరులు నేటికీ గణనీయమైన సంఖ్యలోనే ఉన్నారు.

జీవన విధానం

వీరి జీవనం దుర్భరంగా మారింది. వృత్తుల్లోకి బడా పెట్టుబడిదారులు ప్రవేశించడంతో వారి కింద జీతాలు తీసుకుని పనిచేసే కార్మికులుగా వృత్తిదారులు మారి పోతున్నారు. చేనేత, స్వర్ణకారులు ఆకలి చావులకు, ఆత్మ హత్యలకు గురవుతున్నారు. లిక్కర్, శీతల పానీయాల ధాటికి కల్లుగీత వృత్తి మరింతగా దెబ్బతింటున్నది. రజక, క్షౌర లాంటి సేవా వృత్తులు యాంత్రీకరణ వల్ల తగిన ఆదాయం లేక కుదేలవుతున్నాయి.

పెత్తందారుల చేత కులవివక్ష, అవమానాలు, సాంఘిక బహిష్కరణలకు, దాడులు, దౌర్జన్యాలకు,హత్యలకు గురవుతున్నారు, మత్స్య సంపద ఉత్పత్తికి కావల్సినన్ని జలవనరులు రాష్ట్రంలో ఉన్నాయి. రియల్ ఎస్టేట్, పట్టణీకరణ, పారిశ్రామికీకరణ వల్ల చెరువులు, కుంటలు, జలవనరులు కబ్జాలు కాలుష్యానికి గురవుతున్నాయి, గొర్రెలు, మేకల పెంపకం వృత్తిలోకి పెట్టుబడిదారులు ప్రవేశిస్తున్నారు. వైద్యం, మేత సరిపడా ప్రభుత్వం అందించలేకపోతుంది. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యం తప్పితే మరొకటి కాదు. వడ్డెర, వడ్రంగి, ఇనుము పని, బంగారం, ఇత్తడి, శిల్పాలు చెక్కుట, దూదేకుల, కుమ్మరి, దాసరి, సగర, ఉప్పర, భట్రాజులు, బోయ, పూసల, టైలర్ వీరితో పాటు బ్యాండు, వాయిద్య, ఒగ్గు, మందహెచ్చుల, దుబ్బుల కొలుపు, పడపోత్ర, గంగిరెద్దుల, జెట్టి, ఏనూటి తదితర సాంస్కృతిక వత్తులవారు వత్తిలో బ్రతకలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.

సర్కారు తీరు

సర్కారు తీరు మోసపూరితంగా ఉంది. ఓడ దాటేదాక ఒక మాట, ఓడ దాటినంక మరో మాటలా వ్యవహరిస్తున్నది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ.. ఇప్పుడు గాలి బుడగల్లా పేలి పోతున్నాయి. అందరి అవసరాలను తీర్చి, సంపదను సృష్టించి, సమాజ అభివృద్ధిలో కీలక భూమిక పోషించిన చేతి వృత్తిదారులు నేడు ఆర్థికంగా, సామాజికంగా వెనకబడి పోవడానికి పాలకుల విధానాలే ప్రధానకారణం. ప్రభుత్వం వృత్తి చేసే వారి ఉపాధి భద్రతకు, సామాజిక రక్షణకు, చిత్తశుద్ధితో పనిచేయాలి. సంక్షేమానికి బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలి. కానీ..ఆ పని చేయదు. పేరుకు కార్పొరేషన్లు ఉన్నా..వాటి అవసరానికి తగినన్ని నిధులు కేటాయించదు. కేటాయించినా.. వాటిని ప్రణాళికాబద్ధంగా ఖర్చు చేయదు. ఏ ప్రభుత్వంలోనైనా ఇది రివాజుగా సాగుతున్న వైనం.

సమరశీల పోరాటాలు

కల్లుగీత కార్మికుల ప్రమాదాల నివారణకు సేఫ్టీ కిట్లు, ఇందులో సంఘం పోరాటం ఫలితంగా వీటిని వృత్తిదారులకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నీరా కేఫ్, టాడి కార్పొరేషన్ నుంచి ఆర్థిక సహకారం, డీడీలు కట్టిన వారికి మొదటి విడత గొర్రెల పంపిణీ, మునుగోడు ఎన్నికల సందర్భంగా నగదు బదిలీ, జీవాలకు వైద్యం అందించడం, 312 మంది పశువైద్యులను కొత్తగా నియమించటం, హైనా తుపాను వల్ల చనిపోయిన గొర్రెలకు నష్టపరిహారం ఇప్పిం చడంపై ఇప్పటికే ఆందోళన చేపట్టాం. నాసిరకం చేప పిల్లలు ఇవ్వకుండా చూడడం, సొసైటీలకే నేరుగా బ్రీడ్ కోసం డబ్బు లివ్వాలని డిమాండ్ చేస్తాం. రుణాలు ఇవ్వాలనీ, మార్కెట్ సౌకర్యం కల్పించాలని ఆందోళన చేపట్టబోతున్నాం. రజక వృత్తిదారులకు సంబంధించిన అంశాల్లో ఇప్పటికే కొన్ని సాధించినప్పటికీ, అక్కడక్కడ జీవోలను అమలు చేయటంలో సమస్యలొస్తున్నాయి. సంఘం జోక్యంతో పరిష్కారమవు తున్నాయి. 250 యూనిట్ల లోపు వారికి ఉచిత విద్యుత్, మోడ్రన్ మెకనైజ్డ్. ప్రమాదాలు జరిగిన చోట నష్టపరిహారాన్ని ఇప్పించటంలో రజక వృత్తిదారుల సంఘం క్రియాశీలక పాత్ర పోషించింది. రజకులపై సామాజిక దాడులు, బహిష్కరణలు నిత్యకృత్యంగా ఉన్నాయి. వాటిని అరికట్టడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. చేనేతలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బం దులను ఎదుర్కొంటున్నారు. పోరాడి కొన్ని బకాయిలు సాధిం చుకున్నా..ఇంకా రూ. 300 కోట్ల విలువ చేసే వస్త్రాలు నిల్వ ఉన్నాయి. వాటిని ప్రభుత్వం కొని వివిధ ప్రభుత్వ రంగ సంస్థ లకు సంక్షేమ పథకాల్లో భాగంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తు న్నాం. ఈ రకంగా వృత్తిదారులకు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమాలకు సమాయత్తమవుతున్నాం.



తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్- మహిళా శిశు సంక్షేమ శాఖ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి సీతక్క

మాది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, మహిళా శిశు సంక్షేమ శాఖ క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి సీతక్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తమది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమనీ, ఉద్యోగులు, ప్రభుత్వం వేరు కాదని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో తన చాంబర్‌లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్-మహిళా శిశు సంక్షేమ శాఖ క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. మహిళలకి సత్వర సేవలందించేందుకు అధికారులు ముందుండాలని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఉద్యోగులకు న్యాయబద్ధంగా రావాల్సిన అన్ని సదుపాయాలను కల్పిస్తామని హామీనిచ్చారు. ప్రజా పాలన లక్ష్యాన్ని ప్రజలకు చేరవేయాల్సింది ప్రభుత్వ ఉద్యోగులేనని నొక్కి చెప్పారు. క్యాలెండర్ ఆవిష్కరణలో ఆ అసోసియేషన్ అధ్యక్షుడు అకేశ్వరరావు, సెక్రటరీ షబానా, ఆర్గనైజింగ్ సెక్రటరీ జ్యోత్స్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.

దివ్యాంగ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ సచివాలయంలో తెలంగాణ దివ్యాంగ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్‌ను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. తమ పే స్కేల్ పెరిగిన తర్వాత కూడా దివ్యాంగుల పెన్షన్ తాము పొందిన కారణంగా ఆ మొత్తాన్ని రికవరీ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని మంత్రి సీతక్కకి దివ్యాంగులు విజ్ఞప్తి చేశారు. వెంటనే సెర్ప్ సీఈఓ దివ్యదేవరాజన్‌తో మంత్రి ఫోన్‌లో మాట్లాడి..దివ్యాంగుల నుంచి పెన్షన్ రికవరీని నిలుపుదల చేయాలని ఆదేశించారు.

ఆర్థిక సంబంధాలు, వ్యూహాత్మక సహకారంపై దృష్టి

అమెరికా నూతన విదేశాంగ మంత్రితో జై శంకర్ భేటీ



వాషింగ్టన్ : అమెరికా నూతన విదేశాంగ మంత్రిగా మార్కో రూబియో మంగళ వారం బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా బుధ వారం భారత విదేశాంగ మంత్రి జై శంకర్‌తో ద్వైపాక్షిక సమావేశం జరిపారు. కీలక మైన, కొత్తగా ఆవిర్భవిస్తున్న సాంకేతికతలు, రక్షణ సహ కారం, ఇంధనం, స్వేచ్ఛా, పారదర్శక ఇండో-పసిఫిక్ ప్రాంతం సహా పలు అంశాలపై వారిద్దరు చర్చలు జరిపారు. ఈ మేరకు అమెరికా విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. ఆర్థిక సంబంధాలు, వ్యూహాత్మక సహకారంపై ప్రధానంగా వారు దృష్టి కేంద్రీకరించారు. అంతకుముందు క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశంలో రూబియో పాల్గొన్నారు. ఆర్థిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్ళే విషయంలో భారత్‌తో కలిసి పనిచేయాలని ట్రంప్ ప్రభుత్వం ఆసక్తిగా ఎదురుచూస్తోందని రూబియో చెప్పారు. అలాగే వలసల క్రమబద్ధీకరణపై కూడా తమకు గల ఆందోళనలను పరిష్కరించుకోవాలని చూస్తోందని రూబియో చెప్పారు. సమావేశం ఫోటోలను జై శంకర్ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. పలు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఇరువురం అభిప్రాయాలు పంచుకున్నట్లు తెలిపారు. వ్యూహాత్మక సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు రూబియోతో కలిసి పనిచేయాలనుకుంటున్నట్లు జై శంకర్ చెప్పారు. అంతేకానీ అక్రమ వలసల గురించి ఆయన మాట్లాడినట్లు ప్రస్తావించలేదు.

అమెరికా జాతీయ భద్రతా సలహాదారు మైఖేల్ వాల్ట్‌తో కూడా జై శంకర్ భేటీ అయ్యారు. అంతకుముందు జరిగిన క్వాడ్ విదేశాంగ మంత్రులు సమావేశంలో కూడా పాల్గొన్నారు. బలవంతంగా ప్రస్తుత యథాతథ పరిస్థితిని మార్చాలనుకునే ఏకపక్ష కార్యాచరణను తీవ్రంగా వ్యతిరేకిస్తామని నాలుగు క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రులు స్పష్టం చేశారు. ఈ మేరకు వారొక ప్రకటన జారీ చేశారు.



సాంస్కృతిక ఉద్యమాన్ని మార్పులు చేస్తూ ముందుకెళ్లాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్

'నింగి నిండా ఎర్ర జెండా' పాటల ఆడియో సీడీ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఖమ్మం

సాంస్కృతిక ఉద్యమాన్ని పెను మార్పులు చేస్తూ ముందుకు తీసుకెళ్లాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా ప్రముఖ కవి తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనందాచారి రచించిన పాటల ఆడియో సీడీని బుధవారం ఖమ్మంలోని మంచికంటి ఫంక్షన్ హాల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు నామ లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో పోతినేని సుదర్శన్, ప్రముఖ విద్యావేత్త పి.రవి మారుత్ మాట్లాడారు. దేశ చరిత్రలో ఎర్రజెండా పోషించిన పాత్ర అజరామరమని, అటువంటి ఎర్రజెండా పాటలు ప్రజలకు చేరువ చేసే దానిలో భాగంగా ఆనందాచారి చేసిన ఈ కృషిని అభినందించారు. ఈ కృషి కొంతమేరకే పరిమితమైతే సరిపోదని, కవులు, కళాకారులు మరింతగా కృషి చేయాల్సిన అవసరం ఉందని, ఎర్రజెండా భావజాలాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ప్రముఖ గేయ రచయిత దేవేంద్ర, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 1983లోని ప్రజానాట్యమండలి రూపొందించిన ఎర్రజెండా పాటలు ఆడియో క్యాసెట్ రూపకల్పనలో ఆ క్యాసెట్లో మొదటి పాట అయినటువంటి "అమరవీరులారా జాతీయోధులారా" అనే గీతం ఆనందచారి రాశారని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకూ అనేక పాటలను ప్రజాతంత్ర ఉద్యమానికి అందిస్తూ సాహిత్యంలో కృషి చేస్తూ మరో నాలుగు పాటలు అందించటం అభినందనీయమని అన్నారు. ప్రజా పోరాటాల నుంచి ఉద్భవించిన పాట మాత్రమే ప్రజలను కదిలిస్తుందని, దానికి సాయుధ పోరాటం నుంచి నిన్నటి తెలంగాణ ఉద్యమం వరకు మనం చూడొచ్చని తెలిపారు. అయితే నూతనత్వాన్ని అందిపుచ్చుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని అన్నారు. అనంతరం పాటల సీడీకి సంగీతం అందించిన మ్యూజిక్ డైరెక్టర్ మద్దూరి ఐలుని శాలువా కప్పి అభినందించారు. ఈ పాటల సీడీ రచన కె.ఆనందచారి చేయగా, వేముల ఆనంద్, శశాంక్, సుభాషిణి గీతాలపన చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఎస్ కుమార్, రౌతు రవి, కన్నెగంటి, కట్టుకోజుల రమేష్, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, ఎర్రా శ్రీకాంత్, సీనియర్ నాయకులు ఎం.సుబ్బారావు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణ వెంకటేశ్వరరావు, మాదినేనని రమేష్, వై.విక్రం, బండి రమేష్, ఎర్ర శ్రీనివాసరావు, ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు వేముల సదానంద్, నందిగామ కృష్ణ, లింగయ్య, గోపాల్, ఉపేందర్, మల్లయ్య, ఆంథోనీ, రాజు పాల్గొన్నారు.

లౌకిక శక్తుల ప్రజా ఉద్యమం తక్షణావసరం

(మొదటి పేజీ తరువాయి)

వారికి అప్పనంగా అప్పజెపుతున్నారు. కార్పొరేట్ సంస్థలకు మోడీ సర్కార్ ఊడిగం చేయబట్టే ఎలక్టోరల్ బాండ్ల రూపంలో బీజేపీకి అత్యధిక నిధులొచ్చాయి. వాస్తవంగా ఈ కార్పొరేట్ సంస్థల డబ్బు, మీడియా బలం...ఇలాంటి వాటిని ప్రయోగించటం వల్లే మూడోసారి మోడీ గెలవగలిగారు. లేకపోతే బీజేపీకి మరింత గట్టి దెబ్బ తగిలేది. కార్పొరేట్ శక్తుల ఈ అండకు, ఇప్పుడు మోడీ ప్రతిఫలం ముట్టజెప్పుకుంటున్నారు. ముడుపుల పంపిణీ చేశారంటూ అమెరికా కోర్టులో అదానీపై కేసు నమోదైంది. ఆ రకంగా కన్నంలో దొంగలా ఆయన దొరికినా ఇక్కడ ఏ చర్యలూ లేకుండా మోడీ ప్రభుత్వం చూస్తోందంటే ఈ కార్పొరేట్, కమ్యూనల్ (మతోన్మాదం) బంధం ఎంత గట్టిగా ఉందో అర్థమవుతోంది. ఈ స్నేహం రాబోయే కాలంలో ప్రజలకు, ప్రజాస్వామ్యానికి మరింత ప్రమాదకరంగా పరిణమించబోతోంది. దీన్ని ఎదుర్కోవటాన్ని అఖిల భారత మహాసభల్లో ముఖ్యమైన ఎజెండాగా చర్చిస్తాం.


గత మహాసభల్లో చేసిన తీర్మానాలు, నిర్ణయాలు ఎంతవరకు అమలయ్యాయి?

ఇంతకుముందే చెప్పినట్టు గత మహాసభల్లో మతోన్మాద శక్తులు.. అంటే బీజేపీని బలహీనం చేయటం, ఓడించటం, దీని కోసం దేశంలోను, రాష్ట్రంలోనూ సీపీఐ (ఎం), వామపక్షాలు తమ శక్తి మేరకు ప్రయత్నించాయి. పూర్తి విజయం సాధించామని చెప్పలేం గానీ మా కృషి కొంతమేరకు ఫలించింది. ఇంతకుముందు చెప్పినట్టు బీజేపీ మెజారిటీని తగ్గించగలిగాం. కానీ దాన్ని అధికారంలోకి రాకుండా చేయలేకపోయాం. ఆ పార్టీకి పరాజయం లేదనే వాతావరణాన్ని బద్దలు కొట్టగలగటమనేది పెద్ద విషయమే. ఇందుకు అవసరమైన ప్రతిపక్షాల మధ్య సయోధ్య కుదర్చటంలో, ఇండియా బ్లాక్ లాంటి ప్రతిపక్ష వేదికను ఉనికిలోకి తీసుకురావటంలో సీపీఐ (ఎం) నాయకత్వం ముఖ్య పాత్ర నిర్వహించింది. ఇందులో మా పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి నిర్వహించిన పాత్ర గురించి అందరికీ తెలుసు. అయితే సాధించిన దాన్ని నిలబెట్టుకోవటం కష్టం. సాధారణ ఎన్నికల తర్వాత బీజేపీ, సంఘ పరివార శక్తులు... మరింత కక్షతో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి, తిరిగి బలాన్ని సాధించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. అన్ని రకాల అక్రమాలకు పాల్పడేందుకు సిద్ధమవుతున్నాయి. హర్యానా, మహారాష్ట్ర ఎన్నికలు ఈ కొత్త పరిస్థితిని ఎదుర్కోవటమనేది ప్రస్తుతం ముఖ్యమైన ఎజెండాగా ముందుకు తెచ్చాయి. ఈ మూడేండ్లలో మోడీ దుష్పరిపాలనను ప్రతిఘటించటం పెరిగింది. ఢిల్లీని రైతులు ముట్టడించిన ఉద్యమాన్ని చూశాం. వ్యవసాయ నల్లచట్టాలను అది తిప్పి కొట్టింది. కార్మికవర్గ సమ్మెలు కూడా పెద్ద స్థాయిలో జరిగాయి. లేబర్ కోడ్‌లను పాస్ చేసినా, ఇప్పటి వరకూ అమల్లోకి తేలేకపోయారు. అలాగే ప్రజాస్వామ్యాన్ని కుదించే అనేక చర్యలు కూడా ఈ కాలంలో మందగించాయి. ఇవన్నీ సాను కూలమైన చర్యలుగా ఉన్నాయి. అయితే మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ బెరుకూ లేకుండా మరిన్ని ప్రజావ్యతిరేక చర్యలకు పూనుకుంటున్నారు. ఎంపవర్ కమిటీ ఫర్ అగ్రికల్చర్, మార్కెటింగ్ రిఫార్మ్ అనే పేరిట గతంలో ఉపసంహరించుకున్న నల్లచట్టాలను మరో రూపంలో ముందుకు తెస్తున్నారు. ఇంకా విద్యుత్ ప్రయివేటీకరణ, రేషన్ బియ్యం పథకాన్ని నగదు బదిలీలోకి మార్చేందుకు ప్రయత్నిస్తు న్నారు. వీటన్నింటినీ ప్రతిఘటించేందుకు మళ్లీ ఉద్యమాలు మొదలయ్యే పరిస్థితి వచ్చింది.

తెలుగు రాష్ట్రాల్లోని అధికార, ప్రతిపక్ష పార్టీల వైఖరులు సైతం బీజేపీకి ఉపయోగపడే విధంగానే ఉంటున్నాయనే వాదన వినపడుతోంది. దీన్ని ఎలా చూడొచ్చు...?

తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ బీజేపీని ఎంత ఉధృతంగా ఎండగట్టాలో అంత ఎండగట్టటం లేదనేది వాస్తవం. కానీ కాంగ్రెస్ అనేది ఒక అఖిల భారత పార్టీ. ఎన్ని ఊగిసలాటలున్నా, బీజేపీకి వ్యతిరేకంగా వైఖరి తీసుకుంటుంది. ఇక్కడ సీఎం రేవంత్ వెనుకా ముందూ ఆడినా, మొత్తం కాంగ్రెస్ పార్టీ వైఖరిలో తేడా రాదు. కానీ బీఆర్ఎస్ పరిస్థితి అది కాదు. తెలంగాణలో అది ఏ వైఖరి తీసుకుంటుందో అదే దాని దేశవ్యాప్త వైఖరి అవుతుంది. ఇక్కడ బీఆర్ఎస్...అధికార కాంగ్రెస్ తప్పుడు విధానాలను నిందిస్తే నిందించొచ్చు. కానీ కేంద్రంలో అధికారంలో ఉన్నది బీజేపీ. దాన్ని వదిలేసి, దాని విధానాలను విమర్శించటం మానేసి, కేవలం కాంగ్రెస్ మీదే తన వ్యతిరేతను ఎక్కుపెడితే, సహజంగానే బీజేపీ పట్ల మెతగ్గా ఉందనే భావన కలుగుతుంది. నిజంగా అలాంటి మెతకదనం బీఆర్ఎస్‌కు లేకపోతే ఆ పార్టీ ఆ విషయాన్ని ప్రజల ముందు రుజువు చేసుకోవాలి. ఆ పని చేయకపోవటమనేది ఒక ప్రాంతీయ పార్టీగా దానికే ఎక్కువ నష్టం చేస్తుంది. ఏపీలో పరిస్థితి మరీ విషాదకరం. అక్కడ వామపక్షాలు మినహా మతోన్మాద బీజేపీ శక్తులను ఎదిరించే రాజకీయ పార్టీయే కనిపించటం లేదు. అధికారంలో ఉన్న టీడీపీ ఎన్డీయే కూటమిలోనే చేరింది. జనసేన అధినేత అనుమానాలకు తావులేకుండా కాషాయమే ధరిస్తున్నారు. బీజేపీ, కేంద్రం ఏ నిర్ణయం చేసినా వీరు ఉలుకూ పలుకూ లేకుండా సమర్థిస్తున్నారు. వీహెచ్‌పీ, ఆరెస్సెస్‌లను సంతృప్తి పరిచేందుకు టీడీపీ, జనసేన పోటీలు పడుతున్నాయి. ఈ మధ్య జరిగిన వీహెచ్‌పీ విజయవాడ సమావేశానికి ఏర్పాట్లు చేయటం, జనాన్ని సమీకరించటంలో ఈ పార్టీలే బాధ్యత తీసుకుని పని చేశాయి. బీజేపీతో తమకు రాబోయే ప్రమాదాన్ని ఆ పార్టీలు గమనించటం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో మతోన్మాద శక్తులు వేళ్లూనుకోవటానికి ఈ రెండు ప్రాంతీయ పార్టీలు సారవంతమైన నేలగా పని చేస్తున్నాయి. సీపీఐ (ఎం), వామపక్షాలు ఈ పరిస్థితిని గమనంలో పెట్టుకుని తమ శక్తి మేరకు కృషి చేస్తున్నాయి. ప్రతిపక్షంలోని వైఎస్సార్‌సీపీ కూడా బీజేపీకి సాగిలబడటం కొనసాగిస్తోంది. ఇండియా బ్లాక్‌లో భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్ ఏపీలో నామమాత్రమైంది. ఈ స్థితిలో అక్కడ సెక్యులర్ శక్తులను సమీకరించాల్సిన బాధ్యతలను వామపక్షాలు తీసుకోవాల్సి వచ్చింది.

'ఒకే దేశం- ఒకే ఎన్నిక' అనేది నిరంకుశత్వానికి బాటలు వేయబోతోందని మీరు చెబుతున్నారు, కానీ ఎన్నికల ఖర్చు తగ్గించటానికి, అభివృద్ధి పనులు ఆగిపోకుండా చూడటమే 'జమిలీ' ఎన్నికల ముఖ్య ఉద్దేశమని బీజేపీ చెబుతోంది కదా?



ఇవి 'ఒక దేశం-ఒక ఎన్నిక' కాదు, ఏకకాలపు ఎన్నికలు. ఈ పేరుతో వాస్తవంగా పంచాయతీ నుంచి పార్లమెంటు దాకా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనేది బీజేపీ ఉద్దేశం. ఆ పార్టీ నేతలు చెబుతున్నట్టు ఈ ఏకకాలపు ఎన్నికలనేవి... ఖర్చును తగ్గించలేవు, సమయాన్ని మిగిల్చలేవు, అభివృద్ధికి తోడ్పడలేవు. ఈ వాస్తవాలను అనేక మంది లెక్కలతో సహా రుజువు చేశారు. బీజేపీ చెబుతున్న పై కారణాలు ఒక సాకు మాత్రమే. అధికారాన్ని కేంద్రీకరించటానికి, ఏక పార్టీ నిరంకుశ పాలన తీసుకోవటానికే ఇదంతా. అంతిమంగా ఏకవ్యక్తి నియంతృ త్వాన్ని నెలకొల్పటానికి 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' నినాదాన్ని ముందుకు తెచ్చారు. ఇది మోసపూరిత ప్రయ్నతం. గతంలో వాజ్‌పాయి హయాంలో అధ్యక్ష తరహా పరిపాలన తీసు కొచ్చేందుకు 'రాజ్యాంగ సమీక్ష కమిటీ' పేరుతో ప్రయత్నిం చారు. తీవ్రమైన వ్యతిరేకత రావటంతో ఆ ప్రయత్నాన్ని దాన్ని విరమించుకున్నారు. మళ్లీ ఇప్పుడు జమిలి ఎన్నిక రూపంలో మళ్లీ ప్రయత్నిస్తున్నారు. ఇందుకవసరమైన రాజ్యాంగ సవరణ చేయటానికి రాజ్యసభలో చాలినంత మెజారిటీ లేదని తెలిసి కూడా 129 రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారంటే, ఇందులో రాజకీయ స్వార్థం తప్ప దాంట్లో జయప్రదం అవుతామనే ఉద్దేశం కాదు. ఢిల్లీలో ఎన్నికలు జరుగబోతున్నాయి... ఖర్చు, అభివృద్ధి తదితర మాటలతో ప్రభావితమయ్యే మధ్యతరగతిని ఆకర్షించేందుకే ఇలాంటి ప్రచారాలను సాగిస్తున్నారు. అలాగే బీజేపీని వ్యతిరేకిస్తున్న పార్టీల మధ్య ఈ అంశం ఆధారంగా విబేధాలు సృష్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొన్ని ప్రాంతీయ పార్టీలు...గతంలో దీన్ని వ్యతిరేకించి, ఇప్పుడు తమ అవకాశవాదం కోసం సానుకూలంగా మాట్లాడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ ఈ కోవలోకే వస్తుంది. వైఎస్సార్‌సీపీతోపాటు తెలంగాణలోని బీఆర్ఎస్...బీజేపీతో తలపడటానికి సిద్ధపడకుండా అవకాశవాదంతో వ్యవహరిస్తున్నాయి. ఒకే దేశం-ఒకే ఎన్నిక అనేది మొట్టమొదట ప్రాంతీయ పార్టీలకు నష్టం చేస్తుంది. అయినా మతోన్మాద బీజేపీ, ఎన్డీయేలకు ప్రాంతీయ పార్టీలు భయపడి వ్యవహరిస్తున్నాయి. ఈ వైఖరి అంతిమంగా వాటిని బలహీనం చేస్తుంది. బీజేపీ, కార్పొరేట్ సంస్థలు కూడా ఆశిస్తున్నది ప్రాంతీయ పార్టీలు నాశనం కావటమే.

మణిపూర్‌లో బీజేపీకి జేడీ(యూ) షాక్

మద్దతు ఉపసంహరణ

ఇంఫాల్ : మణిపూర్‌లో బీజేపీ ప్రభుత్వానికి నితీశ్‌కుమార్‌కు చెందిన జనతాదళ్ (యునైటెడ్) షాకిచ్చింది. బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంది. ఈ విషయాన్ని మణిపూర్ జేడీ(యూ) అధ్యక్షులు క్షేత్రిమయున్ బిరేన్ సింగ్ అధికారికంగా ప్రకటించారు. రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లాకు లేఖ ద్వారా ఈ విషయాన్ని తెలిపారు. 'మణిపూర్‌లో బీజేపీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వానికి జనతాదళ్ (యూ) మణిపూర్ యూనిట్ మద్దతు ఇవ్వదు. మా ఏకైక ఎమ్మెల్యే ఎండి అబ్దుల్ నాసిర్‌ను సభలో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా పరిగణిస్తారని ఇందు మూలంగా పునరుద్ఘాటిస్తున్నాం' అని లేఖలో పేర్కొన్నారు. అయితే ఈ ఉపసంహరణతో బీజేపీ ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది లేదు. 60 మంది ఎమ్మెల్యేలు ఉన్న మణిపూర్ అసెంబ్లీలో బీజేపీకి 37 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అలాగే నాగా పీపుల్స్ ఫ్రంట్ నుంచి ఐదుగురు, ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు కూడా బీజేపీకి మద్దతుగా ఉన్నారు.

నవతెలంగాణ

కన్నీళ్లను కారిస్తే కాదు, చమట చుక్కను చిందిస్తే
చరిత్ర రాయగలవని తెలుసుకో - శ్రీశ్రీ

గురువారం 23 జనవరి 2025
www.navatelangana.com

సంపాదకీయం

ఒప్పందాలు.. పొలికేకలు..



ఆకలి కేకలు ఒకచోట.. అన్నపు రాసులు మరోచోట... అన్నాడో కవి. ప్రస్తుతం రాష్ట్రంలోని పరిస్థితులకు సరిగ్గా సరిపోయే వాక్యాలివి. భారీగా పెట్టుబడులను పట్టుకొస్తామంటూ ముఖ్యమంత్రి రేవంతుడు దావోస్‌లో పర్యటిస్తున్నారు. అదే సమయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క... ఒరిస్సాలో పర్యటించి వచ్చారు. గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రుల జాతీయ సమావేశంలో పాల్గొన్న ఆయన... తెలంగాణలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులకు రూ.1.63 లక్షల కోట్లు ఇప్పించాలంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. గనుల రంగంలో సంస్కరణలు తెస్తామంటూ అదే వేదిక మీద నుంచి కిషన్‌రెడ్డి నొక్కి వక్కాణించారు. సరిగ్గా అదే రోజు రాష్ట్రంలోని నాగర్‌కర్నూల్ జిల్లా మైలారంలోని ప్రజలు... తమ ప్రాంతంలోని గుట్ట (తెల్లరాయి నిక్షేపాలు)ను కబళించి, మైనింగ్ జరపటానికి వీల్లేదంటూ ఆందోళనకు దిగటం గమనార్హం. వారిలో ఓ ఇద్దరు ఏకంగా ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు కూడా.

ఈ దృష్టాంతాలన్నింటినీ పరిశీలిస్తే... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు తేటతెల్లమవు తున్నాయి. గతంలో నల్లమల అడవుల్లో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నిరసనలు పెల్లుబికాయి. ఆ సందర్భంగా సీపీఐ(ఎం), ఇతర వామపక్షాలు అక్కడి గిరిజనులకు అండగా నిలిచాయి. ఇప్పుడు కేంద్ర మంత్రి చెబుతున్న 'గనుల సంస్కరణలు' ఏ రకంగా ఉంటాయో ఆయనే చెప్పాలి. ఎందుకంటే రాష్ట్రంలోనే కాదు.. దేశవ్యాప్తంగా పలు గిరిజన ప్రాంతాల్లో మైనింగ్, ఇతరత్రా తవ్వకాలపై ఆందోళనలు కొనసాగాయి. కానీ సహజ వనరులను కార్పొరేట్ కంపెనీలకు యధేచ్ఛగా కట్టబెడుతున్న బీజేపీ... ఆయా సంస్థల ప్రయోజనాల కోసం ఆదివాసీల జీవితాలను ఫణంగా పెడుతున్నది. పర్యావరణానికి, నదీ జలాలకు పెనుముప్పు వాటిల్లుతుందంటూ సామాజికవేత్తలు నెత్తీనోరు బాదుకుంటున్నా వినకుండా కేంద్రం ఇష్టానుసారంగా వ్యవహరిస్తోంది.

దీనిపై పెదవి విప్పని రాష్ట్ర ప్రభుత్వం...మైనింగ్‌కు సంబంధించి క్షేత్రస్థాయిలో పర్యటించేందుకు వెళ్లిన పౌరహక్కుల నేతలను అడ్డుకోవటం శోచనీయం. అంటే కేంద్ర పాపంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా పాలుపంచుకోవాలను కుంటోందా? ఈ విషయమై రేవంత్ సర్కార్ స్పష్టతనివ్వాలి.


మరోవైపు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, వ్యవసాయ కార్మికులకు ఆర్థిక సాయం (ఆత్మీయ భరోసా), ఆసరా పింఛన్ల పెంపునకు సంబంధించి మంగళవారం నుంచి ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో ప్రతీ గ్రామంలోనూ లబ్ధిదారులు బారులు తీరుతున్నారు. ఇది రాష్ట్రంలో గూడు లేని పేదలు, ఆసరా దొరకని వృద్ధులు, పూట గడవని వ్యవసాయ కూలీల గోసకు నిదర్శనం. ప్రతీ ఊర్లోనూ 20 నుంచి 30 మంది లబ్ధిదారులనే ఎంపిక చేసి, మిగతా వారికి మళ్లీ దరఖాస్తు చేసుకోవాలంటూ అధికారులు సూచించటం విడ్డూరం. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది దాటిపోయింది. ప్రభుత్వం ఏర్పాటైన కొద్ది రోజులకే 'ప్రజాపాలన' అంటూ హడావుడి చేసిన సర్కారు... ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, రైతు భరోసా తదితరాల కోసం దరఖాస్తులను స్వీకరించింది. ఇది జరిగి ఏడాది గడిచిన నేపథ్యంలో మళ్లీ ఇప్పుడు దరఖాస్తు చేసుకోవాలని చెప్పటం పేదల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ఠ. ఇవన్నీ కాలయాపన చేసే చర్యలేనంటూ ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు విమర్శిస్తున్న నేపథ్యంలో అర్హులైన పేదలందరికీ పథకాలను చేరువ చేయటం ద్వారా సర్కారు తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి.

ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియంటూ ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు ప్రకటించినప్పటికీ ఆచరణలో అది ఎంతవరకు అమలవుతుందనేది ప్రశ్నార్థకం. దీనిపై ప్రజల్లో ఉన్న అనుమానాలు, అపోహలను ప్రభుత్వం పోగొట్టాలి. అందుకోసం పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసర ముంది. గ్రామాలు, పట్టణాల్లో లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం పెరిగిపోయిందనే ఆరోపణలు వెల్లువెత్తు తున్న దరిమిలా పార్టీలకు అతీతంగా అందరికీ సమన్యాయం చేస్తామన్న భరోసాను కల్పించాలంటూ పేదలు వేడుకుం టున్నారు. దావోస్‌కు వెళ్లి పెట్టుబడులు తేవటం మంచిదే. కానీ చంద్రబాబు కాలం నుంచి ప్రతీ ముఖ్యమంత్రి దావోస్‌కు పయనమవుతున్నారు. ఇన్ని కోట్లు, అన్ని కోట్ల రూపాయలు పెట్టుబడులొస్తున్నాయంటూ ప్రకటిస్తున్నారు. నిజానికి అవన్నీ ఎక్కడికి పోయినాయో ఏలినవారికే తెలియాలి. అంతకంటే ముందు రాష్ట్రంలోని పేదలకు కూడు, గూడు, బట్ట తదితర ప్రాథమిక అవసరాలను తీర్చటం ముఖ్యం. ఈ దిశగా రేవంత్ సర్కార్ దృష్టి సారించాలి.

> రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది దాటిపోయింది. ప్రభుత్వం ఏర్పాటైన కొద్ది రోజులకే 'ప్రజాపాలన' అంటూ హడావుడి చేసిన సర్కారు... ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, రైతు భరోసా తదితరాల కోసం దరఖాస్తులను స్వీకరించింది. ఇది జరిగి ఏడాది గడిచిన నేపథ్యంలో మళ్లీ ఇప్పుడు దరఖాస్తు చేసుకోవాలని చెప్పటం పేదల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ఠ. ఇవన్నీ కాలయాపన చేసే చర్యలేనంటూ ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు విమర్శిస్తున్న నేపథ్యంలో అర్హులైన పేదలందరికీ పథకాలను చేరువ చేయటం ద్వారా సర్కారు తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి.

"డిస్మాంటిలింగ్ సావర్కర్స్ మిత్స్"

భారతదేశ చరిత్రతోపాటు సావర్కర్ గురించి ప్రచారంలోవున్న కట్టుకథలపై కేంద్ర మాజీ మంత్రి, ఆర్థికవేత్త, జర్నలిస్ట్, సుప్రసిద్ధ రచయిత అయిన అరుణ్‌శౌరి రచించిన 'ద న్యూ ఐకాన్' అనే గ్రంథాన్ని ఈ నెల 30 నుంచి మార్కెట్‌లో అందుబాటులోకి రానుంది. హిందూ త్వ సిద్ధాంతకారుడు, సమకాలీన భారత రాజకీయాల్లో అత్యంత వివాదాస్పద వ్యక్తిగా భావించబడుతున్న వినాయక్ దామోదర్ సావర్కర్ జీవితం, భావజాలం, వారసత్వాలను ఈ పుస్తకం "విమర్శనాత్మకంగా విశ్లేషిస్తుంది". ఎందుకంటే, పుస్తక రచయిత అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలో (1998-2004) అరుణ్ శౌరిమంత్రిగా పనిచేశారు. ఆ కాలంలో ఆయన ప్రముఖ హిందూ జాతీయవాద మేధావిగా పేరొందారు. సావర్కర్ వారసత్వాన్ని, ఆయన



వాదనలను, ఆదేశాలను చారిత్రక ఆధారాలతో సరిపోల్చడం ద్వారా "ద న్యూ ఐకాన్"లో పద్మభూషణ్ అవార్డు గ్రహీత అయిన అరుణ్‌శౌరి విశ్లేషిస్తారు. సావర్కర్ ఒక వివాదాస్పద వ్యక్తిగా మిగిలిపోయాడు. తన"హిందూ-మెజారిటీ దేశం" దృక్పథాన్ని హిందూత్వను సమర్థించే మితవాదులు చాలామంది గౌరవిస్తారు. అయితే 'మినహాయింపు లేక ఎక్స్ క్లూషనరీ' రాజకీయాలను సమర్థించినందుకు ఆయన తీవ్ర విమర్శకు గురయ్యారు. శౌరి తన గ్రంథంలో పొందుపరిచిన విమర్శలు తీవ్రమైన చర్చలకు దారితీసే అవకాశం ఉంది. ఎందుకంటే వ్యవస్థీకృత మతం, హిందూ మితవాద భావజాలంతో సహా రాజకీయ సిద్ధాంతాలను సవాలు చేయడంలో పేరుగాంచిన వ్యక్తి నుండి వచ్చిన విమర్శలవి. సమకాలిన రికార్డులు, నిఘా నివేదికలు, జీవిత చరిత్రలు, ప్రాచీనపత్ర భాండాగారాల తో(ఆర్కైవ్స్) సహా "550కి పైగా వనరుల" ఆధారంగా, భారతీయ చరిత్ర, హిందూ అస్తిత్వాల గురించే కాకుండా సావర్కర్ ప్రవచించిన తన స్వీయ కట్టుకథలను కూడా ఒక క్రమపద్ధతిలో ఈ పుస్తకం కూల్చివేస్తుందని శౌరీ చెప్పిన విషయం."ఈ వక్కాణింపులు, వాదనలు అస్సలు పరిశీలనకు నిలవజాలవు. సావర్కర్ మన గురించి, మన చరిత్ర గురించి లేదా నిజానికి తన గురించి తాను సృష్టించిన కట్టుకథలు కచ్చితంగా పరీక్షకు నిలువవు. సావర్కర్ ఆదేశాలను మనం స్వీకరించినట్టయితే హిందూత్వ రాజ్యం తాను నిందించే 'ఇస్లామిక్' రాజ్యంగా మారుతుందని అరుణ్ శౌరి ఈ గ్రంథంలో వివరించాడు. మన సమాజం ద్వేషంతో నిండిపోతుంది. ప్రతీకారం, ఆయన మాటల్లో చెప్పాలంటే "అతి క్రూరత్వం", దానితో పాటు వచ్చేవన్నీ నియమాలు అవుతాయి" అని శౌరి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. "అటువంటి పరిస్థితి నుంచి బయటపడటానికి సంభాషణ లేక ప్రవచనం ఒక సాధనంగా ఉంటుంది. 'మహాకారణం' పేరుతో ఉద్దేశపూర్వకంగా వ్యాపింప జేసే అసత్యాల తాకిడికి అది ముక్కలయి ఉండేదే. ఒక్కమాటలో చెప్పాలంటే, హిందూమతం విపరీత పోకడలకు నెలవయ్యేది. భారతదేశం పాకిస్థాన్‌గా మారే మార్గంలో పయనించి ఉండేది".

(ది వైర్ తెలుగు.ఇన్ సౌజన్యంతో)
అనువాదం: నెల్లూరు నరసింహారావు

సామ్రాజ్యవాదం - వాణిజ్య వైరం



ప్రభాత్ పట్నాయక్

అమెరికా నాయకత్వంలోని సామ్రాజ్య వాద దేశాలు ఏకపక్షంగా ఇతర దేశాలపై విధించే ఆంక్షలకు ఐరాస నుండి ఎటువంటి ఆమోద ముద్రా లేదు. తమ చెప్పుచేతల్లో మెలగడానికి నిరాకరించే సాహసానికి ఒడిగట్టినందుకు ప్రపంచంలో మూడోవంతు దేశాల మీద ఇప్పటివరకూ ఏదో ఒక విధమైన ఆంక్షలను విధించినట్టు ఒక అంచనా. పశ్చిమ దేశాల్లోని ఆర్థిక సంస్థల్లో ఆయా దేశాలు పెట్టిన పెట్టుబడులను స్తంభింపజేయడం ఆ ఆంక్షలలోని ఒక భాగం. ఇరాన్, క్యూబా, ఉత్తర కొరియా వంటి దేశాల విషయంలో ఇదే జరుగుతోంది. ఇటీవల రష్యా కూడా వాటితో పాటు ఈ తరహా ఆంక్షలకు గురైంది. ఈ విధంగా సంపదను స్తంభింపజేయడం పెట్టుబడిదారీ సూత్రాలకే విరుద్ధం. అది కేవలం అంతర్జాతీయ దారిదోపిడీ మాత్రమే. కానీ సామ్రాజ్యవాద దేశాలకు ఇటువంటి చర్యలు చేపట్టడంలో ఎటువంటి ఊగిసలాటలూ ఉండవు. పుండుమీద కారం జల్లినట్టు, ఇటీవల ఉక్రెయిన్ యుద్ధం సందర్భంగా స్తంభింప జేసిన రష్యన్ పెట్టుబడుల మీద వచ్చిన వడ్డీని ఆ రష్యామీద ఉక్రెయిన్ సాగిస్తున్న యుద్ధానికే ఆర్థిక తోడ్పాటుగా అమెరికా అందించింది.

ఇంకోవైపు నయా ఉదారవాద విధానాలను మూడవ ప్రపంచ దేశాల మీద అదే పనిగా రుద్దుతున్నారు. అదంతా ఆ దేశాల మంచికేనని మోసపుచ్చే విధంగా చెప్తున్నారు. అంతర్జాతీయ వ్యాపారం మీద ఎటువంటి షర తులూ, ఆంక్షలూ విధించకూడదన్నది ఆ విధానాల్లో ఒక భాగం. కానీ, అమెరికా తన వంతుకు వచ్చేసరికి మాత్రం అందుకు భిన్నంగా ఆంక్షలు విధించడానికి పూనుకుంది. తయ దేశంలో ఉపాధి అవకాశాలను పెంచుకోడానికి, వాణిజ్యలోటును తగ్గించుకోడానికి ఈ విధంగా చేస్తోంది. ఇతర దేశాలు మాత్రం ఆ విధంగా చేయడానికి వీలులేదని కన్నెర్ర చేస్తుంది. అమెరికా అనుసరించే ఈ రక్షణాత్మక విధానం ప్రధానంగా చైనాను లక్ష్యంగా చేసుకుంది. ఇప్పుడు ఆ చర్యలను మరింత కఠినంగా అమలు చేయబోతున్నట్టు ట్రంప్ ప్రకటించాడు. చైనా నుండి వచ్చే దిగుమతులపై ఇప్పుడున్న సుంకాలకు తోడు అదనంగా మరో పదిశాతం సుంకాన్ని విధించనున్నట్టు ప్రతిపాదించాడు. చైనా నుండి అవాంఛనీయమైన ఔషధాలు దిగుమతి అవుతున్నాయని, అటువంటి సరుకులు రాకుండా చర్యలు తీసుకుంటామని చైనా నాయకులు హామీ ఇచ్చినా దాన్ని నిలుపుకోలేకపోయారని, అందుకే అదనపు సుంకాన్ని విధిస్తున్నామని ట్రంప్ తన చర్యను సమర్థించుకుంటున్నాడు.

తాను ఏమనుకుంటే అది చేయగలనని అమెరికన్ సామ్రాజ్యవాదం భావిస్తోంది. తాను ఏం చేస్తే అదే చట్టం అన్నట్టు ఉంది. పెట్టుబడిదారీ వ్యవస్థ సూత్రాలనే తాను ఉల్లంఘించినా, తక్కిన దేశాలు ఏ సూత్రాలను పాటించాలో నిర్దేశించే తాను అవే సూత్రాలను ఉల్లంఘించినా అమెరికా లెక్కచేయదు. అయితే, ఈ ఏకపక్ష ధోరణి ఇప్పుడు తీవ్ర సవాలును ఎదుర్కుంటోంది. ఇంకా చెప్పాలంటే కుక్కకాటుకి చెప్పు దెబ్బ అన్న పరిస్థితిని అమెరికా చవిచూస్తోంది.

సెమి కండక్టర్ల తయారీకి సంబంధించిన టెక్నాలజీని చైనాకు ఎగుమతి చేయకూడదని అమెరికా నిషేధిం చింది. దానికి ప్రతిస్పందనగా చైనా యాంటిమొనీ అనే లోహాన్ని అమెరికాకు ఎగుమతి చేయకుండా నిషేధించింది (ఈ యాంటిమొనీని వివిధ "భద్రతా" సంబంధిత కార్యకలాపాల్లో వినియోగిస్తారు.). దానివలన అమెరికాలో యాంటిమొనీ ధర విపరీతంగా పెరిగింది. ఇటీవల తాము అమెరికా నుండి ముడిచమురు కొనుగోలును మొత్తంగా ఆపేస్తున్నామని చైనా ప్రకటించింది. ఇది అమెరికాకు పెద్ద దెబ్బ. ఇప్పటికే అమెరికన్ చమురు దిగుమతులను చైనా తగ్గించుకుంటూ వస్తోంది. 2023లో 15.06 కోట్ల బ్యారెళ్ల ముడిచమురును దిగుమతి చేసుకుంటే దాన్ని 2024లో 8.19 కోట్ల బ్యారెళ్లకు తగ్గించుకుంది. అంటే 46 శాతం తగ్గింది. అమెరికా నుండి ముడిచమురును కొనుగోలు చేసే దేశాల్లో రెండవ అతి పెద్ద కొనుగోలుదారుగా ఉండిన చైనా ఇప్పుడు ఆరవ స్థానానికి తగ్గింది. ఇప్పుడు



పూర్తిగా ఆ దిగుమతులను అమెరికా నుండి నిలిపివేయబోతోంది.

ట్రంప్ హయాంలో అమెరికా ప్రపంచంలోనే అతి పెద్ద ముడి చమురు ఉత్పత్తిదారుగా, ఎగుమతిదారుగా తయారైంది. రష్యా నుండి యూరోపియన్ దేశాలు సహజ వాయువును దిగుమతి చేసుకోడానికి నిర్మించిన 'నార్డ్ స్ట్రీమ్' గ్యాస్ పైప్ లైన్‌ను 2022లో పేల్చివేయడం వెనుక సిఐఎ హస్తం ఉందని అమెరికన్ పాత్రికేయుడు సైమోర్ హెర్ష్ బలంగా వాదిస్తున్నాడు. అలా పేల్చివేయడం ద్వారా యూరప్ దేశాలు రష్యా నుండి దిగుమతి చేసుకునే బదులు అమెరికా మీద ఆధారపడవలసి వస్తుందన్నదే అమెరికా వ్యూహం. ఆ తర్వాత వాస్తవంగా అదే జరిగింది. కాని ఇప్పుడు చైనా అమెరికా నుండి చమురు కొనుగోలును నిషేధిస్తే అమెరికా కొత్త కొనుగోలుదారులను వెతుక్కో వలసి వస్తుంది. అమెరికా నుండి ముడిచమురు దిగుమతులను నిలిపి వేయాలని చైనా నిర్ణయించడం కేవలం ఒక తక్షణ వాణిజ్య ప్రతీకారచర్య మాత్రమే కాదు. అమెరికా మీద ఇంధన అవసరాల కోసం ఆధారపడే స్థితి నుండి బయట పడాలన్న ఆలోచన కూడా ఉంది. అలా ఆధారపడే స్థితి కొనసాగితే భవిష్యత్తులో అమెరికా ఎప్పుడైనా చైనాను బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది.

అమెరికా నుండి వచ్చే ముడిచమురు దిగుమతులను నిలిపివేస్తే అప్పుడు చైనా ఇంధన అవసరాలు ఎలా తీరుతాయి? దీన్ని పరిష్కరించడానికి రష్యా నుండి, ఇరాన్ నుండి, వెనిజులా నుండి ముడి చమురు దిగుమతులను పెంచుకోవాలని చైనా నిర్ణయించింది. ఈ మూడు దేశాలూ అమెరికా దాడులకు లక్ష్యంగా ఉన్న దేశాలే. అవన్నీ అమె రికా ఆంక్షలను ఎదుర్కొంటున్నాయి. ఆంక్షల కారణంగా ఆ దేశాల నుండి ఎగుమతి అయ్యే ముడిచమురు ప్రస్తుతానికి చౌకగా దొరుకుతోంది. రష్యా నుండి ముడి చమురు కొనుగోలును పెంచితే అటు అమెరికా మీద ఆధారపడడమూ తగ్గుతుంది, ఇటు చౌకగా చమురు కూడా లభిస్తుంది. ఇది రెండు విధాలా చైనాకు ప్రయోజనకరమే.

దానికి భిన్నంగా ట్రంప్ యూరప్ మార్కెట్‌ను చేజిక్కించుకుని సాధించిన "విజయానికి" బదులు చైనా మార్కెట్‌ను కోల్పోయాడు. దానితోబాటు చైనాను ఒత్తిడి చేయగల శక్తి కూడా తగ్గిపోయింది.

చైనా అనుసరిస్తున్న ఈ వైఖరి పట్ల ట్రంప్ చాలా ఆగ్రహంతో ఉన్నాడు. చైనా అమెరికాతో వాణిజ్య యుద్ధానికి దిగుతోందని ఆరోపిస్తున్నాడు అయితే, అమెరికాయే ఈ వాణిజ్య యుద్ధాన్ని ప్రారంభించింది అన్నది వాస్తవం. దానికి ప్రతిస్పందనగా చైనా రక్షణాత్మక చర్యలు చేపట్టింది. ఇంతకాలమూ నిస్సహాయంగా ఉండే బడుగు దేశాలను బెదరగొట్టడానికి, వాటిని తనకు అనుగుణంగా లొంగదీసుకోడానికి అమెరికా అనుసరిస్తున్న ఆంక్షల వ్యూహానికి భిన్నమైన దిశగా అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలు ఇప్పుడు మొదలయ్యాయి. ఇవి అమెరికన్ సామ్రాజ్య వాద ఆధిపత్యాన్ని బలహీనపరుస్తాయి. చాలా పరిమితమైన, వేళ్లమీద లెక్కించగల సంఖ్యలో ఉండే దేశాల మీద ఆంక్షలు విధించినంతకాలమూ ఆ ఆంక్షలు చాలా బలంగా ప్రభావం చూపగలిగాయి. ఆ దేశాలను లొంగదీసు కోడానికి తోడ్పడ్డాయి. కాని ఎప్పుడైతే అమెరికా ఆంక్షలకు గురయ్యే దేశాల సంఖ్య బాగా పెరిగిపోయిందో, అప్పుడు ఆ విధంగా ఆంక్షలకు గురైన దేశాల నడుమ ప్రత్యామ్నాయ వాణిజ్య ఏర్పాట్లకు ప్రాతిపదిక ఏర్పడింది. ప్రపంచంలోని దేశాలలో మూడోవంతు దేశాలు గనుక అమెరికన్ ఆంక్షలకు గురైతే ఆ దేశాలు తమ నడుమ కుదుర్చుకునే ప్రత్యా మ్నాయ ఒప్పందాలు అమెరికన్ ఆధిపత్యాన్ని కుదిపివేయగలుగుతాయి.

ఈ పరిణామాల ప్రభావం అమెరికన్ డాలర్ మీద కూడా పడుతుంది. చైనా చమురు దిగుమతి చేసు కోబోయే ప్రధాన దేశాల్లో రష్యా, ఇరాన్ ఇప్పటికే బ్రిక్స్ కూటమిలో ఉన్నాయి. ఇక మూడో దేశం వెనిజులా కూడా ఆ కూటమిలో చేరడానికి తయారుగా ఉంది. అంటే బ్రిక్స్ భాగస్వామ్య దేశాల నడుమ వాణిజ్యం పెరుగుతుంది అన్న మాట. ఈ వాణిజ్యం డాలర్ మాధ్యమంలో జరగవలసిన అవసరమేమీలేదు. ఇప్పటికి ఇంకా ఒక ప్రత్యామ్నాయ కరెన్సీ ఏది అన్న విషయంలో ఒక నిర్ణయం ఏదీ జరగలేదు. కానీ, బ్రిక్స్ దేశాల నడుమ జరిగే వాణిజ్యంలో డాలర్‌కు ఏ పెత్తనమూ ఉండదన్నది మాత్రం స్పష్టం. ఇటీవల కజన్‌లో జరిగిన బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సమావేశపు సందేశమిదే.

చమురు దిగుమతికి ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసుకున్న క్రమంలో నుంచే డాలర్‌కు ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసుకునే క్రమం కూడా మొదలౌతుంది. అమాంతంగా ఒక్కసారి డాలర్ పెత్తనం అదృశ్యం అయిపోదు. కాని దాని ఆధిపత్యం దెబ్బ తినే దిశగా పరిణామాలు మొదలయ్యాయని ఖచ్చితంగా చెప్పవచ్చు.

ఇది సామ్రాజ్యవాద పెత్తనం నుండి విముక్తి పొందేందుకు అవకాశాలను పెంచే పరిణామమని చెప్పవచ్చు. మూడో ప్రపంచ దేశాలను తన గుప్పెట్లో ఇరికించుకున్న నయా ఉదారవాద వ్యవస్థ ఇంక ముందుకు పోగలిగిన పరిస్థితి లేదు. దాని ముందు దారి మూసుకుపోయింది. దాని ఫలితంగా శ్రామిక ప్రజలు అనుభవించే కష్టాలు మిక్కుటమౌతున్నాయి. ఈ నయా ఉదారవాద వ్యవస్థ చట్రం పరిధి లోపటే ప్రస్తుత సంక్షోభానికి పరిష్కారం అనేది లభించదు అన్నది స్పష్టం. అయితే, ఈ చట్రాన్ని బద్దలుగొట్టుకుని బయటపడే క్రమం కూడా కష్టాలమయమే. నయా ఉదారవాద విధానాల వలన ప్రస్తుతం ఎక్కువగా ఎవరు బాధితులుగా ఉన్నారో వారే ఆ చట్రం నుండి బయటపడే క్రమంలో కూడా ఎక్కువ బాధలను ఎదుర్కోవలసి వస్తుంది.

ఉదాహరణకు: ఏ మూడవ ప్రపంచ దేశమైనా నయా ఉదారవాద చట్రాన్నుంచి బయటపడి ప్రజలకు అనుకూలంగా ఆర్థిక వ్యవస్థను నిర్వహించాలని నిర్ణయించిందనుకుందాం. అప్పుడు ఆ దేశంలోని పెట్టుబడులు వెంటనే బయటకు తరలిపోతాయి. అలా పెట్టుబడులు బయటకు తరలిపోకుండా ఆంక్షలు విధించారనుకుందాం. అప్పుడు బయటనుండి ఆ దేశానికి వచ్చే పెట్టుబడుల ప్రవాహం నిలిచిపోతుంది. అనతి కాలంలోనే ఆ దేశపు వాణిజ్య లోటు పెరిగిపోతుంది. అలా జరగకుండా ఉండాలంటే ఆ దేశం ఎగుమతుల, దిగుమతుల మీద కూడా నియంత్రణ విధించాలి. దానివలన దేశంలో ప్రజలకు కావలసిన వస్తువులకు కొరత ఏర్పడుతుంది. వాటి ధరలు పెరుగుతాయి. అప్పుడు ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుంది. నయా ఉదారవాద చట్రం నుండి బయటపడడానికి ఒక దేశం చేసే ప్రయత్నాలు ఆ మార్పు జరిగే క్రమంలో ప్రజలను ఈ మాదిరిగా కష్టాలకు గురిచేస్తాయి.

అయితే, డాలర్‌కు ప్రత్యామ్నాయంగా ఏదైనా ఏర్పాటు గనుక జరిగితే ఈ కష్టాలు చాలా మేరకు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆ యా దేశాల నడుమ జరిగే ద్వైపాక్షిక వ్యాపార ఒప్పందాలు ఇందుకు దోహదం చేస్తాయి. సోవియట్ యూనియన్ ఉనికిలో ఉన్న కాలంలో చాలా దేశాలతో అది ఇటువంటి ఒప్పందాలను కుదుర్చుకునేది. ఆ ఒప్పందాలు ఉభయ దేశాలకూ ప్రయోజనకరంగా ఉండేవి. ఇప్పుడు అటువంటి ఒప్పందాలకు, నయా ఉదారవాద చట్రాన్ని బద్దలుగొట్టుకుని బయటపడడానికి అవకాశాలు పెరుగుతున్నాయి. చైనా తన ముడిచమురు దిగుమతుల కోసం చేసుకుంటున్న ప్రత్యామ్నాయ ఏర్పాట్లు అటువంటి అవకాశాల పెరుగుదలకు సంకేతం.

(స్వేచ్ఛానుసరణ)

> మూడో ప్రపంచ దేశాలను తన గుప్పెట్లో ఇరికించుకున్న నయా ఉదారవాద వ్యవస్థ ఇంక ముందుకు పోగలిగిన పరిస్థితి లేదు. దాని ముందు దారి మూసుకుపోయింది. దాని ఫలితంగా శ్రామిక ప్రజలు అనుభవించే కష్టాలు మిక్కుటమౌతున్నాయి. ఈ నయా ఉదారవాద వ్యవస్థ చట్రం పరిధి లోపటే ప్రస్తుత సంక్షోభానికి పరిష్కారం అనేది లభించదు అన్నది స్పష్టం. అయితే, ఈ చట్రాన్ని బద్దలుగొట్టుకుని బయటపడే క్రమం కూడా కష్టాలమయమే. నయా ఉదారవాద విధానాల వలన ప్రస్తుతం ఎక్కువగా ఎవరు బాధితులుగా ఉన్నారో వారే ఆ చట్రం నుండి బయటపడే క్రమంలో కూడా ఎక్కువ బాధలను ఎదుర్కోవలసి వస్తుంది.

కమ్యూనిస్టులే దేశానికి దిక్సూచి


జూలకంటి రంగారెడ్డి
9490098349

దేశంలో కమ్యూనిస్టు పార్టీల బలాబలాల సమీక్షలో సీట్ల సంఖ్య, ఓట్ల శాతాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకుని వామపక్ష పార్టీలు బలహీనపడ్డాయని, కమ్యూనిస్టు వ్యతిరేకులు ఎక్కాల లెక్కలు చెబుతున్నారు. 2024 పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, తమ పార్టీకి నాలుగువందల సీట్లు దాటుతాయని మైండ్‌గేమ్ ఆడింది. ఈ ఎన్నికల్లో వామపక్ష పార్టీలు ఇండియా కూటమికి అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం వల్ల బీజేపీ కూటమికి వెన్నులో వణుకు పుట్టింది. కమ్యూని స్టులు బలహీనంగా ఉంటే వామపక్ష పార్టీల విధానం మీద వెర్రెత్తినట్టు బీజేపీ ఎందుకు ప్రచారం చేసిందో అర్థం చేసుకోవాలి. హిందూ ప్రజలందరికీ తామే ఏకైక ప్రతినిధుల మన్నట్టు బీజేపీ, సంఘ్ పరివార్ శక్తులు ఆధ్యాత్మికతను, పరిపాలనను కలగాపులగం చేసి మతోన్మాద రాజకీయాలతో దేశ సమగ్రతకు తూట్లు పొడుస్తున్న ది. మత మౌఢ్యాన్ని వ్యతిరేకిస్తూనే ఆధ్యాత్మికత అనేది ప్రజల వ్యక్తిగత విశ్వాసమని కమ్యూనిస్టు పార్టీలు భావిస్తు న్నాయి. కానీ, మతోన్మాద రాజకీయాలతో అధికారం చేజిక్కించుకున్న బీజేపీ దేశ ఆర్థిక స్వావలంబనను గుత్త పెట్టుబడిదారులకు కట్టబెట్టే ఎజెండాతో కమ్యూనిస్టుల మీద విషప్రచారం సాగిస్తున్నది.

పాలకుల దోపిడీపీడనలతో నలిగిపోతున్న ప్రజలు ఆశ్రిత పెట్టుబడిదారీ, నిరంకుశ పాలకవర్గాలను ప్రజలు తిరస్కరిస్తున్న పరిస్థితి నేడు మన కండ్ల ముందు కనిపిస్తున్నది. ప్రపంచంలోని అనేక దేశాల్లో ఈమార్పు మొదలైంది. పొరుగున ఉన్న శ్రీలంకలో జనతా విముక్తి పెర మున కూటమి అధికారంలోకి వచ్చింది. గతంలో మూడు శాతం ఓట్లు మాత్రమే సాధించిన ఆ కూటమి అధ్యక్ష ఎన్నికలతో పాటు పార్లమెంట్ ఎన్నికల్లో కూడా విజయం సాధించింది. కెన్యాలో అభ్యుదయ శక్తులు నిరంకుశ పాలక పార్టీని గద్దెదించాయి. అలాగే పెరూ, వెనిజులా, బ్రెజిల్‌లో వామపక్ష శక్తులు ఎన్నికల్లో విజయం సాధించాయి. నేపాల్‌లో తిరిగి కమ్యూనిస్టు పార్టీల ఐక్య సంఘటన ప్రభుత్వం ఏర్పడింది. ఫ్రాన్స్ లో వామపక్ష పార్టీలు బలమైన శక్తిగా గెలుపొందాయి. ఈ మార్పును పసిగట్టని బీజేపీ ప్రజల్ని నిరంతరం ఏమార్చే ప్రయత్నమే చేస్తున్నది.

2024 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అరిచి గీపెట్టినా నాలుగువందల సీట్లు కాదు గదా 2019లో వచ్చిన మూడువందల సీట్లను సమీపించలేకపోయింది. 240 సీట్లు గెలిచి జనతా దళ్ (యునైటెడ్),టీడీపీ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో వామపక్ష పార్టీలు అంకెల్లో భారీ విజయాన్ని నమోదు చేసుకోలేకపోయినా, బీజేపీ కూటమిని ప్రభావంతంగా వెనక్కికొట్టింది. ఇలాంటి పరిస్థితిని ఊహించే బీజేపీ దాని అనుబంధ సంఘాలు వామపక్ష శక్తుల మీద గోబెల్స్ ప్రచారానికి దిగాయి. కుల, మత, ధన ప్రాబల్యం నెలకొన్న ఎన్నికల రాజకీయాల్లో కమ్యూనిస్టుల ప్రభావాన్ని ఓట్లు, సీట్ల సంఖ్యతో మాత్రమే లెక్కించడం సరికాదు. నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా తెలంగాణలో జరిగిన సాయుధ రైతాంగ పోరాటం, పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాల్లో జరిగిన రైతాంగ పోరాటాల వల్లనే వెట్టిచాకిరీ నిర్మూలన, భూ సంస్కరణల చట్టం అమల్లోకి వచ్చింది. శ్రామిక ప్రజల మెరుగైన జీవనం కోసం ఏర్పాటైన అనేక చట్టాలకు కమ్యూనిస్టు పార్టీల పోరాటమే కారణమన్నది ప్రజల మనసుల నుంచి ఎవరూ చెరిపేయలేరు. ఎందుకంటే, అధికారం ఉన్నా, లేకున్నా, నిరంతరం ప్రజల మేలు కోసం ఆలోచించేది కమ్యూనిస్టు పార్టీలే కాబట్టి.

నేడు దేశ అభివృద్ధికి స్వయం పోషకానికి కీలకమైన అనేక ప్రభుత్వరంగసంస్థలను బీజేపీ కూటమి తమకు అండగా ఉన్న ప్రయి వేటు పెట్టుబడిదారులకు అప్పగించడంతోపాటు ప్రభుత్వరంగ బ్యాంకులు రుణాలు మంజూరు చేయించింది. ఆయా పారిశ్రామిక వేత్తలకు సబ్సిడీలతో పాటు, రైటాఫ్ (తిరిగిరాని రుణాల) కింద వేల కోట్ల రూపాయల పరోక్ష రుణమాఫీ చేసింది. ప్రభుత్వరంగ సంస్థలను సజావుగా నడిపించడానికి మాత్రం రుణాలు, నిధులందించకుండా ప్రభుత్వం, పెట్టుబడిదారీ అనుకూల విధానాలను కొనసాగిస్తున్నది. ఈ క్రమంలోనే 2014 వరకు అట్టడుగున ఉన్న పారిశ్రామికవేత్త అదానీ ప్రపంచ కుబేరుడిగా ఎదిగిన పరిస్థితి ఉంది. బ్యాంకుల నుంచి రుణాలు పొందే విష యంలో అదానీ గ్రూప్ వ్యాపార లెక్కల్లో ఎన్నెన్ని అవకతవకలకు పాల్పడిందో దేశ విదేశీ సమాచార సాధనాలు ఇప్పటికే వెల్లడించాయి.

బీజేపీ కూటమి ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారం చేజిక్కించుకున్నప్పటికీ, శాస్త్ర సాంకేతిక రంగాల్లో కొత్తగా ఎలాంటి ఆవిష్కరణలు లేవు. ప్రభుత్వ రంగంలో నూతన సంస్థలను నెలకొల్పలేదు. విద్యా వైద్య, ఆరోగ్య సంక్షేమ రంగాల్లో మాటలకే పరిమితమైంది. రుణభారం గత యాభైఏండ్ల కంటే భారీగా పెరిగిపోయింది. 2014లో మోడీ ప్రధాని కావడానికి ముందు డాలర్ రేట్ రూపాయి మారకం విలువ 59 రూపాయలుగా ఉంది. 2014 పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బీజేపీ ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ రూపాయి విలువ డాలర్‌తో దిగ జారిందని, తాము రూపాయి విలువను బలోపేతం చేస్తామని ఢంకా బజాయించి చెప్పింది. పెట్రోల్ ధరను 35 రూపాయలకి దించుతామని చెప్పుకుంది. ఇవాళ డాలర్‌తో రూపాయ మరీ బక్కచిక్కి 86.48 రూపా యలకు పడిపోయింది. దేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా సంక్షోభం లోకి కూరుకుపోయే ప్రమాదకర పరిస్థితి ఏర్పడింది.

బడా పారిశ్రామిక వేత్తలకు అనుకూల విధానాలు అనుసరించడం ద్వారా దేశంలో సంపద మొత్తం కొద్దిమంది దగ్గర పోగుపడింది. తొంభై శాతం ప్రజల జీవన పరిస్థితి దిగజారిపోయింది. విద్యా, ఆరోగ్య సంక్షేమ కోసం ప్రజల ఆదాయాలు సరిపోని స్థితి ఏర్పడింది.రైతులను అదానీ లాంటి బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు పరాధీనం చేసేందుకు, వెనక్కి తీసుకున్న మూడు వ్యవసాయ చట్టాలను మళ్లీ తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనివల్ల రైతాంగం నష్టపోవడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పెరిగి ప్రజల కొనుగోలు శక్తి ప్రమాదంలో పడుతుంది. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు క్షీణిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ రంగంలో ఏర్పడిన మార్పుల వలన లక్షలాది మంది ఉద్యోగాలు పోతున్నాయి. దీనికితోడు కంపెనీలు వారానికి 70, 80 గంటలు పనిచేయాలని యాజమాన్యాలు ప్రకటనలు చేస్తున్నాయి.బీజేపీ ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పించినట్టు చెప్పుకుంటున్నప్పటికీ సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకనామీ (సిఎంఐఇ), నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్ఎస్ఎస్ఒ) సర్వే ప్రకారం గత 45 ఏండ్లలో చూడనంత ఎక్కువ నిరుద్యోగం మోడీ ఈ పదేండ్ల పాలనలో పెరిగిందనేది జగమెరిగిన సత్యం.

నల్లధనాన్ని అరికట్టి ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షల రూపాయలు వేస్తామని ఇచ్చిన మాట నీటి మూట అయింది. పెద్ద నోట్ల రద్దు నిర్ణయం వల్ల ఒనగూరిన ప్రయోజనమేమీ లేదు. నవంబర్ 2016లో 16.63 లక్షల కోట్ల నుంచి 13.35 లక్షల కోట్లకు తగ్గి వెంటనే అది మార్చి 2024కి 35.15 లక్షల కోట్లకు చేరింది. జీఎస్టీతో అన్ని వస్తువుల మీద విపరీతంగా పన్నుల భారం మోపింది. జీఎస్టీ ద్వారా సమ కూరిన ఆదాయాన్ని రాష్ట్రాలకు పంపిణీ చేయడంలో కేంద్రం తన ఇష్టానుసారం వ్యవహరిస్తున్నది. అవినీతిని అరికడతామని పదేపదే ప్రకటనలు చేసిన బీజేపీ కూటమి ఎన్నికల బాండ్లు, రఫెల్ డీల్‌తో పీకల్లోతు అవినీతిలో కూరుకపోయింది. దేశ సర్వోన్నత న్యాయస్థానం చెబితే కానీ ఎన్నికల బాండ్ల అవినీతి గురించి వెల్లడించలేదు. రాజ్యాంగ లౌకికతత్వాన్ని, ఫెడరల్ విలువల్ని నాశనం చేసేందుకు మనుస్మృతి పేర తమకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చే ప్రకటనలు చేస్తున్నది. దేశంలో ఉన్న లౌకిక ప్రజాతంత్ర శక్తులను మట్టుపెట్టడానికి జమిలి ఎన్నికలకు బీజేపీ పాలకులు సిద్ధమవుతున్నది.

దేశంలో మత రాజకీయాల్ని ప్రేరేపిస్తూ లబ్ధి పొందుతున్న బీజేపీ తెలంగాణలోనూ ఆ ప్రయత్నాల్ని తీవ్రతరం చేస్తున్నది. హిందూత్వ రాజకీయాలతో రాష్ట్రంలో పాగా వేసేందుకు ప్రయత్నిస్తున్నది. ఈ విద్వేష భావజాలాన్ని చైతన్యవంతమైన తెలంగాణ ప్రజలు అంగీకరించరు. కానీ 'మనువాద' ప్రమాదాన్ని అంతా తేలిగ్గా తీసుకోకూడదు. కమ్యూనిస్టు పార్టీలు వ్యక్తి విశ్వా సాలకు వ్యతిరేకం కాదు, దేశ ప్రజల భవిష్యత్తును నష్టం చేసే బీజేపీ-ఆరెస్సెస్ పరివార కుతంత్రాలకు వ్యతిరేకం. మత సామరస్యాన్ని దెబ్బతీసే విధానాలకు వ్యతిరేకం. దేశంలోనే కాదు, తెలంగాణలో ఆ పార్టీ విశృంకల పోకడలను మార్క్సిస్టు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఎప్పటికప్పుడూ దాని ద్వంద్వ వైఖరిని బహిర్గత పరుస్తున్నది. ఈ చర్యలను అడ్డుకోవడానికి వామపక్ష పార్టీలతోపాటు కలిసొచ్చే పార్టీలు, ప్రజాతంత్ర శక్తులను కలుపుకొని పోరాడేందుకు సీపీఐ(ఎం) సదా ప్రజల పక్షమేవహిస్తుంది. సామాజిక అసమానతలు, కుల, మత, వివక్ష, ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూనేవుంది. ఫాసిస్టు శక్తులు ప్రజలను ప్రలోభపెడుతూ సాగించే తప్పుడు ప్రచారం వల్ల కమ్యూనిస్టులను తాత్కాలికంగా నిలువరించినప్పటికీ అంతిమంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో శ్రామికవర్గ ప్రజలు ఏకమవ్వక తప్పదు. తప్పుడు ప్రచారాలతో దోపిడీ పాలక పార్టీలు ఎన్ని ఎత్తులు వేసినా కమ్యూనిజం అజేయంగా నిలుస్తుంది. ఈ దేశానికి కమ్యూనిస్టులే దిక్సూచి.

(జనవరి 25-28, సంగారెడ్డిలో సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు)



> దేశంలో మత రాజకీయాల్ని ప్రేరేపిస్తూ లబ్ధి పొందు తున్న బీజేపీ తెలంగాణలోనూ ఆ ప్రయత్నాల్ని తీవ్రతరం చేస్తున్నది. హిందూత్వ రాజకీయాలతో రాష్ట్రంలో పాగా వేసేందుకు ప్రయత్నిస్తున్నది. ఈ విద్వేష భావజాలాన్ని చైతన్యవంతమైన తెలంగాణ ప్రజలు అంగీకరించరు. కానీ 'మనువాద' ప్రమాదాన్ని అంతా తేలిగ్గా తీసుకోకూడదు. కమ్యూనిస్టు పార్టీలు వ్యక్తి విశ్వాసాలకు వ్యతిరేకం కాదు, దేశ ప్రజల భవిష్యత్తును నష్టంచేసే బీజేపీ-ఆరెస్సెస్ పరివార కుతంత్రాలకు వ్యతిరేకం. మత సామరస్యాన్ని దెబ్బతీసే విధానాలకు వ్యతిరేకం. దేశంలోనే కాదు, తెలంగాణలో ఆ పార్టీ విశృంకల పోకడలను మార్క్సిస్టు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఎప్పటికప్పుడూ దాని ద్వంద్వ వైఖరిని బహిర్గత పరుస్తున్నది. ఈ చర్యలను అడ్డుకోవడానికి వామపక్ష పార్టీలతో పాటు కలిసొచ్చే పార్టీలు, ప్రజాతంత్ర శక్తులను కలుపుకొని పోరాడేందుకు సీపీఐ(ఎం) సదా ప్రజలపక్షమే వహిస్తుంది....

దావోస్‌లో మీరు చేసుకున్న ఒప్పందాలు ఒప్పు
మేము చేసుకున్నవి తప్పా ?

- కేటీఆర్‌కు ఎంపీ చామల కౌంటర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గతంలో దావోస్ వెళ్లి వివిధ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంటే ఒప్పు...ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో చేసుకున్న ఒప్పందాలు తప్పా అని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాజీ మంత్రి కేటీఆర్‌ను ప్రశ్నించారు. 'హైదరాబాద్ కేంద్రంగా ఉన్న కంపెనీలను వేల మైళ్ల దూరం ప్రయాణించి స్విట్జర్లాండ్‌లోని దావోస్‌కు తీసుకెళ్లి వాటిని పెట్టుబడులుగా ప్రకటించడమే రేవంత్ వినూత్నమైన ఆలోచన' అంటూ మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసిన విషయంపై ఆయన ఒక ప్రకటనలో అభ్యంతరం వ్యక్తం చేశారు. చెడుగా ఆలోచించే మనిషికి ప్రతీ విషయంలోనూ చెడే కనిపిస్తుందన్నారు. తాను తెలంగాణ ప్రచారకర్తను అంటూ చెప్పుకుంటూనే, దాని పురోగతిని అణగదొక్కేందుకు కేటీఆర్ నిరంతరం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దావోస్ వంటి ప్రాంతాల్లో హైదరాబాద్ నుంచి ఏ వ్యవస్థాపకుడిని చూడకూడదనుకుంటున్నారా? అని ప్రశ్నించారు.

ఢిల్లీలో మహిళా కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు, క్షేత్ అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి అల్కాలంబను గెలిపించాలంటూ తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు మొగిలి సునీతారావు అధ్వర్యంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేశారు. ఢిల్లీ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా సునీతారావు తెలిపారు. ప్రజల నుంచి ఎక్కువ స్పందన వస్తున్నదని చెప్పారు. కర్ణాటక, తెలంగాణ తరహాలో ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకులు నీలం పద్మ, రాజనోళ్ల లక్ష్మి, మంగన్న గారి సుగుణ నిర్మలరెడ్డి, అంజలి యాదవ్,నాయిని రజిత, సంతోష, దుబ్బ రూప, రఫియా బేగం, ఎస్కే జాను తదితరులు పాల్గొన్నారు.

ఆ టీచర్లకు నోషనల్ సర్వీసు కల్పించండి

- విద్యాశాఖ కార్యదర్శికి బీటీఎఫ్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 2002, నవంబర్ ఒకటిన స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు 2002 అక్టోబర్ 16 నుంచి నోషనల్ సర్వీసు కల్పిస్తూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా ఉత్తర్వులను జారీ చేయాలని బీటీఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణాను బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె చైతన్య కలిసి వినతిపత్రం సమర్పించారు. కోర్టు ఉత్తర్వులకు లోబడి డీఎస్సీ-2002 ప్రత్యక్ష నియామకాల్లో భాగంగా 2002, అక్టోబర్ 17న స్కూల్ అసిస్టెంట్ పోస్టుల నియామకం చేపట్టారని తెలిపారు. 2002, నవంబర్ ఒకటిన ఎస్జీటీలుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులను కల్పించారని పేర్కొన్నారు. అప్పటి నుంచి సీనియార్టీ అంశం వివాదంగా మారిందని తెలిపారు. 2002, అక్టోబర్ 16 నుంచి నోషనల్ సర్వీసు కల్పించాలని కోరుతూ పదోన్నతి పొందిన టీచర్లు హైకోర్టును ఆశ్రయించారని పేర్కొన్నారు. వారికి అనుకూలంగా తీర్పు వెలువడిందని తెలిపారు. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఉత్తర్వులను జారీ చేయాలని కోరారు.

యాసంగి సీజన్‌కు అందుబాటులో ఎరువులు

- వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

యాసంగి సీజన్‌కు ఎరువులు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయశాఖ డైరెక్టర్ డాక్టర్ బి. గోపి చెప్పారు. యాసంగి సీజన్‌గానూ 9.80 లక్ష టన్నుల యూరియా, 1.50 లక్ష టన్నుల డీఏపీ, 7.00 లక్ష టన్నుల కాంప్లెక్స్, 0.70 లక్ష టన్నుల ఎంవోపీ, 0.60 లక్ష టన్నుల ఎస్ఎస్‌పీ ఎరువులు అవసరమవుతాయని అంచనా వేసినట్టు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఎరువుల సరఫరా, లభ్యతపై మంత్రి సమీక్షించారు. అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం 4.98 లక్ష టన్నుల యూరియా, 1.26 లక్ష టన్నుల డీఏపీ, 4.66 లక్ష టన్నుల కాంప్లెక్స్, 0.28 లక్ష టన్నుల ఎంవోపీ, 0.22 లక్ష టన్నుల ఎస్ఎస్‌పీ ఎరువులను రైతులు ఇప్పటికే కొనుగోలు చేశారని తెలిపారు. ఇంకా రైతులకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉంచామన్నారు.

ఆబ్కారీ శాఖలో బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

- మంత్రి జూపల్లికి టీజీవో వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఆబ్కారీ శాఖలో చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న సాధారణ బదిలీలు, పదోన్నతులను ప్రక్రియను చేపట్టాలని టీజీవోల సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును బుధవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎ సత్యనారాయణ నేతృత్వంలో కలిసి 18 సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. మంత్రి స్పందిస్తూ వెంటనే ఆ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీవో సహాధ్యక్షులు బి శ్యామ్, కేంద్ర కమిటీ సభ్యులు పరమేశ్వర్‌రెడ్డి, టి లక్ష్మణ్‌గౌడ్, ఎంబి కృష్ణయాదవ్, శ్రీరామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

pnb Housing Finance Limited
Ghar Ki Baat

రిజిస్టర్డ్ ఆఫీసు : 9వ అంతస్తు, అంత్రిక్ష్ భవన్, 22, కె.జి. మార్గ్, న్యూఢిల్లీ-110001.,
Ph.: 011-23445200, Website: www.pnbhousing.com CIN NO.: L65922DL1988PLC033856

ప్రాంగణాన్ని మార్పుట కొరకు ప్రకటన

ఇది ఎవరికైతే సంబంధించినదో

సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడం ఏమనగా, క్రింద పేర్కొన్న ఆఫీసు ప్రాంగణాన్ని 26, ఏప్రిల్ 2025న లేదా ముందుగా మార్చనున్నాం.

ప్రస్తుత చిరునామా

పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్లాట్ నెం. 6-7, సర్వే నెం.137, మమతానగర్ కాలనీ, కెనరా బ్యాంక్ నాగోల్ పక్కన, హైదరాబాద్-500068.

నూతన చిరునామా (మార్చిన తర్వాత)

పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డాలీ ఆర్కేడ్, నెం.2-4-651 & 2-4-652, 1వ అంతస్తు, నాగోల్ × రోడ్, హైదరాబాద్-500035, తెలంగాణ

సం/-, అధీకృత అధికారి, **పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.**

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank | బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.

బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏదైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	బేటల ఆనంద కుమార్ /విజయలక్ష్మి బేటల / LBRJY00005585378	పశ్చిమగోదావరి జిల్లా, శ్రీ తాడేపల్లిగూడెం సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, కడకట్ల ఏరియా, సీలివారి లేన్, సర్వే నెం. 209, సబ్-డివిజన్ సర్వే నెం.209/1, 239 చ.గజాల భూమిపై, ఆర్‌సిసి డాబా (భవనం) నిర్మాణమైనది, ఇంటి డోర్ నెం.1-36-4, మరియు ఈ భూమి యొక్క సరిహద్దులు :- తూర్పు : మారం గిరీశ్‌గుప్త యొక్క బిల్డింగ్, దక్షిణం :మున్సిపల్ రోడ్, పడమర: సూరిశెట్టి దేవి యొక్క ఇల్లు, ఉత్తరం: సీలి సుధాకర్ యొక్క ఇల్లు., ఈ సరిహద్దుల మధ్య 239 చ.గజాలు లేదా 199.827 చ.మీటర్ల భూమి,ఆర్‌సిసి డాబా (భవనం) ఇల్లు / లాంఛనప్రాయ స్వాధీనత: 18-01-2025.	28-08-2024 Rs. 62,61,300.48/-	రాజమండ్రి
2.	కరకాయల దీపక్ / కరకాయల పద్మావతి / LBVPM00005375085	తూర్పు గోదావరి జిల్లా, శ్రీ కడియం సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, రాజమండ్రి గ్రామీణ మండలం, ధవళేశ్వరం గ్రామ పంచాయితీ, ధవళేశ్వరం గ్రామం, రిజిస్టర్డ్ నెం. 84/1, పాతది 9వ బ్లాక్ మరియు ప్రస్తుతం 17వ బ్లాక్, మట్టా యొక్క కాంపౌండ్‌లో, 117 చ.గజాలు, దీనిపైనైతే డాబా(భవనం నిర్మించారు, ఇంటి డోర్ నెం. 2-238/1, అస్సెస్‌మెంట్ నెం. 556., ఈ భూమి యొక్క సరిహద్దులు ఇల్లుతోపాటు :- తూర్పు : 27 అడుగుల కొరాడ సూర్యారావు యొక్క ఇల్లు, దక్షిణం : 39 అడుగుల సుంకర జుల్లెమ్మ యొక్క భూమి, పడమర: 27 అడుగుల సుంకర జుల్లెమ్మ, పిన్నింటి సాంబశివరావు యొక్క ఇల్లు, ఉత్తరం : 39 అడుగుల ప్యాసేజ్ లేన్, ఈ సరిహద్దుల మధ్య 117 చ.గజాలు లేదా 97.82 చ.మీటర్లు (డాబా ఇల్లు) బిల్డింగ్ / లాంఛనప్రాయ స్వాధీనత: 18-01-2025.	28-08-2024 Rs. 44,95,622.40/-	విశాఖపట్నం

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది : జనవరి 23, 2025
ప్రదేశం : హైదరాబాద్

నిజాయితీగా, అధీకృత సంతకందారు,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank | బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.

బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏదైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	గోరకంటి సునీత / నానాపురం వినోద్ / LBHYD00005177213	రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. 205 మొత్తం మరియు భాగం, "శ్రీ వెంకట సాయి సదన్" యొక్క రెండో అంతస్తు, ఇ.నెం.10-216/1/ఎస్205 (పిటిఐ నెం. 1170301972)పై నిర్మించినది, ప్లాట్ నెం.7పైన, అవిభాజ్య భూమిలో వాటా 19.74 చ.గజాలతోపాటు, మొత్తం 809.80 చ.గజాల నుంచి, 500 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి, సర్వే నెంబర్లు : 656,708 &709 క్రింద, వెంకటేశ్వరనగర్ వద్ద ఉన్నది, వసంతపురి కాలనీ, జిహెచ్ఎంసి క్రింద, మల్కాజ్‌గిరి, మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా., మరియు సరిహద్దులు :- ఫ్లాట్ సరిహద్దులు:-ఉత్తరం: ఫ్లాట్ నెం.206,వెంటిలేషన్ డక్ట్ & లిఫ్ట్, దక్షిణం : ఫ్లాట్ నెం.204, తూర్పు : కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై, కాంప్లెక్స్ సరిహద్దులు :- ఉత్తరం: రోడ్ 25'-0" వెడల్పు, దక్షిణం : ప్లాట్ నెంబర్లు : 4,5 & 6, తూర్పు:రోడ్ 25'-0" వెడల్పు, పడమర: పొరుగువారి భూమి, / లాంఛనప్రాయ స్వాధీనత: 17-01-2025.	17-08-2024 Rs. 16,17,030.31/-	హైదరాబాద్
2.	వడిత రేణుక / వంటిపాక సుబ్రమణ్యం / LBHYD00005973772	నెం.502 కలిగిన పాక్షికంగా పూర్తయిన ఫ్లాట్ మొత్తం, "అనన్య ఎన్‌క్లేవ్" యొక్క ఐదో అంతస్తులో, ప్లాట్ కలిగియున్న నెంబర్లు : 129 & 130, దాని యొక్క బిల్ట్ అప్ ఏరియా 1260.0 చ.అ.లు కలిగియున్నది (కారు పార్కింగ్ & కామన్ ఏరియాతో కలిపి), అవిభాజ్య భూమిలో వాటా 44.80 చ.గజాలు లేదా 37.45 చ.మీటర్లు, మొత్తం విస్తీర్ణం : 911.33 చ.గజాలు లేదా 761.87 చ.మీటర్ల నుంచి, బ్లాక్ నెం.10 యొక్క పార్టులో, సర్వే నెం. 149 పరిధిలో, కొంపల్లి గ్రామం వద్ద ఉన్నది, దుండిగల్-గండిమైసమ్మ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, టి.ఎస్, "జయభేరి పార్క్" గా పిలువబడే లేఅవుట్‌లో భాగంగా ఏర్పాటైంది, హుడా పర్మిట్ నెం. 5944/ఏంపి2/హుడా/96 క్రింద., ఈ సరిహద్దులతో :- ప్లాట్ నెంబర్లు: 129 & 130, మొత్తం విస్తీర్ణం : 911.33 చ.గజాలు.,ఈ సరిహద్దులతో:- ఉత్తరం : ప్లాట్ నెం. 128, దక్షిణం : ప్లాట్ నెం.131, తూర్పు : పొరుగువారి భూమి, పడమర: 60' వెడల్పు రోడ్., రెసిడెన్షియల్ ఫ్లాట్ కలిగియున్న నెం. 502, కాంప్లెక్స్ యొక్క ఐదో అంతస్తులో., సరిహద్దులు:- ఉత్తరం : లిఫ్ట్ & ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై,తూర్పు : కారిడార్ & ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై /లాంఛనప్రాయ స్వాధీనత: 17-01-2025.	27-08-2024 Rs. 48,26,683.52/-	హైదరాబాద్

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది : జనవరి 23, 2025
ప్రదేశం : హైదరాబాద్

నిజాయితీగా, అధీకృత సంతకందారు,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank | బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.

బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏదైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	నవీన్ పొన్నాల / పి అశ్విని / LBHYD00005548000	(రుణపత్రంలో వివరించినది/ఆస్తి పత్రంలో కవరైనది:- ఫ్లాట్ నెం. 425 మొత్తం, ఇంటి నెం.06-296/సి425, (పిటిఐఎన్ నెం. 1150502068), నాలుగో అంతస్తు పైన, బ్లాక్ "సి"లో, 470.0 చ.అ.ల బిల్ట్ అప్ ఏరియాతో, అవిభాజ్య భూమిలో వాటా 18.8 చ.గజాలతోపాటు మరియు 15.0 చ.అ.ల రిజర్వ్‌డ్ స్కూటర్ పార్కింగ్ స్థలం, బ్లాక్ "సి"లో ఏర్పాటైన భాగం, గ్రూప్ ఆఫ్ రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్స్ యొక్క, సంయుక్తంగా "సిల్వర్ స్ప్రింగ్స్"గా పేరున్నది, సర్వే నెంబర్లు : 12, 13 & 14లో, ఖుతుబుల్లాపూర్ గ్రామం వద్ద ఉన్నది, ఖుతుబుల్లాపూర్ మండలం, జిహెచ్ఎంసి, ఖుతుబుల్లాపూర్ సర్కిల్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, టి.ఎస్, ఉప-జిల్లా : ఖుతుబుల్లాపూర్, జిల్లా & రిజి.-జిల్లా :మేడ్చల్-మల్కాజ్‌గిరి మరియు సరిహద్దులు ఈవిధంగా :- ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం : ఫ్లాట్ నెం. 426, తూర్పు : కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై / లాంఛనప్రాయ స్వాధీనత: 18-01-2025.	14-08-2024 Rs. 8,73,799.36/-	హైదరాబాద్
2.	తాజుద్దీన్ ఇ / సయ్యద్ ఫరూఖ్ / LBHYD00005234564	రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.101 మొత్తం, మొదటి అంతస్తులో, ఇ.నెం.01-001/7/సి-ఎఫ్ 101 కలిగియున్నది, (పిటిఐఎన్ నెం : 1152403689), వెనెస్సా బ్లాక్ "సి" యొక్క 1646 చ.అడుగుల సూపర్ బిల్ట్-అప్ ఏరియా కలిగియున్నది (కామన్ ఏరియా మరియు బాల్కనీలతో కలిపి), అవిభాజ్య భూమిలో వాటా 53 చ.గజాలు లేదా 44.31 చ.మీటర్లు సమానమైనదితోపాటు (మొత్తం విస్తీర్ణం 13915 చ.గజాల నుంచి), సర్వే నెంబర్లు : 212, 213 & 214లో, "వివిఎస్ఆర్ టవర్స్ " గా పేరున్న భవనంలో, గాజులరామారం గ్రామం వద్ద ఉన్నది, జిహెచ్ఎంసి సర్కిల్ క్రింద, మండలం & రిజి. ఉప-జిల్లా : ఖుతుబుల్లాపూర్, జిల్లా & రిజి.జిల్లా : మేడ్చల్-మల్కాజ్‌గిరి, టి.ఎస్,మరియు సరిహద్దులు ఈవిధంగా :- ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై & ఫ్లాట్ నెం. 102, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర: 6'-6" వెడల్పు కారిడార్ / లాంఛనప్రాయ స్వాధీనత: 18-01-2025.	25-09-2024 18,51,054.15/-	హైదరాబాద్
3.	వేముల సురేశ్ / వేముల శ్రావణి/ LBHYD00004944121	రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.301 మొత్తం, (మూడో అంతస్తులో), ఇంటి నెం. 20-1059 & 1061/301, (పిటిఐఎన్ నెం.1152002602), "సహజ పెరల్" యొక్క 960 చ.అడుగుల బిల్ట్ అప్ ఏరియాతో (కామన్ ఏరియాతో కలిపి), అవిభాజ్య భూమిలో వాటా 38.0 చ.గజాలతోపాటు (మొత్తం 594.34 చ.గజాల నుంచి), ప్లాట్ నెంబర్లు : 1059 & 1063 లపై నిర్మించినది, సర్వే నెం. 219లో, గాజులరామారం గ్రామం వద్ద ఉన్నది, జిహెచ్ఎంసి సర్కిల్ క్రింద, ఖుతుబుల్లాపూర్ మండలం ,జిల్లా : మేడ్చల్-మల్కాజ్‌గిరి, తెలంగాణ రాష్ట్రం మరియు ఫ్లాట్ సరిహద్దులు :- ఉత్తరం : రోడ్, దక్షిణం : రోడ్, తూర్పు : ప్లాట్ నెంబర్లు 1058 & 1064, పడమర:ప్లాట్ నెంబర్లు 1060 & 1062.,ఫ్లాట్ సరిహద్దులు :- ఉత్తరం : కారిడార్ & ఫ్లాట్ నెం.302,దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర:ఓపెన్ టు స్కై / లాంఛనప్రాయ స్వాధీనత: 18-01-2025.	17-08-2024 20,87,471.46/-	హైదరాబాద్

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది : జనవరి 23, 2025
ప్రదేశం : హైదరాబాద్

నిజాయితీగా, అధీకృత సంతకందారు,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank | బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హొసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూర్-560068.

ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత/లు పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	అంబటి వెంకటేష్/ అంబటి సువర్ణ LBHYD00005113132	ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.302, మూడో అంతస్తు, నిర్మిత విస్తీర్ణం 968చ.అ. కామన్ ఏరియాస్ మరియు ఒక కారు పార్కింగ్ విస్తీర్ణంతో పాటుగా, అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 30చ.గ. మొత్తం స్థలం విస్తీర్ణం 304చ.గ. ప్రిమిసెస్ యొక్క ఇంటి నెం.7-1-302/45/4/4, సర్వే నెం.149, బహ్లూంఖాన్‌గూడ, బల్కంపేట్, హైదరాబాద్, తెలంగాణ మరియు హద్దులు: స్థలం యొక్క హద్దులు: ఫ్లాట్ యొక్క హద్దులు: ఉత్తరం: పొరుగువారి నివాసం ఓపెన్ టు స్కై& పొరుగువారి ఆస్తి, దక్షిణం: 40'-0" వెడల్పు రోడ్డు ఓపెన్ టు స్కై మరియు దిగువ ఉన్న రోడ్డు, తూర్పు:20'0-0" వెడల్పు రోడ్డు ఓపెన్ టు స్కై మరియు దిగువన ఉన్న రోడ్డు, పడమర: పొరుగువారి నివాసం మెట్లు, కారిడార్ మరియు ఎఫ్‌టి/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:17-01-2025	22-08-2024 Rs. 33,16,380.37/-	హైదరాబాద్
2.	పరశురాములు అంబటి/ అంబటి శివ కృష్ణ LBHYD00004411423	ఆస్తికి సంబంధించి రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.201, ఫ్లాట్ యొక్క మున్సిపల్ నెం.7-1-302/45/4/4 (పిటిఐఎన్ నెం.1100715493) రెండో అంతస్తు, నిర్మిత విస్తీర్ణం 950చ.అ. (కామన్ ఏరియా మరియు పార్కింగ్ ఏరియా) రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 30చ.గ. మొత్తం స్థలం విస్తీర్ణం 305చ.గ. లేదా 255.01చ.మీ. ప్రిమిసెస్ యొక్క మున్సిపల్ నెం.7-1-302/45/4/4,బహ్లూంఖాన్‌గూడ, బల్కంపేట్, హైదరాబాద్, తెలంగాణ మరియు హద్దులు: ఫ్లాట్ యొక్క హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, పడమర: ఓపెన్ టు స్కై, స్థలం యొక్క హద్దులు: ఉత్తరం: పొరుగువారి స్థలం, దక్షిణం:40' వెడల్పు రోడ్డు, తూర్పు:20' వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి నివాసం/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:17-01-2025	23-08-2024 Rs. 27,12,728.72/-	హైదరాబాద్
3.	చెన్నూరి పవన్‌కుమార్/ చెన్నూరి కీర్తి/ TBHYD00006327894/ TBHYD00006327901	ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-202, ఇంటి నెం.8-41/24/3/202/ఎ/1, పిటిఐఎన్ నెం.1197028852, రెండో అంతస్తు, "ఆశా హైట్స్" విస్తీర్ణం 1075చ.అ. దీని యొక్క ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాస్‌తో కలుపుకొని) మరియు కారు పార్కింగ్ ఏరియా 100చ.అ. రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 34చ.గ. లేదా 28.42చ.మీ. మొత్తం స్థలం యొక్క విస్తీర్ణం 423చ.గ. ప్లాట్ నెం.14పై చేపట్టబడిన నిర్మాణం, సర్వే నెంబర్లు 206 నుంచి 210& 212, బోడుప్పల్ గ్రామం మరియు మున్సిపాలిటీ, మేడిపల్లి మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మరియు మొత్తం స్థలం యొక్క హద్దులు: ఉత్తరం:20' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.13, తూర్పు:40' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.1, ఫ్లాట్ యొక్క హద్దులు: ఎస్ఎఫ్-202, రెండో అంతస్తు,: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-210, తూర్పు: కారిడార్& మెట్లు, పడమర: ఓపెన్ టు స్కై/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:17-01-2025	14-08-2024 Rs. 27,82,804.28/-	హైదరాబాద్
4.	పూసపాటి వివిఎస్ఎస్ఆర్‌కె వర్మ/ పూసపాటి పద్మ LBHYD00005211287	ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.205 (మొదటి అంతస్తు) "ఉషోదయా రెసిడెన్సీ" ఇంటి నెం.1-2-28/యు/205, పిటిఐఎన్ నెం.1140103693, దీని యొక్క నిర్మిత విస్తీర్ణం 1275చ.అ. (కామన్ ఏరియాతో కలుపుకొని) దీనితో పాటుగా అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 40.0చ.గ. (మొత్తం విస్తీర్ణం 1135.0చ.గ.) ప్లాట్ నెంబర్లు 12,13& 14, సర్వే నెం.125, హైదర్‌నగర్ గ్రామం, కూకట్‌పల్లి మండలం, కూకట్‌పల్లి జీహెచ్ఎంసి సర్కిల్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మరియు హద్దులు: మొత్తం స్థలం యొక్క హద్దులు: ఉత్తరం:30'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి స్థలం, తూర్పు: 20'-0" వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.9,10&11, ఫ్లాట్ నెం.205 యొక్క హద్దులు: (మొదటి అంతస్తు) ఉత్తరం: లిఫ్ట్/ఓపెన్ టు డక్ట్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్/ఓపెన్ టు డక్ట్/లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:17-01-2025	29-08-2024 Rs. 26,29,226.40/-	హైదరాబాద్
5.	వరప్రసాద రాజు సంబారి/ చిన్న పాపన్న సందీప్ రెడ్డి/ రెడ్‌షోర్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్/ సంబబారి ఆశ నందిని/ LBHYD00004413592	షెడ్యూల్-1: ఆస్తికి సంబంధించి స్థలం యొక్క విస్తీర్ణం 5.08 ఎకరాలు (మొత్తం విస్తీర్ణం స్థలం యొక్క విస్తీర్ణం 6.31ఎకరాలు) సర్వే నెం.1050(పి) కూకట్‌పల్లి గ్రామం, బాలానగర్ మండలం, రంగారెడ్డి జిల్లా మరియు హద్దులు: ఉత్తరం: ఫేజ్-1& 2 ఎపిహెచ్‌బి సర్వే నెం.1050(పి) కూకట్‌పల్లి గ్రామం, తూర్పు: ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్/మంజీరా ట్రినిటీ హోమ్స్, దక్షిణం: ఫేజ్-3 ఎపిహెచ్‌బి, మరియు 50'వెడల్పు రోడ్డు, పడమర:120" వెడల్పు రోడ్డు, షెడ్యూల్-2: ఆస్తికి సంబంధించి ఆఫీస్ నెం.13 (513) ఐదో అంతస్తు, "మంజీరా ట్రినిటీ కార్పొరేట్" దీని యొక్క సూపర్ నిర్మిత విస్తీర్ణం 2656చ.అ. దీనితో పాటుగా రెండు ఫ్లెక్సిబుల్/ఫిక్స్ చేయబడని కారు పార్కింగ్ స్థలాలు బేస్‌మెంట్ మరియు అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 30చ.గ. మొత్తం విస్తీర్ణం 30540చ.గ. ఎస్2, సర్వేనెం.1050, విస్తీర్ణం 6.31 ఎకరాలు, కూకట్‌పల్లి గ్రామం, బాలానగర్ మండలం, రంగారెడ్డి జిల్లా మరియు హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: కారిడార్, తూర్పు: ఆఫీస్ నెం.14 (514), పడమర: ఆఫీస్ నెం.12 (512)లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:17-01-2025	17-09-2024 Rs. 48,73,756.46/-	హైదరాబాద్
6.	రేగులగడ్డ నాగరాజు/ రేగులగడ్డ నాగమ్మ/ LBHYD00005803993	ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.401, (మున్సిపల్ నెం.12-13-36/401) నాలుగో అంతస్తు, "స్ప్రింగ్‌వ్యూ లక్ష్మీ" దీని యొక్క నిర్మిత విస్తీర్ణం 1233.00 చ.అ. (కామన్ ఏరియాస్ కలుపుకొని) (బాల్కనీ సర్క్యులేషన్ మినహాయించుకొని& పార్కింగ్ ఏరియా) రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 50.00చ.గ. లేదా 41.8చ.మీ. (మొత్తం స్థలం యొక్క విస్తీర్ణం 600.00చ.గ. లేదా 501.60చ.మీ.) ప్లాట్ నెం.28పై నిర్మించబడిన నిర్మాణం, సర్వే నెం.185/1, "సదాశివ నగర్ కాలనీ" తార్నాక, జిహెచ్ఎంసి పరిధి, సికింద్రాబాద్ డివిజన్. మొత్తం స్థలం యొక్క హద్దులు: ఉత్తరం: రోడ్డు 21' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.17, తూర్పు:ప్లాట్ నెం.27, పడమర:25 వెడల్పు రోడ్డు,ఫ్లాట్ నెం.401, నాలుగు అంతస్తులు, హద్దులు:ఉత్తరం: సమీపించే దారి& ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పుం ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్, లిఫ్ట్, ఓపెన్ టు స్కై/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:17-01-2025	12-09-2024 Rs. 27,96,868.46/-	హైదరాబాద్
7.	రావిరేకుల అంజన/ LBHYD00006100756/ LBHYD00006108532	ఆస్తికి సంబంధించి రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.జి-2, (గ్రౌండ్ ఫ్లోర్ "సాయి రెసిడెన్సీ" ప్లాట్ నెం.బి-30, మున్సిపల్ డోర్ నెం.1-19-66/830/జి2 (పిటిఐఎన్ నెం.1010111053) సర్వే నెంబర్లు 496(భాగం), ప్లింత్ ఏరియా 750చ.అ. కామన్ ఏరియాస్‌తో కలుపుకొని, అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 30.00చ.గ. లేదా 25.08చ.మీ. (మొత్తం విస్తీర్ణం 320.00చ.గ. లేదా 267.52చ.మీ.) వార్డు నెం.1, బ్లాక్ నెం.19, ప్రశాంత్ నగర్ హౌసింగ్ కాలనీ, కాప్రా, జిహెచ్ఎంసి పరిధి, కాప్రా సర్కిల్ మరియు మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం (ఇంతకుముందు కీసర మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా)మొత్తం స్థలం యొక్క హద్దులు: స్థలం యొక్క హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.బి-29, దక్షిణం:ప్లాట్ నెం.బి-31 భాగం, తూర్పు: ప్లాట్ నెం.బి-35, పడమర:30-0' వెడల్పు రోడ్డు, ఫ్లాట్ యొక్క హద్దులు: ఉత్తరం: ఖాళీ స్థలం, దక్షిణం: ఫ్లాట్ నెం.జి-1, తూర్పు: ఓపెన్ స్పేస్, పడమర: పార్కింగ్/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:17-01-2025	31-08-2024 Rs. 25,82,085.84/-	హైదరాబాద్
8.	అన్వర్ బాషా షేక్/ మొహమ్మద్ నసీము నిషా/ TBHYD00006758030	ఐటెమ్-ఎ: ఆస్తికి సంబంధించి స్థలం యొక్క మొత్తం స్థలం విస్తీర్ణం 02ఎకరాలు లేదా 9680.0చ.గ. సర్వే నెం.182, 183, 184, 186,187,192& 193, బహాదూర్‌పల్లి గ్రామం, గండిమైసమ్మ, దుండిగల్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హద్దులు: ఉత్తరం: కొంపల్లి నుంచి బహాదూర్‌పల్లి రోడ్డు, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: అయోధ్య శ్రీరామ విల్లాస్, పడమర: ప్రీమార్క్ ప్రాజెక్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్ & ఇతరులు, ఐటెమ్-బి: ఆస్తికి సంబంధించి స్థలం యొక్క మొత్తం విస్తీర్ణం ఎ.3.01 గుంటలు లేదా 14641.0 చ.గ. సర్వే నెం.188,189,191, 192,208,209& 210, బహాదూర్‌పల్లి గ్రామం, గండిమైసమ్మ, దుండిగల్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హద్దులు: ఉత్తరం: కొంపల్లి నుంచి బహాదూర్‌పల్లి రోడ్డు, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: శ్రీ అఖిషెట్టి రాజశేఖర్ & ఇతరుల యొక్క స్థలం, పడమర: నర్సింగం యాదయ్య& ఇతరుల యొక్క స్థలం. ఆస్తి యొక్క షెడ్యూల్ ఫ్లాట్ (విక్రయించబడింది) ఆస్తికి సంబంధించి పాక్షికంగా నిర్మాణం పూర్తయిన ఫ్లాట్ నెం.401, నాలుగో అంతస్తు, బ్లాక్ నెం.బి, మొత్తం సేలబుల్ ఏరియా 1685చ.అ. (కామన్ ఏరియాతో పాటుగా)అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 65చ.గ. (మొత్తం విస్తీర్ణం 23,663.81చ.గ.)మరియు రెండు కారు పార్కింగ్ స్థలం యొక్క విస్తీర్ణం 200.0చ.అ. అపార్ట్‌మెంట్/ప్రాజెక్ట్ "ప్రీమార్క్ డీ-స్టాచ్యూర్, సర్వే నెం.182, 183, 184, 186,187,188,189,191, 192,193,206,209&210, బహాదూర్‌పల్లి గ్రామం మరియు మున్సిపాలిటీ, గండిమైసమ్మ, దుండిగల్ మండలం.రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్: మేడ్చల్ జిల్లా& రిజిస్ట్రేషన్ జిల్లా: మేడ్చల్-మల్కాజ్‌గిరి మరియు హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టుస్కై, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:17-01-2025	16-08-2024 Rs. 78,91,143.38/-	హైదరాబాద్
9.	చప్పిడి వెంకట్ కుమార్ రెడ్డి/ చప్పిడి శైలజ/ LBHYD00005258808/ LBHYD00005258812	(లోన్ డాక్యుమెంట్‌లో పొందుపర్చిన వివరాల ప్రకారం/ఆస్తి పత్రాల్లోని వివరాల ప్రకారం పాక్షికంగా నిర్మాణం పూర్తయిన ఇంటి యొక్క ప్లాట్ నెం.61 భాగం(దక్షిణ భాగం), విస్తీర్ణం 150.0చ.గ. లేదా 125.4చ.మీ. (మొత్తం విస్తీర్ణం 300.0చ.గ.) దీని యొక్క ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ 1250.0చ.గ. సర్వే నెం.104,105&130, "హనుమాన్‌నగర్ కాలనీ" గ్రామం& గ్రామ పంచాయితీ నాగారం, కీసర మండలం, మేడ్చల్ (మల్కాజ్‌గిరి) జిల్లా, మరియు హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.61 భాగం, దక్షిణం: ప్లాట్ నెం.60, తూర్పు: ప్లాట్ నెం.68, పడమర: 30' వెడల్పు రోడ్డు / లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:17-01-2025	13-08-2024 Rs. 33,75,895.36/-	హైదరాబాద్
10.	అపూర్వ చౌహాన్/ మాధవ్‌సింగ్ చౌహాన్/ LBHYD00005822108/ LBHYD00005859087/ TBHYD00006870755	షెడ్యూల్-ఎ: ఆస్తికి సంబంధించి స్థలం యొక్క విస్తీర్ణం 25,236.80చ.గ లేదా ఎ.5.08.40గుంటలు, మొత్తం విస్తీర్ణం ఎ.5.12.19గు. సర్వే నెంబర్లు 32,33,34,35,36,37,38(పి), 41(పి),42(పి),43,44,45(పి),46(పి), 47,53(పి),145(పి),146(పి)& 147(పి), నల్లగండ్ల గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, హద్దులు: ఉత్తరం:శేరిలింగంపల్లి నుంచి నల్లగండ్ల వరకు రోడ్డు మరియు స్థలం యొక్క సర్వే నె ం.45(పి), 48(పి) మరియు 49(పి), దక్షిణం: సర్వే నెం.146(పి)లోని స్థలం మరిఅయు 147(పి), తూర్పు: సర్వే నెం.41(పి),42(బపి), 38(పి), 145(పి) మరియు 149లోని స్థలం, పడమర: పొరుగువారి స్థలం, పైన పేర్కొన్న షెడ్యూల్ మంజూరైన ప్లాన్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఫైల్ నెం.1/హెచ్‌ఓ./19230/2018, తేది:18-12-2019 మరియు పర్మిట్ నెం.1/సి20/18336/2019. షెడ్యూల్-బి:ఆస్తికి సంబంధించి పాక్షికంగా నిర్మాణం పూర్తయిన అపార్ట్‌మెంట్ నెం.2006, ఫ్లోర్ నెం.20, బ్లాక్ ఎ, కార్పెట్ ఏరియా 1019చ.అ అంతర్గత గోడ యొక్క విస్తీర్ణం 86చ.అ. బాల్కనీలు మరియు యుటిలిటీల యొక్క ఏరియా 93చ.అ. మరియు అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 347చ.అ. మొత్తం సేలబుల్ ఏరియా 1545చ.అ. దీనితో పాటుగా అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 37చ.గ. రెండింటిని కలుపుకొని ఒక కారు పార్కింగ్ స్లాట్/ట్స్, (టాలరెన్స్ +/× 3శాతం అకౌంట్ ఆఫ్ స్ట్రక్చరల్ డిజైన్ మరియు కన్‌స్ట్రక్షన్ వేరియన్స్), "అపర్ణ సైబర్‌స్పేస్ ప్రాజెక్ట్, షెడ్యూల్-ఎ ఆస్తి యొక్క హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం:ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్& ఓపెన్ టు స్కై /లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:17-01-2025	27-08-2024 Rs. 64,93,521.42/-	హైదరాబాద్
11.	అల్వాల శివకుమార్ / రాపోలు సాధన/ అల్వాల రాజ్ కుమార్ LBHYD00006007072	(లోన్ డాక్యుమెంట్‌లో పొందుపర్చిన వివరాల ప్రకారం/ఆస్తి పత్రాల్లోని వివరాల ప్రకారం ఆస్తికి సంబంధించి ఎంఐజి-1, ఇంటి నెం.175, మున్సిపల్ నెం.16-31-9-ఎంఐజి-1-175 (పిటిఐఎన్ నెం.1141602285), విస్తీర్ణం133.33చ.గ లేదా 111.47చ.మీ. ప్లింత్ ఏరియా 464.84చ.అ. ఎపి హౌసింగ్ బోర్డు, ఫేజ్-9, కూకట్‌పల్లి గ్రామం, మండలం మరియు సర్కిల్, జిహెచ్ఎంసి లిమిట్స్, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా మరియు హద్దులు: ఉత్తరం:33' -0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇంటి నెం.180-ఎంఐజి, తూర్పు: ఇంటి నెం.176-ఎంఐజి, పడమర: ఇంటి నెం.174-ఎంఐజి/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:17-01-2025	12-09-2024 Rs. 30,29,813.12/-	హైదరాబాద్
12.	గోవడి రూప/ ప్రసన్న కుమారి/ LBHYD00006658627/ TBHYD00006654801	ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.4ఎ, నాలుగో అంతస్తు, తూర్పు ఫేసింగ్, ఇంటి నెం.26-76& 26-76/ఎ, ప్లాట్ నెం.77, సర్వే నెం.875/1, రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 45చ.గ. మొత్తం విస్తీర్ణం 355.5 చ.గ దీని యొక్క నిర్మిత విస్తీర్ణం 1170చ.అ. (కామన్ ఏరియాతో కలుపుకొని) మరిఅయు కారు పార్కింగ్ ఏరియా 100చ.అ. (సుమారుగా) 'కేఆర్‌యా జాన్‌స్టన్ రెసిడెన్సీ' చాణక్యపురి, సఫిల్‌గూడ, మల్కాజ్‌గిరి, జిహెచ్ఎంసి పరిధి, మల్కాజ్‌గిరి సర్కిల్, మల్కాజ్‌గిరి మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు హద్దులు: ఫ్లాట్ యొక్క హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, మెట్లు& లిఫ్ట్, ఫ్లాట్ నెం.4బి, పడమర: ఓపెన్ టు స్కై, మొత్తం స్థలం యొక్క హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.78, దక్షిణం: ప్లాట్ నెం.76, తూర్పు: 10 అడుగుల వీధి, పడమర: 30 అడుగుల రోడ్డు/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:17-01-2025	27-09-2024 Rs. 62,42,659.34/-	హైదరాబాద్
13.	సునీత జాధవ్/ రూపేష్ జాధవ్/ LBHYD00005544562	ఆస్తికి సంబంధించి పాక్షికంగా నిర్మాణం పూర్తయిన ఫ్లాట్ నెం.108, మొదటి అంతస్తు, "సన్‌యుగ ఐరిస్" దీని యొక్క ప్లింత్ ఏరియా 1,050.0చఅ. ఆర్‌సీసీ (కామన్ ఏరియాతో పాటుగా& కారు పార్కింగ్) అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 43.7చ.అ. (మొత్తం విస్తీర్ణం 2873.75చ.గ.) సర్వే నెంబర్లు 6/ఎఎ, 6/ఎ,6/ఇఎ, 6/ఇఇ& 6/ఇఇఎ, దూలపల్లి గ్రామం, గండిమైసమ్మ దుండిగల్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం హద్దులు: ఫ్లాట్ యొక్క హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్& ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, స్థలం యొక్క హద్దులు: ఉత్తరం:30'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: సర్వే నెం.5/భాగంలోని స్థలం, తూర్పు: సర్వే నెం.6/భాగంలోని స్థలం, పడమర: సర్వే నెం.3/భాగంలోని స్థలం/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:17-01-2025	22-08-2024 Rs. 26,45,232.70/-	హైదరాబాద్
14.	పొట్టపాక గారి రవిప్రసాద్/ బోయ మంజుల/ LBHYD00006373439/ TBHYD00006370887	ఆస్తికి సంబంధించి స్థలం యొక్క విస్తీర్ణం ఎ.24.25.5గు. సర్వే నెం.341(పి),342,334(పి)& 335(పి) అమీన్‌పూర్ గ్రామం మరియు మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం,హద్దులు: ఉత్తరం:పొరుగువారి సర్వేన ఎం.331,332& 333లోని స్థలం, దక్షిణం: యజమానుల స్థలం సర్వేనెం. 341(పి)& 18.2మీ ప్రస్తుతమున్న రోడ్డు, తూర్పు: సర్వే నెం.334(పి)లోని మరియు 335(పి)లోని స్థలం, పడమర:సర్వే నెం.343లోని స్థలం, ఆస్తి-బి యొక్క షెడ్యూల్: ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.19-7218లోని నిర్మితమైన నిర్మాణం (పాత ఫ్లాట్ నెం.7218), రెండో అంతస్తు, బ్లాక్-7, "జనప్రియా నైల్ వ్యాలీ" నిర్మిత విస్తీర్ణం 1175చ.అ. దీనితో పాటుగా కామన్ ఏరియా 255చ.అ. మరియు కామన్ ఏరియా మరియు వసతులతో పాటుగా అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 41.04చ.గ. లేదా 34.37చ.మీ. మొత్తం స్థలం యొక్క విస్తీర్ణం ఎ.24.25.5గు. సర్వే నెంబర్లు 341(పి),342,334(పి),335(పి), అస్సెస్‌మెంట్ నెం.1244111890, అమీన్‌పూర్ పట్టణం మరియు మండలం, అమీన్‌పూర్ మున్సిపాలిటీ, సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి మరిఅయు హద్దులు: ఫ్లాట్ నెం.7218 యొక్క హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నెం.7219, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: మెట్లకు దారి& ఓపెన్ టు స్కై/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:17-01-2025	14-08-2024 Rs. 59,34,640.00/-	హైదరాబాద్
15.	దేబాజ్యోతి మిత్ర/ సుదీప్త మిత్ర LBHYD00005168758	ఆస్తికి సంబంధించి స్థలం యొక్క విస్తీర్ణం ఎ.3.29గు. సర్వే నెం.2/1/1, 183, 184, 190& 191, మల్లాపూర్ గ్రామం, ఉప్పల్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా (ఇంతకుముందు రంగారెడ్డి జిల్లా) మరియు హద్దులు: ఉత్తరం: మెయిన్ రోడ్డు, దక్షిణం: సర్వే నెం.191(భాగం), 189, 184(భాగం), తూర్పు: సర్వే నెం.1/1, 191(భాగం), పడమర: సర్వే నెం.190(భాగం), పూర్తయ్యేందుకు షెడ్యూల్ తేది: ఫ్లాట్ షెడ్యూల్ యొక్క వివరాలు: ఆస్తికి సంబంధించి డీలక్స్ ఫ్లాట్ యొక్క నెం.802, ఎనిమిదో అంతస్తు, బ్లాక్ నెం.ఎఫ్, విస్తీర్ణం 1200 చ.అ. నిర్మిత సూపర్ విస్తీర్ణం (అనగా 939 చఅ. నిర్మిత విస్తీర్ణం & 261 చ.అ. కామన్ ఏరియా) రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 37.15చ.గ. మరియు రిజర్వ్ చేయబడిన పార్కింగ్ ఏరియా సింగిల్ కారు మరియు బేస్‌మెంట్ యొక్క విస్తీర్ణం 100 చ.అ. రెసిడెన్షియల్ కాంప్లెక్స్ "మేఫ్లవర్ గ్రాండ్, సర్వే నెం.2/1/1 యొక్క భాగం, 183,184,190&191, మల్లాపూర్ గ్రామం, ఉప్పల్ మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా (ఇంతకుముందు రంగారెడ్డి జిల్లా) మరియు హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన టు స్కై, పడమర: 6'-6" వెడల్పు కారిడార్/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:17-01-2025	16-08-2024 Rs. 7,06,370.80/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది: 23 జనవరి, 2025
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత సంతకందారు
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు



విశ్వవిద్యాలయాలను విధ్వంసం చేయొద్దు

- యూజీసీ మార్గదర్శకాలను కేంద్రం వెనక్కి తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సంస్కరణల పేరుతో విశ్వవిద్యాలయాలను విధ్వంసం చేయొద్దని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) రూపొందించిన ముసాయిదా మార్గదర్శకాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసింది. అవి అమల్లోకి వస్తే విశ్వవిద్యాలయాలు కేంద్రం గుప్పెట్లోకి వెళ్తాయనీ, రాష్ట్రాల హక్కులు హరించబడతాయని విమర్శించింది. బుధవారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో యూజీసీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి నాగరాజు మాట్లాడుతూ యూజీసీ మార్గదర్శకాలపై ఇప్పటికే కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలు ఈ ముసాయిదాను వ్యతిరేకిస్తూ నిర్ణయం తీసుకున్నాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం కూడా వెంటనే యూజీసీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్టు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆ ముసాయిదా అమల్లోకి వస్తే వర్సిటీలు ధ్వంసమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీని వల్ల ముఖ్యంగా వీసీల నియామకాల్లో రాష్ట్రాలకు ఎలాంటి అధికారం ఉండబోదని అన్నారు. ప్రస్తుత విధానం ప్రకారం వీసీల నియామకాల కోసం ప్రభుత్వం, విశ్వవిద్యాలయం, యూజీసీ నుంచి ఒకరు చొప్పున సభ్యులతో సెర్చ్ కమిటీ ఏర్పడుతుందని వివరించారు. అది పరిశీలించి ముగ్గురు ప్రొఫెసర్ల పేర్లతో జాబితాను ప్రభుత్వానికి పంపిస్తుందని అన్నారు. వాటిని పరిశీలించి ప్రభుత్వం గవర్నర్ ఆమోదానికి ఆ జాబితాను పంపిస్తుందన్నారు. గవర్నర్ ఆమోదం తర్వాత వీసీని ప్రభుత్వం నియమిస్తుందని చెప్పారు. కానీ యూజీసీ తాజా ముసాయిదా ప్రకారం వీసీల నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి పాత్ర ఉండబోదని అన్నారు. వీసీని గవర్నర్ ఎంపిక చేస్తారని చెప్పారు. వీసీలుగా ఎవరిని నియమించాలనే విషయంలో కూడా యూజీసీ మార్పులు చేయాలని నిర్ణయించిందని అన్నారు. ఇప్పుడున్న పద్ధతి ప్రకారం వీసీ పోస్టుకు అర్హత సాధించాలంటే కనీసం 10 ఏండ్లపాటు ప్రొఫెసర్‌గా పనిచేసిన అనుభవం ఉండాలన్నారు. కానీ ముసాయిదాలో దీన్ని తొలగించారని విమర్శించారు. వీసీ కోసం పారిశ్రామికవేత్తలతోపాటు, వివిధ రంగాల్లో నైపుణ్యం ఉన్న మేధావులు, పరిశోధనా ప్రతినిధులు, పాలనా అనుభవం ఉన్న వారు అర్హులని ప్రకటించిందని గుర్తు చేశారు. వర్సిటీల్లో పనిచేయనివారు, ప్రొఫెసర్లు కానివారు ఎవరైనా వీసీలుగా ఎంపికయ్యే అవకాశముందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి అనుకూలమైన వ్యక్తులను వీసీలుగా నియమించే కుట్ర ఉందని విమర్శించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల నియామకాల్లో యూజీసీ మార్పులు చేస్తున్నదని చెప్పారు. ప్రస్తుతం ఈ పోస్టులకు అర్హత సాధించాలంటే ఒకే సబ్జెక్టులో పీజీ, పీహెచ్‌డీ చేసి ఉండాలన్నారు. యూజీసీ ముసాయిదా ప్రకారం గ్రాడ్యుయేషన్, పీజీలో ఏ సబ్జెక్టు చదివినా, పీహెచ్‌డీ చేసిన సబ్జెక్టుతో సంబంధం లేకుండా ప్రొఫెసర్ పోస్టులకు అర్హత సాధించే అవకాశముందని అన్నారు. ఇప్పటికే బీజేపీకి అనుకూలమైన వ్యక్తులతో ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా సిలబస్ మార్పులు కూడా జరుగుతున్నాయని అన్నారు. యూజీసీ ముసాయిదా ద్వారా వర్సిటీలను కేంద్రం ఆధీనంలోకి తీసుకునే దిశగా కుట్ర చేస్తోందన్నారు. ఈ మార్గదర్శకాలను వెనక్కి తీసుకునే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ పోరాటంలో విద్యార్థులు, ప్రొఫెసర్లు భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజినీకాంత్, శ్రీకాంత్ వర్మ, శంకర్, రాష్ట్ర సహాయకార్యదర్శులు కిరణ్, అశోక్‌రెడ్డి, ప్రశాంత్, శంకర్, శ్రీకాంత్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ పూజ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు లెనిన్ గువేరా, నాయకులు శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

28న బీఆర్ఎస్ మహాధర్నాకు హైకోర్టు ఓకే

నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రైతు భరోసాను రూ.12 వేల నుంచి రూ.15 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న బీఆర్ఎస్ తలపెట్టిన మహాధర్నాకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఈనెల 21న నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో తలపెట్టిన రైతు మహాధర్నాకు నల్లగొండ పోలీసులు అనుమతి నిరాకరించడంతో బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. దాంతో 28న క్లాక్ టవర్ సెంటర్లో ధర్నాకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించుకోవాలని పేర్కొంది. ఈ మేరకు బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రైతు మహాధర్నాకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు కానున్నట్టు పేర్కొన్నారు.

మూడు జిల్లాల్లో డీసీఏ దాడులు

- నకిలీ వైద్యుల నుంచి మందులు స్వాధీనం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డ్రగ్ కంట్రోల్ అధికారులు రాష్ట్రంలో నల్లగొండ, మేడ్చల్-మల్కాజిగిరి, ములుగు జిల్లాల్లో దాడులు చేశారు. నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండలం, తోపుచెర్ల గ్రామంలోని ఒంటెద్దు సైదిరెడ్డి ఎలాంటి అవసరమైన అర్హత లేకుండా మెడికల్ ప్రాక్టీస్ చేస్తున్నట్టు గుర్తించారు. అతని వద్ద నుంచి 31 రకాల మందులను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం, మల్లంపేట్ గ్రామంలో అర్హత లేకుండా మెడికల్ ప్రాక్టీస్ చేస్తున్న నిజాముద్దీన్ మొహమ్మద్ నుంచి 22 రకాల మందులను సీజ్ చేశారు. వీటి విలువ రూ.59,525. ములుగు జిల్లాల్లో దాడులు చేసిన అధికారులు జ్వరం, డెంగ్యూ చికిత్స పేరుతో తప్పుదోవ పట్టించేలా ప్రకటిస్తున్న ఆయుర్వేదిక్ మెడిసిన్ మక్-ప్లేట్ సిరప్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీనిని న్యూఢిల్లీలోని మక్సన్ బయోటెక్ ప్రయివేట్ లిమిటెడ్ మార్కెటింగ్ చేస్తుండగా, హర్యానాలోని కోమెక్స్ హెర్బల్ ప్రొడక్ట్ తయారు చేస్తున్నది. కేసులు నమోదు చేసిన అధికారులు విచారణ జరుపుతున్నారు.

హనుమకొండలో దారుణ హత్య

- వివాహేతర సంబంధమే కారణం..



నవతెలంగాణ-నయీంనగర్

వివాహేతర సంబంధంతో ఓ ఆటో డ్రైవర్ హత్యకు గురయిన సంఘటన హన్మకొండ జిల్లా కేంద్రంలోని అదాలత్ జంక్షన్ వద్ద బుధవారం జరిగింది. ఓ వివాహిత మహిళతో సన్నిహిత సంబంధం కలిగిన ఇద్దరు వ్యక్తుల్లో ఒకరు మరోకరిపై కత్తితో దాడిచేసి హత్య చేశారు. సుబేదారి సీఐ సత్యనారాయణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మడికొండ గ్రామానికి చెందిన మాచర్ల రాజ్‌కుమార్ (38) ఆటోను నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో స్థానిక మహిళతో సన్నిహిత సంబంధం ఏర్పడింది. ఆ మహిళతోనే అదే గ్రామానికి చెందిన ఏనుగు వెంకటేశ్వర్లు అనే వ్యక్తి కూడా సన్నిహితంగా ఉండేవాడు. ఈ విషయమై రాజ్‌కుమార్, వెంకటేశ్వర్లు మధ్య పలుమార్లు తగాదాలు చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలో రాజ్‌కుమార్‌పై కక్ష పెంచుకున్న వెంకటేశ్వర్లు అతడిని ఎలాగైనా హత్యచేయాలని నిర్ణయించుకుని సమయం కోసం ఎదురు చూశాడు. బుధవారం ఉదయం రాజ్‌కుమార్ యధావిధిగా ఆటోను నడుపుతూ 11.40 గంటల సమయంలో హనుమకొండ అదాలత్ జంక్షన్ లెన్స్‌కార్ట్ వద్దకు చేరుకున్నాడు. రాజ్‌కుమార్‌ను హత్య చేసేందుకు వెంబడిస్తున్న వెంకటేశ్వర్లు అదనుచూసి గొడవకు దిగి పథకం ప్రకారం తన వెంట తెచ్చుకున్న కత్తితో విచక్షణారహితంగా దాడి చేశాడు. దాంతో రాజ్‌కుమార్‌కు తీవ్ర గాయాలవ్వడంతో స్థానికులు 108కు సమాచారం అందించగా.. వరంగల్ ఎంజీఎంకు తరలించారు. పరీక్షించిన వైద్యులు మృతిచెందినట్టు నిర్ధారించారు. రాజ్‌కుమార్ భార్య సరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

టీచర్ల డిప్యూటేషన్లలో అమ్యామ్యాలు

- పరస్పర బదిలీల్లో భారీ చెల్లింపులు
- ముగ్గురు సభ్యుల కమిటీ నియామకం
- స్కావెంజర్ల వేతనాల నిలిపివేతతో ఆందోళన



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ జిల్లాలో టీచర్ల డిప్యూటేషన్లు వివాదాస్పదంగా మారాయి. పనుల సర్దుబాటులో భాగంగా డిప్యూటేషన్ల ప్రక్రియలో డబ్బులు చేతులు మారుతున్నాయన్న ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో ఈ వివాదం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దృష్టికి రావడంతో ఈ అక్రమాలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే త్రిసభ్య కమిటీని నియమించారు. అంతేకాదు, పరస్పర (మ్యుచువల్) బదిలీల్లో రూ.7 లక్షల నుంచి రూ.14 లక్షల మేరకు నగదు చేతులు మారినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో కలెక్టర్ వద్దకు వచ్చిన విద్యా శాఖకు సంబంధించిన పలు బిల్లులు నిలిచిపోయాయి. ఇందులో స్కావెంజర్ల వేతనాల బిల్లులు సైతం పెండింగ్‌లో ఉండటంతో 4 నెలలుగా వారికి వేతనాలు అందలేదు.

రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో టీచర్లకు పరస్పర బదిలీలకు అవకాశం ఇవ్వడంతో భారీగా నగదు చేతులు మారుతుందన్న ప్రచారం జరుగుతుంది. రిటైర్మెంట్‌కు దగ్గరగా ఉన్నవాళ్లు, డబ్బులు అవసరమున్న టీచర్లు పరస్పర బదిలీలకు అంగీకరిస్తూ భారీగా నగదును ఆశిస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 6 జిల్లాల్లో ఈ పరిస్థితి చోటుచేసుకుంది. సంగెం మండలం మొండ్రాయి నుంచి ఒక సంఘానికి చెందిన టీచర్‌ను నగరంలోని శంభునిపేట పాఠశాలకు డిప్యూటేషన్‌పై నియమించడం, ఈ నియామకం వెనుక అవినీతి చోటు చేసుకున్నట్టు ప్రచారం జరుగుతుంది. ఒక సంఘానికి చెందిన నేతలే ఈ అక్రమ డిప్యూటేషన్లకు దళారులుగా వ్యవహరిస్తున్నారని టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ టీచర్లను కస్తూర్ బా స్కూల్స్, మోడల్ స్కూల్స్‌కు డిప్యూటేషన్‌కు పంపడం కూడా వివాదాస్పదంగా మారింది.

డీఈవో కేంద్రంగా వివాదాలు

వరంగల్ జిల్లాలో జిల్లా విద్యాశాఖాధికారి తీసుకున్న చర్యలు వివాదాస్పదంగా మారుతున్నాయి. విధాన నిర్ణయాలకు భిన్నంగా డిప్యూటేషన్లు చేయడం, తెర వెనుక అవినీతి జరుగుతుందన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇంటింటి సర్వేలో ఆదివారం సర్వే విధులకు హాజరుకాని టీచర్లపై సస్పెన్షన్ వేటు వేయడం కూడా వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఇదిలావుంటే జిల్లా కలెక్టర్ సత్య శారద, డీఈఓ వ్యవహారంపై త్రిసభ్య కమిటీ వేయడంతో ఈ అవినీతిలో తనకు ఎలాంటి సంబంధం లేదని డీఈవో చెబుతుండటం గమనార్హం. డీఈఓ వ్యవహార శైలి నేపథ్యంలో జిల్లాలో గత నాలుగు నెలలుగా స్కావెంజర్ల వేతనాలు నిలిచిపోయాయి. వేతనాల ఫైల్ కలెక్టరే క్లియర్ చేయాలని స్కావెంజర్లు కోరుతున్నారు.

పైరవీలకు పెద్ద పీట.. కలెక్టర్ ఆగ్రహం

నిలిచిపోయిన స్కావెంజర్ల వేతనాలు

జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనిచేస్తున్న 519 మంది స్కావెంజర్ల వేతనాలు నాలుగు నెలలుగా నిలిచిపోయాయి. 2024 జూన్ నుంచి కార్మికులు పాఠశాలలను శుభ్రంగా ఉంచడం, టాయిలెట్లను శుభ్రం చేయడం చేస్తున్నారు. 30 మంది విద్యార్థులున్న పాఠశాలలో నెలకు రూ.3,000, 31-100 విద్యార్థులున్న చోట రూ.6 వేలు, 101-250 మంది విద్యార్థులున్న చోట రూ.8 వేలు, 251-500 మంది విద్యార్థులున్న పాఠశాలలో రూ.12 వేలు, 501-750 మంది విద్యార్థులున్న చోట రూ.15 వేలు, 750 మందికిపైగా విద్యార్థులున్న చోట రూ.20 వేల వేతనం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించింది. హన్మకొండ జిల్లాలో జూన్, జులైలో స్కావెంజర్లకు వేతనాలు ఇవ్వలేదు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో మాత్రం వేతనాలు ఇచ్చారు. తాజాగా నవంబర్, డిసెంబర్‌లో వేతనాలు ఇవ్వలేదు. మొత్తంగా హన్మకొండ జిల్లాలో 4 నెలలపాటు వేతనాలు ఇవ్వకపోవడం గమనార్హం.

కేసీఆర్ ఆనవాళ్లను తుడిచేయాలని కుట్ర

- బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ భౌతిక దాడులు
- మా కార్యకర్తలు తలచుకుంటే కాంగ్రెస్ నేతలు ఎక్కడా తిరగలేరు : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యసంగిలో ఎస్సారెస్పీ కింద పంటలను ఎండబెట్టారని, కేసీఆర్ ఆనవాళ్లను తుడిచివేయాలని కుట్ర చేస్తున్నారని, అది ఎవ్వరి వల్ల సాధ్యం కాదని ఎమ్మెల్యే కల్వకుంట్ల కవిత అన్నారు. కాంగ్రెస్‌ను తరిమికొట్టే రోజులొచ్చాయని, గ్రామసభల్లో నిరసనలతో ప్రజల తిరుగుబాటు మొదలైందని అన్నారు. బుధవారం ఆమె ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి క్యామ మల్లేశ్‌తో కలిసి యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహాస్వామిని దర్శించుకున్నారు. అనంతరం బీఆర్ఎస్ భువనగిరి జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. యాదగిరిగుట్టను అప్పటి సీఎం కేసీఆర్ అద్భుతంగా అభివృద్ధి చేశారని, మిగిలిన పనులను ప్రభుత్వం త్వరగా పూర్తి చేయాలని కోరారు. బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై దాడులు చేయడంతో పాటు కార్యకర్తలు, నాయకులపై భౌతిక దాడులు చేస్తున్నారని అన్నారు. 61 లక్షల సభ్యత్వం ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ నాయకులు ఎక్కడా తిరగలేరని హెచ్చరించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందిందని చెప్పారు. మూసీనది కాలుష్యానికి కారణం కాంగ్రెస్సే అని ఆరోపించారు.మూసీ నదిని శుద్ధి చేయాలని కేసీఆర్ నడుం బిగించి ఎస్టీపీ ప్లాంట్లను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మూసీని ఏటీఎంలా మార్చుకుని ఆ పేరుతో రూ.కోట్ల ప్రజాధనం లూటీ చేస్తోందని ఆరోపించారు. మూసీ ప్రక్షాళన అంటూ పేదలను రోడ్డున పడేస్తూ ఇండ్లు కూల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలన గ్రామసభలు గందరగోళంగా మారాయని, లబ్దిదారులకు పథకాలు రాకపోవడంతో ప్రజలు ఆగ్రహంగా వున్నారని, ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలైందని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో గోల్ మాల్ చేశారని విమర్శించారు. నీటి ప్రాజెక్టులను మూలకు పడేశారన్నారు. నల్లగొండ జిల్లాలో ప్రాజెక్టులు నత్తనడక నడుస్తున్నా యని, సాగర్‌ను కేఆర్ఎంబీకి అప్పజెప్పారని ఆరోపించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, బూడిద భిక్షమయ్య గౌడ్, మాజీ కార్పొరేషన్ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కోనపురి కవిత, జక్క రాఘవేందర్‌రెడ్డి, ర్యాకల శ్రీనివాస్, కిరణ్‌క ుమార్, పాండు శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

'కాజీపేట'కు మహర్దశ

అమృత్ భారత్ స్టేషన్ పథకంతో రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.24.45 కోట్లు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

'అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏబీఎస్ఎస్)' కింద కాజీపేట రైల్వే స్టేషన్‌ను ఎంపిక చేసి రూ.24.45 కోట్ల అంచనా వ్యయంతో రైల్వే ప్రయాణీకుల సౌకర్యార్థం శరవేగంగా స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ఈ పథకం కింద ఇప్పటికే రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్‌లను ఎంపిక చేశారు. వీటినిరూ.2,737 కోట్లతో ఆధునిక హంగులతో తీర్చిదిద్దనున్నారు. దానిలో భాగంగానే ప్రపంచస్థాయిలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌నూ అభివృద్ధి చేస్తున్నారు. జంట నగరాల్లో ఇప్పటికే రైల్వే టర్మినల్స్‌లో ఉన్న రద్దీని తగ్గించడానికి ప్రత్యామ్నాయ టర్మినల్‌గా చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో సకల సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ఈ పథకం కింద కాజీపేట స్టేషన్ ఎంపిక కావడంతో అభివృద్ధి పనులను శరవేగంగా చేస్తున్నారు.

కాజీపేట రైల్వే స్టేషన్‌ను నిజాం గ్యారెంటీడ్ స్టేట్ రైల్వే (ఎన్‌జీఎస్ఆర్)లో భాగంగా 1888లో నిర్మించారు. నిజాం సంస్థానాన్ని బ్రిటీషు ఇండియాలోని మిగిలిన ప్రాంతాలకు కాజీపేట కలుపుతుంది. కాజీపేట రైల్వే స్టేషన్ చుట్టు పక్కల ప్రాంతాల నుంచి బొగ్గు, పత్తి, ఇతర వస్తువుల రవాణాలో ఈ స్టేషన్ కీలక పాత్ర పోషిస్తుంది. సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో కాజీపేట రైల్వే స్టేషన్‌ను నాన్ సబర్బన్ గ్రేడ్ 3 (ఎన్ఎస్‌జీ-3)గా వర్గీకరించారు. ఇక్కడ నుంచి ప్రతిరోజూ విజయవాడ, విశాఖపట్నం, సికింద్రాబాద్, తిరుపతి తదితర ప్రాంతాలకు వెళ్లే సూపర్‌ఫాస్ట్ రైళ్లు సుమారు 98 రైళ్లు ఇక్కడ ఆగుతుండగా.. వాటిద్వారా 24,269 మందికిపైగా ప్రయాణం సాగిస్తున్నారు. కాగా, స్టేషన్ అభివృద్ధి పనుల్లో ఇప్పటికే 40 శాతం పూర్తి కాగా, ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన 60శాతం పనులను పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు.

కాజీపేట రైల్వే స్టేషన్‌లో ఆధునిక ఏర్పాట్లు

కాజీపేట స్టేషన్ ముఖద్వారా అభివృద్ధితో పాటు ఆకర్షణీయమైన ప్రవేశ ద్వారం ఏర్పాటు చేయనున్నారు. అలాగే, 12 మీటర్ల వెడల్పు ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి, 2 లిఫ్టులు, 2 ఎస్కలేటర్ల ఏర్పాటు, ప్లాట్‌ఫారమ్‌పై ఉపరితల మెరుగుదల పనులు చేస్తున్నారు.

టాయిలెట్లకు మరమ్మతులు, దివ్యాంగుల సౌకర్యార్థం కొత్త టాయిలెట్ బ్లాకుల నిర్మాణం, వెయిటింగ్ హాలు అభివృద్ధి, స్టేషన్ ఆవరణలో పచ్చదనం ఏర్పాటు, స్టేషన్ ప్రాంతంలో కళలు, సాంస్కృతిక చిత్రీకరణ, ప్రయాణీకులకు అనుకూలమైన సంకేతాలు, రైలు సూచిక బోర్డులు, కోచ్ సూచిక బోర్డులు తదితర ఆధునిక హంగులతో కాజీపేట రైల్వేస్టేషన్‌ను కొత్తగా తీర్చిదిద్దనున్నారు.

భూమి లేని పేదలందరికీ

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి



- గ్రామసభల్లో అర్హులుగా ప్రకటించాలి
- ఉపాధి జాబ్ కార్డు, 20 రోజుల పనిదినాల నిబంధనలు ఎత్తివేయాలి
- ఈ విషయంపై గ్రామసభల్లో నిరసన తెలపాలి
- భూమిలేని పట్టణ పేదలకూ ఈ పథకాన్ని వర్తింపజేయాలి : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్దిదారులకు కచ్చితంగా ఉపాధి జాబ్ కార్డు, 20 రోజులు పని దినాలు ఉండాలనే నిబంధనలను తొలగించాలనీ, భూమి లేని పేదలందరినీ అర్హులుగా గ్రామసభల్లో ప్రకటించాలని, రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభల్లో నిరసనలను తెలియజేసి దరఖాస్తులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ప్రభుత్వం ఆర్భాటంగా తీసుకున్న ప్రజా పాలన దరఖాస్తులలో భూమిలేని వ్యవసాయ కార్మికులు ఎంతమంది ఉన్నారో బహిరంగ ప్రకటన చేయాలని కోరింది. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నట్టు భూమి లేని పేదలందరికీ ఇందిరమ్మ భరోసా ఇస్తామన్న వాగ్దానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేసింది. గ్రామ సభల్లో 20 మంది 30 మందిని మాత్రమే లబ్దిదారులుగా ప్రకటించే చర్యలకు స్వస్తి పలకాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్ రాములు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. "రాష్ట్రంలో ప్రభుత్వ లెక్కల ప్రకారం 52.78 లక్షల జాబ్‌కార్డుల్లో 1,11,31,284 మంది కూలీలు పని కోసం పేర్లు నమోదు చేసుకున్నారు. వీరిలో గత సంవత్సరం 56,78,097 మంది కూలీలకు మాత్రమే పని కల్పించారు. పని చేయడానికి సిద్ధంగా ఉన్న సగం మందికి పైగా ప్రభుత్వం పని చూపలేకపోయింది. ఇప్పుడు ప్రభుత్వం ఉపాధి కార్డు, పని దినాలను లబ్దిదారులకు ప్రాతిపదికగా తీసుకోవడమంటే లబ్దిదారుల సంఖ్యను కుదించటంతోపాటు నిజమైన వ్యవసాయ కూలీలుగా ఉన్న అనేక మందిని ఈ పథకానికి దూరం చేయడమే అవుతుంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ పదేండ్లలో ఒక్క జాబ్‌కార్డు కూడా ప్రభుత్వం ఇవ్వలేదు. పాత కార్డుల్లో కొత్తగా వచ్చిన పిల్లల పేర్లను చేర్చే అవకాశం కూడా కల్పించలేదు." అని వారు తెలిపారు. "బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉపాధి హామీ పనిని పేదలకు దూరం చేయడానికి అనేక విధానపరమైన చర్యలు చేపట్టింది. ఉపాధి జాబ్‌కార్డు, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్‌లో నెంబర్ల లింకు పేరుతో ఈ కాలంలో 7.5 కోట్ల జాబ్ కార్డులను తొలగించింది. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా నగర పంచాయతీలు, మండల కేంద్రాలు, మున్సిపల్ కార్పొరేషన్ల ఏర్పాటు పేరుతో అనేక గ్రామాలను విలీనం చేయడం వల్ల లక్షలాది మంది జాబ్ కార్డులు, పని కోల్పోయారు. పని ప్రదేశంలో ఉదయం, సాయంత్రం ఫొటోల అప్‌లోడింగ్ పేరుతో ఆన్‌లైన్ మస్టర్ పద్ధతిని అమలు చేశారు. ఫలితంగా పని చేసిన కూలీల ఫొటోలు ఆన్‌లైన్‌లో అప్ లోడ్ కాకపోవడంతో జాబ్ కార్డుల్లో పని దినాలు నమోదు కాని వారు లక్షల మంది ఉన్నారు. పని కోసం దరఖాస్తు పెట్టుకున్న వారిలో ఒంటరి మహిళలు, ముసలివారు, వికలాంగుల ఉన్నారనే నెపంతో అనేక మందికి ప్రభుత్వ అధికారులు పని చూపలేదు.... " అని వారు చెప్పారు. పట్టణ పేదలకు ఉపాధి పని కల్పిస్తామన్న గత బీఆర్ఎస్ పాలకుల మాటలు, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం నీటి మూటలుగానే మిగిలాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం పునరాలో చన చేసి పట్టణ పేదలను కూడా ఈ పథకానికి లబ్దిదారులుగా ఎంపిక చేయాలని నాగయ్య, వెంకట్ రాములు డిమాండ్ చేశారు.

గోదావరి-కృష్ణా వరదలపై అధ్యయనం

- ఐఐటీల నేతృత్వంలో కార్యాచరణ
- ఆపరేషన్ ప్రొటోకాల్‌పై విస్తృత చర్చ
- నాలుగు రాష్ట్రాల నిర్ణయం
- చీఫ్ ఇంజినీర్లతో ప్రత్యేక కమిటీ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



వరదల సమయంలో ప్రభావిత రాష్ట్రాలతో సమన్వయం చేసుకుంటూ సత్వర చర్యలు తీసుకోవడానికి వీలుగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల డ్యామ్ సేఫ్టీ కమిటీలు నిర్ణయించాయి. బుధవారం వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. దీనికి తెలంగాణ నుంచి ఈఎన్సీ (జనరల్), స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్(ఎస్ఎస్‌వో) చైర్మెన్ జి అనిల్‌కుమార్, ఈఎన్సీ(ఓఅండ్ ఎం) జి.విజయ భాస్కర్‌రెడ్డి, కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) చీఫ్ ఇంజినీర్ విజయ్ మాగరే, సీడబ్ల్యూసీ డైరెక్టర్(సౌత్ హైడ్రాలజీ) నిత్యానందరాయ్, కర్నాటక జలవనరుల శాఖ చీఫ్ ఇంజినీర్ మంజునాథ్, ఏపీ జలవనరుల శాఖ డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ రాజేంద్రప్రసాద్, ఓయూ సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పి.రాజశేఖర్, జేఎన్‌టీయూ సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎస్.శ్రీనివాసులు హాజరయ్యారు. ఒక రాష్ట్రానికి మరో రాష్ట్రానికి మధ్య వరదలపై కచ్చితమైన సమాచారం అందకపోవడంతో ప్రాజెక్టుల నిర్వహణ, గేట్ల ఆపరేషన్ ప్రొటోకాల్‌లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని గుర్తించారు. మహారాష్ట్రలో ఆకస్మిక వరదలతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కింద ఉన్న కాళేశ్వరంలోని ప్యాకేజీ-21కు చెందిన పంప్‌హౌస్ నీట మునిగిందనీ, ఇక విజయవాడ నగరం కూడా గత వరదలతో ప్రభావితమైందనీ, పలు సందర్భాల్లో మహారాష్ట్రలోని నాందేడ్ కూడా ఎస్ఆర్ఎస్పీలో వరదల సమయంలో గేట్లు ఎత్తకపోవడంతో ముంపునకు గురైందని చెప్పారు. దీని కోసం గోదావరి, కష్ణా నదుల క్యాచ్‌మెంట్ ఏరియాలో ఫ్లడ్ రూటింగ్‌పై ఐఐటీ-హైదరాబాద్, ఐఐటీ-రూర్కీతో అధ్యయనం చేయడం ద్వారా ప్రాజెక్టుల గేట్ల ఆపరేషన్ ప్రొటోకాల్ ఖరారు చేయనున్నారు. ఇందులో భాగంగా రియల్ టైమ్ రెయిన్‌ఫాల్ డాటాను రాడార్, శాటిలైట్ ఆధారంగా పంచుకోవడం, అత్యాధునిక విధానాలతో గేట్ల ఆపరేషన్ చేయాలనీ, వాతావరణ మార్పుల సమాచారం ఆధారంగా రిజర్వాయర్ల నిర్వహణ చేపట్టాలని నిర్ణయించారు.

పెద్దవాగు శాశ్వత పునరుద్ధరణకు రూ.92.20 కోట్లతో ప్రతిపాదనలు

వరదలతో గతేడాది జులై 18వతేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పెద్దవాగు మధ్యతరహా ప్రాజెక్టు కట్టతెగిన విషయం విదితమే. 40,500 క్యూసెక్కుల సామర్థ్యంతో దీని స్పిల్‌వే డిజైన్ చేయగా, 88 వేల క్యూసెక్కుల వరద రావడంతో 150 మీటర్ల దాకా కట్ట తెగిపోయింది. ఇక ప్రాజెక్టు స్పిల్‌వే సామర్థ్యం పెంచాలని నిర్ణయించారు. అదనంగా 5 గేట్లతో స్పిల్వేతో పాటు ప్రాజెక్టు శాశ్వత పునరుద్ధరణకు రూ.92.20 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని ఈఎన్సీ (జనరల్) అనిల్‌కుమార్ గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టు నుంచి 16 వేల ఎకరాలకు సాగునీరు అందుతుండగా, అందులో 2360 ఎకరాలు తెలంగాణలో, మిగతా 13840 ఎకరాలు ఏపీలో సాగవుతుంది. దీంతో సాగు విస్తీర్ణం ఆధారంగా నిష్పత్తితో నిధులు పరస్పరం భరించాలని తెలంగాణ ఈ సందర్భంగా ఏపీకి సూచించింది. ఇక జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్‌డీఎస్ఏ) సిఫారసుల అనంతరమే మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతుల తోపాటు పునరుద్ధరణ చేపట్టాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఎన్‌డీఎస్ఏ సిఫారసుల ప్రకారం మేడిగడ్డ బ్యారేజీపై అధ్యయనం బాధ్యతను సీఎస్ఎంఆర్ఎస్(సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్ రిసెర్చ్ సెంటర్), అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై కేంద్ర నీటి, విద్యుత్ పరిశోధన సంస్థ(సీడబ్ల్యూపీఆర్ఎస్)తో అధ్యయనం చేయించడం జరిగిందని ఈ సమావేశంలో గుర్తు చేశారు. ఇక రాష్ట్రంలో వానాకాలానికి ముందు, వానాకాలం తర్వాత ప్రాజెక్టుల స్థితిగతులపై నిర్ణీత వ్యవధిలోగా నివేదికలను సిద్ధం చేసి, ధర్మ పోర్టల్ (ఎన్డీఎస్ఏ)లో పొందుపరచాలని నిర్దేశించారు. ఇక 2024లో సిద్ధం చేసిన స్పెసిఫైడ్ డ్యామ్ జాబితాలో నుంచి పెద్దచెరువు(స్తంభాలపల్లి), చేగావ్ ప్రాజెక్టులను తొలగించి, చనకా కొరాటా, సదర్మట్ బ్యారేజీలను చేర్చాలని ప్రతిపాదించారు. ఈ సందర్భంగా స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ కార్యకలాపాల పురోగతిపై చర్చించారు.

రికార్డుల ప్రకారమే పని చేస్తాం

- కాళేశ్వరం విచారణలో చైర్మెన్ పీసీ ఘోష్
- జలవనరుల సంస్థ మాజీ చైర్మెన్ ప్రకాష్ హాజరు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ రికార్డులు, డాక్యుమెంట్ల ఆధారంగానే పని చేస్తుందని చైర్మెన్ పీసీ ఘోష్ వ్యాఖ్యానించారు. ఎవరి మద్దతూ అవసరం లేదని అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని బీఆర్‌కేఆర్ భవన్‌లో కాళేశ్వరం విచారణ కొనసాగింది. తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ వి. ప్రకాష్‌తో పాటు మేడిగడ్డ బ్యారేజీని నిర్మించిన నవయుగ కంపెనీ ప్రతినిధులను కమిషన్ ప్రశ్నించింది. ప్రకాష్‌ను విచారణ చేస్తున్న సందర్భంగా 'కమిషన్‌కు మద్దతు ఇచ్చేందుకు అఫిడవిట్ సమర్పించినట్టు ప్రకాష్ వ్యాఖ్యానించారు. దీనికి కమిషన్ చైర్మెన్ పీసీ ఘోష్ స్పందస్తూ ' కమిషన్‌కు ఎవరి సహకారం అవసరంలేదనీ, రికార్డులు, డాక్యుమెంట్ల ఆధారంగా విచారణ చేసి సర్కారుకు నివేదిక అందజేస్తామని ప్రకటించారు. తమ ముందు ఎవరూ రాజకీయ ఉపన్యాసాలు చేయకూడదని చెప్పారు. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేకే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినట్టు ప్రకాష్ చెప్పారు. స్థిరీకరణకూ ఎక్కువ నీరు అవసరం కాబట్టి నిర్మాణం అవసరమైందని గుర్తు చేశారు. మేడిగడ్డ వద్ద ఆనకట్ట వద్దని ఇంజినీర్ల కమిటీ చెప్పింది కదా అని కమిషన్ ప్రశ్నించింది. రిటైర్డ్ ఇంజినీర్ల కమిటీ అలా చెప్పలేదని ప్రకాష్ కమిషన్‌కు వివరించారు. బొగ్గు గనుల వద్ద సొరంగాలు వద్దన్న సిఫారసును సర్కారు గౌరవించిందని చెప్పారు. నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకునే కాళేశ్వరం నిర్మించారని వివరించారు. అనంతరం నవయుగ కంపెనీ ప్రతినిధులను మేడిగడ్డ బ్యారేజీపై ప్రశ్నించారు. డిజైన్, ప్రాజెక్టు బడ్జెట్, ప్రణాళికలు తదితర అంశాలపై సమాధానాలు రాబట్టారు.

గ్రామసభల్లో లొల్లి

నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం రెండో రోజు గ్రామసభల్లో లబ్దిదారుల జాబితాలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అర్హులకు అన్యాయం జరిగిందని, ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలంటూ జనం అధికారులను నిలదీయగా.. మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అక్కడికక్కడే కౌంటర్ ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించారు. పలుచోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఘర్షణకు దిగారు. కాగా, బుధవారం గ్రామ సభల్లో కొన్నిచోట్ల మంత్రులు, కలెక్టర్లు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

- సంక్షేమ పథకాల జాబితాలపై అభ్యంతరాలు
- అర్హుల పేర్లు లేవంటూ నిలదీతలు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య వాగ్వాదాలు
- మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారుల సూచన
- దరఖాస్తుల కోసం జనం బారులు
- రెండో రోజూ ప్రజాపాలన గ్రామసభల తీరు





నవతెలంగాణ- విలేకరులు

నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని పార్డి(బి) గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితాలో పేర్లు లేకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హుల పేర్లు లేకుండా సభ ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పిట్టలవాడలో నిర్వహించిన వార్డు సభలో కాలనీ వాసులు అధికారులను నిలదీశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న తమ పేర్లు రాలేదన్నారు. మరోసారి దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు చెప్పడంతో ఇప్పటికే మూడు సార్లు చేశామన్నారు. గతంలో ఇచ్చిన వాటి గురించి చెప్పాలని పట్టుబట్టారు. అదే విధంగా తలమడుగు మండలం రుయ్యాడి, సుంకిడిలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు బాహాబాహీకి దిగడంతో డీఎస్పీ జీవన్‌రెడ్డి, ఆదిలాబాద్ రూరల్ సీఐ ఫణిందర్ వారిని సముదాయించారు. ఇంద్రవెల్లి మేజర్ గ్రామ పంచాయతీ గ్రామ సభలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. గ్రామ సభకు మండల ప్రత్యేకాధికారి రాథోడ్ రవీందర్ హాజరయ్యారు. ముందుగా పథకాలకు సంబంధించిన అర్హుల జాబితాను చదివి వినిపించగా బీఆర్ఎస్ నాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. కొంతసేపు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం మండల ప్రత్యేకాధికారి రాథోడ్ రవీందర్ మాట్లాడుతూ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తు స్వీకరిస్తామని తెలిపారు. దరఖాస్తులు స్వీకరించడానికి కౌంటర్లు ఏర్పాటు చేయడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. సంక్షేమ పథకాల్లో అర్హులకు అన్యాయం జరుగుతోందని మంచిర్యాల జిల్లా భీమారం గ్రామానికి చెందిన పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. రీ సర్వే చేపట్టాలని డిమాండ్ చేశారు. రేషన్‌కార్డుల జాబితాలో అనర్హుల పేర్లు ఉండటంతో అభ్యంతరం వ్యక్తం చేశారు. జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామసభ రసాభాసగా మారింది.

ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం చిమ్మపుడి గ్రామ సభ గందరగోళానికి దారి తీసింది. జాబితాలో తమ పేర్లు లేవని స్థానికులంతా ఒక్కసారిగా అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. దాంతో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. చింతకాని మండలం నాగిలిగొండ గ్రామ పంచాయతీ కార్మికుడు పి.శ్రీను.. తన పేరు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో లేదని సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నం చేశాడు. పోలీసులు నచ్చజెప్పి కిందకు దించారు. కొదుమూరు, లచ్చగూడెంలో తమ పేర్లు లేవని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. కొనిజర్ల మండలం గుంద్రాతిమడుగు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అనర్హుల పేర్లు జాబితాలో ఉన్నాయని గ్రామసభ టెంట్ కూల్చేశారు. ముదిగొండ మండలం న్యూలక్ష్మీపురం, ముత్తారం గ్రామాల్లో జాబితాలో తమ పేర్లు లేవని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పరిధిలోని స్థానిక 35వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక సభ రసాభాసగా సాగింది. కేటాయింపులలో అవకతవకలు జరిగాయని, ఉన్న వారికి ఇండ్లు వచ్చాయని, అర్హత ఉన్నవారికి జాబితాలో చోటు దక్కలేదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ అధికారులను ప్రశ్నించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు తదితర సమస్యలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని దరఖాస్తుదారులకు జవాబు దారీతనంగా రసీదులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారులు ప్రకటించిన జాబితాలో తమ పేర్లు లేవని దరఖాస్తుదారులు ఆందోళన చేపట్టారు. అనర్హుల పేర్లు ఎలా నమోదు చేశారని నిలదీశారు. అశ్వారావుపేట మండలం నందిపాడు, ఆసుపాకల్లోనూ నిరసన వ్యక్తమైంది. అధికారులకు, గ్రామస్తులకు మధ్య వాగ్వాదం జరిగింది. సర్వే చేసిన గృహాలకు ఎంపిక చేసిన లబ్దిదారులకు పొంతనే లేదని, అలాంటప్పుడు సర్వే చేయడం ఎందుకని, గ్రామసభల పేరుతో పేదలను ఇబ్బంది పెట్టడం ఎందుకంటూ పలువురు అధికారులను నిలదీశారు. ములకలపల్లి మండలం మాధారం గ్రామసభలో అనర్హులకు, కాంగ్రెస్ నాయకులు సూచించిన వారి పేర్లే వచ్చాయంటూ స్థానికులు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు.

వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు సభలో గందరగోళం నెలకొంది. అభివృద్ధి విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం సాగింది. మార్కెట్ కమిటీ చైర్మెన్ బాల్‌రెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో గొడవ సద్దుమణిగింది. పెద్దేముల్ మండలంలో జాబితాలో తమ పేర్లు లేవని, అనర్హులకే కేటాయించారని ప్రజలు అధికారులను నిలదీశారు. బుద్దారం గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ పథకం లబ్దిదారుల ఎంపికలో ఇద్దరు ఉద్యోగుల పేర్లున్నాయని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఆ ఇద్దరినీ వెంటనే తొలగించాలని మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ ఆదేశించారు.

ఇప్పుడు పంగనామాలు పెడుతున్నారు :ఎమ్మెల్యే హరీశ్‌రావు



ఎలక్షన్ల ముందు అందరికీ పరమాన్నమన్నారు.. ఇప్పుడు అందరికీ పంగనామాలు పెడుతున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. సిద్దిపేట పట్టణం గాడిచర్లపల్లి 15వ వార్డు సభలో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి దరఖాస్తులను తీసుకోవడంతోపాటు వారి ఆవేదన విన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఎన్నిసార్లు ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టాలి, దరఖాస్తు పెట్టిన ప్రతిసారీ రూ.30 -40 ఖర్చు అవుతోందని అన్నారు. పోలీస్ పహారాల మధ్య, నిర్బంధాల మధ్య గ్రామసభలు నిర్వహించి.. మాట్లాడితే అరెస్టు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా మద్దూరు మండలంలోని నర్సాయపల్లి గ్రామసభలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య తోపులాట, పిడిగుద్దులతో దాడి చేసుకున్నారు. కుర్చీలు విరగ్గొట్టారు. చేర్యాల సీఐ శ్రీను, మద్దూరు కొమురవెల్లి చేర్యాల ఎస్ఐలు షేక్ మహబూబ్, రాజు, నీరేష్, పోలీసులు ఇరువర్గాలను శాంతింపజేశారు. నిమ్జ్ ప్రాజెక్ట్‌లో భూములు కోల్పోయిన రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింపజేయాలని సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలోని మెటల్‌కుంట గ్రామసభలో బాధిత రైతులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలో పలువురు ఇందిరమ్మ ఇండ్ల కోసం, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నా జాబితాలో రాలేదని అధికారులను నిలదీశారు. వీణవంక మండల కేంద్రంలో పలువురు రైతులు తమకు ఇప్పటివరకు రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో పలుచోట్ల ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎందుకు ఎంపిక చేయలేదని మహిళలు అధికారులను నిలదీశారు.నల్లగొండ జిల్లా గట్టుప్పల మండలంలోని తేరేటిపల్లి గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల ఎంపికలో అవకతవకలపై అధికారులను స్థానికులు ప్రశ్నించారు. చండూరు మున్సిపాలిటీ 4వ, 5వ, 6వ వార్డు సభలు రసాభాసగా మారాయి. యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం బాహుపేటలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించలేదని ఆందోళన చేశారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలంలో అర్హుల పేర్లు జాబితాలో లేవని అనర్హుల పేర్లే ఉన్నాయని గ్రామస్తులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

టైం స్కేల్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- తెలంగాణ యూనివర్సిటీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) గౌరవాధ్యక్షులు జే.వెంకటేష్
- వ్యవసాయ విశ్వవిద్యాలయ వీసీ జానయ్యకు వినతి



నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న టైం స్కేల్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ యూనివర్సిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) గౌరవాధ్యక్షులు జే. వెంకటేష్, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.పద్మశ్రీ అన్నారు. ఇప్పటికైనా నూతన వీసీగా బాధ్యతలు చేపట్టిన ఉపకులపతి జానయ్య సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. బుధవారం యూనివర్సిటీ ఉద్యోగులతో కలిసి వీసీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు గ్రాడ్యూటీ పెంచాలని, కార్మికులందరికీ రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. సర్వీస్‌లో ఉన్న టైం స్కేల్ ఉద్యోగి మరణిస్తే.. వారి వారసులకి ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. దీన్ని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, టైం స్కేల్ ఉద్యోగులకు అందరికీ వర్తింప చేయాలన్నారు. వార్షిక ఇంక్రిమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. శాశ్వత ఉద్యోగుల మాదిరిగా మిగతా ఉద్యోగులందరికీ సెలవులు ఇవ్వాలన్నారు. మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు సక్రమంగా అమలు చేయడం లేదని, వాటిని వెంటనే అమలు చేయాలని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్, తెలంగాణ యూనివర్సిటీ సేమ్ ఫ్లేస్ వర్కర్స్ యూనియన్ నాయకులు మహమ్మద్, మెట్టు రవి, అమీర్, మహేందర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్‌టెల్ ప్లాన్లలో డేటాకు ఎసరు

(మొదటిపేజీ తరువాయి)

ఎయిర్‌టెల్ అనుహ్యంగా తన రెండు పాపులర్ ప్లాన్ల నుంచి డేటాను తొలగించింది. ఇది గురువారం నుంచి అమల్లోకి రానుంది. వాయిస్, ఎస్ఎంఎస్‌ల కోసం ప్రత్యేకంగా రీఛార్జి ప్లాన్లు తీసుకురావాలని టెలికాం కంపెనీలకు ట్రాయ్ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆ కంపెనీ తెలిపింది. గతేడాది జులైలో భారీగా పెంచిన టారిఫ్ చార్జీలతో ఇప్పటికే సతమతం అవుతోన్న వినియోగదారులు.. డేటా తొలగింపునతో ప్రత్యేకంగా కొనుగోలు చేయాల్సిన పరిస్థితితో అదనపు భారం పడనుంది. ఎయిర్ టెల్ రూ.509 ప్లాన్ 84 రోజుల కాలపరిమితో వస్తోందని.. ఈ రీచార్జితో అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, 900 ఎస్సెమ్మెస్‌లు లభిస్తాయని పేర్కొంది. 365 రోజుల గడువుతో రూ.1,999 రీఛార్జి ప్లాన్ అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, 3600 ఎస్ఎంఎస్‌లు అందించనుంది. ఈ రెండు రీచార్జి ప్లాన్లపై ఇంతకు ముందు 6జీబీ డేటా కూడా అందించేది. తాజాగా ఈ డేటాకు ఎసరు పెట్టింది. త్వరలోనే రిలయన్స్ జియో కూడా అదే బాటలో పయనించే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. జియో అందిస్తున్న రూ.479, రూ.1999 ప్లాన్లపై డేటా తొలగించే అవకాశం ఉందని రిపోర్టులు వస్తోన్నాయి. ప్రస్తుతం అన్ని టెలికాం కంపెనీలు వాయిస్, ఎస్ఎంఎస్‌లతో పాటు డేటా కలగలిపిన ప్లాన్లు అందిస్తున్నాయి.

వినియోగదారుల ఆగ్రహం..

గతేడాది జులైలో రిలయన్స్ జియో తొలుత టారిఫ్‌లను 25 శాతం వరకు పెంచగా... ఆ బాటలో ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా కూడా చార్జీల మోత మోగించాయి. ఈ దఫా ఎయిర్‌టెల్ తొలుత డేటాకు ఎసరు పెట్టగా.. మిగితా రెండు ప్రయివేటు టెల్కోలు కూడా అదే బాటను ఎంచుకోన్నాయని తెలుస్తోంది. ఇప్పటికే పెంచిన టారీఫ్‌లు భారంగా ఉన్నాయి. దీనికి తోడు ఎయిర్‌టెల్ ఇచ్చే డేటాను మాయం చేయడం పట్ల వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయా ప్లాన్లలో డేటాను తొలగించడంతో సాధారణంగా ధరలు కూడా తగ్గించాలి.. కానీ పాత టారీఫ్‌లనే వసూలు చేయడం గమనార్హం. ముఖ్యంగా కొద్దిపాటి డేటా వాడుకునే వినియోగదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాట్సాప్ లాంటి మెసేజింగ్ ఫీచర్లను చెక్ చేసుకోవడానికి కూడా డేటా లేకపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఇకపై చిన్న అవసరాల కోసం కూడా డేటా కోసం అదనంగా నగదు చెల్లించాల్సి రావడం ద్వారా తమపై భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డేటా లేకుండా ప్లాన్లు ఎలా ఉపయోగపడతాయని ప్రశ్నిస్తున్నారు. ట్రాయ్, వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్ మాత్రమే ఉపయోగించే వారి కోసం డేటా లేని ప్లాన్‌లను అందించాలని, అలాగే డేటా తొలగించినందుకు ధరలను తగ్గించాలని టెలికాం కంపెనీలను ఆదేశించింది. ఈ నేపథ్యంలో కొత్త ప్లాన్లను తక్కువ ధరలో ప్రవేశపెట్టాల్సింది పోయి.. ఉన్న ప్లాన్లను అదే ధరలకు అందిస్తూ.. అందులోని డేటాకు ఎసరు పెట్టడం అన్యాయని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- రేషన్ కార్డు జారీ నిరంతర ప్రక్రియ
- ప్రతి ఒక్కరికీ 6 కిలోల సన్న బియ్యం : నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- మంత్రి పొన్నంతో కలిసి గ్రామసభలకు హాజరు



నవతెలంగాణ - తిమ్మాపూర్/రుద్రంగి/గంగాధర

అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ పథకాలు అందుతాయనినీటిపారుదల పౌరసరఫరాల శాఖ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో నిర్వహించిన గ్రామసభలో బుధవారం మంత్రి పాల్గొన్నారు. అలాగే, గంగాధర మండలం నారాయణపూర్ మినీ జలాశయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. ఎంతమందికి అర్హత ఉంటే అంతమందికీ రేషన్ కార్డులు అందిస్తామని తెలిపారు. పెళ్లయిన వారికి విడిగా కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల మార్పు చేర్పులు అన్నీ పూర్తి చేస్తామని అన్నారు. గతంలో మీసేవ, ప్రజావాణి, సర్వేలలో సమర్పించిన దరఖాస్తులన్నీ పరిశీలిస్తామని, అర్హత ఉన్న వారందరికీ కార్డు ఇస్తామని చెప్పారు. గ్రామ సభల్లో ప్రకటించిన జాబితాలో పేర్లు లేకున్నా అదే సభలో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం 40 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇస్తుందని తెలిపారు. అందరికీ రేషన్ కార్డు అందిన తర్వాత ప్రతి వ్యక్తికీ ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు. అర్హత ఉన్న వాళ్లందరికీ ఇల్లు కట్టించే ప్రక్రియ చేపట్టామని, స్వంతస్థలం ఉన్నవారు ఇల్లు కట్టుకునేందుకు ఐదు లక్షల రూపాయలు ఇస్తున్నామని, ఎస్సీ ఎస్టీలకు లక్ష అదనంగా ఇస్తామని తెలిపారు. సాగు చేసేందుకు యోగ్యంగా ఉన్న ప్రతి ఎకరాకూ సంవత్సరానికి రూ.12వేల రైతు భరోసా ఇవ్వబోతున్నామని తెలిపారు. పంట వేసినా వేయకున్నా సాగు అనుకూలమైతే రైతు భరోసా అందుతుందని తెలిపారు.

నారాయణపూర్ చెరువును జలాశయంగా మారుస్తాం

కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని నారాయణపూర్ చెరువును పూర్తిస్థాయి జలాశయంగా మారుస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడించారు. నారాయణపూర్ జలాశయం మ్యాపును పరిశీలించిన అనంతరం ప్రాజెక్టు విస్తీర్ణం, ఆయకట్టు, ఆయకట్టేతర సాగు భూముల వివరాలను నీటిపారుదల శాఖ అధికారు లను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ప్రాధాన్యత గల ప్రాజెక్టులలో నారాయణపూర్ జలాశయాన్ని ఒకటిగా గుర్తించి పూర్తిస్థాయి నిర్మాణానికి నిధులు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అడిషనల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

భార్యను చంపి ముక్కలు చేసిన భర్త!

(మొదటిపేజీ తరువాయి)

కేసు దర్యాప్తు చేపట్టారు. గురుమూర్తిపై అనుమానంతో అదుపులోకి తీసుకుని విచారించగా.. అసలు విషయం వెలుగులోకి వచ్చింది. భార్యను అతనే అత్యంత దారుణంగా చంపాడని తెలిసింది. హత్య చేసి ముక్కలుగా కట్ చేసి వాటిని కుక్కర్‌లో వేసి ఉడకబెట్టినట్టు సమాచారం. అనంతరం వాటిని జిల్లెలగూడ చందన చెరువులో పడేశాడని తెలిసింది. ప్రస్తుతం మృత దేహం ఆనవాళ్ల కోసం పోలీసులు గాలిస్తున్నారని సమాచారం. అయితే, మాధవి మిస్సింగ్ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని మీర్‌పేట పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా భార్యను చంపడానికి ముందు ఒక కుక్కను కూడా అతను చంపినట్టు తెలిసింది.

ఒకే వేదికపై ముగ్గురు సీఎంలు

(మొదటిపేజీ తరువాయి)

దావోస్ వరల్డ్ ఎకనామిక్స్ ఫోరంలో మూడో రోజైన బుధవారం జరిగిన కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు ఎనుముల రేవంత్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు, దేవేంద్ర ఫడ్నవీస్ పాల్గొన్నారు. దేశం ఒక యూనిట్‌గా పెట్టుబడులు రాబట్టేలా కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. అందులో భాగంగా మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో పాల్గొన్నారు. గ్రీన్ ఎనర్జీ, ఏఐ, రక్షణ రంగంలో పెట్టుబడులకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు.

ఎన్నికలప్పుడే రాజకీయాలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"ఎన్నికల సమయంలోనే రాజకీయాలు అభివృద్ధి విషయంలో మా విధానాలు సుస్థిరంగా ఉన్నాయి. తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఆధ్వర్యంలో దావోస్‌లో జరిగిన "కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్" రౌండ్ టేబుల్ సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు, మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్‌తో కలిసి పాల్గొన్న ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "ఇరు రాష్ట్రాల సీఎంలతో సత్సంబంధా లున్నాయి. కృష్ణా, గోదావరి, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లో పంచుకుంటున్నాం. మాకు వివాదాల కన్నా అభివృద్ధే ప్రధానం. సరిహద్దు రాష్ట్రాలతో స్నేహపూర్వక వాతావరణం కొనసాగిస్తూ అభివృద్ధి విషయంలో ప్రపంచంతో పోటీ పడాలన్నదే తెలంగాణ ఆకాంక్ష" అని రేవంత్ అన్నారు. హైదరాబాద్ రాజధానిగా ఉన్న తెలంగాణ ప్రపంచంతోనే పోటీ పడుతోందనీ, న్యూయార్క్, టోక్యో లాంటి నగరాల సరసన నిలవాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. "ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు తెలంగాణ పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు పోతోంది. తెలంగాణను మూడు ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. ఓఆర్ఆర్ లోపల కోర్ అర్బన్ ప్రాంతాల్లో ఐటీ, ఫార్మా రంగాలున్నాయి. రెండో భాగం ఓఆర్ఆర్ నుంచి 360 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్ పూర్తయితే 65 శాతం రాష్ట్రం నగర ప్రాంతంగా మారుతుంది. తెలంగాణ సరిహద్దు వరకు గ్రామీణ ప్రాంతాల్లో కోల్డ్ స్టోరేజీ, ఆర్గానిక్ ఆహార ఉత్పత్తులు, మాంసం, కోళ్ల చేపల ఎగుమతితో పాటు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించాలని నిర్ణయించాం" అని సీఎం పేర్కొన్నారు. ప్రపంచం ఎలా పురోగమిస్తుందో తెలుసు కోవడానికి దావోస్ పర్యటన ఉపయోగపడిందని అభిప్రాయపడ్డారు. ఈ కార్య క్రమానికి అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ అధ్యక్షులు సమీర్ సరన్ సంధానకర్తగా వ్యవహరించారు.

మూడో రోజు రూ.56.3 వేల కోట్ల పెట్టుబడులు

(మొదటిపేజీ తరువాయి)

పెవిలియన్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బృందం, హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో సి.విజయకుమార్‌తో జరిగిన చర్చల అనంతరం కంపెనీ టెక్ సెంటర్ ఏర్పాటును ప్రకటించింది. హెచ్‌సీఎల్ కొత్త సెంటర్ లైఫ్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్ సేవలకు ప్రాధాన్యమిస్తుంది. అత్యాధునిక క్లౌడ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సొల్యూషన్లను అందిస్తుంది. హైటెక్ సిటీలో 3.20లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల తో హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్ ఏర్పాటు కానుంది. దీంతో దాదాపు 5,000 మంది ఐటీ నిపుణులకు ఉద్యోగాలు లభిస్తాయి. కొత్త సెంటర్ మరింత అత్యాధునిక సామర్థ్యాన్ని అందుబాటులోకి తెస్తుందని కంపెనీ తెలిపింది. రాష్ట్రంలో హెచ్‌సీఎల్ సేవల విస్తరణను సీఎం స్వాగతించారు. ప్రపంచంలో ఐటీ హబ్‌గా హైదరాబాద్ తన స్థానాన్ని మరోసారి పదిలం చేసుకుందని అభిప్రాయపడ్డారు.

రవాణారంగంలో పెట్టుబడులు పెట్టండి

రవాణారంగంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు సీఎం పిలుపునిచ్చారు. కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియా ఇండస్ట్రీ (సీఐఐ), హైదరాబాద్ మోటార్ కార్స్ (హెచ్‌ఎంసీ) సంయుక్తంగా నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం లో అర్బన్‌మొబిలిటీపై ప్రసంగించారు. "పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు, సమగ్రత, స్థిరత్వం, సరళమైన జీవన వ్యయం తదితర అంశాలు ఆ నగర భవిష్యత్‌ను నిర్ణయిస్తాయి. హైదరాబాద్‌ను ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. రాష్ట్రంలోని నాలుగు కోట్ల మంది ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని సీఎం అన్నారు. "తెలంగాణ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. పర్యావరణహితంగా హైదరాబాద్‌ను నెట్ జీరో సిటీగా తీర్చిదిద్దాలనేది మా అభిమతం. రాష్ట్రానికి తీరప్రాంత లేని లోటును పూడ్చడానికి డ్రైపోర్టును నిర్మించి వేర్‌హౌస్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. తక్కువ ఖర్చు, తక్కువ సమయంలో గమ్యం చేరుకునే రవాణా సదుపాయాలున్న నగరాలే ఎక్కువ కాలం మనగలుగుతాయి. ఈ క్రమంలోనే ఇప్పుడున్న ఓఆర్ఆర్‌కు అదనంగా ఆర్ఆర్ఆర్, వాటిని కలుపుతూ రేడియల్ రోడ్లు నిర్మిస్తాం. కోటీ 20లక్షలకుపైగా జనాభా ఉన్న హైదరాబాద్ లో 100 కిలోమీటర్లకుపైగా కొత్తగా మెట్రోలైన్లను నిర్మిస్తున్నాం. భవిష్యత్ హైదరాబాద్ నిర్మాణానికి అందరూ కలిసి రావాలి" అని సీఎం విజ్ఞప్తి చేశారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేసిన సీఎం

ఒక ట్రిలియన్ మొక్కలు నాటి భూమిని సతత హరితంగా మార్చే 'ట్రిలియన్ ట్రీ ఉద్యమం'లో భాగమవుతానని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రమాణం చేశారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, భవిష్యత్ తరాల మనుగడను సురక్షితంగా మార్చే ప్రయత్నంలో పాలుపంచుకుంటానని ప్రతిజ్ఞ చేశారు. దావోస్ సదస్సులో భాగంగా వన్ ట్రిలియన్ ట్రీ ఆర్గనైజేషన్ నిర్వాహకులు తెలంగాణ పెవిలీయన్‌ను సందర్శించి, సీఎంతో పాటు మంత్రి శ్రీధర్ బాబుతో ప్రమాణాన్ని చేయించారు. పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామనీ, ప్రతి అంశంలోనూ నెట్ జీరో విధానాలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని సీఎం వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలు ఫ్లోరియన్ వెర్నాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఫోరం వ్యవస్థాపకులు క్లాస్ శ్వాబ్‌తో శ్రీధర్‌బాబు భేటీ

ప్రపంచ ఆర్థిక వేదిక వ్యవస్థాపకులు ప్రొఫెసర్ క్లాస్ శ్వాబ్‌తో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు. కృత్రిమ మేధస్సు, క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ సిటీస్, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ప్రగతి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో రాష్ట్రం పాత్ర తదితర అంశాలపై వారు చర్చించారు. తెలంగాణ నాల్గవ పారిశ్రామిక విప్లవంలో ముందంజలో నిలుస్తుందని ఈ సందర్భంగా క్లాస్ ఆశాభావం వ్యక్తం చేశారు. పారిశ్రామిక విప్లవం, సాంకేతిక మార్పుల్లో తెలంగాణ చూపుతున్న నైపుణ్యం ప్రపంచానికి ప్రేరణగా నిలుస్తుందని కొనియాడారు.

కార్పొరేట్ల నోటివెంట కమ్యూనిస్టుల డిమాండ్లు

(మొదటిపేజీ తరువాయి)

చేస్తుంటారనీ, దీన్ని కార్పొరేట్లు అందిపుచ్చుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. దేశ ప్రజల్లో కొనుగోలు శక్తి సన్నగిల్లడం వల్లే కమ్యూనిస్టుల డిమాండ్‌ను కార్పొరేట్లు నెత్తికెత్తుకుంటున్నారనీ, అంతేతప్ప వారికి ప్రజలపై ప్రేమ ఉండికాదని విశ్లేషించారు. దీన్నిబట్టే దేశ ఆర్థిక స్థితి ఎంత దుర్భరదశలో ఉందో అర్థమవుతున్నదని చెప్పారు. ఈ వాస్తవాన్ని అంగీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో పార్లమెంటులో ప్రవేశపెట్టబోయే 2025-26 కేంద్ర బడ్జెట్‌పై ముందస్తు విశ్లేషణలో భాగంగా 'మధ్యతరగతిపై భారాలు-కార్పొరేట్లకు రాయితీలు' అంశంపై సదస్సు నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో హై ఎండ్ ధరల్లోని కార్లు, బంగారం, డైమండ్స్ సహా ఇతర వస్తువులు అమ్ముడుపోతున్నాయనీ, కానీ దానివల్ల కార్పొరేట్లకు లాభాలు రావట్లేదని చెప్పారు. సామాన్య, మధ్య తరగతి ప్రజల కొనుగోలు శక్తి పెరిగితేనే కార్పొరేట్లకు మరిన్ని లాభాలు వస్తాయని సీఐఐ, ఫిక్కీ, సియా, ఇండియన్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్లు వంటి కార్పొరేట్ సంస్థలు భావిస్తున్నాయన్నారు. అందుకే వారు కమ్యూనిస్టుల డిమాండ్‌ను వారి స్వప్రయోజనాల కోసం నెత్తికెత్తుకుంటున్నారని చెప్పారు. గత ఏడాది దేశ ఆర్థిక ప్రగతి 6 శాతం ఉంటుందని రిజర్వుబ్యాంకు అంచనా వేస్తే, అది 5.4 శాతం దగ్గరే నిలిచిపోయిందనీ, దీనికి ప్రజల కొనుగోలు శక్తి సన్నగిల్లడమే కారణమని విశ్లేషించారన్నారు. 2021లో ముఖేష్ అంబానీ చెల్లించిన పన్ను కేవలం 3.1 శాతం మాత్రమేననీ, కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లోని మధ్యతరగతి ఉద్యోగులు 10 నుంచి 20 శాతం వరకు ఆదాయపన్నులు చెల్లించారని గుర్తుచేశారు. ఈ వ్యత్యాసం ఎందుకని ప్రశ్నించేలా ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎంట్రీ మోడల్, మిడిల్ క్లాస్ మోడల్ కార్ల విక్రయాలు తగ్గాయనీ, తక్కువ ధరల ఇండ్ల కొనుగోళ్లు సన్నగిల్లాయని తెలిపారు. ఖర్చులన్నీ పోనూ, మిగిలిన ఆదాయంపై కంపెనీలకు పన్నులు విధిస్తున్నారనీ, ఆ ఖర్చుల్లోనే ఆ సంస్థల అధినేతల ఖరీదైన జీవితం కూడా ఉంటున్నదని వివరించారు. కేంద్ర బడ్జెట్‌లో పొందుపరుస్తున్న ప్రిజమ్ టు ఇన్‌కం (ఘనరూప ఆదాయం) క్లాజును కార్పొరేట్లు తెలివిగా వాడుకుంటున్నారనీ, ఆ విషయం కేంద్ర ప్రభుత్వానికి తెలిసినా, చూసీ చూడనట్టే వ్యవహరిస్తున్నదని చెప్పారు. గత ఏడాది కార్పొరేట్ల ఆదాయం 400 శాతం పెరిగిందనీ, అదే సమయంలో ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగుల వేతనాలు ఏమాత్రం పెరగలేదని గుర్తుచేశారు. 2023-24లో వ్యక్తిగత ఆదాయపన్నులు చెల్లించేవారు 25 శాతం పెరిగారనీ, కార్పొరేట్ పన్నులు కట్టేవారు కేవలం 2.3 శాతం మాత్రమే ఉన్నారని తెలిపారు. 2014-2024 మధ్య గౌతం అదానీ ఆస్తులు రెండువేల శాతం పెరిగాయనీ, ప్రజల ఆస్తులు ఆ స్థాయిలో ఎందుకు పెరగలేదని ప్రశ్నించారు. 2019లో కార్పొరేట్లకు ఒక్కశాతం పన్ను తగ్గించినందువల్ల కేంద్ర ప్రభుత్వం 1.86 లక్షల కోట్ల ఆదాయాన్ని కోల్పోయిందని ఉదహరించారు. జాతీయ స్థూల ఉత్పత్తి పడిపోవడానికి మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోవడమేచ కారణమని విశ్లేషించారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐఐఈఏ) జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మిశ్రా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పేరుతో దేశ ప్రజల్ని దోచేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. 2023-24లో దేశంలోని 272 కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు రూ.3.43 కోట్ల ఆదాయాన్ని సృష్టించాయనీ, కార్పొరేట్‌రంగం ఏం చేసిందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సామాన్యుల సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్నదని విమర్శించారు. సదస్సుకు సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అధ్యక్షత వహించారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ రాష్ట్ర అధ్యక్షులు వీ నాగేశ్వరరావు, బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బెఫీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం సభికులు అడిగిన పలు ప్రశ్నలకు ప్రొఫెసర్ నాగేశ్వర్ సమాధానాలు చెప్పారు.

బిజినెస్

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు
రూ.16,736 కోట్ల లాభాలు

ముంబయి : ప్రయివేటు రంగంలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆర్థిక సంవత్సరం 2024-25 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 2.2 శాతం వృద్ధితో రూ.16,736 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. 2023-24 ఇదే త్రైమాసికంలో రూ.16,373 కోట్ల లభాలు నమోదు చేసింది. క్రితం క్యూ3లో ఆ బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 7.7 శాతం పెరిగి రూ.30,650 కోట్లకు చేరింది. 2024 డిసెంబర్ 31 నాటికి బ్యాంక్ స్థూల అడ్వాన్సులు 3 శాతం పెరిగి రూ.25,42,600 కోట్లకు చేరాయి. స్థూల నిరర్థక ఆస్తులు 1.42 శాతానికి పెరిగాయి. ఇంతక్రితం ఏడాది నాటికి 1.26 శాతంగా జీఎన్‌పీఏ ఉంది. 2024 ముగింపు నాటికి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ 9,143 శాఖలు, 21,049 ఎటిఎం కేంద్రాలను కలిగి ఉంది.


హైదరాబాద్ కేంద్రంపై మరింత దృష్టి

క్రెడెర సీఈఓ కెవిన్ మెక్‌డొనాల్డ్ వెల్లడి

నవ తెలంగాణ - బిజినెస్ బ్యూరో

గ్లోబల్ డిజిటల్ కన్సల్టింగ్ సంస్థ ఓమ్నికామ్స్‌కు చెందిన క్రెడెర భారత్‌లో తనకు ఆరు సెంటర్లు ఉన్నట్లు తెలిపింది. బుధవారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రెడెర సీఈఓ కెవిన్ మెక్‌డొనాల్డ్స్, ఇండియా సీఈఓ గౌరవ్ మథూర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశంలో తమకు హైదరాబాద్, కోల్‌కత్తా, బెంగళూరు, చెన్నయ్, భువనేశ్వర్, గూర్‌గావ్‌లో జీసిసి కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. జమ్మూ కాశ్మీర్‌లోనూ ఓ శాటిలైట్ సెంటర్‌ను నడుపుతున్నామన్నారు. కాగా.. అమెరికా బయట హైదరాబాద్‌లో 80వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అతిపెద్ద జీసీసీ సెంటర్‌ను కలిగి ఉన్నామన్నారు. ఇందులో 1000 మంది పైగా ఉద్యోగులు పని చేస్తున్నారని తెలిపారు. ఈ సెంటర్‌పై మరింత దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరింత మంది ఉద్యోగులను తీసుకోనున్నామని చెప్పారు. 21 దేశాల్లో తాము కార్యకలాపాలను కలిగి ఉన్నామని.. 3,000 పైగా ఉద్యోగులు ఉండగా.. ఇందులో 1300 మంది ఇండియాలో పని చేస్తున్నారని చెప్పారు. ఇక్కడి అన్ని సెంటర్లు విదేశాల్లోని తమ క్లయింట్లకు సర్వీసును అందిస్తున్నాయన్నారు. తమ సంస్థల్లో ఫ్రెషర్స్ టెకీలకు కనీస వార్షిక వేతనం రూ.5 లక్షల నుంచి ఇస్తున్నామన్నారు. బిఎఫ్ఎస్, ఫార్మా, ఎనర్జీ తదితర రంగాల్లోని కంపెనీలకు టెక్ సేవలను అందిస్తున్నామన్నారు.

ఐఫోన్‌లోనూ ఇక ట్రూకాలర్..



బెంగళూరు : కమ్యూనికేషన్స్ వేదిక ట్రూకాలర్ ఫీచర్ ఇకపై ఐఫోన్‌లోనూ అందుబాటులోకి వచ్చినట్లు ఆ కంపెనీ తెలిపింది. దీంతో స్పామ్, స్కామ్ బ్లాకింగ్ సామర్థ్యాలను ఐఫోన్ వినియోగదారులకు అందించనున్నట్లు ట్రూకాలర్ వెల్లడించింది. అన్ని రకాల కాల్స్‌ను గుర్తించే సామర్థ్యం లభించనుందని పేర్కొంది. ట్రూకాలర్ 15 సంవత్సరాలుగా అవాంఛనీయ కమ్యూనికేషన్ ఫిల్టర్ చేసే టెక్నాలజీలో ఉంది. స్పామ్ కాల్స్ ఆటోమాటిక్ బ్లాకింగ్ సదుపాయాలను కల్పిస్తుందని ట్రూకాలర్ సిఇఒ రిషిత్ ఝున్‌ఝున్‌వాలా పేర్కొన్నారు. ఐఫోన్‌లోనూ ట్రూకాలర్‌ను అందుబాటులోకి తేవడంపై సంతోషంగా ఉందన్నారు.

బీపీసీఎల్ లాభాల్లో 20శాతం వృద్ధి

న్యూఢిల్లీ : దిగ్గజ ఇంధన కంపెనీ భారత పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్) 2024-25 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 19.6 శాతం వృద్ధితో రూ.3,806 కోట్ల నికర లాభాలు సాధించింది. కంపెనీ స్థూల రెవెన్యూ 1.9 శాతం తగ్గి రూ.1.27 లక్షల కోట్లుగా చోటు చేసుకుంది. గడిచిన త్రైమాసికంలో మెరుగైన ప్రగతిని కనబర్చామని బీపీసీఎల్ సీఎండీ జి క్రిష్ణ కుమార్ తెలిపారు. తమ రిఫైనరీ మార్జిన్లు బ్యారెల్‌పై 4.4 డాలర్ల నుంచి 5.6 డాలర్లకు పెరిగాయన్నారు.

రియాల్టీలో మందగమనం..!

నివాస అమ్మకాల్లో 9 శాతం పతనం

న్యూఢిల్లీ : దేశ వ్యాప్తంగా రియాల్టీ మందగమనంలో ఉంది. గతేడాది 2024లో దేశంలోని తొమ్మిది ప్రధాన నగరాల్లో నివాస అమ్మకాలు 9 శాతం పడిపోయి 4.71 లక్షల యూనిట్లకు పరిమితమయ్యాయని ప్రాప్‌ఈక్విటీ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. బెంగళూరు, చెన్నయ్, హైదరాబాద్, కోల్‌కతా, ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబయి, నవీ ముంబయి, పూణె, థానే నగరాల్లో 2023లో ఏకంగా 5.14 లక్షల యూనిట్ల అమ్మకాలు జరిగాయి. దీంతో పోల్చితే గతేడాది విక్రయాలు తగ్గాయి. నూతన నివాస అమ్మకాలు 15 శాతం క్షీణించి 4.11 లక్షల యూనిట్లుగా చోటు చేసుకున్నాయి. సాధారణ ఎన్నికల వల్ల అమ్మకాల్లో స్తబ్దత చోటు చేసుకుందని ప్రాప్‌ఈక్విటీ సీఈఓ సమిర్ జసుజా పేర్కొన్నారు. గతేడాది హైదరాబాద్‌లో నివాస అమ్మకాలు 25 తగ్గి 61,722 యూనిట్లకు పరిమితమయ్యాయి. ఇంతక్రితం 2023లో 82,350 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. కోల్‌కత్తాలో విక్రయాలు 1 శాతం, పూణెలో 13 శాతం, థానేలో 5 శాతం, చెన్నయ్‌లో 11 శాతం చొప్పున తగ్గాయి. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో మాత్రం 5 శాతం విక్రయాలు పెరిగి 49,932 యూనిట్లుగా నమోదయ్యాయి.

సాంకేతిక సాయంతో గోదాముల నిర్మాణం

గిడ్డంగుల కార్పొరేషన్ సమీక్షలో మంత్రి తుమ్మల



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఆధునాతన సాంకేతికత సాయంతో గోదాములను నిర్మిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అని చెప్పారు. ఆహార ధాన్యాల నిల్వలో సాంకేతిక పద్ధతులు పాటించిట్లైతే, వాటి నాణ్యత దెబ్బతిన్నదని వివరించారు. భవిష్యత్తు అవసరాలు, స్థలాల కొరతను దృష్టిలో ఉంచుకుని వర్టికల్ సాయిల్ నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. బుధవారం హైదరబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి మంత్రి గిడ్డంగుల కార్యకలాపాలపై సమీక్షించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ దేశంలోనే నెంబర్‌గా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకు అధికారులు కలిసి కట్టుగా పని చేయాల్సిందిగా కోరారు. గిడ్డంగుల సంస్థ ఎమ్‌డీ కొర్రా లక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని గిడ్డంగుల సామర్థ్యం 7,30,135 మెట్రిక్ టన్నులగానూ 5,25,083 మేర వినియోగంలో ఉన్నాయని చెప్పారు. ఇతర గోదాములకు సంబంధించి 73,14,245 మెట్రిక్ టన్నులమేర నిల్వ సామర్థ్యం ఉండగా, అందుబాటులో 47,69,083 టన్నులు నిల్వలు ఉన్నాయన్నారు. మిగతా గోదాములను 45 రోజుల్లో వినియోగంలోకి తీసుకొస్తామని చెప్పారు. సన్న, చిన్న కౌలు రైతులకు, ధాన్యాన్ని కానీ పంట ఉత్పత్తులను నిల్వ చేసినట్లయితే, వారికి ఛార్జీలో 35శాతం రిబెట్ ఇస్తున్నామన్నారు. నిల్వ చేసిన ధాన్యానికి వేర్‌హౌస్ రసీదు ఇస్తామని తెలిపారు. దీంతో రైతులకు బ్యాంక్ నుంచి రుణాలు పొందవచ్చునన్నారు. ఇది మార్కెట్లో గిట్టుబాటు ధర రాని సందర్భంలో రైతులకు ప్రయోజకరంగా ఉంటుందని వివరించారు. ఈ ఏడాది కొత్తగా 30,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యాన్ని అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. ఎనిమిది ప్రదేశాల్లో నూతన గిడ్డంగుల నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. అల్లాపూర్‌లో ఇంకొక 3800 మెట్రిక్ టన్నుల సామర్థ్యం పెంపుదలకు పనులు చేపట్టినట్టు వివరించారు. మార్కెటింగ్ కమిషనర్ ఉదయ్‌కుమార్‌తోపాటు ఇతర రాష్ట్ర స్థాయి అధికారులు పాల్గొన్నారు.

శ్రమకు తగ్గ వేతనమివ్వాల్సిందే..!

మోడీ పెంచిన ధరలు, పన్నులతో ఎట్లా బతకాలి? కనీస వేతనం రూ.26వేలివ్వాలి

- వారసులకు ఉద్యోగాలివ్వకుంటే ధర్నా చేస్తాం
- 15 రోజుల్లో సమస్యలు పరిష్కరించకుంటే పెద్దఎత్తున్న ధర్నా చేపడుతాం : సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్
- జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద మహాధర్నా



నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్రంలోని మోడీ పన్నులు పెంచారు.. జీఎస్టీ వేశారు.. పప్పులు, ఉప్పులు, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారు.. కార్మికుల జీతాలు మాత్రం పెంచలేదు.. మరి కార్మికులు ఎట్లా బతకాలి'.. అని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ప్రశ్నించారు. జీహెచ్ఎంసీ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద యూనియన్ అధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్ అధ్యక్షతన మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ కార్మికులు కుటుంబాలను వదిలి ఉదయమే విధులకు వచ్చి నగరాన్ని అందంగా ఉంచుతున్నారని అన్నారు. పని సమయంలో ఎంతో మంది కార్మికులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతే పట్టించుకునే నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల శ్రమకు తగ్గట్టుగా కనీస వేతనం రూ.26 వేలు, ఎస్ఎఫ్ఏలకు రూ.35వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికులు, పార్క్‌వర్కర్స్, మలేరియా, ట్రాన్స్‌పోర్ట్, ఎస్ఎఫ్ఏలకు కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలన్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులను పర్మినెంట్ చేసి.. ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. హాజరు పట్టీలో అవకతవకలను, అధికారుల వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య సేవల్లో రాంకీ తదితర ప్రయివేట్ కంపెనీల ఒప్పందాలను రద్దు చేయాలన్నారు. ప్రమాదాల్లో మరణిస్తున్న కార్మికులకు రూ.25లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశ పెట్టాలనీ, దహన సంస్కారాలకు రూ.30వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో వయసుపైబడిన, మరణించిన, అనారోగ్య కారణాల వల్ల దీర్ఘకాలిక సెలవు పెట్టుకున్న వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. మూడేండ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులను క్లియర్ చేయాలన్నారు. స్వీపర్లకు జాడు కట్టలు, రెయిన్ కోట్లు, స్వెటర్లు, సబ్బులు, చెప్పులు, బట్టలు, కొబ్బరి నూనె, స్వీపర్లకు జాడు కట్టలు, ఇతర రక్షణ సామగ్రిని అందజేయాలన్నారు. రాత్రి డ్యూటీ చేసే వారికి ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం, పని ప్రదేశాల్లో రెస్ట్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. స్వచ్ఛ ఆటో కార్మికులను మున్సిపల్ కార్మికులుగా గుర్తించి వారి సేవలను కొనసాగించాలని, వారికి ఆరోగ్య సంక్షేమ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఆదివారాలు, పండుగల సందర్భంగా సెలవులు ఇవ్వాలని, ఏడాదికి 15రోజుల క్యాజువల్ సెలవులను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నగర విస్తరణకు అనుగుణంగా సిబ్బందిని నియమించాలన్నారు. కేసీఆర్ హయాంలో కార్మికులకు ఇండ్లు ఇవ్వలేదని, ఇప్పుడైనా కార్మికులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు లేదా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు. ఏదైనా గ్రూప్‌లో వయసు దాటి, పని చేయలేకుంటే వారి స్థానంలో కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా ఆ గ్రూప్ తీర్మానం మేరకే అక్కడే కొలువు ఇవ్వాలని ఉందని, అది ఒక్క రోజులోనే పేరు ఎక్కించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కానీ, పేరు పెట్టిస్తే రూ.లక్ష, ఉద్యోగం ఇప్పించినందుకు రూ.2 నుంచి 3లక్షలకుపైనే వసూలు చేస్తూ.. అవినీతికి అడ్డాగా జీహెచ్ఎంసీ మారిందని ఆరోపించారు. రెండు వారాల్లో కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే.. అసెంబ్లీ సందర్భంగా పెద్దఎత్తున్న ధర్నాకు పిలుపునిస్తామని హెచ్చరించారు. కార్మికులందరూ ఐక్యంగా ఉండాలని, మీకందరికీ అండగా ఎర్రజెండా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం జె.వెంకటేష్, మల్లేష్, శ్రవణ్ కుమార్, సుధాకర్ తదితరులు జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందించారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, తమ పరిధిలోని సమస్యలను పరిష్కరిస్తామని అడిషనల్ కమిషనర్ హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. ఈ మహాధర్నాలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సుధాకర్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఈ.అంజయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.వి. మంగపతి, సౌత్ జిల్లా అధ్యక్షులు ఎం.మీనా, కార్యదర్శి ఎం.శ్రవణ్ కుమార్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జె.కుమార స్వామి, జీహెచ్ఎంసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.మల్లేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్.శ్రీనివాస్, జీహెచ్ఎంసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎ.ఎల్లయ్య, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

రిపబ్లిక్ డే పరేడ్‌లో 26 శకటాలు

- ఇందులో 16 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలవి
- అలాగే పది కేంద్ర మంత్రిత్వ శాఖలు, డిపార్ట్‌మెంట్ల నుంచి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

జనవరి 26 రిపబ్లిక్ పరేడ్‌లో పాల్గొనేందుకు మొత్తం 26 శకటాలే అర్హత సాధించాయి. ఏపీతో పాటు 16 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు ప్రదర్శన జరగనుంది. వీటితో పాటు పది కేంద్ర మంత్రిత్వ శాఖలు, డిపార్ట్‌మెంట్‌ల శకటాలు ప్రదర్శన ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ (ఏటికొప్పాక బొమ్మలు- ఎకో ఫ్రెండ్లీ చెక్క బొమ్మలు), కర్నాటక (లక్కుండి: రాతి చేతిపనుల ఊయల), గోవా (గోవా: సాంస్కృతిక వారసత్వం), ఉత్తరాఖండ్ (ఉత్తరాఖండ్: సాంస్కృతిక వారసత్వం, సాహస క్రీడలు), హర్యానా (భగవద్గీతను ప్రదర్శిస్తోంది), జార్ఖండ్ (స్వర్ణిమ్ జార్ఖండ్: ఎ లెగసీ ఆఫ్ హెరిటేజ్ అండ్ ప్రోగ్రెస్), గుజరాత్ (స్వర్ణిమ్ భారత్: విరాసత్ ఔర్ వికాస్), పంజాబ్ (పంజాబ్ జ్ఞాన భూమి), ఉత్తరప్రదేశ్ (మహాకుంభ్ 2025 - స్వర్ణిమ్ భారత్ విరాసత్ ఔర్ వికాస్), బీహార్ (స్వర్ణిం భారత్: విరాసత్ ఔర్ వికాస్ -నలంద విశ్వవిద్యాలయం), మధ్యప్రదేశ్ (మధ్యప్రదేశ్ కీర్తి: కునో నేషనల్ పార్క్- ది ల్యాండ్ చీతలు), త్రిపుర (శాశ్వత భక్తి: త్రిపురలో 14 దేవతల ఆరాధన - ఖర్చీ పూజ), పశ్చిమ బెంగాల్ ('లక్ష్మీ భండార్' అండ్ 'లోక్ ప్రసార్ ప్రకల్ప' - బెంగాల్‌లో జీవితాలను శక్తివంతం చేయడం, స్వావలంబనను పెంపొందించడం), చండీగఢ్ (చండీగఢ్: వారసత్వం, ఆవిష్కరణ, స్థిరత్వం, సామరస్య సమ్మేళనం), ఢిల్లీ (నాణ్యమైన విద్య), దాద్రా నగర్ హవేలీ, డామన్ మరియు డయ్యూ (కుక్రి స్మారక చిహ్నంతో పాటు డామన్ ఏవియరీ బర్డ్ పార్క్ - భారత నావికాదళంలోని పరాక్రమ నావికులకు నివాళి) శకటాలను ప్రదర్శిస్తారు.

సామాజిక న్యాయం, సాధికారత శాఖ (భారత రాజ్యాంగం, మన విరాసత్ (వారసత్వం), వికాస్, పథ్-ప్రదర్శక్ మూలస్తంభం), గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ (జంజాతీయ గౌరవ్ వర్ష్), మహిళ, శిశుఅభివృద్ధి మంత్రిత్వ శాఖ (మంత్రిత్వ శాఖ సమగ్ర పథకాల కింద పోషించబడిన మహిళలు, పిల్లల బహుముఖ ప్రయాణం), నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (స్వర్ణిమ్ భారత్: వారసత్వం, అభివృద్ధి), గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ (లఖ్‌పతి దీదీ), ఆర్థిక సేవల విభాగం (దేశం ఆర్థిక పరిణామంలో అద్భుతమైన ప్రయాణం), భూ శాస్త్రాల మంత్రిత్వ శాఖ (ఐఎండీ) (తీవ్ర వాతావరణ పరిస్థితులను అంచనా వేయడం - ప్రాణాలను, జీవనోపాధిని కాపాడటం), పశు సంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ (స్వర్ణ భారత వారసత్వం, అభివృద్ధి దేశ స్వదేశీ పశువుల జాతులను స్థిరమైన గ్రామీణ వృద్ధికి చిహ్నాలుగా గౌరవించడం), మంత్రిత్వ శాఖ సంస్కృతి (స్వర్ణిమ్ భారత్: వారసత్వం, అభివృద్ధి), సీపీడబ్ల్యూడీ (పుష్ప శకటంతో 75 సంవత్సరాల భారత రాజ్యాంగం) శకటాలను ప్రదర్శించనున్నాయి.



ఉద్యోగుల హెల్త్ స్కీంను
సత్వరమే అమలు చేయాలి

- ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ లచ్చిరెడ్డి వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఉద్యోగులకు హెల్త్ స్కీమును వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన తెలంగాణ ఉద్యోగుల జేఏసీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పీఆర్‌సీ కమిటీ నివేదికను వెంటనే ప్రభుత్వానికి సమర్పించడంతో పాటు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు ఎన్నికల సందర్భంగా బదిలీ చేసిన తహశీల్దార్లను వెంటనే సొంత విభాగాలకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల పెండింగ్ జీపీఎఫ్, లీవ్ సాలరీ, మెడికల్ రీయంబర్స్‌మెంట్ బిల్లులను విడుదల చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న వాహన రవాణ భత్యాలను సైతం తక్షణమే విడుదల చేయాలని కోరారు.

రెండో రోజూ ఐటీ సోదాలు

- కొత్తగా దర్శకుడు సుకుమార్, నిర్మాత శ్రీధర్ ఇండ్ల పైనా దాడులు
- నేడు కూడా కొనసాగే అవకాశం




నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

హైదరాబాద్‌లో సినీ ప్రముఖుల నివాసాల్లో జరుగుతున్న ఆదాయ పన్ను (ఐటీ) శాఖ అధికారుల సోదాలు బుధవారం కూడా కొనసాగాయి. కొత్తగా పుష్ప-2 చిత్ర దర్శకుడు సుకుమార్‌తో పాటు మరో నిర్మాత శ్రీధర్ నివాసాలు, కార్యాలయాల పైనా ఐటీ అధికారులు సోదాలను సాగించారు. వందల కోట్ల రూపాయల ఆదాయాన్ని గడించిన తమ సినిమాలకు సంబంధించి పన్ను చెల్లింపులో వ్యత్యాసాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై మంగళవారం తెల్లవారుజాము నుంచి ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, వెంకటేశ్వర క్రియేషన్స్, మైత్రి మూవీస్, మ్యాంగో ఇండియా మూవీస్ సినీ నిర్మాణ సంస్థల కార్యాలయాలు, వాటి అధినేతల నివాసాలలో 55 మందితో కూడిన ఐటీ అధికార ప్రత్యేక బృందాలు సోదాలను కొనసాగిస్తున్నాయి. తాజాగా, పుష్ప-2 దర్శకుడు సుకుమార్‌కు చెందిన గచ్చిబౌలిలోని నివాసంలో అతని సమక్షంలోనే ఐటీ అధికారులు సోదాలను నిర్వహించారు. సుకుమార్ పుష్ప-2 సినిమా నిర్మాణంలో దర్శకత్వం నెరపటమేగాక కొంత పెట్టుబడి పెట్టి లాభాలను గడించినట్టు ఐటీ అధికారుల వద్ద సమాధానమున్నది. అంతేగాక, ఈ లాభాలకు సంబంధించి ఎలాంటి పన్నునూ సుకుమార్ చెల్లించలేదని ఐటీ అధికారుల సోదాల్లో వెల్లడైనట్టు తెలుస్తున్నది. నిర్మాత శ్రీధర్ సైతం పన్ను చెల్లింపుల్లో వ్యత్యాసాలకు పాల్పడ్డారని ఆయన నివాసం, కార్యాలయంలోనూ అధికారులు సోదాలు నిర్వహించారు. దిల్‌రాజు నివాసంతో పాటు ఆయన సోదరుడు, సమీప బంధువుల నివాసాల్లోనూ సోదాలు నిర్వహించిన ఐటీ అధికారులు.. ఆయన కూతురు హంసికరెడ్డి నివాసంలోని లాకర్లను సైతం తెరిచి విలువైన డాక్యుమెంట్లను, వివిధ వ్యాపారాలకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకొని పరిశీలిస్తున్నట్టు తెలిసింది. ప్రస్తుతం సంక్రాతికి విడుదలైన సినిమాలేగాక అంతకముందు విడుదలైన సినిమాలకు సంబంధించిన లాభాలను కూడా ఐటీ అధికారుల బేరీజు వేస్తున్నట్టు సమాచారం. అలాగే, ఈ ప్రముఖ నిర్మాణ సంస్థలు భవిష్యత్తులో నిర్మించబోతున్న సినీ ప్రాజెక్టులలో పెట్టుబడులపై సైతం ఐటీ అధికారులు ఆరా తీస్తున్నట్టు తెలిసింది. ఇప్పటి వరకు జరిగిన సోదాలకు సంబంధించిన వ్యాపారలావాదేవీల పత్రాలను, ఒప్పంద డాక్యుమెంట్లను, కంప్యూటర్ల హార్డ్ డిస్కులను ఐటీ అధికారులు స్వాధీనపర్చుకొని వాటిని పరిశీలించటానికి మరో నైపుణ్యం కలిగిన బృందానికి పంపినట్టు సమాచారం. ఈ సోదాలు గురువారం కూడా కొనసాగనున్నట్టు తెలియగా.. ఎక్కడ తమ పైనా దృష్టి సారిస్తారోనని మరికొన్ని నిర్మాణ సంస్థల అధినేతలు కూడా ఆందోళనకు గురవుతున్నట్టు సమాచారం.

ఆదివాసీలకు కాంగ్రెస్ ఇచ్చిన
హామీలను అమలు చేయాలి

- ప్రజావాణి నోడల్ అధికారి దివ్య దేవరాజన్‌కు తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఆదివాసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ప్రతినిధులు మంగళవారం ప్రజావాణి నోడల్ అధికారి దివ్య దేవరాజన్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు, భద్రాచలం మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబూరావు, పూసం సచిన్ మాట్లాడుతూ.. ఇల్లు లేని ప్రతి ఆదివాసీ కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు అందజేయాలని కోరారు. "ఆదివాసుల అసైన్మెంట్ భూములను తిరిగి అసైనీలకి అన్ని హక్కులతో పునరుద్ధరించాలి. భూ సేకరణ చట్టం 2013 ప్రకారం భూములను సేకరించినప్పుడు అసైన్డ్ భూములకు పట్టా భూములతో సమానంగా పరిహారం చెల్లించాలి. అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి అర్హులైన అందరికీ పోడు భూముల పట్టాలు పంపిణీ చేయాలి.

ప్రతి ఆదివాసీ గూడెం గ్రామ పంచాయతీలకు ఏటా రూ. 25 లక్షలు కేటాయించాలి. ఆదివాసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆ కార్పొరేషన్‌కు రూ.500 కోట్ల నిధులు మంజూరు చేయాలి. ఆదివాసీ కుటుంబాలకు రూ.12 లక్షల ఆర్థిక సాయాన్ని అంబేద్కర్ అభయహస్తం పేరుతో అందజేయాలి. బడ్జెట్లో జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించి ఖర్చు చేయాలి. అన్ని ఐటీడీఏ కేంద్రాల్లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను స్థాపించాలి.

ఆదివాసీ విద్యార్థులు 10వ తరగతి పాస్ అయిన వారికి రూ.10 వేలు, ఇంటర్ ఉత్తీర్ణులకు రూ. 15వేలు, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ.25 వేలు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ.లక్ష అందజేయాలని అన్నారు. ఎంఫిల్, పీహెచ్‌డీ పూర్తి చేసిన ఆదివాసీ యువతకు రూ.5 లక్షలు అందజేయాలి. ప్రతి మండలంలో ఒక గురుకులం ఉండేలా ఆదివాసీ రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేయాలి. ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టడంతో పాటు గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్ చదివే ఆదివాసీ విద్యార్థులందరికీ హాస్టల్ సదుపాయం కల్పించాలి" అని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవి కుమార్, లంక రాఘవులు, ఎరామ పున్నం, అత్రం తనుష్, సహాయ కార్యదర్శులు పోలెం రాజేందర్, కారం పుల్లయ్య, కోట శ్రీనివాస్, గొంది రాజేష్, తొడసం శంభు, రాష్ట్ర కమిటీ సభ్యులు కోరెంగ మాలశ్రీ, బైరి సోమేష్, గౌరీ నాగేశ్వరరావు, మడవి రమేష్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

రైతు ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే

- రైతు సంక్షేమం కోసమే అధ్యయన కమిటీ
- 24 నుంచి రాష్ట్రమంతటా కమిటీ పర్యటన : కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రైతు ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలు, ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడంతోనే అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. రైతు ఆత్మహత్యలపై వేసిన తమ కమిటీ వెనుక ఎలాంటి రాజకీయ ఉద్దేశం లేదన్న కేటీఆర్, కేవలం రైతాంగానికి అండగా నిలబడాలన్న ఆలోచన తప్ప ఇంకేం లేదని చెప్పారు.

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో సమావేశమైన అధ్యయన కమిటీ తొలి సమావేశం తరువాత మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. ఆదిలాబాద్ బ్యాంకులో ఆత్మహత్య చేసుకున్న రైతు విషాద ఘటనే ఈ కమిటీ వేయడానికి కారణమని చెప్పారు. బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ ఆదేశం మేరకు ఏర్పాటైన ఈ కమిటీ ఈ నెల 24వ తేదీ నుంచి పూర్వ ఆదిలాబాద్ జిల్లా నుంచి పని ప్రారంభిస్తుందన్నారు. రాబోయే నెల రోజులపాటు అన్ని జిల్లాల్లో అన్ని వర్గాల రైతులను కలిసి రుణమాఫీ ఎంత మేరకు జరిగింది? కరెంటు సరఫరా ఎలా ఉంది? సాగు పరిస్థితి ఎలా ఉంది? మద్దతు ధర దొరుకుతుందా? బోనస్ ఏమైంది? కొనుగోలు కేంద్రాలు ఏమయ్యాయి? రైతు వేదికలు పని చేస్తున్నాయా? వంటి అంశాలను అధ్యయనం చేస్తుందని తెలిపారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించడంతో పాటు ఆత్మహత్యలకు కారణాలను అధ్యయనం చేసి నివేదికను రూపొందిస్తుందని చెప్పారు.

ఆ నివేదికను బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తుందని చెప్పారు. రూ.2 లక్షల రుణమాఫీ, రూ.15 వేల రైతు భరోసా, మద్దతు ధర, బోనస్ ఇవ్వడంతో పాటు విస్తారంగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు తదితర కాంగ్రెస్ హామీలను నమ్మి రైతులు ఆ పార్టీకి అధికారాన్ని అప్పగించారని గుర్తుచేశారు. అయితే ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ దారుణంగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయరంగ సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ ఎన్నో కార్యక్రమాలను అమలు చేశారని చెప్పారు. రైతు బంధు, రుణమాఫీ పేరుతో రూ.లక్ష కోట్లను, నేరుగా రూ.70 లక్షల రైతుల ఖాతాల్లో వేసిన ఏకైక ముఖ్యమంత్రి భారత దేశ చరిత్రలో కేసీఆర్ ఒక్కరే అని తెలిపారు. కేసీఆర్ అనేక విప్లవాత్మక చర్యలతో రైతు ఆత్మహత్యలను గణనీయంగా తగ్గించిన రాష్ట్రంగా తెలంగాణను మార్చారని తెలిపారు.

తమ హయాంలో 6 లక్షలా 47 వేల పైచిలుకు రేషన్ కార్డులను మీ-సేవ కార్యాలయాల్లో ఇచ్చామని చెప్పారు. రుణమాఫీ, రైతుబంధుపై గ్రామసభల్లో ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు ప్రభుత్వం దగ్గర సమాధానం లేదన్నారు. ప్రజలంతా స్వచ్ఛందంగా ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారన్న కేటీఆర్, ఆ ఆందోళల్లో ఎక్కడా తమ పార్టీ నేతలు లేరని స్పష్టం చేశారు. హోంమంత్రి లేకపోవడంతో రాష్ట్రంలో శాంతి భద్రతలు పడకేశాయని కేటీఆర్ విమర్శించారు. హైకోర్టు తీర్పునకు అనుగుణంగా త్వరలోనే నల్లగొండలో రైతు ధర్నా నిర్వహిస్తామని తెలిపారు

శ్రీశైలంలో ఉప్పల శ్రీనివాస గుప్తా..



నవతెలంగాణ-నాగోల్

ఏపీలోని శ్రీశైలంలో మల్లికార్జున స్వామిని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్తా తమ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని పురోహితులచే ప్రత్యేక పూజలు నిర్వహించినట్టు తెలిపారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఆ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ గుప్త కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డులు పొందాలి

- సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి



నవతెలంగాణ-హాయత్ నగర్

ప్రతి భవన నిర్మాణ కార్మికుడు తప్పని సరిగా లేబర్ కార్డ్ పొంది తద్వారా వచ్చే లబ్ధి పొందాలని రంగారెడ్డి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ సర్వీసెస్ ఆథారిటీ సెక్రటరీ శ్రీదేవి తెలిపారు. లేబర్ కార్డ్‌పై అవగాహన ఏర్పాటు కోసం బుధవారం మన్సూరాబాద్‌లో ఉన్న ఎరుకల నాంచారమ్మ బస్తీ డబుల్ బెడ్ రూమ్ కు ఆమె విచ్చేశారు. ఈ సందర్భంగా అక్కడ నివాసం ఉంటున్న కార్మికులకు ఉపయోగం ఉండేలా చూసుకోవాలని, లేబర్ కార్డ్ కలిగిన వారికి ఇద్దరు ఆడపిల్లలు ఉంటే ఒక్కొక్కరికి రూ.30వేల చొప్పున,సాధారణ మరణం పొందితే ఒక లక్ష ముప్పై వేల రూపాయలు వస్తాయన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు లేబర్ కార్డుకు అర్హులని తెలిపారు.

అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ప్రజాపాలనలో భాగంగా బుధవారం అబ్దుల్లాపూర్ మెట్ మండలం, అనాజ్ పూర్ గ్రామంలో గ్రామసభను నిర్వహించారు. ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి గ్యారంటీ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. మహాలక్ష్మి, గహజ్యోతి గ్యాస్ సబ్సిడీ, రైతు రుణమాఫీ, మొదలగు పథకాలను తూ. చ తప్పకుండా చేస్తామన్నారు. అంతేకాకుండా గ్రామ సభలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు, భూమి లేని పేదవారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి రూ.12 వేలు, భూమి ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా కింద ఎకరానికి రూ. 12 వేలు ఆర్థిక సాయం అందజేయనున్నట్టు తెలిపారు. ప్రజా సౌకార్యార్థం సామాజిక భవనాలు నిర్మించి, ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇంటి స్థలాలు అందజేస్తామన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా సంబంధిత అధికారులు బాధ్యత తీసుకొని ప్రతి ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. గత బీఆర్ఎస్ పాలనలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మెన్ సిహెచ్ భాస్కరాచారి,తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీవాణి, మాజీ జెడ్పీటీసీ బింగి దాసు గౌడ్, ఎంఆర్ఆర్ యువసేన ప్రెసిడెంట్ బుర్ర మహేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ లు, కార్యదర్శి సూరిబాబు, వివిధ శాఖల అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన ఎంతో అవసరం

- ఆర్టీవో అధికారులు.



నవతెలంగాణ- నాగోల్

రోడ్డు భద్రతపై ,రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన ఎంతో అవసరమని నాగోల్ ఆర్టీవో కార్యాలయం అధికారులు సూచించారు. రవాణా శాఖ మంత్రి, రవాణా శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా నాగోల్ ఇన్‌చార్జ్ ఆర్టీవో కే అమర్నాథ్ ఆధ్వర్యంలో బుధవారం న్యూ నాగోల్ లోని హైదరాబాద్ బ్లూ మూన్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టీవో అధికారులు సాయి ప్రసాద్, కార్తీక్ ,అభిలాష్ ,వేణు, ప్రసాద్‌లు విద్యార్థులకు రోడ్డు భద్రత లపై, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. రోడ్లపై నడిచి వెళ్లే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, సూచనలను తెలిపారు. మైనర్ దశలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపవద్దని ఒకవేళ నడిపిన సమ యంలో ఏదైనా ప్రమాదాలు సంభవిస్తే వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. తామిస్తున్న ఈ అవగా హనలు భవిష్యత్తులో మీకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. పాఠశాలకు వెళ్లే సమయాలలో ఏమీ.. పాఠశాలల బస్సులను ఎక్కే సమయంలో, దిగిపోయే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలన్నారు. విద్యార్థి దశలో రోడ్డు భద్రత నియమ నిబంధనలను అలవర్చుకున్నట్టయితే రోడ్డు ప్రమాదాలకు గురి కాకుండా ఉపయోగపడతాయని తెలిపారు.

ద్విచక్ర వాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లను నడిపేవారు తప్పకుండా సీట్ బెల్ట్ ను పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని. దీనిని మీ తల్లిదండ్రులకు బంధుమిత్రులతో కూడా చర్చిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అన్నారు.

రూ 12.5 కోట్ల నిధులతో వర్షపు నీటి కాల్వల నిర్మాణాలు

- హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలో గల ఏ.పీ.ఎస్ .సి. బి కాలనీ నుంచి బైరమల్ గూడా చెరువు వరకు రూ12.5 కోట్ల నిధులతో వర్షపు నీటి కాల్వను నిర్మించనున్నట్టు హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు. బుధవారం ఆయా కాలనీలలో వివిధ శాఖల అధికారులు, కాలనీల ప్రతినిధులతో కలిసి పనులు చేపట్టనున్న ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్ష నీటి కాలువ నిర్మాణంతో ఈ ప్రాంతంలో రాబోయే కాలంలో వర్షపు నీటి సమస్య ఉండదన్నారు. రెడ్డి కాలనీ నుంచి కేకే గార్డెన్ వందనపురి వెనుక భాగం వరకు వర్షం నీటి కాలువ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను జోనల్ కమిషనర్ ఆదేశించినట్టు తెలిపారు. ఈ పనులు త్వరలో ప్రారంభం కానున్నట్టు చెప్పారు. పనులు పూర్తయితే డివిజన్‌లోని చాలా ప్రాంతాల్లో వర్షం నీటి సమస్య ఉండదన్నారు. కేకే గార్డెన్ వెనుక భాగం నుంచి వందనపురి కాలనీ వరకు ప్రయివేటు వ్యక్తుల ప్లాట్ల నుండి వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులను చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించినట్టు తెలిపారు. పనులు త్వరలో ప్రారంభించి సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానిక కాలనీల వాసులు జోనల్ కమిషనర్ కార్పొరేటర్‌లను కోరారు. ఏపీఎస్ఈబీ కాలనీ నుండి బైరామాల్ గూడ చెరువు వరకు నిర్మించబోయే వర్షం నీటి కాల్వ పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి అయినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు ఇస్లావత్ నాయక్, వెంకట కిరణ్ రెడ్డి ,కార్తీక్ మల్లికార్జున్ గౌడ్ అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు ఫ్లాగ్ మార్చ్



నవతెలంగాణ-చంపాపేట్

శాంతిభద్రతల పరిరక్షణతోపాటు ప్రజల్లో భరోసా కల్పించడానికే ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహిస్తున్నామని సైదాబాద్ డివిజన్ ఏసీపీ వెంకన్న నాయక్ అన్నారు. నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాలు, సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ సూచనల మేరకు సైదా బాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సైదాబాద్ డివిజన్ పరిధిలో సున్నితమైన, అతి సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాల్లో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తోపాటు సైదాబాద్ పోలీసులు, ప్రత్యేక పోలీసులతో కలిసి ప్రధాన రోడ్లపై కవాత్ చేశామని తెలిపారు. ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందిచేందుకు క్షేత్రస్థాయిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా అనేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్, డీఐ ఆనంద్కుమార్, ఆర్ఎఫ్ కమాం డెంట్లు, స్టేషన్ ఎస్సైలు పాల్గొన్నారు

కుట్టు మిషన్ల ద్వారా స్వయం ఉపాధి పెంపొందించుకోండి

- ఎమ్మెల్యే బలాల



నవతెలంగాణ-మలక్‌పేట్

కుట్టు మిషన్ల ద్వారా మహిళలు జీవనోపాధిని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే బలాల అన్నారు. ఆజం పురలో కుట్టుమిషన్ల శిక్షణ పూర్తి చేసుకున్న 50 మంది మహిళలకు బుధవారం ఎమ్మెల్యే ఉచితంగా కుట్టుమిషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాలార్ శిలాయి మిషన్‌లో శిక్షణ పొందిన పేద మహిళలకు చేయూత అందించటానికి, వారు ఆర్థికంగా ఎదగటానికి కుట్టుమిషన్లు ఉపయోగపడతాయని చెప్పారు. తోలుతా ఓల్డ్ మలక్‌పేట్ నియోజకవర్గంలోనీ మెస్కో గ్రేట్ హైస్కూల్‌ను వారు సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వసతులు విద్యాబోధన గురించి అడిగి తెలుసుకున్నారు. ఆంగ్ల భాషను ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బోధించాలన్నారు. కార్యక్రమంలో సాలర్ శిలాయి నిర్వాహకులను నజీమా, ఆజంపుర కో కార్పొరేటర్ ఎస్ఎం అబ్రార్, ఓల్డ్ మలక్పేట్ కార్పొరేటర్ ఎండీషఫీ, అక్బర్ బాగ్ కార్పొరేటర్ మిన్హాజుద్దీన్, అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

నవతెలంగాణ-హాయత్ నగర్

వివాహిత మహిళ అదృశ్యమైన ఘటన హాయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లా పూర్ మెట్ మండలంలోని తొర్రూరు గ్రామం తుర్కయంజాల్ చెందిన మమతా చౌదరి గృహిణి. ఈనెల 21న ఇంట్లో నుంచి బయటకు వెళ్ళి తిరిగి రాలేదు. మమత భర్త మదన్ చౌదరి ఆమె గురించి చుట్టుపక్కల, బంధువుల దగ్గర తన స్నేహితుల దగ్గర విచారించగా ఎటువంటి ఆచూకీ లభించలేదు. దాంతో అతను హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



హెల్త్ కేర్ అండ్ ల్యాబ్ సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-మలక్‌పేట్

సైదాబాద్ మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఫోకస్ హెల్త్ క్లినిక్ అండ్ డయాగ్నస్టిక్ సెంటర్ ను ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే బలాల కలిసి బుధవారం ప్రారంభించారు. నేటి పోటీ యుగంలో వైద్యం అత్యాధునిక పరికరాలతో అందుతుందని చెప్పారు. నగరవాసులకు మెరుగైన పరీక్షలు ల్యాబ్ ద్వారా అందించి వారి మన్ననలు పొందాలన్నారు.

లార్డ్స్ హై స్కూల్‌లో స్కాలర్‌షిప్ మెరిట్ పరీక్ష..





నవతెలంగాణ - మీర్ పేట్

జిల్లెలగూడలోని లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో పదో తరగతి విద్యార్థులకు స్కాలర్‌షిప్ మెరిట్ పరీక్ష నిర్వహించినట్టు లార్డ్స్ విద్యాసంస్థల అధినేత సిద్ధాల బీరప్ప తెలిపారు. బుధవారం అయన మాట్లాడుతూ ప్రతిభ ఉన్న విద్యార్థులను ఉన్నత చదువులు చదువుకోవడానికి ఆర్థికంగా తమ వంతు కషి చేస్తున్నామని చెప్పారు. అందుకుగాను లార్డ్స్ హై స్కూల్ జిల్లెలగూడా లో 10వ తరగతి చదివే విద్యార్థులకి ప్రతిభ పరీక్ష నిర్వహించామని తెలిపారు. ఈ పరీక్షకు 324 మంది విద్యార్థులు హాజరైనట్టు చెప్పారు. వైస్ చైర్మెన్ బేర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ లార్డ్స్ విద్య సంస్థలు విద్యార్థులకు మంచి ఫలితాలనే కాకుండా వారు ఉన్నత చదువులకు అండగా నిలచి కౌన్సిలింగ్ ఇస్తుంటుందని, ఎలాంటి ఆర్థిక ఇబ్బందులకు గురి కాకుండా మెరిట్ స్కాలర్‌షిప్ టెస్ట్ నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకి ఆర్థికంగా వారి కాలేజీ ఫీజుకు సహపడుతుందన్నారు లార్డ్స్ యాజ్యమాన్యం విద్యార్థులకు అన్ని విధాల అండగా ఉంటుందని అందుకే లార్డ్స్ విద్యార్థులు ఉన్నత శిఖరాలని అధిరోహించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రిన్సిపాల్ ఎంఎల్ మరియన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతీ వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

నవతెలంగాణ-హాయత్ నగర్

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ తమ వంతుగా కృషి చేయాలని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. జాతీయ రహదారి భద్రతా మహెూత్సవాలు 2025 పురస్కరించుకొని హయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం నుంచి ఎంపీడీవో ఆఫీస్ వరకు రోడ్డు భద్రతపై చేపట్టిన ర్యాలీ కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు రోడ్లపై పలు జాగ్రత్తలు పాటించాలని, వాహన దారులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, అతివేగంగా వాహనం నడిపితే అదుపుతప్పి ప్రమాదానికి గురై అవకాశం ఉందని, రాంగ్ రూట్లో వాహనం నడపటం , మైనర్, ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం చేయరాదన్నారు.ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను, స్కూల్ పిల్లలను గానీ తరలించరాదన్నారు. రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించకపోవడంతో ప్రతి సంవత్సరం చాలామంది వాహనదారులు ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోతున్నారని కావున జాగ్రత్త వహిస్తూ నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యాలు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్,ప్రదానోపాధ్యయురాలు ఇందిరా,స్టేషన్ ఇన్‌స్పెక్టర్ గట్టుమల్లు, మోటార్ ట్రాన్స్ పోర్ట్ ఇన్స్పెక్టర్ అనుష, ఆర్‌టీఓ ఎస్సైలు, బీజేపీ జిల్లా మోర్చా నాయకులు పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

గండిచెరువు గ్రామానికి చెందిన దుర్గమ్మ అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో చేరి చికిత్స చేయించుకోగా రూ46 వేలు వైద్య ఖర్చులకు అయ్యింది.కాగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో ఈ విషయం గండి చెర్వు గ్రామ మాజీ సర్పంచ్ జక్క సంజీవరెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సిహెచ్ భాస్కర్ చారి, బ్యాంక్ డైరెక్టర్ జక్క కష్టారెడ్డి, మాజీ వార్డు సభ్యులు గుర్రం శ్రీనివాస్ రెడ్డిలు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి దష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు బాధితురాలికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కు మంజూరు కాగా బుధవారం అందజేశారు.



అఖిలభారత యాదవ మహాసభ అధ్యక్షుడిని కలిసిన మహేశ్వరం యాదవ సంఘం నాయకులు

నవతెలంగాణ - మీర్‌పేట్

నూతనంగా రాష్ట్ర అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షులుగా చింతల రవీందర్ యాదవ్ ఎన్నికైన సందర్భంగా వారిని మహేశ్వరం నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షులు మేకల కష్ణ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి మర్పల్లి అంజయ్య యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగపల్లి నారాయణ యాదవ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కలిసిన వారిలో దేవసమెని శ్రీనివాస్ యాదవ్, దోటీ బాలరాజ్ యాదవ్, కన్నెబోయిన అంజయ్య యాదవ్, ఎడమ అనిల్ యాదవ్ తదితరులు ఉన్నారు.

కర్ణాటక రెడ్డి జనసంఘం కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం



- తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డి

నవతెలంగాణ -ఎల్‌బీనగర్

కర్ణాటక రెడ్డి జన సంఘం చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. కర్ణాటక రెడ్డి జనసంఘ (ఆర్) ఆధ్వర్యంలో బెంగళూరులో జరిగిన ప్రత్యేక సమావేశంలో క్రీడాయి చైర్మెన్, తిరుపతి బిల్డింగ్ కమిటీ చైర్మన్ మురళీ కృష్ణా రెడ్డి , మాజీ జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డిలతో కలిసి ఆయన సంఘం ప్రత్యేక ఆహ్వానం మేరకు హాజరయ్యారు. కర్ణాటక రెడ్డి జనసంఘ అధ్యక్షులు జయరాం రెడ్డి , జనరల్ సెక్రటరీ శేఖర్ రెడ్డి , ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. సభ ప్రారంభంలో మల్‌రెడ్డి రాంరెడ్డికి, మురళీ కృష్ణా రెడ్డిగకి, సందీప్ రెడ్డి కి పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆత్మీయ ఆహ్వానం అందుకున్న అతిథులు సంఘానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, ఇలాంటి కార్యక్రమాలు సంఘం ఐక్యతను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సమావేశానికి ఆహ్వానించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. సంఘం చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అటువంటి ప్రాజెక్టుల విజయానికి తగిన సలహాలు అందించనున్నట్లు చెప్పారు. ఈ సంఘం తరఫున కులాలకు అతీతంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఎన్నో మెడికల్ కాలేజీలు, ఇంజినీరింగ్ కాలేజీలు లాంటి అనేక విద్యాసంస్థలు నడిపిస్తూ ఎంతో మంది పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తూ విద్యార్థుల భవిష్యత్ ను తీర్చిదిద్దుతున్నందుకు అభినందనలు తెలిపారు. లక్షల సభ్యులు కలిగిన ఈ సంఘం వచ్చే నెలలో 100 సంవత్సరాల పూర్తి చేసుకుంటున్న సందర్భంగా అభినందలు తెలిపారు. సంఘం అధ్యక్షులు జయరాం రెడ్డి మాట్లాడుతూ, తిరుపతిలో ఇంటర్నేషనల్ రెడ్డి భవన్ నిర్మాణం కోసం కర్ణాటక రెడ్డి జనసంఘ (ఆర్) పూర్తి సహకారం అందించనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ భవన నిర్మాణం రెడ్డి సమాజానికి గొప్ప గౌరవం చేకూర్చుతోందని, దీని ద్వారా సేవా కార్యక్రమాలకు మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం సంఘం ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని, సంఘం సభ్యుల త్యాగాలు, కృషి మరింత ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశం సంఘం భవిష్యత్ లక్ష్యాలను సిద్ధించడంలో మరో మెట్టుగా నిలుస్తుందని వక్తలు అభిప్రాయపడ్డారు.



ఘనంగా 2వ భూపోరాట సభ

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ రావి నారాయణరెడ్డి కాలనీ రెండవ భూ పోరాట సభ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటీ నర్సింహా, కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రాచారి, సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో నివాసం లేని పేదలు, ఆర్థిక అసమానతల సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. పెరిగిన ధరలు పేదవాడి బతుకు పై తీవ్రప్రభావం చూపుతుందన్నారు. పేదలందరు సంఘటితమై భూ పోరాటాల ద్వారా ఇంటి స్థలాల కోసం మరింత పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి ప్రధానకార్యదర్శి పల్లె నర్సింహా, జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, సీపీఐ పార్టీ కౌన్సిలర్ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ అజ్మీర్ హరిసింగ్ నాయక్, దిగోజు వేణుగోపాల్ చారి,మాధవ రెడ్డి, కేతరాజు నర్సింహా అరుణ, వట్టి నవనీత, తగిలి మధు, భూ పోరాట నాయకులు పొన్నాల యాదగిరి, దాసరి ప్రసాద్, సైదులు ముదిరాజ్, ఆవుల యాదగిరి, వీరేష్, శ్రీకాంత్, సుజాత, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు

ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి



- కౌన్సిలర్లు పుల్లగుర్రం కీర్తన విజయనందరెడ్డి, గుండా భాగ్యమ్మ ధనరాజ్

నవతెలంగాణ-తుర్కయంజాల్

ప్రజా పాలనలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని కౌన్సిలర్లు పుల్లగుర్రం కీర్తన విజయనందరెడ్డి, గుండా భాగ్యమ్మ ధనరాజ్ లు అన్నారు. బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వారు సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా,రైతు ఆత్మీయ భరోసా, అర్హులైన వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి ప్రతి అందజేస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న సందర్భంగా నేడు సంక్షేమ పాలనలో లబ్ధిదారులను ఎంపిక చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ మేతరి అనురాధ దర్శన్, కో ఆప్షన్ సభ్యులు సుజత్ అలీ, నాయకులు బచ్చిగల్ల రమేష్ , చెక్క బాల నరసింహ, మేతరి శంకర్, చెక్క సుధాకర్, గుండ్ల అర్జున్, మున్సిపాలిటీ, కొల్లూరు నిరంజన్ రెడ్డి, జొన్నాడ వెంకట్ రెడ్డి, బొగ్గు శ్రీను అధికారులు తదితరులు పాల్గొన్నారు

సంక్షేమ పథకాల అమలుకు వార్డు సభల ఏర్పాటు



నవతెలంగాణ-కీసర

తెలంగాణ ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రారంభించే సంక్షేమ పథకాలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల గురించి బుధవారం నాగారంలోని 7,8,9,10,11, 12 వ వార్డులో వార్డు సభలు ఏర్పాటు చేశారు. 12వ వార్డులో జరిగిన వార్డుసభలో ముఖ్యతిథిగా నాగారం మున్సిపల్ చైర్మెన్ చంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. వార్డుల వారీగా అర్హుల జాబితాపై అభ్యంతరాలు గురించి వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబితాలో పేరు రాని వారు వార్డు సభలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ వార్డు సభకు 12వ వార్డు కౌన్సిలర్ మోకు రేణుకా జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షత వహించారు. కమిషనర్ భాస్కర్ రెడ్డి, మేనేజర్ చంద్ర శేఖర్, వార్డు అధికారులు పాల్గొన్నారు.

'ప్రణాళిక బద్ధంగా డివిజన్‌ను ముందుకు తీసుకెళ్తున్నా'



నవతెలంగాణ - జవహర్ నగర్

డివిజన్‌ను ప్రణాళిక బద్ధంగా ముందుకు తీసుకువెళ్తున్నానని జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. బుధవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 8వ డివిజన్ పరిధి లోని సంతోష్ నగర్‌లో మున్సి పల్ సాధారణ నిధులు రూ.15 లక్షలతో చేపట్టి న సీసీ రోడ్డు, కల్వర్టు పనులను మేయర్ శాంతి కోటేష్ గౌడ్, కమిషనర్ డాకు నాయక్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కల్వర్టు నిర్మాణంతో ప్రజల బాధలు తప్పుతాయని, కాలనీ సమస్యలను విడతల వారీగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు రమణప్ప, మూర్తి, నరసింహ గౌడ్, భారతి, శశికళ, హారిక, పద్మ, సునంద పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు కృషి చేస్తాం



- మేడిపల్లి ప్రెస్ క్లబ్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి సీతక్క

నవతెలంగాణ-బోడుప్పల్

రాష్ట్రంలోని జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం కృషి చేస్తామని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని దేవి కన్వెన్షన్ హాల్‌లో జరిగిన మేడిపల్లి మండల ప్రెస్‌క్లబ్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన వచ్చాకా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. నాలుగో స్తంభమైన మీడియాకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రత గురించి సీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి ప్రెస్ అధ్యక్షుడు కల్యాణి ఎల్లయ్య అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శి గడ్డమిది బాల్‌రాజు గౌడ్, డీ.వెంకట్ రాం రెడ్డి, బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్లు తోటకూర అజయ్ యాదవ్, అమర్ సింగ్, జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చిర్ర శ్రీధర్ రెడ్డి, కార్పొరేటర్లు, క్లబ్‌కార్యవర్గ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం లౌకికవాద పరిరక్షణపై సెమినార్



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్‌లోని సీఐటీయూ ఆఫీస్ హాల్లో 'భారత రాజ్యాంగం లౌకికవాద పరిరక్షణ' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ముఖ్యవక్తగా ప్రముఖ రచయిత, నవతెలంగాణ దిన పత్రిక సంపాదక వర్గ సభ్యులు ఆనందాచారి ప్రసంగించారు. ముందుగా స్ఫూర్తి గ్రూపు నాయకులు శివన్నారాయణ ప్రముఖులను వేదిక పైకి ఆహ్వానించారు. సెమినార్‌కు స్ఫూర్తి గ్రూపు నాయకులు జంపాల శ్రీమన్నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆనంద ఆచారి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం లౌకికవాదం అనేవి భారత ప్రజల మనోభావాల నుండి, వారి జీవన పోరాటాల నుండి ఏర్పడ్డాయన్నారు. బ్రిటిష్ వారు రాక మునుపు ఆ తర్వాత భారతదేశం వివిధ రాజుల పరిపాలనలో సాగిందన్నారు. బ్రిటిష్ వారు రాకముందు ఒక దేశంగా లేదని దాన్ని బ్రిటిష్ వారు వచ్చిన తర్వాత చాలా భాగాలను బ్రిటిష్ పాలన కిందకు తీసుకొచ్చారని చెప్పారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారతీయులందరూ కుల మతాలకు అతీతంగా పోరాటం చేయటం ద్వారా ఐక్యతను చాటారని చెప్పారు. స్వాతంత్ర పోరాటం ఫలితంగానే భారతీయులందరూ ఒక దేశంగా రూపొందే అవకాశం వచ్చిందన్నారు. అంబేద్కర్ వీటన్నింటిని పరిగణలో తీసుకొని రాజ్యాంగాన్ని రచించారని చెప్పారు. దానిని సుప్రీంకోర్టులో కూడా ఇదే దృక్పధాన్ని చాటి చెప్పిందని చెప్పారు. స్వాతంత్ర పోరాట సమయంలోనే మతాన్ని రాజకీయాలుగా కలగలిపి చూసే ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించిందని తెలిపారు. నాటి నుంచి ఆర్ఎస్ఎస్ భారతదేశానికి మనువాద రాజ్యాంగమే శరణ్యమని దానినే పునరుద్ధరించాలని లక్ష్యంగా పనిచేస్తున్నదన్నారు. నేటి పాలకులు అదే దృక్పథంతో లౌకిక స్వభావాన్ని, రాజ్యాంగ మౌలిక లక్షణాలని నాశనం చేయడం కోసం శతవిధాల ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దానికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడి నేటి పాలకుల దుర్మార్గాలను వెనక్కి నెట్టాలని చెప్పారు. గొడుగు యాదగిరి రావు మాట్లాడుతూ.. రాజ్యాంగం దేశాన్ని ఐక్యంగా నిలిపి ముందుకు నడిపిస్తున్నదని చెప్పారు. మతపరంగా దేశంగా మారిన పాకిస్తాన్ అంతర్గతంగా అనేక తెగల సమస్యలతో కొట్టుమిట్టాడుతూ ఉగ్రవాద దేశంగా మారిందన్నారు. అంతకు ముందు సభ అధ్యక్షులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ.. రాజ్యాంగం విశిష్టత, దాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యతను వివరించారు. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు ఉపన్యాసకులుగా పాల్గొన్నారు. అనంతరం సత్యనారాయణ, గిరీష్, సుబ్బారావు తదితరులు ప్రసంగించారు. పూలే, అంబేద్కర్ స్ఫూర్తి గ్రూపు బాధ్యులు గోవిందరావు వందన సమర్పణతో కార్యక్రమం ముగించారు.

కాలనీ సైన్ బోర్డులను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ హెచ్ బీ కాలనీ ఫేజ్-2 సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాలనీ గుర్తుల సైన్ బోర్డులను, కమ్యూనిటీ హాల్ షెడ్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలోని ప్రధాన సర్కిళ్లలో బోర్డులను ఏర్పాటు చేయడం ద్వారా అవసరమైన కాలనీ కమ్యూనిటీ హాల్, పాఠశాలలు, గృహాలు, అపార్టుమెంట్లు, దేవాలయాల చిరునామాలు సులువుగా గుర్తించడానికి ఉపయోగపడతాయన్నారు. మిగతా కాలనీల్లో ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. అనంతరం కాలనీలోని సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. అనంతరం సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని, కార్పొరేటర్ ప్రభుదాస్ శాలువాలతో సన్మానించారు. అనంతరం సంక్రాంతికి నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన బహుమతులను అందజేశారు. అనంతరం కాలనీకి సంబంధించిన ఐడీ కార్డులను కాలనీవాసులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు కె.వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి ఆర్.వి.సాంబశివరావు, కోశాధికారి టి.నరేందర్ రెడ్డి, సలహాదారులు కె.చంద్రమోహన్ ఉపాధ్యక్షులు పిఎన్. జగదీశ్వర్, ఎస్. భువనచంద్ర, సంయుక్త కార్యదర్శులు పి.వెంకటేశం, ఈ.రామచంద్రా రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ బాబు, కే.మధుబాబు, సురేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రాందాస్, రవీందర్ రెడ్డి, స్థానిక నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, హరినాథ్‌రెడ్డి, భూపాల్ గౌడ్, బాలయ్య గౌడ్, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

యూజీసీ మార్గదర్శకాలను వెనక్కి తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్



నవతెలంగాణ-కాప్రా

విశ్వవిద్యాలయాల్లో సంస్కరణల పేరుతో "యూజీసీ" రూపొందించిన ముసాయిదా అమల్లోకి వస్తే విశ్వవిద్యాలయాలు కేంద్ర ప్రభుత్వం గుప్పిట్లోకి వెళ్తాయని, రాష్ట్రాల హక్కులను హరించడానికే కేంద్రం ప్రభుత్వం ఈ ముసాయిదా తీసుకవచ్చిందని, దీన్ని వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూజీసీ గైడ్ లైన్స్‌పై ఇప్పటికే కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలు ఈ ముసాయిదాను వ్యతిరేకిస్తూ నిర్ణయం తీసుకున్నాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే యూజీసి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించాలన్నారు. యూజీసీ ముసాయిదా అమల్లోకి వస్తే వర్సిటీల్లో విధ్వంసం అవుతాయన్నారు. దీంతో వీసీల నియామకాల్లో రాష్ట్రాలకు ఎలాంటి అధికారం ఉండదని తెలిపారు. వీసీలుగా ఎవరిని నియమించాలనేది యూజీసీ మార్పులు చేయాలని నిర్ణయించిందన్నారు. ప్రస్తుతం వీసీ పోస్టుకు అర్హత సాధించాలంటే కనీసం 10 ఏండ్లు ప్రొఫెసర్‌గా పనిచేసిన అనుభవం ఉండాలని తెలిపారు. కానీ దీనిని యూజీసీ ముసాయిదాలో తొలగించారని తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల నియామకాల్లో అర్హత సాధించాలంటే ఒకే సబ్జెక్టులో పీజీ, పీహెచ్‌డీ చేసి ఉండాలని తెలిపారు. తాజా ముసాయిదా ప్రకారం గ్రాడ్యుయేషన్, పీజీల్లో ఏ సబ్జెక్టు చదివినా, పీహెచ్‌డీ చేసినా సబ్జెక్టుతోసంబంధం లేకుండా ప్రొఫెసర్ పోస్టులకు అర్హత సాధించే అవకాశం ఉందన్నారు. యూజీసీ ముసాయిదా ద్వారా వర్సిటీలను తమ ఆధీనంలోకి తీసుకొనే దిశగా కేంద్ర ప్రభుత్వం చేస్తోందన్నారు. ఈ గైడ్ లైన్స్ వెనక్కి తీసుకోనే వరకు ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందని అన్నారు. ఈ పోరాటంలో విద్యార్థులు, ప్రొఫెసర్‌లు, భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందుతాయి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



నవతెలంగాణ -శామీర్ పేట

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం సంక్షేమ పథకాల అమలు ప్రక్రియలో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి మండలం కోల్తూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో దరఖాస్తు చేసుకోని వారు కంగారు పడవద్దని, ఇప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. గ్రామ, వార్డు సభలలో నోటీసు బోర్డులలో ఉంచిన జాబితాలను ఒకసారి చూసుకొని ఏవైనా అభ్యంతరాలు ఉంటే గ్రామస్తులు, గ్రామ పెద్దలు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి తహశీల్దార్ వెంకట నర్సింహారెడ్డి, ఎంపీ పల్లి మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శిల్పా యాదగిరి, నాయకులు, పంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

25 నుంచి సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలు





- ఘట్కేసర్‌లో సీపీఐ(ఎం) మహాసభల పోస్టర్ ఆవిష్కరణ
- హాజరైన చింతల యాదయ్య, మండల కార్యదర్శి ఎన్.సబిత

నవతెలంగాణ-ఘట్కేసర్

సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరగనున్నాయని, 25న జరిగే బహిరంగ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సీపీఐ (ఎం) నాయకులు చింతల యాదయ్య, మండల కార్యదర్శి ఎన్.సబిత పిలుపునిచ్చారు. బుధవారం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ మహాసభలలో గత మూడేండ్లలో ప్రజా సమస్యలపై పార్టీ చేసిన పోరాటాలను, సాధించిన విజయాలను చర్చిస్తారని తెలిపారు. భవిష్యత్‌లో చేయాల్సిన పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్టు చెప్పారు. ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరు అవుతారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. ఏడో గ్యారెంటీగా హామీ ఇచ్చిన స్వేచ్ఛ, స్వాతంత్రం, ప్రజాస్వామ్యం అమలులో బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. హామీల అమలు విస్మరించి ప్రజాస్వామిక హక్కులపై నిర్బంధాలు కొనసాగిస్తే బీఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందన్నారు. ఈ మహాసభలలో రైతులు, మహిళలు, కార్మికులు, విద్యార్థి, యువజనులు, సామాజిక తరగతులు సమస్యలను చర్చించి వాటి పరిష్కార మార్గాలను, ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల ముందు ఉంచుతామని చెప్పారు. ఈ మహాసభలకు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్, బృందాకారత్, బీవీ రాఘవులు, విజయ రాఘవన్‌తో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరై 25న జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు యాదగిరి, కొయ్యడ చంద్రమోహన్, చల్లగొండ అరుణ, నాగమణి, అలివేల, సునీత దేవి, అనసూయ, గౌరీ, శాంతాబాయి, పార్వతమ్మశేఖర్, మల్లేష్, నర్సింగరావు, ఎస్. శ్రీనివాస్, మల్లికార్జున్, ప్రవీణ్, పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్‌లో..

నిరంతరం ప్రజా సమస్యలపై ఉద్యమాలు, పోరాటం చేస్తూ, ప్రజలను చైతన్య పరచడమే తమ లక్ష్యమని సీపీఐ(ఎం)మల్కాజిగిరి మండల కార్యదర్శి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ సభ్యులు గుంటి లక్ష్మణ్ అన్నారు. విఐ లెనిన్ శత వర్ధంతిని పురస్కరించుకొని మల్కాజిగిరిలోని సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఎం పార్టీ రాష్ట్ర 4వ మహాసభల వాల్ పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుంటి లక్ష్మణ్ మాట్లాడుతూ సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలు సంగారెడ్డి లో 25వ తేదీ నుండి 28 వరకు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మండల కమిటీ సభ్యులు కొండలరావు, డీవైఎఫ్ఐ మల్కాజిగిరి మండల కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్, సూర్య కుమార్, ప్రదీప్ దాస్ గుప్తా, రెడ్డి, పాల్గొన్నారు.

ఉప్పల్‌లో..

పేదల సమస్యలపై నిరంతరం పోరాడి వారికి అండగా ఉండే ఎర్ర జెండా రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) మేడ్చల్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. వినోద్ అన్నారు. రాష్ట్ర నాలుగో మహాసభల వాల్ పోస్టర్‌ను బుధవారం ఉప్పల్ సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వెంకన్నతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ కమిటీ సభ్యులు నాగరాజు, పెద్దస్వామి, జయ లలిత, ఊర్మిళ, ఉపేందర్, పట్టాభి రామయ్య, మురళీమోహన్, రవి, గాయత్రి ఉన్నారు.





వార్డు అభివృద్ధే ధ్యేయం : కౌన్సిలర్ లావణ్య



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు గిర్మాపూర్ అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామని కౌన్సిలర్ వంగేటి లావణ్య హన్మంత్ రెడ్డి తెలిపారు. బుధవారం వార్డు పరిధిలో ఎస్సీ వైకుంఠధామం పనులను మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపక నర్సింహా రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, నాయకులు వంగేటి హన్మంత్ రెడ్డి, కొండం ఆంజనేయులు, ముక్కెర ఆనంద్, వంగేటి రాజిరెడ్డి, వంగేటి రవీందర్ రెడ్డి, చీర్ల సత్యనారాయణ, నీరుడి యాదగిరి, చంద్రయ్య గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, అంజిరెడ్డి, రాంరెడ్డి, రాఘవ రెడ్డి, రాగం ఆనంద్, రాగం అర్జున్, వంగేటి మల్లారెడ్డి ఉన్నారు.

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



- రాంగ్‌రూట్‌లో వాహనాలు నడిపితే కఠిన చర్యలు
- మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, రవీందర్ రెడ్డి, ఉమా

నవతెలంగాణ-ఉప్పల్

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, వాహనాలను అతివేగంగా నడపితే ప్రాణాలను హరిస్తుందని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ రెడ్డి, ఉమాలు అన్నారు. జాతీయ రహదారి భద్రత మహోత్సవాలలో భాగంగా బుధవారం రామంతాపూర్ లారీ ఓనర్స్ అసోసియేషన్, డ్రైవర్స్‌కు, లారీ యజమానులకు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లారీలలో లోడ్ తీసుకురావాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను, ప్రభుత్వ నిబంధన ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏ ఒక్క వాహనదారుడు రాంగ్ రూట్‌లో వెళ్లకూడదని డ్రైవర్స్‌ను హెచ్చరించారు. డ్రైవర్స్ బాధ్యతతో కూడిన డ్రైవింగ్ చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగితే ఆ వ్యక్తి కాకుండా కుటుంబమే రోడ్డున పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా అందరూ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంవీఐ, శ్రీనివాస్, కిరణ్, లారీ అసోసియేషన్ నాయకులు ప్రతాప్ రెడ్డి, బండ అంజయ్య, శ్రీనివాస్, సత్తయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సీడీ ఇండియా ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహణ



- ఆకట్టుకున్న బధిరుల సాంస్కృతిక కార్యక్రమాలు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఎస్‌సీడీ ఇండియా ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 25ను హైదరాబాదులో ఎస్‌సీడీ ఏపీ, తెలంగాణ సంస్థల అధ్యక్షులు ప్రొఫెసర్ పటాన్ ఉమర్ ఖాన్ ఆధ్వర్యంలో 374 మంది ప్రతినిధులతో నిర్వహించారు. 32 ఓరల్ సైంటిఫిక్ రీసెర్చ్ పేపర్స్‌ను దేశ నలుమూలల నుండి విచ్చేసిన బధిర విద్యావేత్తలు పరిశోధన చేసి ఆ విషయాలను చర్చించారు. 22 పోస్టల్ ప్రజెంటేషన్స్ బధిరుల ప్రత్యేక విద్యా, విధానంలో కావాల్సిన మార్పు చేర్పులను, ఎంఎస్సీ ఆర్డియాలజీ అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పెథాలజీ చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులతో ప్రజెంటేషన్ చేయబడిన ఈ కార్యక్రమానికి పాండిచ్చేరి నుండి మిషన్స్ సరస్వతి సుందరం, మహారాష్ట్ర నుండి మిసెస్ శుభోదయం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి 40 ఏండ్ల సర్వీసును గుర్తించి ఎన్సీఈడీ ఇండియా వారు సత్కరించారు. ఎనిమిది మంది బధిరులకు సేవ చేసిన ఉపాధ్యాయులను ఎన్‌సిడీ ఏపీ, తెలంగాణ ప్రతినిధులను సత్కరించారు. వారు చేసిన 30 ఏండ్ల సర్వీసును గుర్తించి లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డును అందజేశారు భిక్షపతి రిటైర్డ్ గవర్నమెంట్ రెసిడెన్షియల్ స్కూల్ ఫర్ ది డే ఇతను 2010లో బెస్ట్ టీచర్ అవార్డును రాష్ట్రపతి నుండి పొందారు. డాక్టర్ ఆనంద జ్యోతి రిటైర్డ్ టీచర్ ఫ్రం నేషనల్ జాతీయ బధ్రుల సంస్థ నుండి, డీకే బాబు ఆశ్రయ, ఆకృతి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రిన్సిపాల్, హెలెన్ కెల్లర్ ఇన్స్టిట్యూట్ శ్యాంసుందర్, ఫౌండర్ సెక్రెటరీ బాల వికాస్, కూకట్ పల్లి శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ స్వీకార ఉపకార్ స్కూల్ అండ్ కాలేజ్, జే అంజయ్య, ప్రిన్సిపాల్ హెచ్‌కె బదురుల కళాశాల వి. సత్యవతి, దేవి ప్రిన్సిపాల్, శశిధర్ రెడ్డి హెచ్ కేబీఎడ్ కాలేజ్ ఫర్ ద టీచర్స్ ఆఫ్ ది డే వారికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బదురులు చేసిన సాంస్కృతిక, కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.



ఘట్కేసర్ మండల రైతులకు రుణమాఫీ మంజూరు



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మండలానికి చెందిన 1189 మంది రైతులకు రుణమాఫీ మంజూరు అయినట్లు మండల రైతు సేవా సహకార సంఘం చైర్మెన్ సింగిరెడ్డి రాంరెడ్డి తెలిపారు. ఘట్కేసర్ పట్టణంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ మండల రైతులకు అప్పట్లో కొన్ని సాంకేతిక కారణాల వల్ల కాలేదన్నారు. మొత్తం 1230 మందికిగాను 41 మంది రైతులు రుణమాఫీకి అర్హులు కాలేదని చెప్పారు. మిగతా 1189 మంది రైతులకు రుణమాఫీ మంజూరు అయిందని, అట్టి డబ్బులను త్వరలో రైతుల ఖాతాలలో జమ చేస్తామని తెలిపారు. రూ.1 లక్ష లోపు 907 మంది రైతులు, రూ.1.5 లక్షల లోపు 201 మంది రైతులు, రూ.2 లక్షల లోపు 122 మంది రైతులు ఉన్నట్లు చెప్పారు. మొత్తం 1189 రైతులకుగాను రూ.9కోట్ల 1 లక్ష 91 వేల 970 మంజూరు అయినట్లు చెప్పారు. రైతుల రుణమాఫీ మంజూరుకు సహకార సంఘం ఎండీ రాహుల్ కృషి అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మెన్ అనంతర రెడ్డి, డైరెక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, జడిగే రమేష్ ఉన్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన జానపద గాయని వీణ



నవతెలంగాణ-మేడ్చల్

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను తెలంగాణ జానపద గాయని వీణ బుధవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఫిబ్రవరి 2వ తేదీన జరుగనున్న తన వివాహానికి హాజరుకావాలని కోరుతూ వివాహ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్సీ కవితకు అందజేసి ఆశీర్వచనం తీసుకున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో జానపద కళాకారులతో ఉన్న జ్ఞాపకాలను ఎమ్మెల్సీ కవిత సింగర్ వీణతో పంచుకున్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తాం



- కార్పొరేటర్ శారదా మనోధర్ రెడ్డి

నవతెలంగాణ - జవహర్ నగర్

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా పాలనా సభలు నిర్వహిస్తున్నామని, అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తామని కార్పొరేటర్ శారదా మనోధర్ రెడ్డి అన్నారు. బుధవారం ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు దిశగా జవహర్ నగర్ 9 వార్డులో నిర్వహించిన ప్రజా పాలన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసు కొని వాళ్ల ప్రజా పాలన సభల్లో, మీ సేవలలో దరఖాస్తు చేసుకో వచ్చన్నారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ కృష్ణప్ప, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

కృష్ణ సాయి కాలనీ, బాల సరస్వతీ నగర్‌లో కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని కృష్ణ సాయి కాలనీ, బాల సరస్వతి నగర్‌లో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కార్పొరేటర్ శ్రవణ్ అధికారులతో కలిసి ఆయా కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నూతనంగా వేస్తున్న హైటెన్షన్ లైన్ ప్రజలకు ఇబ్బంది లేకుండా వేయాలని సూచించారు. నాలా డిసైలటింగ్ చెయ్యాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. చెత్త స్వచ్ఛ ఆటోలలో వేసే విధంగా ప్రణాళిక చెయ్యాలని ప్రతీ ఇంటి నుండి చెత్తను సేకరించాలని ఏఎం ఓ హెచ్‌ను కోరారు. పాడైపోయిన మాన్ హోల్స్ రిపేర్ చెయ్యాలని వాటర్ వర్క్స్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ హెచ్ మంజుల, విద్యుత్ ఏఈ గోపాల్, ఇంజనీయింగ్ ఏఈ నవీన్, ప్రణయ్, రాములు, రాజేందర్, పిచ్చయ్య, ఆవుల వినోద్ యాదవ్, సాయి, రవి, స్థానిక కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

11

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్

గురువారం | జనవరి 23, 2025 | www.navatelangana.com

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-దుండిగల్

శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ శ్రీ విశ్వకర్మ సొసైటీ - 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రావణ్ కుమార్, ఆలయం అధ్యక్షులు శేఖర్ చారి, ఉపాధ్యక్షులు యాదగిరి చారి, లక్ష్మణ్ చారి, జనరల్ సెక్రెటరీ సంతోష్ చారి, ఆర్గనైజర్ అశోక్ చారి(బిల్లు), చిరంజీవి, కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ లక్ష్మ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సంక్షేమ పథకాలు సద్వినియోగించుకోవాలి



నవతెలంగాణ-దుండిగల్

ప్రజలు సంక్షేమ పథకాలు సద్వినియోగపరచుకోవాలి అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలనలో భాగంగా.. అర్హులకు రేషన్ కార్డ్స్,పెన్షన్స్, ఇందిరమ్మ ఇండ్లు కొరకు బుధవారం 11వ , 15 వ వార్డులో జరుగుతున్న కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఎంసీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ అధ్యక్షులు నాని, యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ కొలన్ బాల్ రెడ్డి, 15వ డివిజన్ అధ్యక్షులు సాయిరాజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు విష్ణు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే లక్ష్యం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా..అభివృద్ధే ధ్యేయంగా ఎల్లప్పుడూ పనిచేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. బుధవారం నియోజకవర్గానికి చెందిన ప్రజలు, పలువురు నాయకులు తన నివాసంలో కలిసి వారికి ఆహ్వానాలు అందించారు.

అనంతరం శ్రీ విశ్వకర్మ సొసైటీ క్యాలెండర్‌ను మాజీ ఎమ్మెల్యేకూన శ్రీశైలం గౌడ్, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ శ్రీ విశ్వకర్మ సొసైటీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రావణ్ కుమార్, ఆలయం చైర్మెన్ కృష్ణమాచారి, ఆలయం అధ్యక్షులు శేఖర్ చారి, ఉపాధ్యక్షులు యాదగిరి చారి, లక్ష్మణ్ చారి, జనరల్ సెక్రెటరీ సంతోష్ చారి, ఆర్గనైజర్ అశోక్ చారి, బిల్లన్న తదితరులు పాల్గొన్నారు..



నేటి విద్యార్థులు భావితరాలకు దిక్సూచిగా నిలవాలి



- ఏజీఎం.శివరామకృష్ణ
- క్యాట్‌లో ప్రభంజనం సృష్టించిన చింతల్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నేటి విద్యార్థులు విద్యతోపాటు ఆసక్తిగల రంగాలలో ప్రతిభ కనబరిచి భావితరాలకు దిక్సూచిగా నిలవాలని చింతల్ బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం. శివరామకృష్ణ అన్నారు.(2024-25)విద్యాసంవత్సరానికిగాను నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ (క్యాట్) పరీక్షల్లో కుత్బులాపూర్ నియోజకవర్గం,హెచ్ఎంటీ మెయిన్ రోడ్డు, చింతల్ బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన 44 మంది విద్యార్థులు అద్భుత ప్రతిభతో అర్హత సాధించారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో 8 మంది విద్యార్థులకు రూ.1000 వేయి చొప్పున నగదు బహుమతి, 16 మంది విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు, 20 విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను యాజమాన్యం, అధ్యాపక బృందంతో కలిసి ఏజీఎం ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు క్యాట్ పరీక్షల్లో జాతీయస్థాయిలో రాణించడం హర్షించదగ్గ విషయం అన్నారు. అనంతరం పాఠశాల క్యాంపస్‌లో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఆర్.ఐ.పద్మజ ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపల్, కోఆర్డినేటర్, డీన్, సి.బ్యాచ్ ఇన్‌చార్జి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దరఖాస్తులను స్వీకరించని అధికారులు

- కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణలో స్పష్టత లేని ప్రకటనలు చేస్తూ.. ప్రజలను అయోమయానికి గురిచేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని కార్పొరేటర్ రోజాదేవి తెలిపారు. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ అంటూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో..వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ వార్డు ఆఫీస్‌కు వెళ్లి పరిశీలించారు. వార్డ్ ఆఫీసులో సంబంధిత అధికారులు లేకపోవడంతో అధికారులకు ఫోన్ చేసి మాట్లాడగా.. దరఖాస్తుల స్వీకరణకు ఎటువంటి సూచనలు ఇవ్వలేరని తెలిపారని అన్నారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీఏసీ చైర్మెన్, శేర్లింగంపల్లి నియోజక వర్గం శాసనసభ్యులు అరికెపూడి గాంధీ వివిధ సామాజిక మాధ్యమాల్లో కొత్త రేషన్ కార్డు దరఖాస్తులు 21వ తేదీ జనవరి 24 ఫిబ్రవరి శుక్రవారం వరకు, వారి వారి డివిజన్‌లో వార్డు ఆఫీసులలో స్వీకరించబడుతుంది అని ప్రకటించారని తెలిపారు. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున ప్రజలందరూ తమ తమ దరఖాస్తులు ఇవ్వడానికి వార్డు ఆఫీస్‌కు చేరుకోగా.. అక్కడి అధికారులు మాత్రం తాము దరఖాస్తులు స్వీకరించమని, మాకు ఎలాంటి సూచనలు అందలేదని ప్రజలను తిప్పి పంపిస్తున్నారని అన్నారు. ఇది కాంగ్రెస్ పాలకులకు, అధికారులకు మధ్య సమన్వయ లోపమా? లేకపోతే ప్రజలను మభ్యపెట్టడానికి ప్రకటనలు చేస్తున్నారా అని ప్రశ్నించారు? పాలకుల ప్రకటనలకు క్షేత్రస్థాయిలో ఆచరణకు ఎటువంటి సంబంధం లేకుండా, ప్రజలను ఇబ్బంది పెడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్న ప్రజా పాలన ఇదేనా అంటూ ధ్వజ మెత్తారు. ఇప్పటికే ప్రజా పాలనలో ఇచ్చిన దరఖా స్తులు కూడా కేవలం 40 శాతం మాత్రమే, ఎంట్రీలు అవడంతో.. ప్రజలు అధికారుల చుట్టూ తిరుగుతూ అయోమయంలో ఉన్నరన్నారు. ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు విషయంలో స్పష్టతలేని ప్రకటనలు చేయడం ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నారని తెలిపారు.

టీవీఆర్ విద్యాసంస్థల 10వ తరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అకాడమిక్ డైరెక్టర్ డా .సురవి చంద్రారెడ్డి ఆదేశాల మేరకు.. గురువారం టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ 10వ తరగతి విద్యార్థులకు ఎలా చదవాలి. పరీక్షలకు ఏ విధంగా సిద్ధం కావాలి, ఒత్తిడి లేకుండా మార్కులు ఎలా సాధించాలి. అనే అంశంపై శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా "స్ట్రెస్ లెస్ స్కోర్ మోర్" అన్నా అంశంపై "విద్యావేత్త గురు చరణ్ " తనదైన వాక్చాతుర్యంతో విద్యార్థులలోని మానసిక ఒత్తిడి తగ్గించి, దృఢ విశ్వాసాన్ని పెంపొందించి వారిని చైతన్యపరిచారు. అన్ని సబ్జెక్టులు క్షుణంగా అవగాహన చేసుకుని ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. మెరుగైన ఫలితాలు సాధించి టీవీఆర్ విద్యా సంస్థలుకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. భవిష్యత్తులో ఇలాంటి కోర్సులు తీసుకుంటే ప్రయోజనం ఉంటుందో అట్టి విషయాలను వివరించారు. రాబోయే తరంలో విద్యా విధానాన్ని వివరిస్తూ.. మానవ విలువలు, క్రమ శిక్షణతో చేసే ఏ పనైనా దృఢంగా, విశ్వసనీయంగా, ఎదుటివారి మనసును గెలిచే విధంగా తయారవడానికి దోహదపడతాయని అన్నారు. టీవీఆర్ విద్యాసంస్థల విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా ఆహ్వానించిన యాజమాన్యానికి గురు చరణ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పాఠశాల యాజమాన్యం వారిని శాలువాతో సత్క రించి జ్ఞాపికను బహుకరించారు. వాక్చాతుర్యంతో విద్యార్థులలో మానసిక ధైర్యాన్ని నింపిన గురు చరణ్‌ని టీవీఆర్ విద్యాసంస్థల చైర్మెన్ టీ.కోటిరెడ్డి అభినందిచారు.

సీపీఐ(ఎం) మహాసభలను జయప్రదం చేయండి



- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కీలుకాని లక్ష్మణ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయవలసిందిగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కీలుకాని లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో 25న గొప్ప బహిరంగ సభ జరుగుతుందని అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని తెలిపారు. బుధవారం సూరారం డివిజన్ షాపూర్ నగర్‌లో పార్టీ కార్యాలయం దగ్గర సీపీపీ(ఎం) రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ.. సీపీఐ(ఎం) ప్రజా కార్మిక పేదల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వ హిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో పేదల ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం అర్హులైన వాళ్ళ పెన్షన్ల కోసం, కార్మిక హక్కులు, కార్మిక చట్టాలు రక్షణకై ఉద్యమాలు కొనసాగి స్తుందన్నారు. సీపీఐ(ఎం) జాతీయ గుర్తింపు కలిగి నిరం తరం పేదలు, కార్మికుల, ఉద్యోగుల, కష్టజీవుల హక్కుల కోసం పోరాడుతూ.. ప్రజాస్వామ్యం లౌకిక విధానం, సామాజిక న్యాయం కోసం అంకిత భావంతో ఉద్యమిస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చినటువం టి వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన పార్టీ కచ్చితంగా అమలు చేయాలని పేర్కొన్నారు. అమలు చేయని పక్షంలో దరఖాస్తుదారులను సమీకరించి హామీల అమలుకై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని అన్నారు. ఈ మహాసభల్లో రాష్ట్రంలోని ఆర్థిక, సామాజిక అంశాలు కార్మిక, కర్షక, పేదలు, మహిళలు, ఉద్యోగస్తులు, నిరుద్యోగులు అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని చర్చించి భవి ష్యత్తు కార్యచరణ రూపొందించడానికి ఈ మహాసభలు దోహదపడతాయని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామికరంగాన్ని, వ్యవసాయరం గాన్ని దివాలా తీయించాయని, విద్య వైద్యం, ఉద్యోగం సామాన్యులకు అందని ద్రాక్షలా మారిందని అన్నారు. జనవరి 25న జరిగే భారీ బహిరంగ సభను ప్రజానీకం కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ సీపీఐ (ఎం) మండల కమిటీ సభ్యులు బి.సత్యం, పార్టీ సీనియర్ నాయకులు జి.వెంకన్న, ఆంజనేయులు, సునీల్ బీరయ్య , నర్సింగ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) బహిరంగ సభ జయప్రదం చేయండి : భవన నిర్మాణ కార్మిక సంఘం కూకట్‌పల్లి అడ్డా అధ్యక్షుడు బి.రాములు..

కూకట్‌పల్లి : సంగారెడ్డిలో జరగబోయే సీపీఐ(ఎం) మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ కూకట్‌పల్లి భవననిర్మాణ కార్మికుల అడ్డా వద్ద పోస్టర్ ఆవిష్కరణ చేశారు. 25వ తేదీ నుంచి 28 తేదీ వరకు సంగారెడ్డిలో జరగబోయే సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం కూకట్‌పల్లి అడ్డా అధ్యక్షుడు బి.రాములు మాట్లాడుతూ పేదల పక్షాన, కార్మికుల పక్షాన నిరంతరం ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) ముందుండి పోరాడుతుందన్నారు. మొదటి రోజు భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. కావున ఈ సభకి రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున లక్షలాది మంది ప్రజలు, కార్మికులు, రైతు లు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు అందరూ, పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి దశాబ్దం గడుస్తున్నా, రాష్ట్రంలో ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజా సమస్యలు పరిష్కారం చేయ డం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత, రాష్ట్రంలో దళితులపై 120 కులా దురహంకార హత్యలు జరిగితే, 119 హత్యలపై ఉలుకు పలుకు లేదన్నారు. మహత్తర వీర తెలంగాణ రైతాంగ పోరాటానికి మతం రంగును పులిమి, విద్వేషాలు రెచ్చగొడుతున్నారని పేర్కొన్నారు. హెూం మంత్రి అమిత్ షా నిర్మల్ సభలో మాట్లాడుతూ.. రాంజీ గోండును బ్రిటిష్ వారు చంపిన దాన్ని వక్రీకరించి, ముస్లిం రాజులు చంపారని చెప్పి ఆదివాసులను రెచ్చ గొట్టే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. మన సమస్యలు పరిష్కరించబడాలంటే ఉద్యమాలు పోరాటాలే మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలచంద్రయ్య, గోపా ల్, చిన్న, అనిత, గౌతమ్, నారాయణ, అనిల్, విజయ్, శ్రీశైలం, శ్రీహరి, మంగమ్మ, భారతి తదితరులు పాల్గొ న్నారని సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం శంకర్ తెలిపారు.



నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

నేడు 11 కెవి ఫీడర్ మరమ్మతులు చెట్ల కొమ్మలు తొలగించడం పనుల కారణంగా సురారం ఫీడర్, జీడిమెట్ల ఫేజ్ 4 ఫీడర్ పరిధిలలో ఉదయం 10. 00 నుంచి మధ్యాహ్నం 1.00 గం వరకు సాయిబాబా నగర్ ప్రాంతానికి, అలాగే జీడిమెట్ల ఫేజ్ 4 పారిశ్రామిక ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని షాపూర్ నగర్ విద్యుత్ శాఖ ఏఈ కృష్ణ తెలిపారు.

దుండిగల్‌లో వార్డు సభలు...



నవతెలంగాణ-దుండిగల్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన వార్డు సభల్లో భాగంగా, దుండిగల్ మున్సిపల్ పరిధిలోని వార్డు -8, నుంచి వార్డు -14, వరకు నిర్వహించారు. ఈ వార్డుల నందు ఇందిరమ్మ ఇండ్ల సర్వే లిస్టులను, రేషన్ కార్డు లిస్టులను, రైతు భరోసా లిస్టులను చదివి వినిపించడం జరిగింది. అదేవిధంగా ఇంకా లబ్ధి పొందని ఎవరైతే అర్హులైన వారి వద్ద నుంచి కూడా కొత్తగా ఇందరమ్మ ఇండ్లు-1518, రేషన్ కార్డ్ దరఖాస్తులు-1334, రైతు భరోసా-17, మొదలగు దరఖాస్తులను తీసుకోవడం జరిగింది. ఈనెల 24 వరకు, మిగిలిన వార్డులలో కూడా వార్డ్‌లలో నిర్వహిస్తామని ఎవరైనా లబ్ధి పొందని వారు ఎవరైనా ఉంటే, ఈ వార్డు సభల యందు కొత్తగా అప్లికేషన్ పెట్టుకోవచ్చు అని కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఆర్‌డిఓ శ్యాం ప్రకాష్, మున్సిపల్ వైస్ చైర్మెన్ శ్రీ తుడుము పద్మారావు, మున్సిపల్ కమిషనర్ కే.సత్యనారాయణ రావు, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మెన్, బి శ్రీనివాస రెడ్డి వార్డ్ కౌన్సిలర్లు, మేనేజర్ బి.లక్ష్మయ్య రెవిన్యూ ఆఫీసర్ బి.ప్రభాకర్, మున్సిపల్ ఇంజనీర్ బి.సురేందర్ నాయక్, టిపిఓబి సంజన, వార్డు ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బొల్లెపల్లి సీతారామరాజు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్ర భత్రాజు సంఘం అధికార ప్రతినిధి, బీజేపీ మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి బొల్లెపల్లి సీతారామరాజు జన్మదిన వేడుకలు బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేటలోని ఆయన నివాసంలో కుటుంబ సభ్యులు, కులబంధువులు బీజేపీ శ్రేణుల, సన్నిహితుల మధ్య ఘనంగా జరిగాయి. హాజరైన పలువురు కేక్ కట్ చేయిస్తూ పుష్పగుచ్ఛాలతో, శాలువాతో సన్మానిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలు ఇంతటి పండుగ వాతావరణంలో అందరి మధ్య జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో తోచినంతలో సామాజిక సేవ కార్యక్రమాలు విస్తృతం చేస్తానన్నారు.ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు మారబోయిన రవికుమార్ యాదవ్, సీతారామరాజు కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.

గుర్తు తెలియని బాలుడు మృతి



కోనేరులో పడి మృతిచెందిన బాలుడు..



మృతిచెందిన బాలుడు(బ్లూ కలర్ షర్టు)

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గుర్తుతెలియని బాలుడు నీటి కోనేరులో పడి మృతి చెందిన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై శంకర్ తెలిపిన వివరాల ప్రకారం గాజులరామారం సమీపంలోని మహదేవ పురం శివాలయం వద్ద గల గుడి కొలనులో సుమారు 10 నుంచి 15 సంవత్సరాలు గల బాలుడు పడి మృతి చెందాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న ఎస్ఐ.శంకర్ పోలీసుల బృందంతో ఘటన స్థలానికి వెళ్లి సీసీ ఫుటేజీల ఆధారంగా ఆరా తీశారు. కోనేరు వైపు ముగ్గురు బాలుళ్ల వెళ్తున్నట్టు దృశ్యాలు కనిపించాయన్నారు. తక్షణమే డిఆర్ఎఫ్ సిబ్బందిని పిలిపించి గాలింపు చర్యలు చేపట్టారు. బుధవారం సాయంత్రం బాలుడి మృతదేహం తేలడంతో పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. బాలుడు ఎవరు ఎక్కడ అనేది సమాచారం లేదని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. బాలుడి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

ఆరోగ్య కేంద్రాల్లో డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీలు





నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని పలు ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ నగర్ (చెంగిచర్ల)లోని బస్తీ దవాఖాన, మేడిపల్లిలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, నారపల్లిలోని ప్రైమరీ హెల్త్ సెంటర్లను పరిశీలించారు. ఈ తనిఖీల్లో భాగంగా గర్భిణుల పరీక్షలు, ప్రసవాలు, ల్యాబ్ సేవలు, రోగ నిర్ధారణ, ఫార్మసీ స్టాక్‌లు, టీకాలు, మందుల నిల్వలను సమీక్షించారు. అదనంగా, ఆపరేషన్ థియేటర్లు, లేబర్ రూమ్‌ల పనితనం, అవసరాలను పరిశీలించారు. అనంతరం డీఎంఅండ్‌హెచ్‌ఓ మాట్లాడుతూ సమయ పాలన పాటించాలని వైద్యాధికారులను ఆదేశించారు. మందుల నిల్వలను పర్యవేక్షించి, జిల్లా డ్రగ్స్ స్టోర్ నుంచి అవసరమైన మందులను సేకరించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా అందించే అన్ని ప్రయోజనాలు ప్రజలకు చేరేలా చూడాలనీ, ఏదైనా నిర్లక్ష్యం కనబడితే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజాసంక్షేమమే ధ్యేయంగా..



నవతెలంగాణ-దుండిగల్

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని పురపాలక సంఘం చైర్- పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సి పాలిటీ డి.పోచంపల్లి 9వ వార్డులో బుధవారం సురక్ష మెడోస్‌లో రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సి.సి.రోడ్డును, మాధవరావు నగర్‌లోని రూ.5 లక్షలు వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కౌన్సిలర్ మహేందర్ యాదవ్‌తో కలిసి పురపాలక సంఘం చైర్- పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ శంకుస్థపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేసామన్నారు. మంజూరైన అభివృధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని కాంట్రాక్టర్‌కి సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలలో మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ఈ అభివృద్ధికి సహకరించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, కౌన్సిలర్లు, కాలనీ అసోసియేషన్ సంఘాలు, ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి అనేది ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని మనం చేసిన పనిని ప్రజలు చిరస్థాయిగా గుర్తించుకుంటారని వారు తెలియజేశారు. అనంతరం వార్డులో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ పద్మారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ రవీందర్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ షామీర్ పెట్ రంగయ్య, జనరల్ సెక్రెటరీ కొల్తూరు మల్లేష్ ముదిరాజ్, కాలనీ ప్రెసిడెంట్ సీనియర్ నాయకులు వేణు గౌడ్, యూత్ వైస్ ప్రెసిడెంట్ ఆనబోయిన శ్రీకాంత్ యాదవ్, నాయకులు అభి, శివ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ విడుదల చేసిన మంత్రి



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ రీసెర్చ్ స్కాలర్స్ అసోసియేషన్ 2025 క్యాలెండర్‌ను బుధవారం తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ, బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రీసెర్చ్ స్కాలర్స్ అసోసియే షన్ చైర్మెన్ డా.దూడపాక సురేష్, ప్రెసిడెంట్ డా. పొన్నం ముత్యం గౌడ్, జనరల్ సెక్రటరీ డాక్టర్ సంతోష్ జనగామ, స్టేట్ కోఆర్డినేటర్ డా. నూనె భగత్ చంద్ర పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌కు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ శాసనసభ్యులు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ బుధవారం ఎర్రగడ డివిజన్ ప్రేమ్‌నగర్‌లోని కేసీఆర్ కమ్యూనిటి హాల్ వర్క్ కోసం రూ.32 లక్షల విలువ గల నిధులను మంజూరు చేయించి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ డీఈ రామచంద్రరాజు, కాంట్రాక్టర్ కోటి, డివిజన్ అధ్యక్షులు సంజీవ, జనరల్ సెక్రటరీ ఎండీ షరీఫ్, జావీద్, కృష్ణ, రఘు, తుకరం, మహేందర్, ఓంప్రకాష్, శివ, స్వరూప, కంకమ్మ, సైడ్ రసూల్, అహ్మద్, దాసి ఇతర డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నాలా పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు మాగంటి గోపీనాథ్, బుధవారం యూసఫ్‌గూడ డివిజన్‌లోని శ్రీకృష్ణనగర్ ఏబ్లాక్‌లో రూ.62 లక్షల వ్యయంతో చేపట్టనున్న వర్షపు నాలా పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం యూసుఫ్‌గూడ డివిజన్‌లోని శ్రీకృష్ణ నగర్ ఏ బ్లాక్‌లో రూ.22 లక్షల 60 వేలు విలువ గల సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ డీఈ రామచంద్ర రాజు, యూసఫ్ గూడా కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, డిప్యూటీ ఇంజినీర్ రామచంద్ర రాజు, డివిజన్ అధ్యక్షుడు సంతోష ముదిరాజ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి అయిలపాక నర్సింగ్దాస్, డివిజన్, కైసర్ జాన్, ఆదిలక్ష్మి, స్రవంతి, అమ్మజీ, అరుణ, రామ దేవి తదితర డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

ఫుడ్ తయారీ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీ

- ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే సహించేది లేదు...
- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి





నవతెలంగాణ-సిటీబ్యూరో

నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కల్తీ, అపరిశుభ్ర ఆహార పదార్థాలు తయారీ చేసి ప్రజల ఆరోగ్యం, ప్రాణాలతో చెలగాటమాడితే సహించబోమని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి హెచ్చరించారు. బుధవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కూకట్ పల్లి జోన్ పరిధిలోని కుతుబుల్లాపూర్ సర్కిల్ సూరారం ప్రాంతంలో గల పలు పిండి వంటల , స్వీట్స్ తయారీ కేంద్రాలనును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల సందర్భంగా మేయర్ ఆయా షాప్‌లో తయారు చేసి అమ్మకానికి ఉన్న నాణ్యతలేని సరుకులను, అపరిశుభ్ర వాతావరణములో తయారు చేస్తున్న పిండి వంటకాలు, ఆహార పదార్థాల తయారీలో కనీస నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడాన్ని గుర్తించారు. పిండి, పప్పులు, తదితర సరుకుల పై తయారు తేదీ, ఎక్స్పైరీ తేదీ లేకపోవడాన్ని గమనించి, నిల్వలకు సంబంధించి నిబంధనలు ఉల్లంఘనలపై ప్రశ్నించారు. నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం, కాలపరిమితి ముగిసిన సరుకులు నిల్వ చేయడం వంటి అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం మా ప్రాధాన్యతని అన్నారు. నాణ్యతలేని ఆహార పదార్థాలు కొని తింటూ పిల్లలు, పెద్దలు ఫుడ్ పాయిజనింగ్‌కు, అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు బయటి ఫుడ్ తినేటప్పుడు ఆలోచించాలని సూచించారు. నాణ్యతలేని సరుకుల అమ్మకంపై జీహెచ్‌ఎంసీ కఠినంగా వ్యవహరిస్తుం దన్నారు. నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన ఆహార పదార్థాల అమ్మకాన్ని నిరోధించేందుకు ఈ తనిఖీలు కొనసాగుతా యని మేయర్ తెలిపారు. ఇలాంటి వస్తువులు వినియోగిం చుకునే సందర్భంలో ప్రజలు ఆలోచించాలన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలకు వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు.

ఈ విషయంలో తల్లిదం డ్రులు ఆలోచన చేయాలన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ హెల్త్ పంకజ, జీహెచ్‌ఎంసీ ఫుడ్ సహాయ కంట్రోల్ ముత్యం రాజు, ఫుడ్ సేఫ్టీ అధికారి లక్ష్మి కాంతం, చీఫ్ సీఎం అండ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ, చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ వకీల్ పాల్గొన్నారు.

లబ్దిదారులకు ఎమ్మెల్యే చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన లబ్దిదారులకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ బుధవారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. రసూల్‌పుర గన్ బజార్ కమ్యూనిటీ హాల్లో జరిగిన కార్యక్రమంలో 85 మంది లబ్దిదారులకు ఆయన చెక్కులు పంపిణీ చేశారు. 30 మంది బీసీ లబ్దిదారులు ఏడుగురు ఎస్సీ లబ్ధిదారులు కళ్యాణ లక్ష్మి, 48 మంది మైనారిటీ లబ్ధిదారులకు షాదీ ముబారక్ చెక్కులు అందించారు. ఈ చెక్కుల కోసం గతంలో ఏండ్ల తరబడి లబ్దిదారులు నిరీక్షణ చేయాల్సి ఉండేదని, ఇప్పుడు అలా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వంలో వెంటనే ఇస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రస్తుతం వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించి కొత్త రేషన్ కార్డులు సర్వే జరుగుతుందని, అర్హులైన పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే అర్హులైన ఇండ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందింస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఎమ్మార్వో పాండు నాయక్, పలువురు కాంగ్రెస్ నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

ఓయూ ప్రహారీని కూల్చిన వారిని అరెస్ట్ చేయాలి

- బహుజన విద్యార్థి సంఘాలు, ఓయూ జేపీసీ డిమాండ్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ భూమిని ఆక్రమించడానికి మంగళవారం రాత్రి ఫైళ్ల రాజశేఖర్ రెడ్డికి సంబంధించిన మనుషులు ఉస్మానియా యూనివర్సిటీ ప్రహారీని కూల్చరని, ఓయూకి చెందిన భూమిని ఆక్రమించి చదును చేశారని ఓయూ విద్యార్థులు ఆరోపించారు. ఓయూ భూ ఆక్రమణలకు పాల్పడ్డ ఫైళ్ల రాజశేఖర్ రెడ్డి అనుచరులపై, ఫైళ్ల రాజశేఖర్ రెడ్డిపై తక్షణమే కేసులు నమోదు చేసి వారిని వెంటనే అరెస్టు చేయాలని బహుజన విద్యార్థి సంఘాలు ఓయూ జేపీసీ డిమాండ్ చేశారు. లేనియెడల వీసీ బిల్డింగ్‌ను ముట్టడిస్తామని పేర్కొన్నారు. ఓయూ భూముల రక్షణ విషయంలో ఎలాంటి జాప్యం జరిగిన చూస్తూ ఊరుకోమని యూనివర్సిటీ అధికారులను హెచ్చరిస్తున్నామన్నారు. ఈ విషయమై తక్షణమే వీసీ స్పదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన విద్యార్థిసంఘాల జేపీసీ చైర్మెన్ వేల్పుల సంజయ్, ఓయూ జేపీసీ చైర్మెన్ కోతపల్లి తిరుపతి, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పెంట కృష్ణ, ఓయూ జేపీసీ కన్వీనర్ కోడెదల నాగరాజు, పులిగంటి సురేష్, రాజేందర్, అరుణ్, చరణ్, రాజు పాల్గొన్నారు.

తులం బంగారం ఎప్పుడు ఇస్తారు?

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

తులం బంగారం హామీని ఎప్పుడు అమలు చేస్తారనేది స్పష్టం చేయాలని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం బేగంపేటలోని సికింద్రాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో 108 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, లబ్దిదారులకు షాదీముబారక్ ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా ఇవ్వడం లేదని పలువురు లబ్ధిదారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన ప్రభుత్వానికి లబ్ధిదారుల తరపున నివేదికను అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి కుటుంబాలలో ఆడబిడ్డ పెండ్లి అంటే ఆర్థికంగా ఎంతో భారం అని పేర్కొన్నారు. వారికి కొంత ఆసరాగా ఉండాలనే సదుద్దేశంతో అప్పుడు ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఒక లక్ష 116 రూపాయల ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించి కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ కార్యక్రమం చేపట్టారని చెప్పారు. లక్షలాది కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం అందించినట్టు వివరించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సహాయంతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా చెక్కులతో పాటు ప్రభుత్వం ఇస్తామన్న తులం బంగారం ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్ ఆలస్యం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు టి. మహేశ్వరి, కుర్మ హేమలత, తహశీల్దార్ పాండునాయక్, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, నాయకులు శ్రీహరి, ఏసూరి మహేష్, లక్ష్మీపతి, కిషోర్, శేఖర్, ఆరీఫ్, ఆంజనేయులు, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్ వ్యాపారుల పట్ల ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించాలి



ఫుట్‌పాత్ వ్యాపారుల పట్ల ప్రభుత్వం, అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని వందలాదిమంది ఫుట్‌పాత్ వ్యాపారులు, హాకర్స్ మంగళవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని కార్యాలయంలో తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి తమ బాధలను విన్నవించారు. ఈ నేపధ్యంలో బుధవారం ఆయన సికింద్రాబాద్‌లోని జీహెచ్‌ఎంసీ నార్త్ జోన్ కార్యాలయంలో ట్రాఫిక్ పోలీసు అధికారులతో సమావేశమయ్యారు. 50 ఏండ్ల నుంచి ఫుట్‌పాత్‌లపై తోపుడు బండ్లపై వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారని వివరించారు. ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు తొలగిస్తే వారి కుటుంబాలు రోడ్డున పడతాయ ని, పేదల జీవనోపాధిని దెబ్బతీయొద్దని అన్నారు. ట్రాఫిక్‌కు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ఫుట్‌పాత్ వ్యాపారుల జీవనోపాధికి భంగం వాటిల్లకుండా చూడాలని చెప్పారు. గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఫుట్‌పాత్ వ్యాపారులకు అవసరమైన ఆదేశాలు, సూచనలు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. అర్హులైన ఫుట్‌పాత్ వ్యాపారులకు ఫోటోతో కూడిన గుర్తింపు కార్డులను కూడా అందజేయాలని యోచిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ రవి కిరణ్, ట్రాఫిక్ ఎసీపీ శంకర్ రాజు, బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరి, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, టౌన్ ప్లానింగ్ ఏసీపీ సుష్మిత పాల్గొన్నారు.

పీహెచ్డీ నోటిఫికేషన్‌లో మార్పులు చేయాలి




- ఓయూ బీఆర్ఎస్వీ

నవతెలంగాణ-ఓయూ

ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ విడుదల చేసిన పీహెచ్డీ కేటగిరి-2 నోటిఫికేషన్‌లో మార్పులు చేసి నూతన నోటిఫికేషన్ విడుదల చేయాలని ఓయూ బీఆర్ఎస్వీ నాయకులు వీసీ ప్రొ.కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఎంట్రెన్స్ ఎగ్జామ్‌లో స్టేట్ రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాలసీని పాటించాలని, రిటైర్డ్ ప్రొఫెసర్స్‌కు 57 ఏండ్లు నిండి సర్వీస్‌లో ఉన్న ప్రొఫెసర్‌కు కూడా గైడ్ షిప్ ఇవ్వాలి, రీసెర్చ్ సెంటర్స్‌కి గైడ్ షిప్ అవకాశం కల్పించాలన్నారు. అకడమిక్ ఎక్సలెన్స్ పేరుతో ఇచ్చిన 30 మార్కుల జాబితాలో రీసెర్చ్ పేపర్స్ ప్రజెంటేషన్, సెమినార్, పబ్లికేషన్స్‌కి వెయిటేజ్ ఇవ్వాలని, ఎంట్రన్స్ క్వాలిఫై అయిన అందరిని ఇంటర్వ్యూకి పిలవాలని కోరారు. ఎంట్రన్స్ క్వాలిఫై అర్హతను ఓసీలు 40% బీసీలకు 35% ఎస్సీ, ఎస్టీలకు 30% తగ్గించాలని తెలిపారు. ఎంట్రన్స్‌ను100 మార్కులకు నిర్వహించాలని సూచించారు.

మార్చిలో ఐకానిక్ స్టార్ ట్రాన్స్ జెండర్ ప్రదర్శన



నవతెలంగాణ-బంజారాహిల్స్

సమానత్వమే లక్ష్యంగా 2025 ఐకానిక్ స్టార్ ట్రాన్స్ జెండర్ ప్రదర్శననూ మార్చ్ 9,10 తేదీల్లో నగరంలోని నిర్వహించనున్నట్టు నిర్వాహకులు శ్రీనాథ్ తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ ప్రాచి, మిస్ ట్రాన్స్ 2024 క్వీన్ మేకల హర్షిని, ఫ్యాషన్ డిజైనర్ వంశీ, సంచారి టీవీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం శ్రీనాథ్ మాట్లాడుతూ.. సమానత్వమే లక్ష్యంగా పనిచేస్తూ ట్రాన్స్ జెండర్ మనోధైర్యాన్ని పెంపొందించడానికి ఈ ఐకానిక్ స్టార్ మిస్ తెలంగాణ 2025 ఫ్యాషన్ ప్రదర్శన అన్నారు. ఈ ప్రదర్శనలో పాల్గొనేవారు 9010691111కి ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం ట్రాన్స్‌లు హర్షిని డాక్టర్ ప్రాచీలు మాట్లాడుతూ.. ఉత్తర భారతదేశం కన్నా దక్షిణ భారతదేశంలో ట్రాన్స్ జెండర్ అంటే చిన్న చూపు ఇప్పటికీ ఉందనీ దాన్ని అధిగమించేందుకు ఇటు వంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయని తెలిపారు. అ కార్యక్రమంలో ఈ చంద్ర స్వామీ, కామేష్ రావు, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పద్మారావును పరామర్శించిన కేటీఆర్



నవతెలంగాణ-ఓయూ

డెహ్రాడూన్ పర్యటనలో గుండె పోటుకు గురై, చికిత్స పొందిన అనంతరం నగరానికి చేరుకున్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్‌కు మంగళవారం రాత్రి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. బుధవారం మోండా మార్కెట్ టకార బస్తీలోని ఆయన స్వగృహంలో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నేతలు కలిసి పరామర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిసి పరామర్శించారు. డెహ్రాడూన్‌లో పద్మారావు గౌడ్ ఆకస్మికంగా అస్వస్థతకు గురైన తీరు, వైద్యం అందించిన విధానాన్ని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పరమైన జాగ్రత్తలు పాటించాలని, కొన్ని రోజులు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని కేటీఆర్ ఈ సందర్భంగా పద్మారావుకు సూచించారు. త్వరగా కొలుకొని తిరిగి అన్నీ కార్యకలాపాలు సాధారణంగా చేపట్టాలని ఆకాంక్షించారు. సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, పార్లమెంటు సభ్యులు రవిచంద్ర, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, పువ్వాడ అజయ్ కుమార్, భారత జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పలువురు బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్‌తో పాటు ఉన్నారు. వారు కూడా పద్మారావు గౌడ్‌ను పరామర్శించి త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువనేత తీగుళ్ళ రామేశ్వర గౌడ్ విలేఖరులతో మాట్లాడుతూ.. పద్మారావు గౌడ్ ఆరోగ్యం మెరుగు పడిందని, కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. వైద్యుల సూచన మేరకు కొన్ని రోజుల విశ్రాంతి తరువాత అన్నీ కార్యక్రమాల్లో తిరిగి చురుకుగా పాల్గొంటారని పేర్కొన్నారు. మాజీ స్పీకర్, శాసనమండలి విపక్ష నేత మధుసూదనా చారి, ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ ప్రభృతులు పద్మారావు గౌడ్‌ను పరామర్శించి త్వరగా కొలుకోవాలని కోరుకున్నారు..

సచివాలయ ఉద్యోగులకు సత్కారం



నవతెలంగాణ-ఓయూ

ఇటివలే తెలంగాణ సెక్రెటేరియట్ ఉద్యోగుల సంఘం ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నూతన అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ ప్రేమ్ కుమార్‌ని ఓయూ విద్యార్థులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ, పాలమూరు యూనివర్సిటీ మలిదశ తెలంగా ణ ఉద్యమకారులు రాజు నేత, మణికంఠ, ప్రకాష్, గణేష్, నరసింహ, టంకరి శివప్రసాద్ యాదవ్, ఆల్ ఇండియా ఓబీసీ రైట్స్ కమిటీ చైర్మెన్ రామకృష్ణ, కరెన్సీ మీద అంబేద్కర్ బొమ్మ సాధన సమితి చైర్మెన్ జేరిపోతుల పరశురాం పాల్గొన్నారు.

డియర్ కృష్ణ సినిమా ఓ యదార్థ సంఘటన



నవతెలంగాణ-బంజారాహిల్స్

డియర్ కృష్ణ సినిమా ఓ యదార్థ సంఘటన అని సినిమా నిర్మాత పీఎన్ బలరాం తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సహ నిర్మాత నందు, రవి కిషోరుతో కలిసి మాట్లాడారు. ఈ సినిమా ఆదాయం ఆకాంక్షించి నిర్మించింది కాదని, ఇది ఓ యదార్థ సంఘటన ఆధారంగా నిర్మించిందని అన్నారు. ఈ నెల 24న అన్ని భాషల్లో విడుదలవుతున్న సందర్భంగా సినిమా చూడడానికి థియేటర్‌కి వెళ్లిన ప్రతి ప్రేక్షకుడు సినిమా చూస్తున్నట్టు స్క్రీన్ షాట్, వీడియో ఈ నెంబర్ 9847622342కి పంపితే వారికి రూ.10 వేలు బహుమతి అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నటులు అక్షయ్, లోహిత్ సమీర్, డిస్ట్రిబ్యూటర్ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



ఖైరతాబాద్ డివిజన్ బస్తీవాద ఏసీ గార్డ్‌లో గల జీహెచ్‌ఎంసీ సంజయ్ గాంధీ ప్లే గ్రౌండ్‌లో కోటి రూపాల వ్యాయాంతో నిర్మాణం అవుతున్న హాకీ కోర్ట్, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, టూల్ రూమ్, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ పనులను బుధవారం స్థానిక కార్పొరేటర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయ రెడ్డి పరిశీలించారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఓయూలో ముగిసిన 'భాషా పరివారం'



- ముఖ్య అతిథులుగా చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం వీసీ ప్రొ. సూర్య ధనంజయ్, ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.కాశిం

నవతెలంగాణ-ఓయూ

భారతీయ భాషా సమితి, డిపార్ట్మెంట్ ఆఫ్ లింగ్విస్టిక్స్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఆర్ట్ కాళాశాల సెమినార్ హాల్‌లో భారతీయ భాషా పరివారం అనే అంశపై జరిగిన రెండు రోజుల జాతీయ సదస్సు విజయవంతంగా ముగిసింది. ఈ సదస్సు ప్రారంభ సమావేశంలో ముఖ్యఅతిథులుగా వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ. సూర్య ధనంజయ్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.కాశిం పాల్గొన్నారు. సెంట్రల్ యూనివర్శిటీ ఆఫ్ కర్ణాటక సుప్రసిద్ధ ఆచార్యులు వందన సమర్పణ చేశారు. ఆర్ట్స్ కళాశాల నుంచి వివిధ భాషా విభాగల పరిశోధక విద్యార్థులు ఈ సదస్సు అంశంపైన వివిధ భారతీయ భాషల మధ్య ఉన్న సంబంధాల గురించి చర్చించారు. ముగింపు సమావేశంలో డిల్లీ విశ్వ విద్యాలయం విశ్రాంత ఆచార్యులు ఆర్సీ శర్మ కీలక ఉపన్యాసం చేశారు. ఈ సదస్సుకి ప్రాంతీయ కోఆర్డినేటర్‌గా డా.బాలునాయక్, డా.స్వాతి వ్యవహరించారు. ఈ సదస్సుకి 150 మంది విద్యార్థులు, భాషాభిమానులు అనేక ప్రాంతాల నుంచి పాల్గొన్నారు. భారతీయ భాషల అన్ని కూడా తమ అస్తిత్వాన్ని నిలుపుకుంటూ ఒకే పరివారంగా ఉండటం భారతీయ భాషల ప్రత్యేకతగా పేర్కొన్నారు.

ఆహారపు అలవాట్ల మార్పులతో సంపూర్ణ ఆరోగ్యం

- సీబీడీ మాజీ డైరెక్టర్ జేడి లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఆహారపు అలవాటులో కొద్దిపాటి మార్పులతో సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చుని సీబీడీ మాజీ డైరెక్టర్ జేడి లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయుర్ కల్విట సిరప్ లోగోను ఆరోగ్య డైట్ సృష్టికర్త లక్ష్మణ్ పూడితో కలిసి ఆవిష్కరించారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో షుగర్, బీపీ, థైరాయిడ్, ఒబిసిటి వంటి అనారోగ్య సమస్యలు సర్వ సాధారణంగా మారాయని అన్నారు. వీటన్నిటిని మన సాంప్రదాయ ఆహార విధానాలతో నయం చేసుకోవచ్చుని తెలిపారు. జీవనశైలిలో వచ్చిన మార్పుల కారణంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారి కోసం ఆరోగ్య డైట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. భారతీయ సాంప్రదాయ వైద్య చికిత్స అయిన ఆయుర్వేదంతో అనేక వ్యాధులను అరికట్ట వచ్చునని చెప్పారు.

ఓయూ భూములు ఆకమిస్తే చర్యలు తప్పవు

- ఓయూ రిజిస్ట్రార్ జి. నరేష్‌రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వ విద్యాలయ భూములపై ఎవరు కన్నేసినా కఠిన చర్యలు తప్పవని ఓయూ రిజిస్ట్రార్ ఆచార్య జి. నరేష్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. హబ్సిగూడలో ఓయూ ప్రహరీగోడ ను కూల్చిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకోనున్నట్టు చెప్పారు. కూలిన గోడను తిరిగి పునరుద్ధరిస్తామని చెప్పారు. హబ్సిగూడ గోడ కూల్చిన ప్రాంతాన్ని సందర్శించిన అధికారులు ఓయూ చుట్టూ నిఘా పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు తార్నాక, హబ్సిగూడ, రామాంతాపూర్ సహా ఓయూ పరిసరాల్లో పెట్రోలింగ్ పెంచాలని ఓయూ సెక్యూరిటీ విభాగాన్ని ఆదేశించారు. ప్రయివేటు వ్యక్తుల కార్యకలాపాలపై ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఓయూ కు నష్టం కలిగించే ఎలాంటి చర్యలను ఉపేక్షించేది లేదన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగించుకోవాలి

- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ-మహేశ్వరం

ఈ నెల 24న జరిగే జాబ్ మేళాను యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన్‌సాన్‌పల్లి ఎక్స్ రోడ్డు వద్ద జరిగే మహా జాబ్ మేళాలో 20 మల్టీ ఇంటర్‌నేషనల్ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని ఆమె తెలిపారు. ఐదవ తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుకున్న యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె చెప్పారు. 18 ఏండ్ల నుంచి 40 ఏండ్ల మధ్య ఉన్న యువతీ యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొని ఉపాధి అవకాశాలు పొందాలని ఆమె సూచించారు. వేతనాలు రూ.18 వేల రూపాయల నుంచి రూ.60 వేల వరకు ఉంటుందని ఆమె పేర్కొన్నారు. అయా కంపెనీలలో 3000 ఉద్యోగాలు భర్తీ చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మహేశ్వరం మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

అలకానంద హాస్పిటల్
నిర్వాహకులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి



- ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర

నవతెలంగాణ-దిల్ సుఖ్ నగర్

కిడ్నీ రాకెట్ నడుపుతున్న అలకానంద హాస్పిటల్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, రాష్ట్ర కమిటీ కార్యానిర్వాహక అధ్యక్షుడు ఎన్. శ్రీకాంత్ లు డిమాండ్ చేశారు. అలకానంద హాస్పిటల్ నిర్మాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య బుధవారం హాస్పిటల్ ముందు ధర్నాకు దిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలకానంద హాస్పిటల్ తొమ్మిది పడకలకు మాత్రమే అనుమతి ఉండగా ముప్పై పడకల వరకు అక్రమంగా నడుపుతున్నారని ఆరోపించారు. ఈ విషయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని వారు అనుమానాన్ని వ్యక్తం చేశారు. ఈ విషయం వెలుగులోకి వస్తే కానీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని ఇంకా కొన్ని ప్రయివేటు హాస్పిటల్స్, కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఈ దందా యథేచ్చగా సాగుతున్నదన్నారు. ఉన్నతాధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తే చాలా హాస్పిటల్స్ అక్రమాలకు పాల్పడుతున్న విషయాలు బహిర్గతం అయ్యే అవకాశం ఉందన్నారు. ఇతర రాష్ట్రాల ముఠాలతో జతకట్టి కిడ్నీ రాకెట్ నడుస్తుంటే అధికారులు చర్యలు పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్యప్రసాద్, రాష్ట్ర నాయకులు ఆర్. బాలకృష్ణ, జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి మధు, శివకుమార్ జిల్లా సహాయ కార్యదర్శి వీరేష్, వెంకటేష్, సందీప్, హరికృష్ణ, గణేష్, భాను, ప్రకాశ్, కళ్యాణ్, అనిల్ కుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

పాత నేరస్తులు అరెస్ట్

- సొత్తు సాధీనం



నవతెలంగాణ-దిల్ సుఖ్ నగర్

వరుస దొంగతనాలకు పడుతున్న ఇద్దరు నేరస్తులను బోయినపల్లి పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 4 లక్షల 60,000 స్వాధీనం చేసుకున్నారు. షాపూర్ నగర్ కు చెందిన నాగపల్ల కిషోర్ కుమార్, పాత బోయినపల్లి హస్మత్ పేటకు చెందిన చిత్తారి భరత్ వద్ద నుంచి వెండి ఆభరణాలు,2 టైటాన్ వాచీలు,ఒక ఫ్రావోగ్ వాచ్, 2 మొబైల్స్,2 లెన్స్‌లతో పాటు 2 కెనాన్ కెమెరాలు,ఒక హెూండా యాక్టివా స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు.గతంలో వీరు పలు ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడుతు జైలుకు వెళ్లి వచ్చారని చెప్పారు. వీరిద్దరిపై అనంతపురం జిల్లా హౌస్ బర్గ్ పోలీస్ స్టేషన్‌లో, జీడిమెట్ల,అల్వాల్,బోయిన్‌పల్లి, బేగంపేట పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదై ఉన్నాయని తెలిపారు. డీఐ సర్దార్ నాయక్, డి.ఎస్.ఐ డి తుల్జారాం,క్రైమ్ సిబ్బంది పర్యవేక్షణలో బి లక్ష్మీ నారాయణ రెడ్డి లు కేసు చేధించారు. వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తులను అరెస్టు చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన సీసీఎస్ పోలీస్ అధికారులను,సిఐ ని నార్త్ జోన్ పి అశోక్, ఏసీపి కృష్ణమూర్తి లు ప్రత్యేకంగా అభినందించారు.

ఎదిగిన తరువాత తల్లిదండ్రులను గౌరవించే వారు ఉన్నతులు



- రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణ

నవతెలంగాణ-కల్చరల్

జీవితంలో ఎదిగిన తరువాత తల్లిదండ్రుల ను గౌరవించే వారు ఉన్నతులు అని రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె వి రమణ అన్నారు. వేల మంది కి సంగీతం లో శిక్షణ ఇచ్చి కళాకారులుగా తీర్చి దిద్దిన రామా చారి సంగీత రంగ విశ్వ గురు అని ప్రకటించారు. అట్టి విశ్వ గురు స్థానానికి చేరుకున్నా మాతృ మూర్తిని గౌరవించి తన సంస్కారం చాటు కున్నారని ప్రశంసించారు. రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో శ్రీ రామ సాంస్కృతిక సేవా సంస్థ,నవ హృదయ రాగం నిర్వహణ లో లిటిల్ మ్యూజిక్ అకాడెమీ వ్యవస్థాపకుడు ప్రముఖ స్వర కర్త గాయకుడు కోమాండూరి రామాచార్యులు పుట్టిన రోజు సందర్భంగా అయన శిష్య ప్రశిష్య బృందం చే గురు వందన మహా వేడుక సంగీత భరితంగా సుందరం గా జరిగింది.

ముఖ్య అతిథిగా డాక్టర్ రమణ పాల్గొని మాట్లాడుతూ పుట్టిన రోజు అంటే ఇలా జరుపుకోవాలి అనే విధంగా ఉందని.. ఇది కదా గురువుకు శిష్య బృందం సాంస్కృతిక సంస్థ ల నిర్వహకులు చూపే అభిమాన వెల్లువ అని కొనియాడారు. వేదిక పై అన్నమయ్య కీర్తనల వ్యాఖ్యన ప్రవచకుడు గరిక పాటి వెంకట్ వంశీ రామరాజు, రసమయి రాము, కిన్నెర, రఘురాం, గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి, అభినందన, భవాని, రాగ సప్త స్వరం రాజ్య లక్ష్మి మరెందరో పాల్గొన్నారు. రామా చారి గురువు పీవీ సాయి బాబా తన శిష్యుడు పేరు ప్రఖ్యాతులు పొందినందుకు సంతోషం వ్యక్తం చేశారు. సినీ సంగీత దర్శకుడు ఆర్‌పీ పట్నాయక్ తన శుభా కాంక్షలు తెలిపారు తులసీ రాం వ్యాఖ్యానం సందర్భోచితంగా కాగా నిర్వాహకుడు గొర్తి చంద్ర శేఖర్ పర్యవేక్షణ చేశారు. తొలుత ప్రముఖ గాయని గాయకులు విజయ లక్ష్మి వినోద్ బాబులతో పాటు పలువురు సినీ లలిత గీతాల ను మృదు మధురం గా గానం చేశారు

మానవీయ విలువలు కలిగిన పాటలతో గాయకులు శ్రావ్య గీతాలు..

నవతెలంగాణ-కల్చరల్

నాటి సినిమాలలో మానవీయ విలువలు సందేశాత్మక పాటలతో గాయనీ గాయకులు శ్రావ్యంగా గానం చేసి ప్రేక్షకుల మనసు దోచుకున్నారు. ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్ వద్దనున్న సిటీ కల్చరల్ సెంటర్ లోని కళా భారతి ఆడిటోరియం లో ఏఆర్ మ్యూజి కల్ నిర్వహణలో నిండు నూరేళ్ళ సావాసం స్వర్గమవ్వాలి వన వాసం శీర్షికన నేటి పాటలను సనత్ హరీష్, నాగరాజు, హరినాథ్, రమేష్, కామేశ్వర రావు తదితరులతో కలసి ఆమని అరుణారాం గానం చేశారు. ఈ సందర్భంగా గాయని ఆమనిని గాయనీ గాయకులు సత్కరించారు. సంస్థ అధ్యక్షుడు శ్రీరామ్ మాట్లాడుతూ ఆమని మంచి గాయని మాత్రమే కాక శ్రుతి లయ ఆర్ట్స్ సంస్థ ద్వారా ఎన్నో భారీ కార్యక్రమాలు నిర్వహిస్తూ తోటి గాయనీ గాయకుల కు వేదిక కల్పిస్తున్నారని ప్రశంసించారు. ఆమని మాట్లాడుతూ సమాజం లో మానవత విలువలు పెంపొందించే విధం గా ప్రతి వారూ తోటి వారికి సహకరించాలని చెప్పారు.



జేఈఈ మెయిన్ పరీక్షా కేంద్రం వద్ద సందడి



జేఈఈ మెయిన్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. దాంతో మౌలాలిలోని పరీక్షా కేంద్రం వద్ద సందడి నెలకొంది. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి 6 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇంకా ఈ నెల 23, 24, 28, 29 తేదీల్లో ఎన్‌ఐటీల్లో బీటెక్ సీట్ల భర్తీకి పేపర్-1 నిర్వహిస్తారు. చివరి రోజు 30న బీఆర్క్, బీ ప్లానింగ్ సీట్ల కోసం పేపర్-2 జరుగుతుంది.







నాంపల్లి రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనుల పరిశీలన..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

నాంపల్లి రైల్వే స్టేషన్‌లో కొనసాగుతున్న ఆధునీకరణ పనులను బుధవారం నాంపల్లి ఏసీపీ సంజయ్ కుమార్ పరిశీలించి పలువురు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి.ప్రవీణ్ కుమార్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కల్పన, ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డీటీసీ రవీందర్ కుమార్‌కు టీజీవో జిల్లా డైరీ అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా నూతన డైరీ-2025ని డీటీసీ, రాష్ట్ర రవాణాశాఖ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి. రవీందర్ కుమార్‌కు బుధవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంబీ కృష్ణ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ ఎంజులా రెడ్డి, మనోహర్ గౌడ్, రమేష్ శ్రీనివాస్, కలిసి అందజేశారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

హైదరాబాద్ జిందాబాద్ గణతంత్ర దినోత్సవ వజ్రోత్సవంలో డాక్టర్ హేమలత



నవతెలంగాణ-ముషీరాబాద్

భారత రాజ్యాంగం చాలా గొప్పదని, రాజ్యాంగాన్ని కాపాడుకుందామని జీహెచ్‌ఎంసీ ఏఎంహెచ్‌ఓ డాక్టర్ హేమలత తెలిపారు. హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం గణతంత్ర దినోత్సవ వజ్రోత్సవం సందర్భంగా రాంనగర్, నల్లకుంట డివిజన్ల జోన్ స్థాయి హై స్కూల్ విద్యార్థుల ఆట పాటలు డ్రాయింగ్‌లో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీహెచ్‌ఎంసీ ఏఎంహెచ్‌ఓ డాక్టర్ హేమలత హాజరై మాట్లాడుతూ పిల్లలలో దేశభక్తిని పెంపొందించడానికి, సమాజ అవగాహన పెంచడానికి హైదరాబాద్ జిందాబాద్ మంచి ప్రయత్నం చేస్తుందన్నారు. పిల్లలందరూ బాగా చదువుకోవాలని, రాజ్యాంగాన్ని హక్కులను తెలుసుకోవాలని, రాజ్యాంగాన్ని కాపాడాలన్నారు. ఇరిగేషన్ రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్ భవాని శంకర్ మాట్లాడుతూ రాజ్యాంగం భిన్నత్వంలో ఏకత్వం అని, అన్ని మతాల ఐక్యత మన ప్రత్యేకత అని అన్నారు. సామాజిక సేవకులు వాకర్స్ క్లబ్ నాయకులు రాజశేఖర్ మాట్లాడుతూ మానవ సేవనే మాధవసేవ అని, అందరూ సమాజం కోసం కొంత నైనా సాయం చేసే విధంగా మంచి అలవాట్లు నేర్చుకోవాలని, దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. హైదరాబాద్ జిందాబాద్ ప్రధాన కార్యదర్శి వీరయ్య మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వజ్రోత్సవాల సందర్భంగా హై స్కూల్ విద్యార్థుల పోటీలు నగరవ్యాప్తంగా 100 స్కూళ్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా రాంనగర్, నల్లకుంట డివిజన్ల జోన్ స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. జోనల్ స్థాయిలో గెలుపొందిన విజేతలకు ఫిబ్రవరి 2న జరిగే కల్చరల్ ఫెస్టివల్ రవీంద్రభారతిలో ప్రముఖుల చేత బహుమతులు సర్టిఫికెట్లు ఇవ్వబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, మోహన్ నాయుడు, శ్రీనివాసరావు, సంగీత, సైదులు, మేఘన, సుకుమార్, మహేందర్, రమేష్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌పోర్ట్ రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- చలో పార్లమెంట్‌ను విజయవంతం చేయండి..
- సీఐటీయూ ట్రాన్స్‌పోర్ట్ రంగం నాయకులు ఎల్.కోటయ్య



నవతెలంగాణ-ధూల్‌పేట్

ట్రాన్స్‌పోర్ట్ రంగ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ ట్రాన్స్ పోర్ట్ రంగం నాయకులు ఎల్.కోటయ్య డిమాండ్ చేశారు. సీఐటీయూ సౌత్ జిల్లా ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఈ మధ్య కాలంలో ట్రాఫిక్ చాలానాలు పెద్ద మొత్తంలో పెరిగాయన్నారు. ఆటో డ్రైవర్లకు ట్రాన్స్‌పోర్ట్ రంగంలో ప్యాసింజర్లు లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు ప్రధానంగా ఎదుర్కొంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సుతో పాటు ఓలా, ఊబర్, రాపిడో లాంటి ప్రయివేట్ సంస్థలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయన్నారు. వాటికి తోడు ఇతర జిల్లాలలో రిజిస్ట్రేషన్ అయిన ఆటోలు, హైదరాబాదు నగరంలో ప్యాసింజర్లను ఎక్కించుకోవడం వంటి పరిస్థితులు చోటు చేసుకోవడంతో ఆటో డ్రైవర్లకు రోజువారి సంపాదన తగ్గిపోయిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆటో డ్రైవర్లకు ట్రాన్స్‌పోర్ట్ రంగంలో ఉన్న కార్మికులకు ఈ మధ్యకాలంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి చట్టాలు దారుణమన్నారు. 2019 మోటార్ వాహనాల చట్టంతో పాటు ఇతర ఫోటో చాలానాలు, ఎక్కువైనాయన్నారు. దీంతో ఎంతో మంది డ్రైవర్లు రోజువారి సంపాదనను పోగొట్టుకుంటున్నారని, అటువంటి వారికి సంక్షేమం కోసం ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ఓలా, ఉబర్లకు బదులుగా ప్రభుత్వ యాప్‌ను తీసుకురావడంతో ప్రజలకు కార్మికులకు, ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లకు మేలు చేసే చర్యలు తీసుకోవడం బాగుంటుందని అభిప్రాయపడ్డారు. మార్చి 23న చలో పార్లమెంటు నిర్వహిస్తున్నామని, చలో పార్లమెంట్ కార్యక్రమంలో డ్రైవర్లందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ట్రాన్స్‌పోర్ట్ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు, భారాలు మానుకోవడానికి అవకాశాలు ఉన్నాయని కార్మిక చట్టాల్లో మార్పులు తేవడం మానుకోవాలన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12వేలు ఆర్థిక సహాయం చేస్తానన్న ఆ సహాయం ఆటో డ్రైవర్లకు అందించాలన్నారు. ఈ చలో పార్లమెంటుతో సమస్యల పరిష్కారానికి నడుం బిగించాలని సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు ఎం.మీనా, ట్రాన్స్‌పోర్ట్ నాయకులు ప్రకాష్, బిక్షం రెడ్డి, సత్తార్, వెంకటేష్, పంతులు, తదితరులు పాల్గొన్నారు.

'రవాణా రంగ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా'



- రాష్ట్ర రీజినల్ ట్రాన్స్ పోర్టు అథారిటీ మెంబర్ నేతికార్ సురేష్ లాల్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రవాణా రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం అయ్యేల తన వంతు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్‌పోర్టు అథారిటీ మెంబర్ నేతికార్ సురేష్ లాల్ తెలిపారు. బుధవారం నారాయణగూడలోని ఐఎన్‌టీయుసీ రాష్ట్ర కార్యాలయంలో ట్రాన్స్‌పోర్టు అథారిటీ మెంబర్‌గా నియమితులైన నేతికార్ సురేష్ లాల్ ను ఐఎన్ టీయుసీ కార్మిక సంఘాల నాయకులు ఘనంగా సత్కరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ రవాణా రంగ కార్మికులు అధైర్య పడవద్దని అన్ని సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఆటో సంఘాలు, క్యాబ్ డ్రైవర్స్ యూనియన్ల నాయకులు మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రవాణా రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా కార్మికులను మోసం చేసిందని ఆరోపించారు. కార్మికుల సమస్యలపై గత ప్రభుత్వ మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదికి పైగా గడుస్తున్న రవాణా రంగ కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రంగాల్లో వెనుకబడిన కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్ టీయుసీ) గ్రేటర్ అధ్యక్షులు శాబంకర్ దయానంద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎన్ టీయుసీ నాయకులు రాజిరెడ్డి, నర్సింహారెడ్డి, మల్లేష్ గౌడ్, రాంరెడ్డి, రాజేందర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ఎండి.మహబూబ్, దీపక్, జలీల్, నాగమల్లు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి





- ప్రమాదాల నివారణకు తమ వంతు కృషి చేయాలి : హైదరాబాద్ జేటీసీ రమేష్
- 220 మంది డ్రైవర్లు, వాహనదారులకు ఉచిత వైద్య పరీక్షలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

డ్రైవర్లు, వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ.. ప్రమాదాల నివారణకు తమ వంతు కృషి చేయాలని హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) సి.రమేష్ పిలుపునిచ్చారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆర్టీవో పురుషోత్తం రెడ్డి, సీపీ వెంకటేశ్వర రావు, ఎంవీఐలు రామేశ్వర్ రెడ్డి, నరేంద్ర నాయక్, భరత్ సింగ్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ ఆస్పత్రులకు చెందిన డాక్టర్ల బృందం అందించే వైద్య సేవలను ఆయన పర్యవేక్షించారు. అనంతరం జేటీసీ మాట్లాడుతూ డ్రైవర్లు, వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించడంతో పాటు నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదనీ, తమపై తమ కుటుంబ సభ్యులు ఆధారపడి ఉంటారనే విషయాన్ని డ్రైవర్లు అనునిత్యం గుర్తు పెట్టుకోవాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా చాలావరకు ప్రమాదాలను నియంత్రించుకునే అవకాశం ఉందన్నారు. వాసన కంటి ఆస్పత్రి, ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి వారి వారి సహకారంతో ఈ ఉచిత శిబిరంలో దాదాపు 220 డ్రైవర్లకు, వాహనదారులకు బీపీ. షుగర్, దంత, క్యాన్సర్‌తో పాటు కంటి పరీక్షలు నిర్వహించారు. 95 మందికి అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంవీఐలు, ఆర్టీఏ సిబ్బంది పాల్గొన్నారు.

హాయత్ నగర్‌లో ముగిసిన గ్రామ సభ..

నవతెలంగాణ-హాయత్‌నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ సభ కార్యక్రమం రెండో రోజు హాయత్ నగర్ మండలంలో ముగిసింది. బుధవారం సాహెబ్ నగర్ కలాన్‌లో ఉన్న ఆంజనేయ స్వామి కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రెండో రోజు గ్రామ సభ వ్యవసాయ అధికారి సల్మాన్ నాయక్ అధ్యక్షతన హాయత్ నగర్ తహసీల్దార్ జానకి విచ్చేసి మాట్లాడుతూ గతంలో హాయత్ నగర్ మండల పరిధిలో వ్యవసాయ యోగ్యం కానీ భూమి 347ఎకరాలుగా ఉందని, ప్రస్తుతం చాలా వరకు ప్లాట్లు, ఇండ్లు నిర్మించామని రైతులే స్వయంగా ఒప్పుకున్నారని, వాటిని ఆన్‌లైన్ చేసాక, వ్యవసాయం చేసే భూమికి మాత్రమే రైతు భరోసా అందిస్తామని తెలిపారు. ఆమె వెంట బీఎన్ రెడ్డి కార్పొరేటర్ లచి రెడ్డి పాల్గొన్నారు.

సచివాలయ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ సచివాలయం అవుట్‌సోర్సింగ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికైంది. నూతనంగా ఎన్నికైన డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయ సంఘం అధ్యక్షులు శ్రీగిరి శ్రీనివాస్ రెడ్డిని, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ (దేవేందర్), తెలంగాణ సెక్రటేరియట్ ఔట్‌సోర్సింగ్ అధ్యక్షులు కట్టరమేష్, ప్రధాన కార్యదర్శి అనితను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు ఎస్. వేణుగోపాల్ రాజు, రవీందర్ నాయక్, అదనపు కార్యదర్శి ఎన్.సునీత, సీ.బీ.బలరాం, అనురాధ, సీవీ అనిల్ కుమార్, సృజన, ప్రేమ్ కుమార్‌లను సన్మానించారు. అనంతరం ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల గురించి వినతి పత్రం సమర్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి స్పందిస్తూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలనూ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లామని, సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

లిథియం అయాన్ బాటరీల వినియోగంతో పర్యావరణ హితం

- ఎఆర్ సీఐ శాస్త్రవేత్త శ్రీనివాస్ ఆనందన్



నవతెలంగాణ-ధూల్‌పేట్

లిథియం అయాన్ బాటరీల వినియోగం వల్ల కర్బన వాయువుల విడుదల గణనీయంగా తగ్గి పర్యావరణ హితంగా ఉంటుందని ప్రముఖ ఎఆర్ సిఐ భౌతిక శాస్త్రవేత్త డా.శ్రీనివాస్ ఆనందన్ అన్నారు. ప్రభుత్వ సిటీ కాలేజీ భౌతిక శాస్త్ర విభాగం నిర్వహించిన ఆహ్వానిత ప్రసంగ కార్యక్రమంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడుతూ.. కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, సుస్థిర జీవనం కోసం కొత్త పదార్థాలను సృష్టించడం చాలా కీలకమని, పర్యావరణ హితమైన పదార్థాలు అవసరమన్నారు. దేశీయంగా లిథియం అయాన్ బాటరీలను తయారు చేసి, వాటిని ప్రయోగశాల నుండి మార్కెట్ లోకి తీసుకురావడం, తయారీలో ఎదురయ్యే సవాళ్లను గురించి వివరించారు. ఆ బాటరీలను వాహనాలలో విరివిగా ఎలా వినియోగించవచ్చనే విషయాన్ని తెలియజేశారు. ఈ బాటరీల తయారీలో మరికొంత పురోగతి సాధిస్తే దిగుమతి సుంకాల రూపంలోనే కొన్ని వేల కోట్లను ఆదా చేయవచ్చునన్నారు. సిటీ కాలేజీ విద్యార్థులకు తమ ప్రయోగశాలల్లో వివిధ విభాగాలలో ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్పుల అవకాశాలను కల్పిస్తామని, విద్యార్థులు వినియోగించుకునేలా అధ్యాపకులు ప్రోత్సహించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బాల భాస్కర్ మాట్లాడుతూ.. మొబైల్ త్వరితంగా చార్జ్ అయ్యి, నెమ్మదిగా డిశ్చార్జ్ ఉండే విధంగా బాటరీ తయారీలో ప్రయోగాలు చేస్తున్న ఎఆర్ సిఐ శాస్త్రవేత్తలను అభినందించారు. భౌతిక శాస్త్ర విభాగ అధ్యక్షులు డాక్టర్.నైన వినోదిని సంప్రదాయేతర శక్తి వనరుల గురించి అధ్యయనం చేయాలన్నారు. డాక్టర్.కె.పర్వతాలు కార్యక్రమాన్ని సమన్వయం చేస్తూ శక్తి వనరుల అభివృద్ధి దేశ ప్రగతికి తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రతన్ కుమార్, డాక్టర్.లక్ష్మీ శ్రీనివాస్, డాక్టర్.చిన్ని కృష్ణ, సూజిత్, విజయ నిర్మల తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'25న తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ల మహాసభ'

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈ నెల 25న తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ల మహాసభను నిర్వహించనున్నట్టు రాష్ట్ర అధ్యక్షులు జీసీ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం మింట్ కాంపౌండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. లక్డీకాపూల్‌లోని రెడ్డి హిల్స్ ప్యాప్పీ భవన్‌లో జరుగనున్న ఈ సమావేశంలో నూతన క్యాలెండర్, డైరీని ఆవిష్కరించనున్నట్టు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, విద్యుత్ ప్రధాన తనిఖీ అధికారి సీహెచ్ రామాంజనేయులు, మాస్టర్ ప్లాన్ సీజీఎం చక్రపాణి, తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డ్ కార్యదర్శి టి.కాంతారావు, ఆయా కంపెనీల ప్రతినిధులు, తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లు పాల్గొననున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు మెంబర్ నక్క యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ గౌడ్, ఎలక్ట్రికల్ లైసెన్స్ బోర్డు సభ్యుడు నేమాల బెనర్జీ, రాష్ట్ర సలాదారుడు రాజు మహారాజ్, ఎ.మహేందర్, నామిని వెంకటేష్ నేత, తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తున్నాం

- నాంపల్లి సర్కిల్ పౌరసరఫరాల సహాయ అధికారి పుష్పలత




నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

రేషన్ దుకాణ ద్వారా ప్రజలకు రేషన్ బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామని నాంపల్లి సర్కిల్ సహాయ పౌరసర ఫరాల సహాయ అధికారి పుష్పలత తెలిపారు. బుధవారం నాంపల్లిలోని పౌరసరఫరాల శాఖ సర్కిల్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. అంత్యోదయ కార్డు ద్వారా 35 కిలోలు బియ్యం, అన్నపూర్ణ కార్డు దారులకు 10 కిలోల బియ్యం, తెల్లరేషన్‌కార్డు దారులకు ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున బియ్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. నాంపల్లి సర్కిల్ పరిధిలో 39 వేల కార్డులు ఉన్నాయన్నారు. 53 రేషన్ దుకాణాల ద్వారా సరుకులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డుదారులు రేషన్ దుకాణానికి వెళ్లి బియ్యా న్ని తీసుకోవాలని సూచించారు. తమ సర్కిల్ పరిధిలో 24 పెట్రోల్ బంక్‌లు ఉన్నట్టు చెప్పారు. వాటిని ప్రతి నెల తనిఖీలు నిర్వ హిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ సూపర్డెంట్ నరేష్, ఇన్‌స్పెక్టర్‌లు జగదీష్, సుజాత, శ్రీనివాస్, రోహిత్ తదితరులున్నారు.

కిడ్నీ రాకెట్ ముఠాను కఠినంగా శిక్షించాలి !

- ముఠాకు సహకరించిన వైద్యులపైన చర్యలు తీసుకోవాలి
- ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. దువ్వూరు ద్వారకానాథరెడ్డి, సెక్రటరీ వి .అశోక్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

పేదరికాన్ని అడ్డుపెట్టుకుని అమాయకుల కిడ్నీలను మార్పిడికి యత్నిస్తున్న ముఠాలను కఠినంగా శిక్షించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ దువ్వూరు ద్వారకానాథరెడ్డి, కార్యదర్శి వి. అశోక్ ఒక ప్రకటనలో బుధవారం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరం లోని అలకనంద ఆస్పత్రిలో మంగళవారం కిడ్నీల దానానికి వచ్చిన బాధితుల్ని, కిడ్నీల మార్పిడికి వచ్చిన రోగులను, ఆస్పత్రి యజమాని సుమంత్‌ను టాస్క్‌ఫోర్స్ బృందం అదుపులోకి తీసుకున్న ఘటన ప్రజలను, వైద్యులను తీవ్ర ఆందో ళనకు గురిచేసిందన్నారు. సాధారణంగా కిడ్నీ మార్పిడి అవసరమైన వారు జీవన్దాన్, అలాగే ప్రభుత్వానికి సంబంధించిన నోట్టో(నేషనల్ ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంట్ ఆర్గనైజేషన్) లోను, కిడ్నీ మార్పిడి చేసే ఆస్పత్రిని ఆన్‌లైన్‌లో పేర్లను నమోదు చేసుకో వాలన్నారు. కిడ్నీ అడ్వయిజరీ కమిటీ నమోదైన పేర్లలోని వ్యక్తుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించి, కిడ్నీ మార్పిడికి అనుమతివ్వడం జరుగుతుం దన్నారు. ఒకవేళ ఎవరైనా కిడ్నీని దానం చేయాలని గానీ వారు కిడ్నీ మార్పిడి అవసరమైన రోగికి రక్త సంబంధీకులై ఉండాలని (భార్య, అన్నాతమ్ముడు అక్కాచెల్లెలు, బిడ్డలు) తెలిపారు. వారి ఆరోగ్యంతో పాటు వారికి కూడా పూర్తిగా కిడ్నీ మార్పిడిలోని ఇబ్బందులన్నింటిని తెలియజేసిన తరువాతనే కిడ్నీ దానానికి రివ్యూ కమిటీ అనుమతివ్వడం జరుగుతుందన్నారు. అలాగే కిడ్నీని నాన్ ఫ్యామిలీ మెంబర్‌కి దానం చేయడానికి కూడా ప్రభుత్వం నియమిం చిన ప్రత్యేక కమిటీ అధికారిక అను మతి-ప్రత్యేక పరిస్థితిని వెల్లడించాల్సింటుంద న్నారు. ఇలాంటి జాగ్రత్తలు ఏవీ తీసుకో కుండా అనధికారికంగా డబ్బుకు ఆశపడి కిడ్నీ మార్పిడికి ప్రయత్నించడం చాలా దుర్మార్గమైన చర్యగా వారు అభివర్ణి ంచారు. అక్రమంగా డబ్బుల కోసం అవయవదానం చేయించే ముఠాల కుట్రల్లో డాక్టర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ వృత్తికి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సంఘట నలు జరిగినపుడు ప్రజల ప్రాణా లను కాపాడే అత్యంత పవిత్రమైన వృత్తిలో ఉన్న డాక్టర్ల కమ్యూనిటీ మొత్తానికి చెడ్డపేరును తీసుకొచ్చిన వారవుతా రన్నారు. ఇలాంటి అవయవమార్పిడి పనుల్లో భాగమైన పుడు డాక్టర్లను కూడా ప్రభుత్వం కఠినంగా శిక్షించడం జరుగుతుందని హెచ్చరించారు.

జాతీయ యువజన అవార్డుకు డా.దివ్య సల్లా సింగ్ ఎంపిక..

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



ప్రముఖ పీడియాట్రిక్ ఫిజీ షియన్, కథక్ నృత్య కళాకారిణి డాక్టర్ దివ్య సల్ల సింగ్ కు జాతీయ యువజన అవార్డు 2025ను ఎంపిక చేసినట్టు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయన్ ముదిరాజ్ నేడు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. స్వామి వివే కానంద 162వ జయంతి ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ప్రధానం చేస్తారన్నారు. భాస్కర్ మెడికల్ కాలేజ్ నుండి ఎంబీబీఎస్ పట్టా పొంది, అపోలో మెడ్ వర్సిటీ నుండి ఫెలోషిప్ ఇన్ పీడియాట్రిక్స్ పట్టా పొందారు. పాతబస్తీలో శృతి డే కేర్ సెంటర్‌లో నిరుపేదలకు వైద్య రంగం లో సేవలు అందిస్తున్నారు. ఎన్నో ఉచిత శిబిరాలను, వ్యాధు లను నిర్మూలనకు కృషి చేస్తున్నారు. ఎన్నో అవార్డులు రివార్డు లు పొందారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని ఉస్మాని యా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, వారితోపాటు హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ పిఎస్ నారాయణ, ప్రముఖ హాస్య నటు డు డాక్టర్ పృథ్వీరాజ్, తెలంగాణ సాహిత్య అకాడమీ భాష , సాంస్కృతిక శాఖ సెక్రెటరీ డాక్టర్ ఎన్. బాలచారి, నేషనల్ అడ్వైజర్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి తోపాటు లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పన్ డైరెక్టర్ లయన్ ప్రేమ్ చాంద్ జైన్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు.

నవతెలంగాణ హైదరాబాద్
మానవి
గురువారం 23 జనవరి 2025
www.navatelangana.com



గిరిజన మహిళలకు అండగా...



కరోనా కష్టాల్లో జనం అల్లాడుతున్న రోజులవి... చేయడానికి పనుల్లేక.. తినడానికి తిండిలేక వ్యవసాయ కార్మిక కుటుంబాలు మలమలలాడుతున్న సమయం.. అటువంటి పరిస్థితుల్లో డ్వాక్రా రుణాల వడ్డీలు చెల్లించాలని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజన మహిళలపై జులూం చెలాయించింది. 2020లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా ఉన్న రజత్‌కుమార్ సైనీ ఆదేశాలతో బ్యాంకర్లు ఇండ్ల మీద దాడికి తెగబడ్డారు. రాత్రిళ్లు పురుషులు లేని సమయంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) బ్యాంకు సిబ్బంది ఇండ్ల మీదకు వచ్చేవారు. ఇంట్లో ఉన్న సామాగ్రిని బయటపడేసి నానా రభసా చేసేవారు. వేలాది మంది గిరిజన మహిళలు ఈ వేధింపులను భరించలేక గుండెలు బాదుకున్నారు. అటువంటి సమయంలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) బాధిత మహిళలు ఆశ్రయించారు. వీరి ఉద్యమానికి సీపీఐ(ఎం) అండగా నిలబడింది. 15 రోజుల పాటు వివిధ రూపాల్లో పోరాటం సాగించి డ్వాక్రా మహిళలను రుణ ఒత్తిడి నుంచి విముక్తులను చేసింది.

వేలాది మందితో రాస్తారోకో...

ములకలపల్లి మండలంలో బ్యాంకుల వేధింపులు అధికంగా ఉండేవి. ఐద్వా రాష్ట్ర నాయకులు బుగ్గవీటి సరళ నేతృత్వంలో ఐద్వా జిల్లా కార్యదర్శి మందడపు జ్యోతి తదితరులు బాధిత మహిళలను స్వయంగా కలిసి మాట్లాడారు. బ్యాంకు సిబ్బంది వారిని పెడుతున్న ఇబ్బందుల గురించి తెలుసుకున్నారు. వారికి అండగా నిలబడి ఉద్యమాన్ని ప్రారంభించారు. సంతకాల సేకరణతో మొదలైన వీరి పోరాటం రాస్తారోకోలు, ధర్నాల వరకు సాగింది. మొత్తమ్మీద 15 రోజుల పాటు ఈ ఆందోళనలు కొనసాగాయి. ములకలపల్లి బ్యాంకు ఎదుట ధర్నా చేశారు. అక్కడితో ఆగకుండా అశ్వారావుపేట- పాల్వంచ రోడ్డుపై రాత్రిపూట మహిళలంతా రెండు, మూడు గంటల పాటు రాస్తారోకో చేశారు. ప్రభుత్వం దృష్టికి సమస్య వెళ్లేలా పోరాటం సాగించారు. లాక్‌డౌన్ సమయంలో ఉపాధి లేకుండా పూటగెళ్లక పస్తులుంటుంటే ఇలా వేధించటం ఏంటని బ్యాంకు అధికారులను ప్రశ్నించారు. దాంతో పోలీసులు జోక్యం చేసుకుని బ్యాంకు మేనేజర్, మిగతా సిబ్బందిని తీసుకొచ్చి చర్చించారు. ప్రభుత్వం వైపు నుంచి డ్వాక్రా రుణాల చెల్లింపుపై ఒత్తిడి ఉండదని స్పష్టమైన హామీ వచ్చే వరకు పోరాటం సాగించారు. అలుపెరుగ సాగింగిచిన వీరి పోరాటం ఫలితంగా సమస్య పరిష్కారం అయింది. నాటి నుంచి నేటి వరకు ఇక్కడే కాదు రాష్ట్రవ్యాప్తంగా డ్వాక్రా రుణాల ఒత్తిళ్ల నుంచి మహిళలకు విముక్తి లభించేందుకు ఈ పోరాటం స్ఫూర్తిగా నిలిచింది.

- కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి

వారిలో సంతోషం వెల్లివిరిసింది



మేము చేసిన పోరాటాల ఫలితంగా డ్వాక్రా రుణాల చెల్లింపు ఒత్తిళ్ల నుంచి గిరిజన మహిళలకు విముక్తి లభించింది. మేము చేస్తున్న ఈ పోరాటానికి సీపీఐ(ఎం) పూర్తి మద్దతు ఇచ్చింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు లోన్‌లు ఇవ్వకపోగా వడ్డీ చెల్లింపుల కోసం వేధింపులకు పాల్పడింది. పనుల్లేక పస్తులుంటున్న కరోనా లాక్‌డౌన్ సమయంలో రుణ చెల్లింపుల కోసం మహిళలపై తీవ్ర ఒత్తిడి చేసింది. 5వ తేదీలోపు కడితే సరేసరి. లేదంటే వడ్డీల మీద వడ్డీ వేస్తూ ఇబ్బందులకు గురిచేసింది. 60 ఏండ్ల పైబడిన మహిళలకు అభయ హస్తం రుణాలు ఇవ్వలేదు. బీమా సౌకర్యాన్ని కూడా తీసివేసింది. చివరకు మా పోరాటం ఫలించింది. నేటికీ రుణాలపై ఒత్తిళ్లు లేకుండా పోయాయి.

- మందడపు జ్యోతి, ఐద్వా జిల్లా కార్యదర్శి

చలికాలంలో ఏ ఆహారమైనా వేడివేడిగా తింటే.. ఎంతో హాయిగా ఉంటుంది. అందుకే చాలా ఇళ్లలో వేడివేడి అన్నంలో రసం తినడానికి ఆసక్తి చూపిస్తారు. రసంతో తినడం వల్ల ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అందుకే.. దాదాపు అందరి ఇళ్లలో టమాటా, మిరియాల రసం చేస్తుంటారు. కానీ ఎప్పుడూ వీటితోనే తినాలంటే బోర్ అనిపిస్తుంది. ఈ సారి ఈ రసాలను ప్రయత్నించండి. చిన్నా పెద్దా లొట్టలేసుకొని మరీ తింటారు.

ఘుమఘుమలాడే రసాలు

వెల్లుల్లి రసం



కావాల్సిన పదార్థాలు: జీలకర్ర - టీ స్పూను, మిరియాలు - టీ స్పూను, వెల్లుల్లి రెబ్బలు - 25, నూనె - ఒకటిన్నర టీ స్పూను, పచ్చిమిర్చి - మూడు, కరివేపాకు రెమ్మలు - రెండు, కొత్తిమీర తరుగు - కొద్దిగా, టమాటా - ఒకటి, చింతపండు - నిమ్మగాయ సైజంతా, పసుపు - అర టీ స్పూను, ఉప్పు - రుచికి సరిపడా, నీళ్లు - సరిపడా. **తాలింపు కోసం:** నూనె - టేబుల్ స్పూను, ఆవాలు - టీ స్పూను, జీలకర్ర - అర టీ స్పూను, ఎండుమిర్చి - నాలుగు, కరివేపాకు - రెండు రెబ్బలు, దంచిన వెల్లుల్లి రెబ్బలు - నాలుగు, ఇంగువ - చిటికెడు

తయారీ విధానం: ముందుగా చింతపండు నీటిలో 10 నిమిషాలు నానబెట్టి రసం సిద్ధం చేసుకోవాలి. అలాగే వెల్లుల్లి రెబ్బలను పొట్టు తీసి పక్కన ఉంచాలి. టమాటా, పచ్చిమిర్చి సన్నగా కట్ చేసి ఒక ప్లేట్లోకి తీసుకోవాలి. ఇప్పుడు జీలకర్ర, మిరియాలను రోట్లో వేసి కచ్చాపచ్చాగా దంచాలి. తర్వాత అందులోనే పొట్టు తీసిన వెల్లుల్లి రెబ్బలు వేసి మరోసారి కచ్చాపచ్చగా దంచి ఓ గిన్నెలోకి తీసుకోండి. రసం చేయడం కోసం స్టవ్ గిన్నె పెట్టండి. ఇందులో నూనె పోసి హీటెక్కిన తర్వాత పచ్చిమిర్చి ముక్కలు, కాడలతో సహా కరివేపాకు వేసి కొద్దిసేపు ఫ్రై చేయాలి. ఆపై దంచిన వెల్లుల్లి మిశ్రమాన్ని వేసి లైట్ గోల్డెన్ బ్రౌన్ కలర్ వచ్చే వరకు మగ్గించుకోవాలి. వెల్లుల్లి వేగిన తర్వాత టమాటా ముక్కలు వేసి ఫ్రై చేసుకోవాలి. ఇప్పుడు చింతపండు రసం పోసి ఓ పొంగు వచ్చే వరకు ఉడికించుకోవాలి. తర్వాత పసుపు, రుచికి సరిపడా ఉప్పు వేసి కొద్దిసేపు మగ్గించాలి. ఇప్పుడు రసంలో సరిపడా నీళ్లు పోసి మూత పెట్టి మీడియం ఫ్లేమ్ మీద ఓ 15 నిమిషాలు మరిగించు కోవాలి. అందులో కాస్త కొత్తిమీర తరుగు వేసి గిన్నె పక్కన పెట్టండి. ఇప్పుడు తాలింపు కోసం స్టవ్‌పై పాన్ పెట్టి నూనె వేసుకోవాలి. ఆయిల్ వేడయ్యాక ఆవాలు, జీలకర్ర వేసి వేయించుకోవాలి. అలాగే ఎండుమిర్చి, కరివేపాకు, దంచిన వెల్లుల్లి రెబ్బలు, ఇంగువ వేసి వేయించుకోవాలి. తాలింపు దోరగా వేగిన తర్వాత వేడివేడి రసంలో పోసుకుని కలుపుకోవాలి. అంతే ఇలా సింపుల్‌గా చేసుకుంటే ఘుమఘుమ లాడే ఘాటైన వెల్లుల్లి రసం మీ ముందుంటుంది. ఈ వెల్లుల్లి రసం మీకు నచ్చితే ఓ సారి తప్పక ట్రై చేయండి.

చింతపండు చారు

కావాల్సిన పదార్థాలు : చింతపండు - పెద్ద నిమ్మకాయ సైజంత, వెల్లుల్లి రెబ్బలు - ఐదు, నూనె - రెండు టేబుల్ స్పూన్లు, ఉల్లిగడ్డ- రెండు, టమాటా - రెండు, తాలింపు గింజలు - రెండు టీస్పూన్లు, పసుపు - అర టీస్పూను, కారం -టేబుల్ స్పూను, ఉప్పు - రుచికి సరిపడా, వాటర్ - సరిపడా, కరివేపాకు - రెండు రెమ్మలు, కొత్తిమీర తరుగు - కొద్దిగా, పచ్చిమిర్చి - మూడు,

తయారీ విధానం : ముందుగా చింతపండు 15 నిమిషాల పాటు నీటిలో నానబెట్టుకోండి. ఈ టైమ్‌లో చారులోకి కావాల్సిన టమాటాలు, పచ్చిమిర్చి, ఉల్లిగడ్డ సన్నగా కట్ చేసుకోండి. ఆ తర్వాత చింతపండు రసం రెడీ చేసుకుని ఒక గిన్నెలోకి తీసుకోండి. ఇందులో చారుకి సరిపడా వాటర్ యాడ్ చేసుకోండి. ఆపై పచ్చిమిర్చి, ఉల్లిగడ్డ, టమాటా ముక్కలు, కరివేపాకు వేయండి. అలాగే ఉప్పు, కారం, పసుపు వేయండి. ఇప్పుడు టమాటా, ఉల్లిగడ్డ ముక్కలను చారులోనే చేతితోనే మెత్తగా చిదుముకోవాలి. తర్వాత ఈ గిన్నెను స్టౌపై పెట్టండి. చారుని పది నిమిషాల సేపు మరిగించుకోండి. అనంతరం చారులో ఉప్పు, కారం రుచికి సరిపోయే విధంగా ఉన్నాయో చెక్ చేసుకోండి. వీలైతే రుచికి సరిపడా వేసుకుని స్టౌ ఆఫ్ చేసుకోండి. ఇప్పుడు తాలింపు కోసం స్టౌపై మరో గిన్నె పెట్టండి. ఇందులో ఆయిల్ వేసి వేడి చేయండి. ఆ తర్వాత వెల్లుల్లి రెబ్బలు వేసి ఫ్రై చేయండి. అలాగే తాలింపు గింజలు వేసి దోరగా వేపండి. అలాగే ఎండుమిర్చి, కొత్తిమీర తరుగు వేసి ఫ్రై చేయండి. ఇందులో మరిగించుకున్న రసం వేసి కలపండి. అంతే.. ఇలా సింపుల్‌గా చేసుకుంటే ఎంతో రుచికరమైన చింతపండు రసం రెడీ.



కళ్యాణ రసం

కావాల్సిన పదార్థాలు: కందిపప్పు - కప్పు, ఎండుమిర్చి - నాలుగు, టమాటా - ఒకటి, చింతపండు - పెద్ద నిమ్మకాయ సైజంత, మిరియాలు - టీస్పూను, వెల్లుల్లి రెబ్బలు - ఎనిమిది, నూనె - రెండు టేబుల్ స్పూన్లు, ఆవాలు - టీస్పూన్లు, పసుపు - అర టీస్పూను, ఉప్పు - రుచికి సరిపడా, వాటర్ - సరిపడా, కరివేపాకు - నాలుగు రెమ్మలు, కొత్తిమీర తరుగు - కొద్దిగా, ఇంగువ - పావు టీస్పూను.

తయారీ విధానం: ముందుగా కందిపప్పును శుభ్రంగా కడిగి కుక్కర్లో వేసుకోండి. ఇందులో రెండు గ్లాసుల నీరు, కొద్దిగా పసుపు, ఉప్పు వేసి మూడు విజిల్స్ వచ్చే వరకు మెత్తగా ఉడికించుకోండి. పప్పుని మెదుపుకుని ఒక గిన్నెలోకి తీసుకోండి. అలాగే టమాటా సన్నని ముక్కలుగా కట్ చేసుకోండి. తర్వాత మిరియాలు, వెల్లుల్లి రెబ్బలను మిక్సీలో వేసి కాస్త బరకగా గ్రైండ్ చేసుకోండి. అలాగే చింతపండు కొద్దిసేపు నీటిలో నానబెట్టి రసం రెడీ చేసుకోండి. స్టవ్ ఆన్ చేసి పాన్ పెట్టి ఆయిల్ వేసి వేడి చేసుకోవాలి. నూనె వేడెక్కిన తర్వాత ఆవాలు వేసి వేపండి. తర్వాత కొద్దిగా పసుపు, ఎండుమిర్చి ముక్కలు మంచి సువాసన వచ్చే వరకు ఫ్రై చేసుకోవాలి. తర్వాత టమాటా ముక్కలు, రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలపాలి. స్టవ్ సిమ్‌లో పెట్టి ముక్కలు మెత్తగా ఉడికించుకోవాలి. టమాటాలు మెత్తగయ్యాక.. ఉడికించు కున్న పప్పు వేసి బాగా కలపండి. ఇప్పుడు పావు లీటర్ నీళ్లు పోసి మూత పెట్టి మీడియం ఫ్లేమ్ మీద ఓ పొంగు వచ్చే వరకు మరిగించాలి. రసం మరుగుతున్నప్పుడు చింతపండు రసాన్ని పోసి మిక్స్ చేయాలి. తర్వాత కరివేపాకు, గ్రైండ్ చేసిన మిరియాలు, వెల్లుల్లి మిశ్రమం వేసి కలపండి. ఇప్పుడు కాస్త కొత్తిమీర తరుగు వేసి స్టవ్ మీడియం ఫ్లేమ్ మీద ఉంచి ఓ పొంగు వచ్చేవరకు మరిగించు కోవాలి. తర్వాత ఇంగువ వేసి మరో నిమిషం పాటు మరిగించి స్టవ్ ఆఫ్ చేయాలి. అంతే ఘుమఘుమలాడే కళ్యాణ రసం రెడీ.



ఉచితాలు..నగదు బదిలీలు!

(మొదటిపేజి తరువాయి)

చేయడం దీని ఉద్దేశం. ఇవన్నీ బడుగుల జీవితాలను బాగు చేసేందుకేనని ప్రభుత్వం ప్రచారం చేసుకుంది.

అమలులో అపసోపాలు

మోడీ ప్రభుత్వం మూడోసారి పగ్గాలు చేపట్టిన మొదటి ఆర్థిక సంవత్సరంలో పేదల జీవితాలను సుఖవంతం చేయడానికి ఎలాంటి కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించలేదు. పైగా ప్రస్తుతం అమలవుతున్న రెండు కార్యక్రమాలు...ప్రధానమంత్రి ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్...అమలులో నత్తనడక నడుస్తున్నాయి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన 2024-25 బడ్జెట్‌లో 'ఉపాధి కోసం పీఎం ప్యాకేజ్' పేరిట ఓ అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రకటించారు. రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో 4.1 కోట్ల మంది యువతకు ఉపాధి, నైపుణ్యం, ఇంటర్న్‌షిప్ కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించారు. అయితే ఈ పథకాలు, కార్యక్రమాలను అమలు చేసేందుకు మోడీ ప్రభుత్వం ఆపసోపాలు పడుతోంది.

ఉచితాలు...నగదు బదిలీలు

పేదల అభ్యున్నతి పేరిట మోడీ ప్రభుత్వం ఇప్పుడు ఉచితాలు, నగదు బదిలీల వెంట పడుతోంది. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద పేదలకు సరఫరా చేస్తున్న బియ్యం, గోధుమలు వంటి ఆహార ధాన్యాలకు గతంలో సబ్సిడీ ఉండేది. ఇప్పుడు దానిని ఎత్తేసి ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పేరిట ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద ప్రతి రైతు కుటుంబానికీ ఏటా ఆరు వేల రూపాయలు అందిస్తున్నారు. మోడీ ప్రభుత్వం ప్రకటించిన పథకాలు, కార్యక్రమాల అమలును నిశితంగా పరిశీలిస్తే బలహీనతలు బయటపడతాయి.

గృహ నిర్మాణంలో జాప్యం

గత సంవత్సరం మూడోసారి అధికారాన్ని చేపట్టిన మోడీ ప్రభుత్వం పీఎంఏవై కింద అందిస్తున్న ఆవాసాలను పెంచింది. పీఎంఏవై (రూరల్) కింద కోటి, పీఎంఏవై (అర్బన్) కింద రెండు కోట్ల ఇళ్లను అదనంగా అందజేస్తామని ప్రకటించింది. అంటే మూడు కోట్ల ఇండ్లను అదనంగా నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకున్నదన్న మాట. ఇది హర్షించదగిన విషయమే. అయితే అమలులో మాత్రం వైఫల్యం కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది. 2024 డిసెంబర్ నాటికి...అంటే ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన తొమ్మిది నెలలకు పీఎంఏవై (రూరల్) కింద కేంద్రం కేవలం 3.61 లక్షల ఇండ్ల నిర్మాణాన్ని మాత్రమే పూర్తి చేసింది. 2022-23లో 56.52 లక్షలు, 2023-24లో 25.68 లక్షల ఇండ్ల నిర్మాణం జరిగింది. ఇక పీఎంఏవై (అర్బన్) విషయానికి వస్తే 6.12 లక్షల ఇండ్లు మంజూరయ్యాయని ప్రభుత్వ వెబ్‌సైట్ చూపిస్తోంది.

రక్షిత మంచినీటికి దూరంగా

2023-24 నాటికి జల్ జీవన్ మిషన్ (జేజేఎం) కింద అన్ని ఇండ్లకూ నీటి సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్దేశించుకుంది. కానీ ఆ లక్ష్యం నెరవేరలేదు. ఇంకా 4.75 కోట్ల కుటుంబాలకు తాగునీటి సరఫరా జరగడం లేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని తొలి తొమ్మిది నెలల కాలంలో 78.8 లక్షల కనెక్షన్లు మాత్రమే ఇచ్చారు.

ఫ్లాగ్‌షిప్ పథకాల అమలులో వైఫల్యం

యువతకు ఉద్యోగాలు, తయారీ రంగాలకు ఉపాధి, ఇతర రంగాలలో ఉద్యోగాలు...ఉద్యోగ ఉపాధి అవకాశాలతో ముడిపెట్టిన ఈ మూడు ప్రోత్సాహక పథకాల అమలులో తీవ్ర జాప్యం జరుగుతోంది. దానికి కారణం ఈ పథకాలకు ఇప్పటికీ ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడమే. ఇక ప్రభుత్వం ప్రకటించిన నాలుగో పథకం...దేశంలోని వెయ్యి పారిశ్రామిక శిక్షణా సంస్థలను (ఐటీఐలు) ఆధునీకరించడం. ఇది కూడా నేటికీ కార్యరూపం దాల్చలేదు. కోటి మందికి ఇంటర్న్‌షిప్ కల్పిస్తామని చెప్పిన కేంద్రం దానిని ఓ పైలెట్ ప్రాజెక్ట్‌గా మార్చేసింది. ప్రారంభంలో లక్ష మందికి ఇంటర్న్‌షిప్ ఇస్తామని తెలిపింది. అయితే ఇప్పటి వరకూ వాటికీ ఆమోదం తెలిపింది లేదు. ఏతావాతా తేలిందేమంటే మూడు భారీ ఫ్లాగ్‌షిప్ పథకాల అమలు రికార్డు నిరాశాజనకంగానే ఉంది.

విమర్శించిన నోటితోనే

కేంద్ర ప్రభుత్వం ఉచితాల పేరిట ఆహారం, విద్యుత్, సైకిళ్లు వంటి వినియోగ వస్తువులను ఎలాంటి చార్జీలు లేకుండా పంచిపెడుతోంది. లేదా వాటిపై అధిక సబ్సిడీ ఇస్తోంది. ఉచితాలతో పాటు లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో నేరుగా సొమ్ము జమ చేస్తూ నగదు బదిలీ పథకాలను కూడా అమలు చేస్తోంది. ఉచితాలు, నగదు బదిలీలను ఒకప్పుడు మోడీ ప్రభుత్వమే విమర్శించింది. తొలి ప్రభుత్వ పాలనలో ఈ పథకాల ఊసే ఎత్తలేదు. తొలి ప్రభుత్వ పదవీకాలం ముగిసే సమయంలో 2019-20లో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో పీఎంకిసాన్ పథకాన్ని తీసుకొచ్చింది. లోక్‌సభ ఎన్నికలకు ముందే 2018-19కి సంబంధించి ఒక విడత సాయంగా రూ.2,000 కోట్లను విడుదల చేసింది. ఈ పథకం ఎలాంటి మార్పులు లేకుండా కొనసాగుతోంది. ఏడాదికి ప్రతి రైతు ఖాతాలో రూ.6,000 జమ అవుతున్నాయి. దీని ద్వారా పది కోట్ల మంది రైతులు ఆర్థిక ప్రయోజనం పొందుతున్నారు.

పెరిగిన ఎరువుల సబ్సిడీ

రెండోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోవిడ్ మహమ్మారి వచ్చి పడింది. దీంతో ప్రభుత్వం 80 కోట్ల మంది లబ్దిదారులకు అదనంగా ఐదు కిలోల చొప్పున బియ్యం లేదా గోధుమల చొప్పున అందజేసింది. అనంతరం అదనపు ఆహార ధాన్యాల పంపిణీని నిలిపివేసింది. సబ్సిడీపై ఇస్తున్న ఆహార ధాన్యాలను ఉచితంగా అందించడం మొదలు పెట్టింది. 2014లో 50 కిలోల యూరియా బస్తాను రూ.268కి (45 కిలోల బస్తా వెల రూ.242) విక్రయించిన ప్రభుత్వం, 11 సంవత్సరాల తర్వాత కూడా ధరను పెంచలేదు. డీఏపీ ఎరువు ధరలో కూడా మార్పులేవీ చేయలేదు. అదే సమయంలో ఎరువుల ధరలు కొద్ది సంవత్సరాలకే నాలుగైదు రెట్లు పెరిగాయి. దీంతో ప్రభుత్వం యూరియా ధరలో 90 శాతానికి పైగా సబ్సిడీ ఇస్తోంది.

శాసనసభ ఎన్నికలలో కూడా...

ఉచిత పథకాలలో భాగంగా ఉజ్వల లబ్దిదారులకు ప్రభుత్వం ఎల్పీజీ సిలిండర్లను అందజేస్తోంది. 2023 నవంబరులో జరిగిన మధ్యప్రదేశ్, రాజస్థాన్ శాసనసభల ఎన్నికలలో కూడా మోడీ ప్రభుత్వం ఉచితాల పాచిక వేసింది. రాబోయే ఢిల్లీ ఎన్నికలలో కూడా ఈ అస్త్రాన్నే ప్రయోగిస్తోంది.

ఉద్యోగులపై వల

రాబోయే **2025-26** బడ్జెట్ రూపకల్పన కోసం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కసరత్తులు చేస్తున్నారు. ఓటర్లలో ప్రభావం చూపగలిగిన వర్గాలకు జనాకర్షక పథకాలతో వల వేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే ప్రభుత్వ ఉద్యోగుల కోసం గత సంవత్సరం ఆగస్టులో ఏకీకృత పెన్షన్ పథకాన్ని ప్రకటించింది. చివరి నెలలో తీసుకున్న జీతంలో యాభై శాతాన్ని గ్యారంటీ పెన్షన్‌గా అందిస్తామని హామీ ఇచ్చింది. కనీసం పది సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులు స్వచ్ఛంద పదవీ విరమణ పొందితే వారికి కనీసంగా నెలకు రూ.**10,000** పెన్షన్ ఇస్తామని తెలిపింది. ఢిల్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మోడీ ప్రభుత్వం ఈ నెల **17**వ తేదీన ఎనిమిదవ వేతన సంఘం ఏర్పాటుపై ప్రకటన చేసింది. రాబోయే బడ్జెట్‌లో మధ్యతరగతి జీవులకు మరిన్ని రాయితీలు ప్రకటించే అవకాశాలు కన్పిస్తున్నాయి.

ఇప్పటికే నత్తనడక నడుస్తున్న పథకాలు, కార్యక్రమాల వేగం పెంచేందుకు బడ్జెట్‌లో చేసేదేమీ ఉండదు. ఉచితాలు, సబ్సిడీ పథకాలను ప్రకటించడం ఏ ప్రభుత్వానికైనా తేలికైన పనే. కానీ వాటిని అమలు చేయడమే కష్టం. ప్రస్తుతం ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని చూస్తుంటే అలాంటి సాహసం చేసే అవకాశాలు కన్పించడం లేదు.

రాజ్యాంగ విరుద్ధమైన చర్య

కూడా ఇబ్బందుల పాలవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్టూడెంట్ వీసా, హెచ్1బి లేదా హెచ్2బి వీసా లేదా బిజినెస్ వీసాలపై వచ్చి తాత్కాలికంగా వుండే చట్టబద్ధమైన ఇమ్మిగ్రెంట్లకు కూడా తిప్పలు తప్పవని అన్నారు. ట్రంప్ ఏం చేసినా దానితో నిమిత్తం లేకుండా జన్మత: పౌరసత్వం అనేది ఈ దేశ చట్టంగా వుండాలి, దాని కోసం పోరాడుతామని మరో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ థానేదార్ వ్యాఖ్యానించారు. ఈ చర్యను రాజ్యాంగ విరుద్ధమైనదిగా ప్రమీలా జయపాల్ అభివర్ణించారు. కేవలం ఒక్క పెన్ను గీతతో దీన్ని కొట్టిపారేయలేరని అన్నారు. దీన్ని గనక చట్టబద్ధం చేసినట్లైతే మన దేశ చట్టాలు, రాజ్యాంగంలో పొందుపరిచిన సంప్రదాయాలను అపహాస్యం చేసినట్లవుతుందని వ్యాఖ్యానించారు. న్యాయపరంగా ఎలాంటి అడ్డంకులు, అవరోధాలు ఎదురవకపోతే, 30రోజుల్లోగా ఈ ఆదేశాలు అమల్లోకి వస్తాయి.

22 రాష్ట్రాల దావా

ట్రంప్ జారీ చేసిన ఆదేశాలను సవాలు చేస్తూ డెమోక్రటిక్ పార్టీ పాలనలో వున్న 22 రాష్ట్రాలకు చెందిన అటార్నీ జనరల్స్ రెండు ఫెడరల్ డిస్ట్రిక్ట్ కోర్టులో మంగళవారం దావా వేశారు. తక్షణమే ఆ ఆదేశాలను నిలుపు చేయాలని కోరారు. అలాగే ఇమ్మిగ్రేషన్ హక్కులపై పోరాడే గ్రూపుల సంకీర్ణం ఈ చర్యను కోర్టులో సవాలు చేసింది. 18 రాష్ట్రాలు, రెండు నగరాలైన శాన్‌ఫ్రాన్సిస్కో, వాషింగ్టన్‌లు మసాచుసెట్స్‌లోని ఫెడరల్ డిస్ట్రిక్ట్ కోర్టులో వ్యాజ్యాలను దాఖలు చేశాయి. మరోనాలుగు రాష్ట్రాలు వాషింగ్టన్ వెస్ట్రన్ డిస్ట్రిక్ట్‌లో రెండో వ్యాజ్యాన్ని వేశాయి. రాజ్యాంగంలోని 14వ సవరణ కింద జన్మత: పౌరసత్వం అనేది ఆటోమేటిక్‌గా వస్తుందని, అధ్యక్షుడు గానీ కాంగ్రెస్ గానీ దాన్ని సవరించలేరని ఆ వ్యాజ్యాలు పేర్కొన్నాయి. తక్షణమే దీన్ని నిలుపుచేస్తూ ఇంజక్షన్ ఉత్తర్వులు ఇవ్వాల్సిందిగా కోరారు. ఇది పూర్తి స్థాయిలో రాజ్యాంగ విరుద్ధమైన చర్య అని న్యూజెర్సీ, కాలిఫోర్నియా అటార్నీ జనరల్స్ పేర్కొన్నారు. 14వ సవరణపై చర్చలు జరిపేందుకు లేదని వైట్‌హౌస్ కమిషనర్, డెమోక్రటిక్ పార్టీ డిప్యూటీ నేషనల్ ఫైనాన్స్ అధ్యక్షుడు అజయ్ భూటారియా వ్యాఖ్యానించారు. అమెరికా అంటే నిర్వచనం చెప్పే సమానత్వం, న్యాయం విలువలను ఈ ఆదేశాలు దెబ్బ తీస్తున్నాయని అన్నారు. రాజ్యాంగం ప్రాథమిక సూత్రాలకు ముప్పుగా పరిణమించే విధానాలకు వ్యతిరేకంగా సమైక్యంగా నిలబడాల్సిందిగా దక్షిణాసియా, ఇతర విస్తృత వలస కమ్యూనిటీలను ఆయన కోరారు. ఇటువంటి విచ్ఛిన్నకరమైన, రాజ్యాంగ విరుద్ధమైన చర్యలను సఫలీకృతం కాకుండా మనందరం కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం వుందని ఆయన నొక్కి చెప్పారు.

ఆ ఉద్యోగులందరికీ లేఆఫ్‌లు!

ట్రంప్ మరో షాకింగ్ నిర్ణయం..

ఫెడరల్ డైవర్సిటీ సిబ్బందిని తప్పనిసరి సెలవుపై ఉంచాలని ఆదేశాలు జారీ

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పాలనలో దూకుడు పెంచారు. ఇప్పటికే గత అధ్యక్షుడు జో బైడెన్ ఇచ్చిన 78 ఆదేశాలను రద్దు చేస్తూ డజన్ల కొద్దీ కార్యనిర్వాహక ఆదేశాలను (ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు) జారీ చేశారు. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఫెడరల్ డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ సిబ్బంది అందరికీ లేఆఫ్‌లు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు వారందరినీ సెలవులో ఉంచాలని ఆదేశిస్తూ ట్రంప్ కార్యవర్గం ఓ మెమో జారీ చేసింది.అమెరికా ఫెడరల్ ప్రభుత్వానికి చెందిన డైవర్సిటీ, ఇన్‌క్లూజన్ ప్రోగ్రామ్‌లను నిర్వీర్యం చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఈ నేపథ్యంలోనే సిబ్బంది నిర్వహణ కార్యాలయం మెమో విడుదల చేసింది. దాని ప్రకారం.. డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ (డీఈఐ) సిబ్బంది అందరినీ బుధవారం సాయంత్రం 5 గంటల్లోగా (అమెరికా కాలమానం ప్రకారం) వేతనంతో కూడిన సెలవుపై పంపించాలని సంబంధిత ఏజెన్సీలకు ఆదేశాలు అందాయి. ఈ విభాగాలకు చెందిన అన్ని వెబ్ పేజీలను కూడా ఈ గడువులోగా తొలగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. దీంతో పాటు డీఈఐ సంబంధిత శిక్షణ కార్యక్రమాలను తక్షణమే ముగించాలని ఏజెన్సీలకు సూచించారు. ఈ విభాగాలు చేసుకున్న ఒప్పందాలను కూడా రద్దు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే కొన్ని వెబ్ సైట్లను తొలగించారు. వచ్చే శుక్రవారం నాటికి వీరికి లేఆఫ్‌లు ఇచ్చి ఫెడరల్ సిబ్బంది సంఖ్యలో కోత విధించాలని ట్రంప్ సర్కారు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగాల కోతపై నూతన అధ్యక్షుడి యంత్రాంగం నుంచి ఇంకా ప్రకటన వెలువడలేదు. అయితే, తాజా నిర్ణయం ఎంతమందిపై ప్రభావం చూపనుందో వేచిచూడాల్సిందే.

మహారాష్ట్రలో ఘోర రైలు ప్రమాదం

(మొదటిపేజి తరువాయి)

తమకు అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలులోని ఒక కోచ్‌లో హాట్ యాక్సిల్ లేదా బ్రేక్ బైండింగ్ కారణంగా నిప్పురవ్వలు చెలరేగాయని ఓ అధికారి చెప్పారు. భయాందోళనకు గురైన ప్రయాణికులు చైన్ లాగారని తెలిపారు. కొందరు ట్రాక్‌లపై దూకేసిన సమయంలో అటుగా వచ్చిన కర్నాటక ఎక్స్‌ప్రెస్ వీరిని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్టు వివరించారు.

అందుకే పుష్పక్ ఎక్స్‌ప్రెస్ ఆగింది.. సెంట్రల్ రైల్వే

ఈ ఘటనపై సెంట్రల్ రైల్వే అధికారులు స్పందించారు. "ప్రయాణికులు చైన్ లాగడంతో లక్నో- ముంబయి (పుష్పక్ ఎక్స్‌ప్రెస్) రైలు ఆగింది.

ఈ ట్రైన్ ఆగాక ఒక బోగీ నుంచి కొందరు ప్రయాణికులు దిగి మరో ట్రాక్‌పైకి వెళ్తున్న క్రమంలో అటుగా వస్తున్న బెంగళూరు - ఢిల్లీ (కర్నాటక ఎక్స్‌ప్రెస్) రైలు ప్రయాణికుల్ని ఢీకొట్టింది. గాయపడిన వారిని ఆస్పత్రులకు తరలించేందుకు అంబులెన్సులు పంపాం. ఘటనా స్థలికి విపత్తు సహాయక రైలు బయల్దేరింది" అని తెలిపారు.

ఈ దుర్ఘటన కలిచివేసింది.. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్

రైలు ప్రమాద ఘటనపై మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని, ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలుపుతూ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

జూట్‌కు ఎంఎస్‌పీ

(మొదటిపేజి తరువాయి)

సీజన్ కోసం ఆమోదించబడిన ముడి జూట్ ఎంఎస్‌పీ 2018-19 బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రకటించిన విధంగా కనీసం 1.5 రెట్లు ఆలిండియా వెయిటెడ్ సగటు ఉత్పత్తి వ్యయం స్థాయిలో ఎంఎస్‌పీని నిర్ణయించే సూత్రానికి అనుగుణంగా ఉంది.మార్కెటింగ్ సీజన్ 2025-26 కోసం ముడి జూట్ ఎంఎస్‌పీ గత మార్కెటింగ్ సీజన్ 2024-25 కంటే క్వింటాల్‌కు రూ.315 పెరిగింది. కేంద్రం 2014-15లో క్వింటాల్‌కు రూ.2400కి చెందిన ముడి జనపనార ఎంఎస్‌పీని 2025-26లో రూ.5,650కి పెంచింది. క్వింటాల్‌కు రూ. 3,250 (2.35 రెట్లు) పెరిగిందని తెలిపింది. 2014-15 నుంచి 2024-25 మధ్య కాలంలో జనపనార సాగు చేసే రైతులకు చెల్లించిన ఎంఎస్‌పీ మొత్తం రూ. 1,300 కోట్లు కాగా, 2004-05 నుంచి 2013-14 మధ్య కాలంలో చెల్లించిన మొత్తం రూ. 441 కోట్లని వివరించింది. 40 లక్షల వ్యవసాయ కుటుంబాల జీవనోపాధి ప్రత్యక్షంగా, పరోక్షంగా జూట్ పరిశ్రమపై ఆధారపడి ఉన్నది. దాదాపు 4 లక్షల మంది కార్మికులు జూట్ మిల్లుల్లో ప్రత్యక్ష ఉపాధిని పొందుతున్నారు, జూట్ వ్యాపారం చేస్తున్నారు. గతేడాది 1.70 లక్షల మంది రైతుల నుంచి జనపనారను కొనుగోలు చేశారు. జనపనార రైతులలో 82 శాతం పశ్చిమ బెంగాల్‌కు చెందినవారు కాగా అసోం, బీహార్‌లు జూట్ ఉత్పత్తిలో 9 శాతం వాటా కలిగి ఉన్నాయి. జూట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (జేసీఐ) ప్రైస్ సపోర్టు కార్యకలాపాలను చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వ నోడల్ ఏజెన్సీగా కొనసాగుతుంది. అటువంటి కార్యకలాపాలలో ఏవైనా నష్టాలు ఉంటే, కేంద్రం పూర్తిగా రీయింబర్స్ చేస్తుంది. మరోవైపు జాతీయ ఆరోగ్య మిషన్ (2021-24) కింద సాధించిన విజయాల గురించి కేంద్ర మంత్రివర్గం వివరించింది. దేశ ప్రజారోగ్య ఫలితాలను మెరుగుపరచటంలో ఒక మైలురాయిగా నిలిచిందని పేర్కొన్నది.

వైట్‌హౌస్ వెబ్‌సైట్‌లో అమెరికా రాజ్యాంగ పేజీ మిస్సింగ్



వాషింగ్టన్ : డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టగానే వైట్‌హౌస్ వెబ్‌సైట్‌లో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నాయి. అమెరికా రాజ్యాంగ పేజీని తొలగించడం అందులో గుర్తించదగ్గ పరిణామంగా వుంది. ఆ పేజీలో ప్రస్తుతం '404 ఎర్రర్' అని చూపిస్తోంది. ఈ మార్పుకు సోషల్ మీడియాలో నెటిజన్ల నుంచి తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. దేశ ప్రాథమిక పత్రాలపై ట్రంప్ ప్రభుత్వ వైఖరి గురించి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. హోమ్ పేజీలో ప్రస్తుతం ట్రంప్ ఫోటో, అమెరికా ఈజ్ బ్యాక్ అనే సందేశం కనిపిస్తోంది. ట్రంప్ అధికారంలోకి వచ్చిన వెంటనే తీసుకున్న చర్యలు, జారీ చేసిన ఆదేశాలు వివరాలు, అలాగే ప్రభుత్వ ప్రాధాన్యతలు ఆ వెబ్‌సైట్‌లో కనిపిస్తున్నాయి. కానీ రాజ్యాంగం పేజీ కనబడకపోవడం ప్రజల దృష్టిని బాగా ఆకర్షిస్తోంది. అయితే ఇతర అనేక పేజీలు కూడా ఇదే ఎర్రర్‌ను చూపిస్తున్నాయి. పైగా స్పానిష్ భాషలో వున్న అధికార వైట్‌హౌస్ వెబ్‌సైట్‌ను ట్రంప్ ప్రభుత్వం తొలగించింది. అయితే వైట్‌హౌస్ వెబ్‌సైట్‌ను ఎడిటింగ్ సహా ఇతరత్రా మార్పులు చేపడుతున్నామని, ఈ క్రమంలో కొంత ఇబ్బందులు ఎదురవచ్చుని త్వరలోనే మొత్తం రీ లోడ్ చేయడానికి ప్రయత్నిస్తున్నామని వైట్‌హౌస్ డిప్యూటీ ప్రెస్ కార్యదర్శి హారిసన్ ఫీల్డ్స్ చెప్పారు.

'ఆమె'కు అన్నీ అగచాట్లే

- ధరల మోతలు.. మహిళల వెతలు
- చట్టుబండల్లా చట్టాలు
- ఆగని దాడులు, దౌర్జన్యాలు
- మహిళా పోరాటాలకు ఐద్వా ప్రణాళికలు

పాలకుల హామీలు నీటి మూటలే / తగిన ఉపాధి లేక సతమతం



(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

మొన్నటిదాకా కండ్లకు గుడ్డను కట్టి న్యాయదేవతగా నిలబెట్టారు స్త్రీని. ఎంత భారమైనా ఓపికతో మోసే భూమినీ తల్లిగా చేసి కొలిచారు. పురాణాలు, ఇతిహాసాలలో శక్తి స్వరూపిణి అనీ, సర్వశక్తిమంతురాలనీ, కీర్తనలు, వర్ణనలతో పొగడ్తలను వెల్లువెత్తించారు. కానీ నిజజీవితంలో 'ఆమె'కు అన్నీ అవమానాలు, అగచాట్లే.. బలహీనురాలుగా, రెండో తరగతి పౌరురాలుగానే చూడటంతో ఆగకుండా 'ఆమె'ను వ్యాపార 'సరుకు'ను చేస్తూ.. ఓట్లేసే యంత్రాలుగా పాలకులు చూస్తు న్నారు. వారి ఓట్లు కొల్లగొట్టేందుకు ఆకర్షణీయ హామీలు గుప్పిస్తున్నారు. అవి ఆ తర్వాత నీటి మూటలుగా మారుతున్నాయి. ఆదాయాలు గొర్రెతోక బెత్తెడుగా ఉంటే.. నిత్యావసర సరుకుల ధరల నింగినంటుతున్నాయి. దీంతో ఇంటిని చక్కదిద్దుతున్న ఆమెపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోంది.

మాట తప్పితే ఉద్యమాలే..

మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పితే ఉద్యమాలు తప్పవు. మహిళా సాధికారతకు చిహ్నంగా చూపెడుతున్న స్వయం సహాయక సంఘాలు సమస్యల వలయంలో ఉన్నాయి. మరో పక్క మద్యం ఏరులై పారుతోంది. డ్రగ్స్ వ్యాపారం జోరుగా సాగుతున్నట్టు వార్తలొస్తున్నాయి. వాటిని అరికట్టేందుకు మాటల వరకే పరిమితమైతే కుదరదు. చేతలు కావాలి. లేదంటే సమర శీల మహిళా ఉద్యమాలకు సమాయత్తమవుతాం.

- ఆర్ అరుణజ్యోతి
ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు

దాడులు..వేధింపులు..

మహిళలపై దాడులు, దౌర్జన్యాలు రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్నాయి. వీటిని అరికట్టడంలో పాలకులు విఫలమవుతున్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా వారి భద్రత కోసం సర్కారు చట్టాలు రూపొందించినా..వాటి అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నది. లైంగిక దాడుల నుంచి రక్షణకు కఠిన చర్యలు తీసుకోవటంలో బుద్ధిపూర్వకంగానే సరైన విధంగా అవలంబించడం లేదని మహిళా సంఘాలు విమర్శిస్తున్నాయి. గతేడాది హెల్ప్‌లైన్, 'సఖి'లో 12 వేలకు పైగా కేసుల నమోదయ్యా యంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. నమోదు కాని కేసులు రెట్టింపుగా ఉంటాయని తెలుస్తున్నది.

చిన్ననాటి నుంచే వివక్ష..

మహిళలు చిన్ననాటి నుంచే వివక్షకు గురవుతున్నారు. మహిళల అక్షరాస్యత మానవాభివృద్ధికి కీలకం. కానీ..పాఠశాలల్లో చేరుతున్న 100 మంది పిల్లల్లో ఐదో తరగతికి 69 మంది, ఏడో తరగతికి 48మంది, పదో తరగతికి 38మంది

వ రా (తా వే ం

మిగులుతున్నారు. అక్షరాస్యత 60శాతం దాటటం లేదు. పట్టణ ప్రాంతాల్లో కంటే గ్రామీణ ప్రాంతాల్లో ఇతర కులాల కంటే దళిత, గిరిజన బాలికల్లో చదువు మాన్పించడానికి ప్రధాన కారణం పేదరికమే. 33 శాతం మంది తల్లిదండ్రులు ఆడపిల్లల చదువులు, పెళ్లిని సమస్యగా భావించి మధ్యలోనే మాన్పిస్తున్నారంటే సామాజిక కారణాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. మరో పక్క స్కూళ్లలోనూ, బయట పెరుగుతున్న లైంగిక వేధింపులు, భద్రత కరువవటంతో చదువుకు దూరమవుతున్నారు.

పెరుగుతున్న ధరలతో సతమతం

నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో ఆ ప్రభావం ముందుగా మహిళలపై పడుతున్నది. 'గోడదెబ్బ చెంపదెబ్బ' అన్నట్టుగా శ్రమకు తగ్గ వేతనం రాకపోవటంతో ఆదాయం గొర్రెతోక బెత్తెడుగా ఉంటోంది. మరో పక్క పాలకుల విధానాల వల్ల నిత్యావసర సరుకుల ధరలు పొంతన లేని రీతిలో పెరుగుతున్నాయి. భర్త సంపాదన సగం తాగుడుకు పోగా..ఉన్న ఆదాయంతో ఇల్లు గడవటం కష్టమై అప్పుల పాలవుతున్న కుటుంబాలు ఎన్నో దీన స్థితిలో ఉన్నాయి. మరో పక్క ఆరోగ్య సమస్యలు ఆమెను వెంటాడుతున్నాయి. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతుందంటున్నారు. కానీ అభివృద్ధి అంటే ఏమిటి? స్త్రీ శారీరక, మానసిక బుద్ధి అన్నీ బాగుండటం, శక్తివంతంగా ఉండటం. ఆమె ఆరోగ్య ప్రభావం పిల్లల, కుటుంబంపై ఎక్కువగా ఉంటుంది. స్త్రీలలో పౌష్టికాహార లోపానికి పెరిగే ధరలు ప్రధాన కారణం. దీన్ని అరికట్టాలనే సోయి సర్కారుకు లేదు.

చాకిరీతో నలిగిపోతున్న మహిళలు

వ్యవసాయ రంగంలోనే మహిళలు అత్యధిక శాతం పనిచేస్తున్నారు. కానీ..పురుషులు పొందే వేతనంలో సగం మాత్రమే వీరికి దక్కేది. వ్యవసాయ రంగంలో కూడా యాంత్రీకరణ వల్ల పనులు తగ్గాయి. వ్యవసాయేతర పనులకోసం సుదూర ప్రాంతాలకు వలసలు పెరిగాయి. భవన నిర్మాణ పనుల్లో, ఇంటి పని వారలుగా, హాకర్స్‌గా, షాపు ఉద్యోగులుగా విభిన్న పనుల్లో మహిళలు చేరుతున్నారు. ఇంటా, బయట చాకిరీతో చాలీచాలని ఆదాయంతో నలిగిపోతున్నారు.

హామీలిచ్చి అమలు చేయకపోతే ఎలా?

ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు మహిళలకు రూ. 2500, తులం బంగారం, స్కూటీలు తదితరాల హామీల అమలులో ఇంకా రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తున్నది. గత ప్రభుతం కూడా వారికిచ్చిన హామీలను అమలు చేయటంలో నిర్లక్ష్యాన్నే ప్రదర్శించింది. ఆకర్షణీయ పథకాలతో వారి ఓట్లు కొల్లగొట్టవచ్చనే ఆలోచనతో ఇబ్బడిముబ్బడిగా హామీలిచ్చి, దగా చేయటం పాలకులకు రివాజుగా మారిందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామంటూ చెబుతూనే.. స్వయం సహాయక బృందాల సమస్యలను పరిష్కరించటంలో మాత్రం ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి.

బడ్జెట్ కేటాయింపులు కాగితాల్లోనే..

మహిళల సమానతను సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లు చాలా కీలక పాత్ర నిర్వహిస్తాయి. 75శాతం మహిళలు పేదరికంలో మగ్గుతున్నారని అనేక సర్వేలు వెల్లడిస్తు న్నాయి. కానీ వివిధ పథకాలకు తగిన విధంగా నిధులు కేటాయించకుండా ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయి. కేటాయించిన నిధులను కూడా పూర్తిగా ఖర్చు చేయకుండా కోతలు విధిస్తున్నాయి.

శాశ్వత పరిష్కారానికి పూనుకోవాలి

మహిళని ఒక వస్తువుగా చూసే దృష్టి కోణం మన సమాజ మూలాలలోనే ఉందన్నది కాదనలేని సత్యం. ఏదో ఒక రూపంలో స్త్రీలపై అనునిత్యం వేధింపులు, హింస సర్వ సాధారణమైపోయాయి. ప్రపంచీకరణ తరువాత అంటే 1990ల తరువాత మహిళలు మరింత మార్కెట్ సరుకులుగా మారారు. ఇతర దేశాలలో పిల్లలకు నిషేధించబడిన వెబ్‌సైట్ లు మన టీనేజర్స్‌కు అత్యధికంగా అందుబాటులో ఉంటున్నాయి. మత్తు పదార్థాలకూ, మద్య ప్రవాహానికీ అడ్డు కట్టే లేదు. జుగుప్సా కలిగించే సెక్స్ వీడియోలు సరే సరి. టెక్నాలజీ ముసుగులో విచ్చిన్న, విధ్వంస, విశంఖలతను గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయకుండా, సామాజిక రుగ్మతలకు పరిష్కారాలను వెతకకుండా, సంఘటనకు ఉపశమనం మాత్రమే చేస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకదు గాక దొరకదు.

- మల్లు లక్ష్మి
ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

టాప్‌లో బుమ్రా, జడేజా

ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల



దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) తాజా టెస్టు బౌలర్ల ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా హవా కొనసాగుతున్నాడు. ఐసిసి బుధవారం ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో బుమ్రా 904 పాయింట్లతో తన అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు. బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. మొత్తం 5 టెస్టుల్లో 13.06 సగటుతో 32 వికెట్లు సాధించి ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా బుమ్రా నిలిచాడు. ఈ క్రమం లోనే తన టెస్టు రేటింగ్ పాయింట్స్‌ను బుమ్రా మెరుగుపరుచుకున్నాడు. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్‌లో బుమ్రా తర్వాత స్థానాల్లో వరుసగా ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్(841), దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబాడ(837) కొనసా గుతున్నారు.మరోవైపు ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్ లో టీమిండియా స్టార్ ప్లేయర్ రవీంద్ర జడేజా తన అగ్రస్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. జడేజా ఖాతాలో ప్రస్తుతం 400 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి.

దేవ్‌రాజ్‌కు కేకే అభినందనలు

జగన్ మోహన్ రావు నేతృత్వంలోని హెచ్సిఎ కార్యవర్గానికి కాంగ్రెస్ సీనియర్ నేత కె కేశవరావు ప్రశంసలు



హైదరాబాద్ : వచ్చేనెలలో జరగనున్న ప్రతిష్టాత్మక ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడే టీం ఇండియా కి మేనేజర్ గా నియమితులైన హెచ్ సి ఏ కార్యదర్శి ఆర్ దేవ్ రాజ్ ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు కె కేశవరావు అభినందించారు. బుధవారం కేశవరావును ఆయన నివాసంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు అరిశనపల్లి జగన్ మోహన్ రావు, కార్యదర్శి దేవ్ రాజ్, కోశాధికారి సీజే శ్రీనివాస్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీసీఐ దేవ్ రాజ్ ను టీమిండియాకు మేనేజర్ గా నియమించినందుకు హర్షం వ్యక్తం చేశారు. జగన్ మోహన్ రావు అధ్యక్షతన కొత్త కార్యవర్గం ఏర్పాటైన తర్వాత హెచ్ సి ఏ పనితీరు మెరుగుపడిందని ఆయన ప్రశంసించారు. భవిష్యత్తులో తెలంగాణ లో క్రికెట్ అభివృద్ధికి సభ్యులంతా ఒక తాటిపైన కలిసి పనిచేయాలని సూచించారు, ప్రభుత్వం నుంచి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

వారెవ్వా..వరుణ్...

- అభిషేక్ శర్మ అర్ధసెంచరీ
- తొలి టి20లో ఇంగ్లండ్‌పై ఏడువికెట్ల తేడాతో టీమిండియా గెలుపు



కోల్‌కతా: ఈడెన్ గార్డెన్స్‌లో తొలుత టీమిండియా బౌలర్ వరుణ్ చక్రవర్తి స్పిన్ మాయాజాలానికి తోడు.. బ్యాటర్ అభిషేక్ శర్మ ధనా ధన్ బ్యాటింగ్‌తో చెలరేగడంతో ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టి20లో టీమిండియా ఘన విజయం సాధించింది. తొలుత వరుణ్ చక్రవర్తి(3/23)కి తోడు అర్ష్‌దీప్, హార్దిక్, అక్షర్ రెండేసి వికెట్లతో రాణించడంతో ఇంగ్లండ్ జట్టు 132పరుగులకే ఆలౌటైంది. ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో అభిషేక్ శర్మ(79; 34బంతుల్లో 5ఫోర్లు, 8సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగా ఆడి మ్యాచ్‌ను 12.5ఓవర్లలోనే ముగించారు.

ఈడెన్‌గార్డెన్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టి20లో టాస్ గెలిచిన భారత్.. తొలుత బౌలింగ్‌కే మొగ్గు చూపింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నమ్మకాన్ని ఏ ఒక్క బౌలర్ వమ్ము చేయలేదు. అర్ష్‌దీప్, హార్దిక్, వరుణ్ చక్రవర్తి, అక్షర్ వికెట్లు చేజిక్కించుకోవడంలో సఫలమయ్యారు. ఇంగ్లండ్ కెప్టెన్ బట్లర్(68) అర్ధసెంచరీ మినహా.. మిగతా ఏ ఒక్క బ్యాటర్‌నూ క్రీజ్‌లో నిలదొక్కుకునే అవకాశం భారత బౌలర్లు ఇవ్వలేదు. తొలి ఓవర్లోనే ఓపెనర్ ఫిలిప్ సాల్ట్ డౌకౌట్ అయ్యాడు. అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో కీపర్ సంజూ శాంసన్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆ తర్వాత కెప్టెన్ జోస్ బట్లర్ మరో ఓపెనర్ బెన్ డకెట్‌కు జతగా క్రీజులోకి వచ్చాడు. కానీ మూడో ఓవర్ ఐదో బంతికి బెన్ డకెట్(4) కూడా పెవిలియన్‌కు చేరాడు. అర్ష్‌దీప్ బౌలింగ్‌లోనే రింకూ సింగ్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. అనంతరం మరో బౌలర్ వరుణ్ చక్రవర్తి తన విశ్వరూపం చూపించాడు. ఎనిమిదో ఓవర్ మూడో బంతికి హ్యారీ బ్రూక్‌ను, ఐదో బంతికి లియామ్ లివింగ్‌స్టోన్‌ను ఔట్ చేసి పెవిలియన్‌కు పంపాడు. అప్పటికి ఇంగ్లడ్ స్కోర్ నాలుగు వికెట్ల నష్టానికి 65 పరుగులు. ఇంగ్లండ్ బ్యాటర్‌లలో కెప్టెన్ జోస్ బట్లర్ ఒక్కడే ఒంటరి పోరాటం చేస్తున్నాడు. 10 ఓవర్ల ఆట ముగిసే సమయానికి బట్లర్ 29 బంతులను ఎదుర్కొని 47 పరుగులు చేశాడు. అప్పటికి టీమ్ స్కోర్ నాలుగు వికెట్ల నష్టానికి 74 పరుగులుగా ఉంది. ఆ తర్వాత వరుసగా వికెట్లను పడగొడుతూనే ఉన్నారు. ఓవర్టర్(2), అట్కిన్సన్(2), వుడ్(1) ఇలా వచ్చిన వారిని వచ్చినట్టు ఔట్ చేశారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్, హార్దిక్, అక్షర్‌కు రెండేసి, వరుణ్ చక్రవర్తికి మూడు వికెట్లు దక్కాయి.

స్వల్ప లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సంజు(26), అభిషేక్(79) ధనా ధన్ బ్యాటింగ్‌తో మెరిసారు. అభిషేక్ శర్మ కేవలం 20 బంతుల్లోనే అర్ధసెంచరీని పూర్తి చేసుకున్నాడు. కెప్టెన్ సూర్యకుమార్(0) నిరాశపరిచినా.. తిలక్‌వర్మ(19), హార్దిక్(3) మరో వికెట్ కోల్పోకుండా మ్యాచ్‌ను ముగించారు. ఇంగ్లండ్ బౌలర్లలో ఆర్చర్‌కు రెండు, రషీద్‌కు ఒక వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ వరుణ్ చక్రవర్తికి లభించగా.. ఐదు టి20ల సిరీస్‌లో భారత్ 1–0 ఆధిక్యతలో నిలిచింది. రెండో టి20 చెన్నై వేదికగా శనివారం జరగనుంది.

స్కోర్‌బోర్డు

ఇంగ్లండ్ ఇన్నింగ్స్: సాల్ట్ (సి)సంజు (బి)అర్ష్‌దీప్ 0, డకెట్ (సి)రింకు సింగ్ (బి)అర్ష్‌దీప్ 4, బట్లర్ (సి)నితీశ్‌రెడ్డి (బి)వరుణ్ చక్రవర్తి 68, బ్రూక్ (బి)వరుణ్ చక్రవర్తి 17, లివింగ్‌స్టోన్ (బి)వరుణ్ చక్రవర్తి 0, బేథెల్ (సి)అభిషేక్ శర్మ (బి)హార్దిక్ పాండ్యా 7, ఓవర్టన్ (సి)నితీశ్‌రెడ్డి (బి)అక్షర్ పటేల్ 2, అట్కిన్సన్ (స్టంప్)సంజు (బి)అక్షర్ 2, ఆర్చర్ (సి)సూర్యకుమార్ (బి)హార్దిక్ 12, రషీద్ (నాటౌట్) 0, వుడ్ (రనౌట్)సంజు 1, అదనం 11. (20 ఓవర్లలో ఆలౌట్) 132పరుగులు.

వికెట్ల పతనం: 1/0, 2/17, 3/65, 4/65, 5/83, 6/95, 7/103, 8/109, 10/132

బౌలింగ్: అర్ష్‌దీప్ 4–0–17–2, హార్దిక్ పాండ్యా 4–0–42–2, వరుణ్ చక్రవర్తి 4–0–23–3, అక్షర్ పటేల్ 4–1–22–2, బిష్ణోయ్ 4–0–22–0

ఇండియా ఇన్నింగ్స్: సంజు (సి)అట్కిన్సన్ (బి) ఆర్చర్ 26, అభిషేక్ శర్మ (సి)బ్రూక్ (బి)రషీద్ 79, సూర్యకుమార్ (సి)సాల్ట్ (బి)ఆర్చర్ 0, తిలక్ వర్మ (నాటౌట్) 19, హార్దిక్ (నాటౌట్) 3, అదనం 6. (12.5ఓవర్లలో 3వికెట్ల నష్టానికి) 133పరుగులు.

వికెట్ల పతనం: 1/41, 2/41, 3/125

బౌలింగ్: ఆర్చర్ 4–0–21–2, అట్కిన్సన్ 2–0–38–0, వుడ్ 2.5–0–25–0, రషీద్ 2–0–27–1, ఓవర్టన్ 1–0–10–0, లివింగ్‌స్టోన్ 1–0–7–0.

ఈ క్రెడిట్ అంతా ప్రేక్షకులదే..


అనిల్ రావిపూడి

'ఈ పదేళ్లు ప్రతి సినిమా ఒక వండర్ ఫుల్ ఎక్స్‌పీరియన్స్. ప్రతి హీరోతో ఒక అద్భుతమైన రిలేషన్. నేను ఏ జోనర్ సినిమా చేసిన ప్రేక్షకులు గొప్పగా సపోర్ట్ చేశారు. ప్రతి సినిమాకి ఒకొక్క మెట్టు ఎక్కిస్తూ ఈ పొంగల్‌కి 'సంక్రాంతికి వస్తున్నాం'తో ఓ అద్భుతమైన విజయం ఇచ్చారు. 'సంక్రాంతికి వస్తున్నాం' విక్టరీ నా కెరీర్‌లో ఓ హిస్టరీ' అని డైరెక్టర్ అనిల్ రావిపూడి అన్నారు. దర్శకుడిగా నేటి (గురువారం)తో పదేళ్ళ జర్నీ కంప్లీట్ అయిన సందర్భంగా ఆయన మీడియాతో ముచ్చటించారు.

- 'సంక్రాంతికి వస్తున్నాం' మామూలు సక్సెస్ కాదు. ఆరు రోజుల్లో వంద కోట్ల షేర్, వన్ వీక్‌లో రూ.200 కోట్లు గ్రాస్ చేయడం అంటే ఓ అద్భుతం. ఇది నా కెరీర్‌లో హిస్టరీ. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్‌కి ఈ బలం ఉందని ప్రేక్షకులు చాలా స్ట్రాంగ్‌గా స్టేట్‌మెంట్ ఇచ్చారని అనిపిస్తోంది.
- డైరెక్టర్ కావడం నా డ్రీమ్. అది 'పటాస్'తో తీరిపోయింది. ఇదంతా బోనస్‌గా భావిస్తున్నాను. నాకు లైఫ్ ఇచ్చింది ప్రేక్షకులే. వారికి పైసా వసూల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇవ్వడమే నా టార్గెట్.
- హీరో కళ్యాణ్ రామ్ లేకపోతే నా కెరీర్ లేదు. ఆయన 'పటాస్'ని ప్రొడ్యూస్ చేసి, నన్ను డైరెక్టర్‌గా నిలబెట్టారు. నేను సినిమాలు చూస్తూ విజిల్స్ కొట్టిన హీరోలతో కలిసి పనిచేయడం అల్టిమేట్ ఫీలింగ్.
- ఇన్నేళ్ళ కెరీర్‌లో నా సినిమాని చూస్తూ, సపోర్ట్ చేస్తున్న ప్రేక్షకుల ప్రేమని పొందగలిగాను. ఈ పదేళ్ళుగా నాకు వచ్చిన ఆస్తి అదే. దీన్ని సినిమా సినిమాకి పెంచు కుంటూ వెళ్తున్నా.
- 'సంక్రాంతికి వస్తున్నాం' సక్సెస్‌తో అనిల్ మమల్ని నిలబెట్టారని దిల్ రాజు, శిరీష్ చెప్పారు. నిజానికి నిలబెట్టింది నేను కాదు..ప్రేక్షకులు. ఈ సినిమాకి బళ్ళుకట్టుకొని వచ్చి చూశారు. ఈ సినిమా విజయం ఓ వండర్. ఓ కేస్ స్టడీ.
- 100% మీరు ఊహించిన దాని కంటే ఎక్కువగా చిరంజీవితో చేసే సినిమా ఉంటుంది. నాగ్‌తో 'హలో బ్రదర్' లాంటి సినిమా చేస్తా. చిరు, వెంకీ, బాలయ్య, నాగ్‌తో సినిమాలు చేసిన రికార్డ్ కూడా నాదే అవుతుంది.


'బ్యాడ్ బాయ్ కార్తీక్'..

హీరో నాగశౌర్య ప్రస్తుతం ఓ అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. ఈ మూవీకి రామ్ దేశినా (రమేష్) దర్శకత్వం వహిస్తున్నారు.

శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్‌పై శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు. నాగశౌర్య పుట్టినరోజు సందర్భంగా ఈ మూవీ టైటిల్, ఫస్ట్ లుక్‌ను బుధవారం మేకర్స్ లాంచ్ చేశారు.

ఈ చిత్రానికి 'బ్యాడ్ బాయ్ కార్తీక్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ని ఖరారు చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో నాగశౌర్య యాంగ్రీ లుక్ అందరిలోనూ క్యూరియాసిటీని రైజ్ చేసేలా ఉంది. షూటింగ్ కంప్లీట్ కావస్తున్న ఈ చిత్రం ఆసక్తికర ఫస్ట్ లుక్ పోస్టర్‌తో ప్రమోషన్స్‌ని ప్రారంభించింది.

ఈ చిత్రంలో నాగశౌర్యకి జోడిగా విధి హీరోయిన్‌గా నటిస్తోంది. సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, వెన్నెల కిషోర్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్ కుమార్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: రామ్ దేశిన (రమేష్), నిర్మాత: శ్రీనివాసరావు చింతలపూడి, డీవోపీ: రసూల్ ఎల్లోర్, సంగీతం: హారిస్ జైరాజ్, ఆర్ట్: రామాంజనేయులు, ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వరరావు, ఫైట్స్– సుప్రీమ్ సుందర్, పృథ్వి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: శంకర్.


నాగశౌర్య


విశాల్

'మద గజ రాజా' తెలుగులో రిలీజ్‌కి రెడీ

హీరో విశాల్ ఇటీవల 'మద గజ రాజా' చిత్రంతో సంచలన విజయం సాధించారు. సుందర్.సి దర్శకత్వంలో జెమినీ ఫిలిం సర్క్యూట్ నిర్మాణంలో సంక్రాంతి సందర్భంగా తమిళంలో విడుదలైన ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. అంతేకాదు రూ.50 కోట్లకు పైగా వసూలు చేసి, సంక్రాంతికి విడుదలైన తమిళ సినిమాలన్నింటిలో నెంబర్ వన్ చిత్రంగా రికార్డ్ సృష్టించింది. ఇప్పటికీ భారీ వసూళ్లతో విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ చిత్రాన్ని తెలుగులో ఈనెల 31న సత్యకృష్ణన్ ప్రొడక్షన్స్ సంస్థ రిలీజ్ చేస్తోంది.

'యాక్షన్ కామెడీ జోనర్‌లో రూపొందిన 'మద గజ రాజా' తెలుగు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినిచ్చే ఎంటర్‌టైనర్. హీరో విశాల్ తన పవర్ ప్యాక్డ్ యాక్షన్‌తో అదరగొట్టారు. సంతానం కామెడీ స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. డైరెక్టర్ సుందర్.సి అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో హోల్సమ్ ఎంటర్‌టైన్మెంట్ అందించారు. విజయ్ ఆంటోని పాటలన్నీ ప్రేక్షకులను అలరిస్తాయి. తమిళంలో ఘన విజయం సాధించిన ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులను కూడా అద్భుతంగా అలరిస్తుందని మేకర్స్ తెలియజేశారు.

ఈ చిత్రంలో వరలక్ష్మి, అంజలి, శరత్ సక్సేనా, సోనూ సూద్ కీలక మణివణ్ణన్, నితిన్ సత్య, సడగొప్పన్ రమేష్, ఆర్. సుందర్ రాజన్, మొట్టా రాజేంద్రన్, మనోబాల, స్వామినాథన్, జాన్ కొక్కెన్, టార్జాన్, విచ్చు విశ్వనాథ్ తదితరులు నటించిన ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం – సుందర్.సి, సినిమాటోగ్రఫీ– రిచర్డ్ ఎం.నాథన్, సంగీతం – విజయ్ ఆంటోని, మాటలు – శశాంక్ వెన్నెలకంటి, ఎడిటర్ – శ్రీకాంత్ ఎన్ బి, ఆర్ట్ డైరెక్టర్– గురురాజ్, స్టంట్– సూపర్ సుబ్బరాయన్.

నవచిత్రం

సరికొత్త యాక్షన్ థ్రిల్లర్


విక్రమ్

విక్రమ్ నటిస్తున్న యాక్షన్–ప్యాక్డ్ చిత్రం 'వీర ధీర సూరన్ పార్ట్ 2'. ఎస్.యు.అరుణ్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో విక్రమ్, ఎస్.జె.సూర్య, సూరజ్ వెంజరాముడు, దుషార విజయన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం సమకూర్చిన ఈ చిత్రానికి తేని ఈశ్వర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. జి.కె.ప్రసన్న ఎడిటింగ్ వర్క్ పర్యవేక్షిస్తుండగా, సి.ఎస్. బాలచందర్ ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు.

హెచ్‌ఆర్ పిక్చర్స్ రియా శిబు నిర్మిస్తున్నారు.'ఇదొక సరికొత్త యాక్షన్ థ్రిల్లర్. ఈ సినిమా ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని కచ్చితంగా చెప్పగలం. సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సినిమా గ్లింప్స్, టీజర్, ఫస్ట్ సింగిల్ విడుదలైనప్పటి నుండి సినిమాపై అంచనాలు మరింత పెరుగుతున్నాయి. ఇవన్నీ మిలియన్ల వ్యూస్ మైలురాయిని చేరుకున్నాయి. ఈ చిత్రాన్ని మార్చి 27న తమిళం, తెలుగు, హిందీ భాషలలో ఒకేసారి ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేస్తున్నాం. తెలుగులో ఎన్వీఆర్ సినిమాస్ ద్వారా ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది' అని మేకర్స్ తెలిపారు.

సకుటుంబంగా చూడాల్సిన సినిమా


అనుపమ పరమేశ్వరన్, దర్శన రాజేంద్రన్, సంగీత

తొలి సినిమా 'సినిమా బండి'తో ప్రశంసలు అందుకున్న దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల తన రెండవ చిత్రం 'పరదా'తో వస్తున్నారు.

ఫ్యామిలీ మ్యాన్ సిరీస్‌తో పాపులరైన రాజ్, డికె ఈ చిత్రానికి మద్దతు ఇస్తున్నారు.

శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి ఆనంద మీడియా బ్యానర్ పై విజయ్ దొంకడ ఈ సినిమాని నిర్మిస్తున్నారు.

అనుపమ పరమేశ్వరన్, దర్శన రాజేంద్రన్, సంగీత ప్రధాన పాత్రలు పోషించారు.

బుధవారం హీరో దుల్కర్ సల్మాన్ ఈ చిత్ర టీజర్‌ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ,'టీజర్ ప్లే చేసినప్పుడు నా పదేళ్ళ జర్నీ కనిపించింది. చాలా ఎమోషనల్ అయ్యాను. ఈ రోజు ఆనందంతో పాటు ఒక బాధ్యత కనిపిస్తోంది. మిమల్ని అలరించడానికి ఇలాంటి మంచి పాత్రలు మరిన్ని చేయాలనే బాధ్యత పెరిగింది. నేను ఇండస్ట్రీకి వచ్చి పదేళ్ళు అవుతుంది. ఈ పదేళ్ళలో నా మోస్ట్ ఫేవరేట్ ఫిలిం ఇదే. అలాగే మోస్ట్ ఫేవరేట్ క్యారెక్టర్ కూడా ఇందులో చేసిన సుబ్బు. అందరూ ఫ్యామిలీతో చూడాల్సిన సినిమా ఇది' అని తెలిపారు.

'దర్శకుడు ప్రవీణ్ చాలా హార్ట్‌ఫుల్‌గా ఈ సినిమా తీశారు. ఇలాంటి సినిమా చేయడం చాలా కష్టం. ఈ సినిమాలోని మ్యాజిక్ మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను' అని హీరోయిన్ దర్శన రాజేంద్రన్ చెప్పారు.

సంగీత మాట్లాడుతూ,' ఇలాంటి గొప్ప కథని రాసిన డైరెక్టర్‌కి థ్యాంక్స్. ఈ సినిమా పెద్ద విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది' అని తెలిపారు. 'ఈ సినిమాతో కంటెంట్ మాట్లాడుతుంది. ఈ సినిమా మలయాళం రైటర్స్‌ని దుల్కర్ సల్మాన్ తీసుకున్నారు. పాజిటివ్ హోప్స్ ఉన్నాయి. ఈ సినిమాతో గట్టిగా హిట్ కొడతాం' అని నిర్మాతలు విజయ్, శ్రీధర్ మక్కువ చెప్పారు. డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల మాట్లాడుతూ,'ఐడియాలు చాలా ఉంటాయి. కానీ ఒక నిర్మాత డబ్బులు పెడితేనే ఇలాంటి సినిమాలు వస్తాయి. ఈ సినిమా ఉమెన్ ఓరియంటెడ్ సినిమాలకి బిగ్ ఓపెనింగ్స్ ఇస్తుంది. అలాగే ఈ సినిమాకి కమర్షియల్‌గా డబ్బులు వస్తాయి' అని అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

కిడ్నీ రాకెట్‌పై విచారణ కమిటీ

- అలకానంద ఆస్పత్రిని సందర్శించిన డాక్టర్ నాగేంద్ర
- ఎండీ సంపత్‌ను విచారిస్తున్న పోలీసులు



నవతెలంగాణ-దిల్ సుఖ్ నగర్

సంచలనం సృష్టించిన అలకానంద హాస్పిటల్ కిడ్నీ రాకెట్‌పై రాష్ట్ర ప్రభుత్వం విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఉస్మానియా ఆస్పత్రి మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేంద్రతోపాటు మరో ముగ్గురు సభ్యులతో ఈ కమిటీ వేసింది. దాంతో విచారణ నిమిత్తం బుధవారం డాక్టర్ నాగేంద్ర అలకానంద ఆస్పత్రిని సందర్శించారు. కిడ్నీ మార్పిడి కోసం వచ్చిన దాతలు ఇరువురు మహిళలు, కిడ్నీలు తీసుకోవడానికి వచ్చిన ఇరువురు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వారని గుర్తించినట్టు డాక్టర్ నాగేంద్ర తెలిపారు. దాతలిద్దరూ వితంతువులని, ఆర్థిక కారణాల వల్లే కిడ్నీలు అమ్ముకోవడానికి ఆస్పత్రికి వచ్చామని విచారణలో ప్రాథమికంగా ఒప్పుకున్నారని వివరించారు. పేదలను తీసుకొచ్చి అలకానంద ఆస్పత్రి యాజమాన్యం ఎలాంటి అనుమతులూ లేకుండా అక్రమంగా కిడ్నీ రాకెట్‌కు పాల్పడిందని చెప్పారు. అలకానంద హాస్పిటల్‌లో ఒక ప్లాస్టిక్ సర్జరీకి మాత్రమే అనుమతి ఉందని, కానీ గుట్టుచప్పుడు కాకుండా అక్రమ దందా నిర్వహించారని అన్నారు. విచారణ అనంతరం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌కు రిపోర్ట్ అందజేస్తామన్నారు.

కేసు నమోదైన అలకానంద హాస్పిటల్‌పై సరూర్‌నగర్ పోలీసులు కూడా విచారణ వేగవంతం చేశారు. ఎండీ సంపత్‌ను విచారిస్తున్న పోలీసులు కిడ్నీ గ్రహీతలు ఒక్కొక్కరి దగ్గర నుంచి రూ.50 లక్షల వరకు హాస్పిటల్ యాజమాన్యం వసూలు చేసినట్టు ప్రాథమిక విచారణలో తేలిందని తెలిపారు. ముఖ్యంగా కిడ్నీ రాకెట్ వెనుక ఎవరి హస్తం ఉందనే దిశగా పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ ఘటనను ప్రభుత్వం కూడా సీరియస్‌గా తీసుకున్నట్టు డీఎంఈ డాక్టర్ వాణి ఒక ప్రకటనలో పేర్కొనగా, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కూడా అలకానంద హాస్పిటల్ కిడ్నీ రాకెట్‌పై విచారణ వేగవంతం చేయాలని ఆదేశించారు.

ఎస్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సంకినేని మధుసూదన్‌రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం నుంచి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం (ఎస్జీటీయూ) ఎమ్మెల్సీ అభ్యర్థిగా సంకినేని మధుసూదన్‌రావు బరిలో నిలుస్తున్నారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కరివేద మహిపాల్‌రెడ్డి, అరికెల వెంకటేశం బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మధుసూదన్‌రావు ఎస్జీటీగా ఉపాధ్యాయ వృత్తిలో 30 ఏండ్లు పనిచేశారని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల పరిరక్షణ కోసం ఎస్జీటీయూను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల ద్వారా ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లను సాధించడంలో, పాఠశాలలకు సర్వీస్ పర్సన్లను నియమించడంలో ఆయన విశేష కృషి చేశారని వివరించారు. ఎస్జీటీల గొంతును శాసనమండలిలో వినిపించడంతోపాటు ప్రాథమిక పాఠశాలల్లో నెలకొన్న విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసమే పోటీ చేస్తున్నారని తెలిపారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించడం కోసం కృషి చేస్తారని పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు, బడికి ఒక ప్రధానోపాధ్యాయుడు ఉండాలని కోరారు. శాసనమండలిలో ప్రశ్నించే గొంతుకగా పనిచేస్తారని తెలిపారు.

అక్రమ కిడ్నీ మార్పిడి రాకెట్

- బాధ్యులైన వైద్యులపై చర్యలు : తెలంగాణ మెడికల్ కౌన్సిల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అక్రమ కిడ్నీ మార్పిడి రాకెట్ కు బాధ్యులైన వైద్యులపై చర్యలు తీసుకోనున్నట్టు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ తెలిపింది. ఈ మేరకు బుధవారం కౌన్సిల్ ప్రజా సంబంధాల కమిటీ చైర్మెన్ డాక్టర్ నరేశ్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. వార్తాపత్రికల్లో వార్తకు స్పందించిన కౌన్సిల్ సుమోటోగా స్వీకరించిందనీ, విచారణ జరుపుతుందని తెలిపారు. ప్రభుత్వం, పోలీసుల సహకారంతో ఎథికల్, మాల్ ప్రాక్టీసెస్ కమిటీ ఆధ్వర్యంలో విచారించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని కౌన్సిల్ వైస్ చైర్మెన్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. అవసరమైతే కౌన్సిల్ రిజిస్టర్ నుంచి బాధ్యులైన వైద్యులను శాశ్వతంగా తొలగిస్తామని హెచ్చరించారు.

త్వరలోనే సివిల్ సర్జన్ పదోన్నతులు పూర్తి

- తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డీహెచ్ పరిధిలో సివిల్ సర్జన్ పదోన్నతులు త్వరలోనే పూర్తవుతాయని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం తెలిపింది. బుధవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి. నరహరి, రాష్ట్ర సెక్రెటరీ జనరల్ లాలు ప్రసాద్ రాథోడ్ తదితరులు వైద్యారోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టీనా జెడ్ చొంగ్తూను కలిసి ప్రభుత్వ వైద్యుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. 142 జీవో సవరణ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ ను సెకెండరీ హెల్త్‌గా మార్చ అంశం రాబోయే క్యాబినెట్ సమావేశంలో ఆమోదం పొందే అవకాశముందని చెప్పారు. డీఎంఈ పరిధిలో పెరిఫెరియల్ అలవెన్స్ ఫైనలైజ్ అయి అమల్లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల చివరలో ఉస్మానియా భవనానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. డిమాండ్ల పట్ల కార్యదర్శి సానుకూలంగా స్పందించారని చెప్పారు.

యూజీసీ ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలి : ఏఐఎస్ఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విశ్వవిద్యాలయాల్లో వీసీలు, అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాల కోసం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) రూపొందించిన ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కొసిరెడ్డి మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. యూజీసీ ముసాయిదా మార్గదర్శకాలు ఉన్నత విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని విమర్శించారు. ప్రొఫెసర్లను కాకుండా వివిధ రంగాలకు చెందిన నిపుణులను నేరుగా వీసీలు నియమించే అవకాశముందని తెలిపారు. విశ్వవిద్యాలయాలపై యూజీసీ నిబంధనలను బలవంతంగా అమలు చేయొద్దని కోరారు. మాస్టర్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఎంఈ) లేదా మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ (ఎంటెక్)లో కనీసం 55 శాతం మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ ఉన్న వ్యక్తులు అర్హత సాధించకుండానే అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయిగా నియమించుకోవడానికి అనుమతించే నిబంధనను యూజీసీ ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తును పూర్తిగా నాశనం చేయాలని బీజేపీ ప్రభుత్వం భావిస్తున్నదని విమర్శించారు. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలను యూజీసీ పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. యూజీసీ ముసాయిదా ప్రతిపాదనలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

క్రీడా పోటీలతో సమిష్టితత్వం, పోరాట స్ఫూర్తి

- ఇంటెలిజెన్స్ డీజీపీ శివధర్ రెడ్డి
- రాచకొండ పోలీసులకు మానసికోల్లాసాన్ని అందించడమే పోలీస్ స్పోర్ట్స్ మీట్ లక్ష్యం : సీపీ సుధీర్ బాబు
- ముగిసిన రాచకొండ కమిషనరేట్ వార్షిక స్పోర్ట్స్ మీట్-2025



నవతెలంగాణ-సిటీబ్యూరో

క్రీడా పోటీలతో పోలీసులలో సమిష్టితత్వం, పోరాట స్ఫూర్తి పెరుగుతాయని ఇంటెలిజెన్స్ డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో మూడ్రోజుల పాటు జరిగిన ఆరో ఎడిషన్ రాచకొండ పోలీస్ కమిషనరేట్ వార్షిక స్పోర్ట్స్ మీట్-2025 క్రీడా పోటీలు బుధవారం ఘనంగా ముగిశాయి. ముగింపు వేడుకలకు హాజరైన రాష్ట్ర ఇంటెలిజెన్స్ డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని తెలిపారు. కర్తవ్య నిర్వహణలో భాగంగా రేయింబవళ్లు పనిచేయాల్సి ఉంటుందని చెప్పారు. క్రీడలు వ్యక్తుల మానసిక, శారీరక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని, ఈ క్రీడా పోటీల నిర్వహణ ద్వారా పోలీసులు రెట్టించిన ఉత్సాహంతో పనిచేసే అవకాశం ఉందని అన్నారు. పోలీసులు చక్కటి ఫిట్‌నెస్‌తో క్రీడా సామర్థ్యం కలిగి ఉంటారని, 1956 జాతీయ ఫుట్‌బాల్ జట్టులో ముగ్గురు హైదరాబాద్ పోలీసు అధికారులు ఉండటం మనకు గర్వకారణం అన్నారు. విధి నిర్వహణలో బీజీగా ఉన్నప్పటికీ వారానికి కనీసం మూడు గంటలపాటు క్రీడలకు సమయం కేటాయించాలని సూచించారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ శాంతిభద్రతల నిర్వహణలో, నేరాల నియంత్రణలో జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో ఉందని, మరింత అంకిత భావంతో పనిచేస్తూ ఆ మంచి పేరును కొనసాగించాలని చెప్పారు.

రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు మాట్లాడుతూ.. స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొన్న అన్ని జట్లను, విజేతలను అభినందించారు. ఎన్నో రకాల ఒత్తిళ్లను ఎదుర్కొంటూ సమర్థవంతంగా శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్న పోలీసులకు మానసికోల్లాసాన్ని అందించే లక్ష్యంతో ఈ స్పోర్ట్స్ మీట్ నిర్వహించినట్టు చెప్పారు. రాచకొండ అన్ని జోన్లు, వివిధ పోలీసు విభాగాల నుంచి 25 క్రీడా విభాగాల్లో మొత్తం ఎనిమిది జట్లు, 1000 మంది పోలీసు క్రీడాకారులు క్రికెట్, వాలీబాల్, ఫుట్ బాల్, రన్నింగ్, చెస్, బ్యాడ్మింటన్ వంటి పలు రకాల ఇండోర్, ఔట్ డోర్ క్రీడా పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. పోలీసు సిబ్బందితోపాటు రాచకొండ కమిషనరేట్ మినిస్టీరియల్ సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కూడా ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయం అని చెప్పారు. శాంతిభద్రతల నిర్వహణలో సిబ్బందికి నాయకత్వం వహించడంతోపాటు వారి సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు చంద్ర, ప్రవీణ్ కుమార్, పద్మజ, అరవింద్ బాబు, సునీత రెడ్డి, రమణారెడ్డి, మురళీధర్, శ్రీనివాస్, ఇందిర, నాగలక్ష్మి, ఉషా విశ్వనాథ్, పలువురు అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గూగుల్ క్లౌడ్ విస్తరణకు ఏపీ అనుకూలం



- విశాఖలో డిజైన్ కేంద్రం ఏర్పాటుపై సిఇఒకు విజ్ఞప్తి
- ఐటి అభివృద్ధిలో సహకారంపై బిల్‌గేట్స్‌తో చర్చలు
- పెట్టుబడిదారులకు సిఎం చంద్రబాబు ఆహ్వానం
- దావోస్‌లో మూడో రోజు ఎనిమిది కంపెనీలతో చర్చలు

అమరావతి : గూగుల్ క్లౌడ్ తన సర్వర్ సప్లయి చైన్ అనుసంధానించేలా తయారీ యూనిట్‌ను ఏపిలో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో భాగంగా అక్కడ పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మూడోరోజున పలు సంస్థలతో చర్చలు జరిపారు. ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ కూడా వేర్వేరుగా ఆరు సంస్థలతో విస్తృతంగా చర్చలు జరపడంతోపాటు సెమినార్లు, సదస్సులు, రౌండ్‌టేబుల్ సమావేశాల్లో పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను పెట్టుబడిదారులకు వివరించారు. మూడోరోజు గూగుల్ క్లౌడ్ సిఇఒ థామస్ కురియన్‌తో చంద్రబాబు చర్చలు జరిపారు. సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ విశాఖపట్నంలో డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

సర్వర్ల నిర్వహణ విషయంలో ఎపిని ప్రధాన కేంద్రంగా చేసుకోవాలని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం సహకారం ఉంటుందని వివరించారు. ఇటీవల గూగుల్ విశాఖలో తమ డేటా సిటీని ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న సంగతి తెలి సిందే. ఇప్పటికే ఢిల్లీ, ముంబయిలో క్లౌడ్ రీజియన్లు ఉన్నాయి. అనంతరం పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ సిఇఒ మహ్మద్ తౌఫిక్‌తోనూ సంప్రదింపులు జరిపారు. మలేషియాకు చెందిన పెట్రోనాస్ ప్రస్తుతం గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ మాలిక్యులస్‌కు సంబంధించి భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. 2030 నాటికి ఐదు మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి సంబంధించి కాకినాడ ప్లాంటులో రూ.15 వేల కోట్లు పెట్టుబడి పెట్టనుంది. మూలపేటలోనూ పెట్టుబడుల అంశాన్ని పరిశీలించాలని తౌఫిక్‌ను చంద్రబాబునాయుడు కోరారు. పెప్సికో ఇంటర్నేషనల్ బేవరేజస్ సిఇఒ యూజీన్ విల్లెంసెన్, చైర్మన్ స్టీఫెన్ కెహోతో సిఎం చర్చించారు. విశాఖపట్టణాన్ని గ్లోబల్ డెలివరీగా చేసుకుని పెప్సికో హబ్, గ్లోబల్ బిజినెస్ సర్వీస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని వారిని కోరారు. బహ్రెయిన్ ప్రధాని హమద్ ఆల్ మహ్మద్, ముంతాలకత్ సిఇఒ అబ్దుల్లా బిన్ ఖలీఫా ఆల్ ఖలీఫాతోనూ సమావేశమయ్యారు. ఎపిలో స్మార్ట్ కంటెయినర్ టెర్మినల్ ఏర్పాటుకు ముందుకు రావాలని డిజి వరల్డ్ సంస్థ ఆసియా, ఆఫ్రికా ఎమ్‌డి రిజ్వాన్ సూమర్‌కు చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కాకినాడ, కృష్ణపట్నం, మూలపేటలో టెర్మినల్స్ ఏర్పాటు చేయాలని, ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్‌పైనా పెట్టుబడులు పెట్టాలని కోరారు.

బిల్‌గేట్స్‌తో చర్చలు

మైక్రోసాఫ్ట్ అధినేత, ప్రపంచ ఐటి దిగ్గజం బిల్‌గేట్స్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్ భేటీ అయ్యారు. ఉమ్మడి సిఎంగా ఉన్న సమయంలో హైదరాబాద్‌లో చేసిన అభివృద్ధిని బిల్‌గేట్స్‌కు వివరించారు. అలాగే ఎపిలోనూ ఐటి అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని, ఎఐ యూనివర్శిటీ సలహామండలిలో భాగస్వామ్యం వహించాలని కోరారు. ఎపిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్ అండ్ డయాగ్నోస్టిక్స్‌ను ఏర్పాటు చేయడానికి బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ తరుపున రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించాలని కోరారు. చంద్రబాబును కలవడం ఆనందంగా ఉందని ప్రతిపాదనలపై త్వరలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని బిల్‌గేట్స్ హామీనిచ్చారు.

ఎపిలో వరల్డ్ ట్రేడ్ సెంటర్ : డబ్ల్యుటిసి గ్లోబల్ హెడ్‌ను కోరిన లోకేష్

వరల్డ్ ట్రేడ్ సెంటర్ అసోసియేషన్ గ్లోబల్ హెడ్ జాన్ డ్రూతో లోకేష్ చర్చలు జరిపారు. విశాఖ, విజయవాడ, తిరుపతి నగరాల్లో వరల్డ్ ట్రేడ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే హిటాచీ ఇండియా ఎమ్‌డి భరత్ కౌశల్‌తో చర్చించిన మంత్రి హెచ్‌విడిసి(హైవోల్టేజ్ డైరెక్ట్ కరెంటు) సాంకేతికతకు సహకరించాలని కోరారు. డబ్ల్యుఇఎఫ్ హెల్త్‌కేర్ హెడ్ శ్యామ్ బిషన్, టెమాసెక్ స్ట్రాటజీ హెడ్ రవి లాంబాతో చర్చలు జరిపారు. ఎపిలో మూడు ఎఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మా దేశానికే సొంతం

- పనామా కాలువను అమెరికా మాకు బహుమతిగా ఇవ్వలేదు : పనామా అధ్యక్షుడు జోస్ రౌల్ ములినో



దావోస్: పనామా కాలువ విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు పనామా అధ్యక్షుడు జోస్ రౌల్ ములినో తీవ్రంగా స్పందించారు. ఈ కాలువ అమెరికా తమకు బహుతిగా ఇవ్వలేదన్నారు. ఈ కాలువ తమదేనంటూ గత కొన్ని రోజులుగా డోనాల్డ్ ట్రంప్ చెప్తూ వచ్చారు. ఇటీవల తన ప్రమాణస్వీకారం సమయంలోనూ దీని గురించి ప్రస్తావించారు. ఆ కాలువను తప్పకుండా వెనక్కి తీసుకుంటామని పునరుద్ఘాటించారు. దీనిపై ములినో.. అమెరికాకు గట్టి కౌంటర్ ఇచ్చారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సు(డబ్ల్యూఈఎఫ్)లో పాల్గొన్న ములినో కీలక వ్యాఖ్యలు చేశారు. పనామా కాలువపై ట్రంప్ చెప్పిన ప్రతి మాటనూ తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అదంతా అవాస్తవమని తెలిపారు. ఆ కాలువ తమకు అమెరికా నుంచి రాయితీగానో, బహుమతిగానో వచ్చింది కాదన్నారు. అది మాది.. మాకు మాత్రమే సొంతమని ములినో స్పష్టం చేశారు.

పనామా కాలువను చైనా పరోక్షంగా నిర్వహిస్తోందని తన ప్రమాణస్వీకార కార్యక్రమంలో ట్రంప్ ఉద్ఘాటించిన విషయం విదితమే. తాము దానిని చైనాకు ఇవ్వలేదనీ, పనామాకు ఇచ్చామనీ, ఇప్పుడు దానిని వెనక్కి తీసుకుంటామని అన్నారు. ఈ వ్యాఖ్యలపైనే ములినో స్పందించారు. ఈ కాలువ విషయంలో చైనా ఎలాంటి జోక్యమూ చేసుకోవడం లేదని ఆయన చెప్పారు. ఇలాంటి ప్రకటనలతో పనామా ప్రజలను తప్పుదోవ పట్టించలేరన్నారు

భారత్‌కు 10వేల కోట్ల డాలర్ల పెట్టుబడులు, పది లక్షల ఉద్యోగాలు !

- నాలుగు ఈయూ దేశాలతో భారత్ ఒప్పందం :డబ్ల్యూఈఎఫ్ సమావేశాల్లో కేంద్ర మంత్రి ప్రకటన



దావోస్ : నాలుగు దేశాల యురోపియన్ బ్లాక్‌తో భారత్ కుదుర్చుకునే కొత్త వాణిజ్య, ఆర్థిక ప్రాతినిధ్య ఒప్పందం వల్ల భారత్‌లో వంద బిలియన్ల డాలర్ల విలువైన పెట్టుబడులు వస్తాయని, 10లక్షల ఉద్యోగాలు సృష్టించబడతాయని కేంద్ర మంత్రి జయంత్ చౌదరి బుధవారం తెలిపారు. ఇక్కడ జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) వార్షిక సమావేశాల్లో భాగంగా ఆయన పలు సమావేశాల్లో పాల్గొన్నారు. నాలుగు యురోపియన్ దేశాలు, భారత్ కుదుర్చుకున్న వాణిజ్య, ఆర్థిక ప్రాతినిధ్య ఒప్పందం వచ్చే ఏడాది నుంచి అమల్లోకి వస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. స్విస్ ప్రభుత్వం త్వరలోనే ఈ ఒప్పందానికి ఆమోద ముద్ర వేయనుందని చెప్పారు. మొదట కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంలోనే నైపుణ్యాల అభివృద్ధి అంశం వుండడం కీలకమైన సానుకూల పరిణామమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ నాలుగు దేశాలకు చెందిన నైపుణ్యాల అభివృద్ధి సంస్థలు, వాటి సిలబస్‌ను భారత యువతకు కూడా అందించనున్నట్లు తెలిపారు. అలాగే భారత్‌లో నేర్చుకున్న నైపుణ్యాలకు ఈ నాలుగు యురోపియన్ దేశాల్లో కూడా గుర్తింపు లభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఒప్పందం వల్ల వంద బిలియన్ల డాలర్ల పెట్టుబడులు వస్తాయన్నారు. పది లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలు దేశంలో వస్తాయన్నారు.

కాలుష్యాన్ని తగ్గించేందుకు ర పారిశ్రామిక మండళ్ళు నిబద్ధత

ఇక్కడ జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) సదస్సులో మూడో రోజైన బుధవారం పారిశ్రామిక మండళ్ళ పరివర్తనా చొరవలో భాగంగా 16 దేశాలకు చెందిన 33 పారిశ్రామిక మండళ్ళు ఆర్థిక ప్రగతికి, ఉపాధి సృష్టికి, కాలుష్యాల కోతకు నిబద్ధతను ప్రకటించాయి. ఇందులో భారత్‌కు చెందిన ఐదు పారిశ్రామిక మండలులు వున్నాయి.

ఒకపక్క ఆర్థికాభివృద్ధికి, ఉద్యోగాల కల్పనకు చర్యలు తీసుకుంటూనే మరోపక్క కాలుష్య కారక వాయువులను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని ఈ పారిశ్రామిక మండలులు ప్రతిన చేశాయి. ఈ 33 మండలులు తగ్గించగలమని ప్రతిన చేసిన కాలుష్య వాయువులు సౌదీ అరేబియా ఏటా విడుదల చేసే కాలుష్య వాయువులు 832 మిలియన్ల టన్నులకు సమానంగా వున్నాయని డబ్ల్యూఈఎఫ్ బుధవారం ప్రకటించింది.

అణ్వాయుధాలను వీడండి

అణ్వాయుధాల అభివృద్ధి తమ లక్ష్యం కాదని స్పష్టం చేయడం ద్వారా ఈ ప్రాంతంలోని ఇతర దేశాలతో, అమెరికాతో సంబంధాలు మెరుగుపరుచుకునేందుకు ఇరాన్ తొలి చర్య తీసుకోవాల్సి వుందని యూఎన్ చీఫ్ గుటెరస్ ఇరాన్‌ను కోరారు. ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికాల మధ్య సంబంధాలు అన్నింటికంటే ముఖ్యమైన అంశమని ఆయన వ్యాఖ్యానించారు.



ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి లేకుంటే కాలేజీలు బంద్ చేస్తాం

- టీయూ వీసీకి కళాశాలల యాజమాన్యాల వినతి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

బకాయిపడ్డ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే కాలేజీలను నిరవధికంగా బంద్ చేస్తామని కళాశాలల యాజమాన్యాలు తెలంగాణ యూనివర్శిటీ (టీయూ) వైస్ ఛాన్సలర్ ఆచార్య యాదగిరిరావు వద్ద మొరపెట్టుకున్నాయి. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా టీయూ పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు బుధవారం యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మూడు సంవత్సరాలుగా బకాయి పడ్డ ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులను విడుదల చెయ్యకపోతే కాలేజీల నిర్వహణ తమకు సాధ్యం కాదని కళాశాలల యాజమాన్యాలు పేర్కొన్నాయి. వేల మంది విద్యార్థులకు ఉచితంగా చదువు చెప్పినా తమకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చెయ్యకుండా ప్రభుత్వం జాప్యం చేయడం అన్యాయమని అన్నారు. గత సంవత్సర కాలం నుంచి సిబ్బందికి జీతభత్యాలు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. భవనాల అద్దెలు కూడా చెల్లించలేకపోతున్నామని తెలిపారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వీసీకి విన్నవించారు. వీసీని కలిసిన వారిలో.. ప్రయివేటు డిగ్రీ కళాశాలల అసోసియేషన్ అధ్యక్షులు హరిప్రసాద్, కార్యదర్శి సంజీవ్, మారయ్య గౌడ్, శంకర్, నరాల సుధాకర్, జైపాల్ రెడ్డి, బాలాజీ, గిరి, శ్రీనివాస్, సుజన్ రెడ్డి, శ్రీమతి మలేహ, దుష్యంత్, రమణ, శ్రీనివాస్ రెడ్డి, శివాజీ, నవీన్, హరికృష్ణ, సాయిబాబ తదితరులు పాల్గొన్నారు.

వేతనం పెంచకపోగా ఉన్న జీతంపైనే కోతలా..?

- వేతనాలు పెంచాలని టోల్ ప్లాజా సిబ్బంది ధర్నా

నవతెలంగాణ-భిక్కనూర్



వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి జిల్లా భిక్కనూర్ టోల్ ప్లాజా వద్ద ప్లాజా కార్మికులు, సిబ్బంది బుధవారం ధర్నా నిర్వహించారు. జనవరి 30న టెండర్ ముగియనుండటంతో టీబీఆర్ కంపెనీ 20 సంవత్సరాల కాంట్రాక్టు తీసుకున్నట్టు తెలిపారు. 9 సంవత్సరాల నుంచి టోల్‌ప్లాజా వద్ద ఉద్యోగాలు కొనసాగిస్తూ జీవనం గడుపుతున్నామని, ఉన్న జీతమే సరిపోకపోగా.. ప్రస్తుతం నాలుగు వేలు తగ్గించారని, దాంతో ధర్నా నిర్వహించినట్టు తెలిపారు. టోల్ ప్లాజా కార్మికులకు అందరికీ కనీస వేతనం, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. టీబీఆర్ యాజమాన్యాం స్పందించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని స్పష్టంచేశారు. కార్యక్రమంలో టోల్ ప్లాజా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బౌద్ధాలయాన్ని సందర్శించిన శాసనసభ బృందం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

యునెస్కో ద్వారా ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన బోధ్‌గయలోని గౌతమ బుద్ధుడు జ్ఞానోదయం పొందిన బోధి వృక్షం, మహాభోది ఆలయాన్ని బుధవారం శాసనసభ బృందం సందర్శించింది. పాట్నాలో జరుగుతున్న 85వ ఆల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ (ఏఐపీవోసీ) అనంతరం సైట్ విజిటింగ్‌లో భాగంగా బోధ్ గయ, గయ, నలంద విశ్వవిద్యాలయాన్ని శాసనసభ బృందం సందర్శించింది. శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్ ముదిరాజ్, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి. నరసింహాచార్యులు, అధికారులు ఉన్నారు. గయలోని ప్రఖ్యాత విష్ణుపాద మందిరంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఫాల్గు నదిలో ఆయన తల్లిదండ్రులకు, భార్య గడ్డం శైలజకు ఆయన పిండ ప్రదానం చేశారు.

కాల్పుల్లో హిజ్బుల్లా కమాండర్ షేక్ హమ్మాదీ మృతి

లెబనాన్: హిజ్బుల్లా సీనియర్ కమాండర్ షేక్ ముహమ్మద్ అలీ హమ్మాదీ దారుణ హత్యకు గురయ్యాడు. మంగళవారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకున్నది. రెండు వాహనాల్లో వచ్చిన దుండగులు తూర్పు లెబనాన్‌లో తన నివాసంలో ఉన్న హమ్మాదీపై కాల్పులు జరిపారు. దీంతో ఆయన తన ఇంటి ముందే ప్రాణాలు కోల్పోయాడని లెబనీస్ వార్తాపత్రిక అల్ అఖ్బర్ వివరించింది. దాడి జరిగిన వెంటనే హమ్మాదీని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. ఈ కాల్పుల్లో ఆయన తీవ్ర గాయాలపాలై వెంటనే చనిపోయినట్టు సదరు పత్రిక పేర్కొన్నది. ఆయన చనిపోవడానికి కుటుంబ కలహాలే కారణమని వస్తున్న ఊహాగానాలపై సరైన స్పష్టత లేదు. ఇప్పటివరకు ఏ గ్రూపు కూడా ఈ దాడికి బాధ్యత వహిస్తున్నట్టు వెల్లడించకపోవటమే ఈ ఊహాగానాలకు కారణమవుతున్నది.

షేక్ హమ్మాదీ హిజ్బుల్లా పశ్చిమ అల్ బకా ప్రాంతానికి కమాండర్‌గా పనిచేశాడు. హమ్మాదీ 1985లో లుఫ్తాన్స ఫ్లైట్ 847 వెస్ట్ జర్మన్ విమానాన్ని హైజాక్ చేశాడు. అప్పుడు ఈ విమానంలో 153 మంది ప్రయాణీకులు ఉన్నారు. వీరిలో పలువురు అమెరికన్లు ఉన్నారు. హైజాక్ అయిన సమయంలో ఓ అమెరికన్ జాతీయుడిని చిత్రహింసలకు గురిచేసి చంపారు. దీంతో వాంటెడ్ నేరస్తుల జాబితాలో హమ్మాదీ చేరారు.

ఫ్లోరిడాలో రికార్డు స్థాయిలో మంచు

- 2100 విమాన సర్వీసులు రద్దు



న్యూయార్క్: అమెరికాలోని పెన్సకోలా ప్రాంతంలో 5-12 అంగుళాల మేరకు రికార్డు స్థాయిలో మంచు కురుస్తున్నట్టు వాతావరణ శాఖ పేర్కొన్నది. అమెరికా దక్షిణ భాగంపై శీతాకాల తుపాను భారీగా కురుస్తున్నది. 1989 తర్వాత ఇదే అత్యధికమని వివరించింది. మంచు తుపాను కారణంగా అమెరికావ్యాప్తంగా 2100 విమాన సర్వీసులు రద్దు చేశామని అధికారులు పేర్కొన్నారు. టెక్సాస్, లూసియానా, మిసిసిపి, అలబామా, జార్జియా, సౌత్ కరోలినా, ఫ్లోరిడా రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో 10 అంగుళాల తీవ్రతతో మంచు కురుస్తున్నట్టు వెల్లడించారు. దట్టమైన మంచు కురుస్తుండటంతో న్యూయార్క్, జార్జియాలతోపాటు పలు రాష్ట్రాల్లో గవర్నర్లు ఎమర్జెన్సీని ప్రకటించారు. రోడ్లపై దట్టంగా మంచు పేరుకుపోవడంతో వాహనాలు నిలిచిపోయాయి. విపరీతమైన చలి కారణంగా టెక్సాస్, జార్జియా, మిల్వాకీలలో నలుగురు మరణించినట్టు ఏబీసీ న్యూస్ వెల్లడించింది.

లూసియానాలోని న్యూ ఆర్లీన్స్ చుట్టూ మంచు తుపాను తీవ్రత అధికంగా ఉన్నట్టు అధికారులు పేర్కొన్నారు. దీంతో అక్కడ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు మూసివేశామన్నారు. లూసియానా గవర్నర్ జెఫ్ లాండ్రీ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు రోజురోజుకు తీవ్రంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దట్టమైన హిమపాతం కారణంగా ప్రజలు అత్యవసరం అయితే తప్ప రోడ్లపైకి రావద్దని సూచించారు. ఆర్కిటిక్ వైపు నుంచి వీస్తున్న అతిశీతల వాయువుల వల్ల అమెరికా తూర్పు తీరంపై